# మనసులో మాట

KANCHARLA

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 273 - బుధవారం - 3 జూన్ 2026 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 8+16 - వెల రూ. 7/-

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, హైదరాబాద్







## తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

- కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హార్ముజ్' జలసంధిని పూర్తిగా మూసివేత!



4

## భారత్‌లో ఎబోలా టెన్షన్

- ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి
- అప్రమత్తమైన భారత ప్రభుత్వం




4

## మరో రికార్డు దిశగా మోడీ

- 7 రోజుల్లో నెహ్రూ రికార్డుకు బ్రేక్
- అత్యధిక కాలం ప్రధానిగా కొత్త చరిత్ర
- 10న ఎన్డీఏ ముఖ్యమంత్రుల సమావేశం
- చంద్రబాబు ప్రవేశపెట్టనున్న తీర్మానం
- 9 వేల రోజుల పాలనా నాయకత్వానికి చేరువైన మోడీ



4



# ఇళ్లు.. ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ సమస్యకు ఇక ఫుల్ స్టాప్

జిల్లాల్లో పరిష్కారం కాని సమస్యలను కెబినెట్ చర్చిద్దాం

గృహనిర్మాణ శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపులపై దృష్టి పెట్టండి

ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు




సచివాలయాల గోడల మధ్య ఏళ్ల తరబడి మూలుగుతున్న ఆ ఫైళ్లు.. పేదవాడి సొంతింటి కలపై నీళ్లు చల్లుతున్న ఆ సాకులు.. వాటన్నింటికీ ఒకే ఒక్క సమీక్షతో ఎండ్ కార్డ్ వేయబోతున్న ఆ సంచలన నిర్ణయం ఏంటి? మంగళవారం ఆర్టీజీ సెంటర్ వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ శాఖల పనితీరుపై జరిపిన సుదీర్ఘ సమీక్ష.. అధికారుల గుండెల్లో ఒక్కసారిగా అలజడి రేపింది. 'ఇకపై ఏ ఒక్క ఫైలును నానబెట్టడానికి వీల్లేదు' అంటూ ఆయన స్వరం పెంచడం వెనుక ఉన్న అసలు వ్యూహం ఏంటనేది ఇప్పుడు సచివాలయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ సమస్యకు శాశ్వతంగా ముగింపు పలకడమే కాకుండా, రాష్ట్ర సరిహద్దుల్లో అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టించేలా సీఎం చంద్రబాబు విసిరిన ఆ పదునైన అస్త్రాలు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయ అధికార వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి." ఈ ఉన్నత స్థాయి సమీక్షలో రాష్ట్ర మంత్రి పార్థసారథి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సాయి ప్రసాద్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

- తుని / కాకినాడ, జూన్ 1 (మనసులో మాట)



## తెలంగాణ మీ అయ్య జాగీరా?

భయపడేవాడినైతే పార్టీ పెడతానా?

పీక కోసినా, ఎన్ని దాడులు చేసినా తగ్గేదే లేదు!

ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు?

ఓట్ల కోసం కాదు, నా గుండెల్లో ఎప్పటికీ తెలంగాణే!

ఫామ్‌హౌస్ కబ్జా అని నిరూపిస్తే ప్రభుత్వానికే రాసిస్తా..

స్థానిక నేతల ఆరోపణలపై డిప్యూటీ సీఎం ఓపెన్ ఛాలెంజ్

జనసేనాని నివాసం వద్ద హైటెన్షన్

జన సంకల్ప సభకు నో పర్మిషన్

పోలీసులతో కార్యకర్తల భారీ ఫైట్

ఆంధ్రప్రదేశ్‌లో సంచలన విజయం నమోదు చేసుకుని డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆ నాయకుడు.. సడెన్‌గా తెలంగాణ గడ్డపై అడుగుపెట్టి స్థానిక పొలిటికల్ లీడర్లపై ఆ స్థాయిలో విరుచుకుపడటం వెనుక ఉన్న అసలు వ్యూహం ఏంటి? 'హైదరాబాద్‌లో నీకేం పని అని నన్ను బెదిరించడానికి మీరెవరు?' అంటూ జూబ్లీహిల్స్ వేదికగా ఆయన చేసిన ఆ ఒక్క ఘాటు వ్యాఖ్య ఇప్పుడు రెండు రాష్ట్రాల రాజకీయాల్లో ఏ రకమైన భూకంపానికి కారణం కాబోతోంది? ఇన్నాళ్లూ సైలెంట్‌గా ఉన్న జనసేనాని.. ఒక్కసారిగా తెలంగాణ గడ్డపై నుంచే ఎన్నికల శంఖారావం పూరించడం వెనుక ఏ శక్తులు ఉన్నాయి? వైసీపీ గూండాల బెదిరింపులనే లెక్కచేయని తనకు ఈ తాటాకు చప్పుళ్లు ఒక లెక్కా అంటూ పవన్ కల్యాణ్ విసిరిన సవాల్ వెనుక దాగున్న ఆ సంచలన ట్విస్ట్ ఏంటనే ఉత్కంఠ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల పొలిటికల్ సర్కిల్స్‌ను షేక్ చేస్తోంది."

2



## సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

- కూటమి నేతలతో సమన్వయం చేసుకోవాలి
- మన ఓట్లు తీసేందుకు గొడ్డలి పార్టీ కుట్ర
- ప్రతి ఒక్కరూ నేరుగా ప్రజలను కలవాలి
- పని చేయని వారిని పక్కన పెట్టేస్తా
- ఎస్ఐఆర్‌పై వర్క్ షాప్‌లో చంద్రబాబు

2



# దేశ ప్రగతికి ఆరోగ్య సంరక్షణే కేంద్ర బిందువు



- రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్
- డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి హాజరైన గవర్నర్

3

ఆరోగ్య సంరక్షణ దేశ ప్రగతికి కేంద్ర బిందువుగా మారిందని, నాణ్యమైన, అందుబాటులో ఉండే, అందరికీ సమానంగా చేరువయ్యే వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోందని గవర్నర్, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం కులపతి జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 29వ, 30వ సంయుక్త స్నాతకోత్సవాలకు ఆయన అధ్యక్షత వహించి స్నాతకోత్సవ ప్రసంగం చేశారు. వైద్య విద్య, ఆరోగ్య మౌలిక వసతుల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య విద్య, ఆరోగ్య మౌలిక వసతులు, ప్రజారోగ్య సేవల విస్తరణ ద్వారా ఈ లక్ష్య సాధనకు కృషి చేస్తోందని గవర్నర్ తెలిపారు.

## SENSEX - సెన్సెక్స్

సెన్సెక్స్: 74,267

నిఫ్టీ 50: 23,382



## అగ్నిప్రమాదంలో మహిళల సజీవ దహనం



2

## భూములు ఇవ్వని రైతులకు ఇబ్బందులు

అభివృద్ధి పేరుతో పొలాల్లో విధ్వంస కార్యక్రమాలు

జగన్‌ను కలిసిన మొరపెట్టుకున్న పలువురు రాజధాని రైతులు

2





## పచ్చిరొట్ట సాగుకు భారీ ప్రోత్సాహం

- రూ.62.20 కోట్ల సబ్సిడీతో విత్తనాల పంపిణీ
- భూసార పరిరక్షణ, రైతుల పెట్టుబడి భారం తగ్గింపే లక్ష్యం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

3

## భలే మాట!



కొడుకు: నువ్వు ఎన్నికల్లో ఓడిపోతా లేంది.. నేను పరీక్షల్లో ఫెయిల్ అయితే అంత రాద్ధాంతం చేయాలా డాడీ?!

# ఇళ్లు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ సమస్యకు ఇక ఫుల్‌స్టాప్

- జిల్లాల్లో పరిష్కారం కాని సమస్యలను కెబినెట్ చర్చిద్దాం
- గృహనిర్మాణ శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపులపై దృష్టి పెట్టండి
- ఆర్టీజీఎస్ సమీక్షలో చంద్రబాబు



**అమరావతి, జూన్ 2 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి) :** జిల్లాల్లో సుదీర్ఘకాలంగా పెండింగులో ఉన్న ఇళ్లు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. జిల్లా స్థాయిలో ఎంత వరకు చేయ గలరో చేయాలని... జిల్లా స్థాయిలో క్రమబద్ధీకరణ కుదరన పక్షంలో కెబినెట్‌కు తీసుకు రావాలని సీఎం ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ల నుంచి సమాచారాన్ని తీసుకోవాలని సూచించారు. మంగళవారం ఆర్టీజీ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మట్లాడుతూ..."రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఇళ్లు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ సమస్య చాలా కాలంగా పెండింగులో ఉంది. ఏదో ఒక రకమైన సాకు చూపి వాటిని పెండింగులో పెట్టేస్తున్నారు. దీనికి ఫుల్ స్టాప్ పెట్టాలి. ప్రతీ జిల్లాలో క్రమబద్ధీకరించాల్సిన ఇళ్లు, ఇళ్ల స్థలాల జాబితాను సిద్ధం చేయాలి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ల నుంచి సమాచారాన్ని తీసుకోండి. క్రమబద్ధీకరణకు సంబంధించి జిల్లాల స్థాయిలో ఎంత వరకు చేయగలిగితే... ఆ మేరకు చేసేయాలి. అక్కడ సమస్య పరిష్కారం కాకుంటే... కేబినెట్లో పెట్టి వాటి క్రమబద్ధీకరణకు నిర్ణయం తీసుకుంటాం. ఎటువంటి వివాదాల్లేకుండా క్రమబద్ధీకరించ దగ్గ స్థలాలను ప్రతీ కేబినెట్టుకు తీసుకురావాలి. అప్పటికీ పూర్తి కానివి ఏమైనా ఉంటే... ఆ సమస్యను ఏ విధంగా పరిష్కారించాలో ఆలోచన చేద్దాం. ఇక గృహ నిర్మాణ శాఖలో పెండింగులో ఉన్న బిల్లుల చెల్లింపు ప్రక్రియను కూడా మొదలు పెట్టాలి. ఈ మేరకు గృహ నిర్మాణం-ఆర్థిక శాఖలు సమన్వయం చేసుకోవాలి."అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### రాజవొమ్మంగి సీడీపీఓ ఆత్మహత్య కారకులపై కఠిన చర్యలు

"ఇసుక అక్రమాలు అస్సలు జరగడానికి వీల్లేదు. ఏపీలో తవ్విన ఇసుక ఇతర రాష్ట్రాలకు వెళ్లకూడదు. రాష్ట్రాల సరిహద్దులు దాటిన వాహనాలను సీజ్ చేయండి.. ఈ విషయంలో కఠినంగా ఉండండి. ఇసుక లారీలను ట్రాకింగ్ పెట్టాలి. ఈ మేరకు టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. ఇసుక అక్రమంగా వేరే ప్రాంతాలకు వెళ్తే... వెంటనే అలెర్ట్ మెసేజెస్ వచ్చేలా మెకానిజం ఉండాలి. ఇప్పటికే 50 వేల వాహనాలకు జీపీఎస్ పెట్టి ట్రాకింగ్ చేస్తున్నాం.. అక్రమాలు జరగడానికి వీల్లేదు. ఈ మేరకు మైనింగ్-పోలీసులు కో-ఆర్డినేట్ చేసుకోవాలి. ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. ప్రభుత్వం అందించే ప్రతీ పథకం, అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కలిగితే.. ప్రభుత్వం అందించే సేవలకు సార్ధకత లభిస్తుంది. ప్రజల్లోకి వెళ్లాలని... ప్రజలకు వివరించాలని చెప్పేది ప్రచారం కోసం కాదు... ప్రజలకు అవగాహన కల్పించడానికే అనేది ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. ప్రభుత్వ సేవల పట్ల అవగాహన కలిగితే... ప్రభుత్వం అందిస్తున్న సేవల పట్ల ప్రజల్లో సంతృప్తి పెరుగుతుంది. రాజవొమ్మంగి సీడీపీఓ ఆత్మహత్య ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోండి. వర్క్ ప్లేసులో వేధింపులు ఉండకూడదు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు విశ్లేషించుకోవాలి. సమస్యలు ఉత్పన్నం అయ్యాక చర్యలు తీసుకోవడం కాదు... సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలి."అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి పార్థసారథి, సీఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# వేలేరుపాడులో అగ్నిప్రమాదం

### ఇద్దరు మహిళల సజీవ దహనం

**ఏలూరు, జూన్ 2(మనసులో మాట):** వేలేరుపాడులో మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. వేలేరుపాడులో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోగా, రెండు పూరిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనపై పోలీసులకు, అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేశారు. సమాచారం అందగానే సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పూరిళ్లలో ఒక్కసారిగా మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. మంటలు భారీగా ఎగసిడపటంతో ఇళ్లలో ఉన్న ఇద్దరు మహిళలు బయటకు రాలేక మృతి చెందినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు. మృతుల వివరాలు, అగ్నిప్రమాదానికి కారణాలపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# భూములు ఇవ్వని రైతులకు ఇబ్బందులు

### అభివృద్ధి పేరుతో పొలాల్లో విధ్వంస కార్యక్రమాలు

### జగన్‌ను కలసిన మొరపెట్టుకున్న పలువురు రాజధాని రైతులు

**అమరావతి, జూన్ 2 :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డిని రాజధాని ప్రాంతానికి చెందిన పలువురు రైతులు కలిశారు. ఉండవల్లి, పెనుమాక, నిడమర్రు, నేలపాడు తదితర గ్రామాలకు చెందిన రైతులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, భూములు ఇవ్వని రైతులను ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. భూ సేకరణ కోసం నోటిఫికేషన్లు జారీ చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు ఇవ్వని రైతుల పొలాల్లో అభివృద్ధి పనుల పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. దేవాలయ భూములకు సంబంధించి కూడా ప్రభుత్వం వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటోందని రైతులు ఆరోపించారు. దేవాలయ భూముల్లో ప్లాట్లు ఇస్తామని చెబుతున్నారని, ఆ భూములను రక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేవాలయ భూముల పరిరక్షణ విషయంలో తమకు అండగా నిలవాలని జగన్‌ను కోరారు. ప్రస్తుతం నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి పూర్తిగా కుంగిపోయిందని రైతులు పేర్కొన్నారు. ఈ ప్రాంత గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ అవసరం లేదని, కరకట్ట రహదారిని విస్తరించడం ద్వారా సమస్యకు పరిష్కారం లభిస్తుందని సూచించారు. దీనివల్ల ప్రభుత్వ ఖర్చు కూడా తగ్గుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అభిప్రాయపడ్డారు. ఉండవల్లి ప్రాంతానికి సంబంధించి పర్యావరణ ప్రభావ అంచనా (ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్), సామాజిక ప్రభావ అంచనా (సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్) నిర్వహించకుండా భూములను బలవంతంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై గట్టిగా గళం వినిపించాలని, రైతుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలని జగన్‌ను రైతులు కోరారు.



# సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

- కూటమి నేతలతో సమన్వయం చేసుకోవాలి
- మన ఓట్లు తీసేందుకు గొడ్డలి పార్టీ కుట్ర
- ప్రతి ఒక్కరూ నేరుగా ప్రజలను కలవాలి
- పని చేయని వారిని పక్కన పెట్టేస్తా
- ఎస్ఐఆర్‌పై వర్క్ షాప్‌లో చంద్రబాబు



**అమరావతి, జూన్ 2:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెదేపా ఎమ్మెల్యేలకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జనసేన, భాజపాతో కలిసి సమన్వయం చేసుకొని 'సర్'ని పర్యవేక్షించాలన్నారు. తెదేపా ప్రధాన పార్టీగా ఉన్నందున పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 'సర్'పై తెదేపా ఎమ్మెల్యేలకు చంద్రబాబు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఐఆర్‌పై వర్క్ షాప్‌లో ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. శిక్షణ తరగతులకు హాజరుకాని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2002 తర్వాత ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది. మన ఓట్లు తీసేసి.. వాళ్ల ఓట్లు పెట్టేలా కుట్రలకు గొడ్డలి పార్టీ వెనుకాడదు. 'సర్' సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మాకేం సంబంధం లేదన్నట్లుగా ఎంపీలు ఉంటే సరికాదు. జులై 14 లోపు ఓట్లు ఉండేలా చూసుకోకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి. పార్టీ ఉంటేనే ప్రభుత్వం వస్తుందనే బాధ్యతతో ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. సైకిల్ పవర్ చూపించేందుకు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ సైకిల్ వాడండి. దీని వల్ల ఖర్చు సున్నా.. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఎలక్ట్రిక్ సైకిల్‌పై వీలైనన్ని ఎక్కువ ఇళ్లకు తిరుగుదాం. ఈ నెల 4న ఎన్డీయే సమావేశం తర్వాత భవిష్యత్ కార్యాచరణ చేపడతాం. 2024లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో పెరగాలి. ప్రతి బుధవారం పార్టీ క్యాలెండర్ తప్పనిసరిగా అమలు కావాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఎన్డీఏ సమన్వయ కమిటీల నియామకం జరగనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో మిత్రపక్షాలను కలుపుకువెళ్లాలని.. బలం ఎక్కువా తక్కువా అనేది అనవసరమని, అటువంటి ఆలోచనలు కూడా పెట్టుకోవద్దన్నారు. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనని ఎమ్మెల్యేలకు సీఎం స్పష్టం చేశారు. ఈ నెల 4న ఎన్డీఏ నేతల సమావేశం జరగనుందని తెలిపారు. జెండా మోయాలంటే జెండా ద్వారా వచ్చిన అధికారంలో కార్యకర్తలను భాగస్వామ్యులను చేయాల్సిందే అని చెప్పారు. పదవి ఎవరికీ శాశ్వతం కాదని.. పనిచేసినంత కాలం పదవికి ఢోకా ఉండదని సీఎం అన్నారు. పని చేయకపోతే నమస్కారం పెట్టి ఎటువంటి మొహమాటం లేకుండా పక్కనపెట్టేస్తానని తేల్చిచెప్పేశారు. ఎవరూ వన్ టైం ఎమ్మెల్యేగా మిగిలిపోవద్దన్నారు. అమెరికన్ డెమోక్రసీలో రెండు సార్లు మాత్రమే ఎన్నికయ్యేందుకు అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. 'మన దగ్గర ప్రజలు మెచ్చినంత కాలం మనం ఎమ్మెల్యేగా ఉండవచ్చు. ఎమ్మెల్యేల ప్రవర్తన బాగుంటే.. ఓట్లు పడతాయి.. ప్రజలు ఆదరిస్తారు. ఎమ్మెల్యేల ప్రవర్తన బాగోలేకపోతే ఓట్లు పోతాయి.. ఆ విషయం అందరూ గుర్తుపెట్టుకోవాలి. పనిచేయకపోయినా పర్వాలేదు.. నోరు మాత్రం పారేసుకోవద్దు. తస్మాత్... జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యేలను చంద్రబాబు హెచ్చరించారు.

# 'తెలంగాణ మీ అయ్య జాగీరా?'

- భయపడేవాడినైతే పార్టీ పెడతానా?..
- పీక కోసినా, ఎన్ని దాడులు చేసినా తగ్గేదే లేదు!
- ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు?
- ఓట్ల కోసం కాదు, నా గుండెల్లో ఎప్పటికీ తెలంగాణే!
- ఫామ్‌హౌస్ కబ్జా అని నిరూపిస్తే ప్రభుత్వానికే రాసిస్తా..
- స్థానిక నేతల ఆరోపణలపై ఏపీ డిప్యూటీ సీఎం ఓపెన్ ఛాలెంజ్
- జనసేనాని నివాసం వద్ద హైటెన్షన్..
- జన సంకల్ప సభకు నో పర్మిషన్
- పోలీసులతో కార్యకర్తల భారీ ఫైట్



**హైదరాబాద్, జూన్ 2 (మనసులోమాట) :** "ఆంధ్రప్రదేశ్‌లో సంచలన విజయం నమోదు చేసుకుని డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆ నాయకుడు.. సడెన్‌గా తెలంగాణ గడ్డపై అడుగుపెట్టి స్థానిక పొలిటికల్ లీడర్లపై ఆ స్థాయిలో విరుచుకుపడటం వెనుక ఉన్న అసలు వ్యూహం ఏంటి? 'హైదరాబాద్‌లో నీకేం పని అని నన్ను బెదిరించడానికి మీరెవరు?' అంటూ జూబ్లీహిల్స్ వేదికగా ఆయన చేసిన ఆ ఒక్క ఘాటు వ్యాఖ్య ఇప్పుడు రెండు రాష్ట్రాల రాజకీయాల్లో ఏ రకమైన భూకంపానికి కారణం కాబోతోంది? ఇన్నాళ్లూ సైలెంట్‌గా ఉన్న జనసేనాని.. ఒక్కసారిగా తెలంగాణ గడ్డపై నుంచే ఎన్నికల శంఖారావం పూరించడం వెనుక ఏ శక్తులు ఉన్నాయి? వైసీపీ గూండాల బెదిరింపులనే లెక్కచేయని తనకు ఈ తాటాకు చప్పుళ్ళు ఒక లెక్కా అంటూ పవన్ కల్యాణ్ విసిరిన సవాల్ వెనుక దాగున్న ఆ సంచలన ట్విస్ట్ ఏంటనే ఉత్కంఠ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల పొలిటికల్ సర్కిల్స్‌ను షేక్ చేస్తోంది." మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో పవన్ కల్యాణ్ మాట్లాడిన మాటలు తీవ్ర సంచలనంగా మారాయి. ఇదే సమయంలో ఆయన నివాసం వద్ద జనసేన కార్యకర్తలు, పోలీసుల మధ్య జరిగిన ఘర్షణతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ మీడియా సమావేశంలో జనసేనాని పవన్ కల్యాణ్ స్పష్టీకరిస్తూ.. జనసేన పార్టీ పుట్టిందే తెలంగాణ గడ్డపై అని, అందుకే ఇక్కడి ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేస్తుందని కుండబద్దలు కొట్టారు. దేశంలో తెలంగాణ అంతర్భాగమని, ఇక్కడి నాయకులు ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడుతూ కాలక్షేపం చేస్తారని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణను విభజన సమయంలో వ్యతిరేకించిన వారే ఇప్పుడు ఇక్కడ ఎమ్మెల్యేలుగా, పెద్ద పెద్ద పదవుల్లో ఉన్నారని మండిపడ్డారు. తెలంగాణ అంటే తనకు అపారమైన గౌరవం ఉందని, అందుకే కొండగట్టు ఆలయానికి కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చానని గుర్తుచేశారు. తాము చేసే పనులేవీ ఓట్ల కోసం కాదని, ఈ నేలపై తనకు చిన్నతనం నుంచే ప్రేమ, మమకారం ఉన్నాయని చెప్పారు. గతంలో గుంటూరులో టీఆర్ఎస్ కార్యాలయం పెడితే తాము సాదరంగా స్వాగతించామని, మరి సడెన్‌గా తనను ఇక్కడికి రావొద్దనడానికి వారెవరని నిలదీశారు. తాను చెరువును కబ్జా చేశానని కొందరు అంటున్నారని, ఒకవేళ తన ఫామ్‌హౌస్ కబ్జా అని తేలిస్తే దానిని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వానికే రాసిస్తానని ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. ప్రజా గాయకుడు గద్దర్‌తో తనకున్న సాన్నిహిత్యాన్ని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. తనకు రాజకీయాల్లోకి రాకముందే గద్దర్ తెలుసునని, ఆయన ఒంట్లో బుల్లెట్లు దిగినప్పుడు ఇప్పుడు మాట్లాడుతున్న రాజకీయ నాయకులు ఎక్కడున్నారని చురకలంటించారు. గద్దర్ బతికున్నప్పుడు తరచూ జనసేన కార్యాలయానికి వచ్చేవారని చెప్పారు. తాను ఆదిలాబాద్ తాండాల్లో గడిపి, అక్కడి వారి దాహార్తి తీర్చిన వాడినని, తన సినిమాల్లోనూ ఎల్లప్పుడూ తెలంగాణ స్ఫూర్తి కనిపిస్తుందని స్పష్టం చేశారు. పార్లమెంట్ తలుపులు మూసి రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే తాము ప్రశ్నించామని వివరించారు. గతంలో వైసీపీ తనను ఏపీలో అడుగుపెట్టనివ్వనప్పుడు ఈ తెలంగాణ ప్రాంతమే ఆదరించిందని, ఇక్కడే వారాహి యాత్రకు అనుమతి లభించిందని పేర్కొన్నారు. తనకు తెలంగాణలో అధికారం అవసరం లేదని, కేవలం ఇక్కడి సమాజంలో మార్పు మాత్రమే కోరుకుంటున్నానని స్పష్టం చేశారు. ఒక విశ్లేషకుడు తన గురించి తప్పుగా మాట్లాడటం వల్లే ఈ గొడవంతా మొదలైందని, దానిపైనే జనసేన సైనికులు స్పందించి కొన్ని చోట్ల కేసులు పెట్టారని, అందులో తన ప్రమేయం లేదని తేల్చి చెప్పారు. పార్టీ స్థాపించి 13 ఏళ్లు గడుస్తున్నా ఇంకా నోరు మూసుకుని కూర్చోవాలా అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, జనసేన అధినేత జూబ్లీహిల్స్ నివాసం వద్ద ఉద్రిక్తత పీక్ స్టేజ్‌కు చేరింది. పవన్ కల్యాణ్ ప్రకటించిన 'జన సంకల్ప సభ'కు పోలీసులు అనుమతి నిరాకరించడంతో పాటు, ఆయన ఇంటి వైపు వెళ్తున్న భారీ అభిమాన జనాన్ని, జనసేన కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడంతో ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా జనసేన శ్రేణులు భారీ నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగాయి. మరోవైపు 13వ ఏట అడుగుపెడుతున్న తెలంగాణ రాష్ట్రానికి, ఇక్కడి ప్రజలకు పవన్ కల్యాణ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. లక్ష మందికి పైగా ఉన్న తెలంగాణ జనసేన కేడర్ తరఫున అమరవీరులకు అంజలి ఘటించారు. జనసేన ఊపిరిలూదుకున్నది, పోరాట పటిమను పుణికిపుచ్చుకున్నది ఈ గడ్డపైనేనని, అణగారిన వర్గాల సంక్షేమానికి, యువత ఆకాంక్షలకు భంగం కలిగితే గళం విప్పే తెగువ జనసేన శ్రేణుల్లో నిండుగా ఉందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## జనసేనకు భారీ షాక్..

### హౌస్ మోషన్ పిటిషన్ తిరస్కరణ

**హైదరాబాద్, జూన్ 2:** హైదరాబాద్‌లో సభ పెట్టాలనుకున్న జనసేనకు హైకోర్టులో షాక్ తగిలింది. హైకోర్టులో వేసిన హౌస్ మోషన్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. మధ్యాహ్నం బహిరంగ సభ పెట్టాలని జనసేన అనుకుంది. ఇందుకు ఉదయం పిటిషన్ వేసింది. ఐతే.. హైకోర్టు.. పిటిషన్‌పై విచారణకు టైమ్ లేదనీ.. ఇంత సడెన్‌గా విచారణ అంటే కష్టమని అభిప్రాయపడింది. పోలీసుల అభ్యంతరాలను తెలుసుకున్న హైకోర్టు.. పిటిషన్‌ని కొట్టివేసింది. ఐతే.. సాయంత్రం పవన్ కళ్యాణ్ జూబ్లీహిల్స్ లోని తన ఇంట్లో పెట్టే ప్రెస్ మీట్‌కి మాత్రం అనుకూల పరిని?థతులు ఉన్నాయి. కాబట్టి.. సభకు సంబంధించి జనసేన నెక్ట్స్ మరో తేదీ ఏదైనా నిర్ణయించుకునే ఛాన్స్ ఉంటుంది. హైదరాబాద్‌లో ఇవాళ తెలంగాణ నవ నిర్మాణ సేన పేరుతో సభ పెట్టుకోవాలని జనసేన పార్టీ అనుకుంది. ఐతే.. భద్రతా కారణాలు, ట్రాఫిక్ ఇతరత్రా కారణాలతో పోలీసులు ఈ సభకు అనుమతించలేదు. ఇదే విషయాల్ని హైకోర్టుకు కూడా చెప్పారు. చివరకు హైకోర్టు పోలీసుల వాదనకే మొగ్గు చూపింది. అందువల్ల జనసేన పిటిషన్‌పై విచారణ జరగకుండానే.. దాన్ని కొట్టేసినట్లైంది. ఇది జనసేనకు ఒక ఎదురుదెబ్బ లాంటిదే కాబట్టి.. ఇవాళ సాయంత్రం పవన్ కళ్యాణ్ ఎలా స్పందిస్తారు? ప్రెస్‌మీట్‌లో ఏం చెబుతారనేది ఆసక్తిగా మారింది.

# దేశ ప్రగతికి ఆరోగ్య సంరక్షణే కేంద్ర బిందువు



- రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్
- డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి హాజరైన గవర్నర్

**విజయవాడ, జూన్ 2 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి) :** ఆరోగ్య సంరక్షణ దేశ ప్రగతికి కేంద్ర బిందువుగా మారిందని, నాణ్యమైన, అందుబాటులో ఉండే, అందరికీ సమానంగా చేరువయ్యే వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోందని రాష్ట్ర గవర్నర్, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం కులపతి జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 29వ, 30వ సంయుక్త స్నాతకోత్సవాలకు ఆయన అధ్యక్షత వహించి స్నాతకోత్సవ ప్రసంగం చేశారు. వైద్య విద్య, ఆరోగ్య మౌలిక వసతుల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య విద్య, ఆరోగ్య మౌలిక వసతులు, ప్రజారోగ్య సేవల విస్తరణ ద్వారా ఈ లక్ష్య సాధనకు కృషి చేస్తోందని గవర్నర్ తెలిపారు. వైద్య రంగానికి విశిష్ట సేవలను యూనివర్సిటీ అందించిందన్నారు.. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం వైద్య, ఆరోగ్య విజ్ఞాన విద్యలో విశిష్టమైన వారసత్వాన్ని నిర్మించుకుందని, వైద్యులు, దంతవైద్యులు, నర్సులు, ఫార్మసిస్టులు, ఫిజియోథెరపిస్టులు మరియు అనుబంధ ఆరోగ్య నిపుణులను తీర్చిదిద్దుతూ దేశ విదేశాల్లో ఆరోగ్య సేవల బలోపేతానికి దోహదపడిందని గవర్నర్ కొనియాడారు. విద్యార్థులు ప్రజాసేవ, మానవ గౌరవ పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. డీఎండీసీ కేంద్రం ఏర్పాటు అభినందనీయం అని అన్నారు. విశ్వ విద్యాలయంలో సమీకృత వ్యాధి పర్యవేక్షణ కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన "డిసీజ్ మోడలింగ్ అండ్ డెసిషన్ ఇంటెలిజెన్స్ సెంటర్"ను గవర్నర్ అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ సంస్థల సహకారంతో వ్యాధుల అంచనా, విశ్లేషణ, నిర్ణయాల రూపకల్పనలో నిపుణులను తీర్చిదిద్దే ఈ కేంద్రం శాస్త్రీయ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు యోగా, ధ్యానం సాధన చేయాలని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించాలని, తగిన విశ్రాంతి, నిద్రకు ప్రాధాన్యత ఇవ్వాలని గవర్నర్ సూచించారు. శారీరక, మానసిక ఒత్తిడిని అధిగమించి, జీవితాంతం నేర్చుకునే అలవాటు పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. 29వ స్నాతకోత్సవ ముఖ్య అతిథి, హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రుల అరిథ్మియా మరియు ఎలక్ట్రోఫిజియాలజీ సేవల డైరెక్టర్ డాక్టర్ సి. నరసింహన్‌కు గౌరవ డాక్టర్ ఆఫ్ సైన్స్ పట్టా ప్రదానం చేశారు. 30వ స్నాతకోత్సవంలో హైదరాబాద్ అపోలో ఆసుపత్రుల కార్డియాక్ సైన్సెస్ విభాగం డైరెక్టర్, హెచ్‌వోడీ డాక్టర్ పి.సి. రాత్ కు గౌరవ డాక్టర్ ఆఫ్ సైన్స్ (డి.ఎస్‌సి.) పట్టా ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్ యూనివర్సిటీ వార్షిక నివేదికను సమర్పించి విద్య, పరిశోధన, సాంకేతికత, విద్యార్థుల సంక్షేమ రంగాల్లో సాధించిన పురోగతిని వివరించారు. అనంతరం ఉపకులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్ గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను జ్ఞాపికతో సత్కరించారు.

# సాంస్కృతికి వైభవంతో గోదావరి పుష్కరాలు

- పర్యాటకానికి ఆధ్యాత్మికతే అధిక ప్రాధాన్యం
- పుణ్య స్నానాలకు 10 కోట్ల మంది వస్తారని అంచనాలు
- ఆరు జిల్లాల్లో కొత్తగా 237 ఘాట్లు నిర్మించాలి
- త్వరలో పుష్కర లోగో విడుదల - విస్తృతంగా ప్రచారం
- గోదావరి పుష్కరాలు-2027పై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, జూన్ 2 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి) :** వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల్లో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక, చారిత్రక వైభవం ఉట్టిపడేలా.. మరింత ఆకర్షణీయంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గోదావరి సమీప ప్రాంతాల్లో ఎన్నో పుణ్యక్షేత్రాలు కొలువై ఉన్నందున పుష్కరాల్లో ఆధ్యాత్మిక పర్యాటకానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులతో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా గోదావరి పుష్కరాలను నిర్వహించేందుకు అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణపై మంత్రుల కమిటీ, వివిధ శాఖల అధికారులతో సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. అఖండ గోదావరి అభివృద్ధి ప్రాజెక్టుపై సమీక్షలో ముఖ్యమంత్రి సమగ్రంగా చర్చించారు. గోదావరి పుష్కరాల కన్నా ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సమీక్షలో సీఎం వెల్లడించారు. దీంతో పోలవరం ప్రాజెక్టుకు కూడా సందర్శకులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ధవళేశ్వరం నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు రహదారిని అఖండ గోదావరిగా అభివృద్ధి చేయాలన్నారు. కేవలం పుష్కరాలను మాత్రమే దృష్టిలో పెట్టుకుని పనులు పరిమితం చేయకుండా, ఇప్పుడు చేసే అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన గోదావరి పరివాహక ప్రాంతానికి ఆస్తిగా మారాలన్నారు. పుష్కరాల నిర్వహణతో రాజమహేంద్రవరం మహా నగరంగా అభివృద్ధి చెందాలని సీఎం చెప్పారు.

### పుష్కరాలకు కేంద్ర సాయం కోరండి

హైవే ట్రాఫిక్ మేనేజ్మెంట్, రైల్వే ట్రాఫిక్, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల రద్దీపైనా దృష్టి పెట్టాలని సీఎం చెప్పారు. భక్తుల సౌకర్యార్థం, ఎవరికీ ఎలాంటి గందరగోళం లేకుండా పుష్కర ఘాట్లకు నెంబరింగ్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. జాతీయ, రాష్ట్ర రహదారుల అనుసంధానం, విశాఖ నుంచి విజయవాడ వరకూ రైలు సర్వీసులు పెంచడం జరగాలని సీఎం నిర్దేశించారు. ప్రత్యేక రైళ్ల గురించి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాయడంతో పాటు, గోదావరి పుష్కరాలకు కేంద్ర సాయాన్ని కోరాలన్నారు. పర్యాటకుల సౌకర్యం కోసం కుంభమేళా తరహాలో టెంట్ సిటీలను, హోం స్టేలు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. గోదావరి పుష్కరాలను అభివృద్ధికి అద్భుతమైన అవకాశంగా చూడాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల పుష్కర పనుల పరిశీలనకు క్షేత్రస్థాయిలో పర్యటించిన సమయంలో చేసిన సూచనల్ని పరిగణనలోకి తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

### గోదావరి గట్టు బ్యూటిఫికేషన్

పోలవరం ప్రాజెక్టుకు ఇరువైపులా రహదారులు నిర్మించడంతో పాటు, గోదావరి గట్టు బ్యూటిఫికేషన్ చేయాలని సీఎం సూచించారు. రాజమహేంద్రవరంలోని వీరేశలింగం పంతులు ఇంటిని కూడా తీర్చిదిద్దాలని చెప్పారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు, పీఠాధిపతులు, రాజకీయవేత్తలు, సినిమా సెలబ్రిటీలను కూడా గోదావరి పుష్కరాలకు ఆహ్వానించాలన్నారు. జూన్ 24న యాక్షన్ ప్లాన్‌తో రావాలని, అప్పటి నుంచి పుష్కరాలకు కౌంట్ డౌన్ మొదలవుతుందని సీఎం చెప్పారు. ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్, ఆర్టీజీ, టీటీడీ సంయుక్తంగా రద్దీ నిర్వహణ ప్రక్రియను చేపట్టాలన్నారు. అఖండ గోదావరి పుష్కరాలు 2027 వెబ్‌సైట్‌ను ప్రారంభించాలని చెప్పారు. అలాగే గోదావరికి అఖండ హారతి, కృష్ణా నదికి పవిత్ర హారతి రెండూ నిరాటంకంగా జరగాలని సీఎం అన్నారు.

### 211 కోట్ల విలువైన 132 పనులకు అనుమతి

పోలవరం, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ మొత్తం 6 జిల్లాల్లో 525 ఘాట్లను పుష్కరాల కోసం సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న 288 ఘాట్లతో సహా కొత్తగా 237 ఘాట్లను నిర్మించాలని ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేశారు. ప్రస్తుతం 4.5 కిలోమీటర్ల మేర పొడవైన పుష్కర ఘాట్లను 9.9 కిలోమీటర్ల మేర పెంచాలని నిర్ణయించారు. పోలవరం జిల్లా గుండాలలో మొదటి ఘాట్... కోనసీమ జిల్లా అంతర్వేది, బలుసుతిప్ప, కాకినాడలోని గోవాలంక, పశ్చిమగోదావరిలోని నర్సాపురంలో చివరి ఘాట్ నిర్మించ తలపెట్టారు. ఈసారి పుష్కరాల్లో పుణ్య స్నానాల కోసం 9.95 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1991లో 1.2 కోట్ల మంది భక్తుల పుష్కర స్నానాలు చేయగా, 2003లో 5 కోట్ల మంది, 2015లో నవ్యాంధ్ర ప్రదేశ్‌లో 4.86 కోట్ల మంది భక్తుల పుష్కర స్నానాలు చేశారు. గత పుష్కరాల్లో ఒక్క రోజులో అత్యధికంగా 58.26 లక్షల మంది భక్తుల పుష్కర స్నానం చేయగా, ఈసారి ఒక్కరోజులో 1 కోటి మంది పుణ్య స్నానాలు ఆచరిస్తారని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే రూ.211.97 కోట్లకు సంబంధించి 132 పనులకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. సమీక్షకు మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పయ్యావుల కేశవ్, పి.నారాయణ, అనిత, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, సీఎస్ జి.సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, దేవదాయ, వైద్యారోగ్యం, రవాణా, పర్యాటక, పురపాలక, పంచాయితీరాజ్, ఆర్థిక, జలవనరులు, పోలీసు శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.





# పచ్చిరొట్ట సాగుకు భారీ ప్రోత్సాహం

## రూ.62.20 కోట్ల సబ్సిడీతో విత్తనాల పంపిణీ

## భూసార పరిరక్షణ, రైతుల పెట్టుబడి భారం తగ్గింపే లక్ష్యం

## వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి, జూన్ 2 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి):** రాష్ట్రంలో భూసార పరిరక్షణతో పాటు సుస్థిర వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న కూటమి ప్రభుత్వం ఖరీఫ్-2026 సీజన్‌లో పచ్చిరొట్ట పంటల సాగును విస్తృతంగా ప్రోత్సహిస్తోంది. ఈ మేరకు రైతులకు రూ.62.20 కోట్ల సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 91,918 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను జిల్లాలకు కేటాయించగా, అందులో జీలుగ 50,311 క్వింటాళ్లు, జనుము 21,291 క్వింటాళ్లు, పిల్లి పెసర 20,316 క్వింటాళ్లు ఉన్నాయని వివరించారు. ఇప్పటికే 40,459 క్వింటాళ్ల విత్తనాలను జిల్లాలకు సరఫరా చేయగా, 19,667 మంది రైతులకు 5,687 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేసి రూ.4.76 కోట్ల సబ్సిడీ ప్రయోజనం కల్పించినట్లు మంత్రి వెల్లడించారు. పచ్చిరొట్ట పంటలను భూమిలో కలపడం వల్ల నేలలో సేంద్రియ కార్బన్, నత్రజని శాతం పెరిగి భూసారం మెరుగుపడుతుందని అచ్చెన్నాయుడు తెలిపారు. దీంతో రసాయన ఎరువుల వినియోగం తగ్గి రైతుల సాగు ఖర్చులు నియంత్రణలో ఉండటంతో పాటు దిగుబడులు పెరుగుతాయని చెప్పారు. సహజ, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతుల్లో ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో పచ్చిరొట్ట సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ పచ్చిరొట్ట పంటల ప్రాముఖ్యతను వివరిస్తున్నారని చెప్పారు. కృష్ణా, గుంటూరు, అన్నమయ్య, వైఎస్సార్ కడప, ఏలూరు, బాపట్ల, విజయనగరం, శ్రీకాకుళం తదితర జిల్లాల్లో వేలాది మంది రైతులు ఇప్పటికే ఈ పథకం ద్వారా లబ్ధి పొందినట్లు మంత్రి పేర్కొన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా విత్తనాల సరఫరాను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని కేవలం జీవనాధార రంగంగా కాకుండా రైతుల ఆదాయాన్ని పెంచే రంగంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. నాణ్యమైన విత్తనాలు, సబ్సిడీ పథకాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నీటి వనరుల సమర్థ వినియోగం, భూసార పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. "భూమి ఆరోగ్యంగా ఉంటే రైతు అభివృద్ధి చెందుతాడు.. రైతు అభివృద్ధి చెందితే రాష్ట్రం పురోగమిస్తుంది" అనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# జాతీయ స్థాయిలో ఏపీకి అరుదైన గౌరవం

## 'బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్'గా ఆంధ్రప్రదేశ్ ఎంపిక

## జీటీఎం-2026 అవార్డు స్వీకరణకు నేటి నుంచి కేరళలో మంత్రి కందుల దుర్గేష్ పర్యటన



**రాజమహేంద్రవరం, జూన్ 2 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక గుర్తింపు లభించింది. దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద ట్రావెల్ అండ్ ట్రేడ్ ఎక్స్‌పోగా పేరు గాంచిన 'గ్లోబల్ ట్రావెల్ మార్కెట్ (జీటీఎం)-2026' ఆంధ్రప్రదేశ్‌ను 'బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్'గా ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మూడురోజుల కేరళ పర్యటనకు మంగళవారం బయలుదేరారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో ఈ నెల 3 నుంచి 5 వరకు నిర్వహించే జీటీఎం ఎక్స్‌పో-2026 కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నారు. జూన్ 4న కోవాలంలోని లీలా తిరువనంతపురం రావిజ్ హోటల్‌లో జరిగే జీటీఎం అవార్డ్స్-2026 కార్యక్రమంలో దేశ, విదేశాల పర్యాటక రంగ ప్రముఖుల సమక్షంలో ఆంధ్రప్రదేశ్ తరఫున 'మెట్రో ఎక్స్‌పెడిషన్-జీటీఎం టూరిజం అవార్డు 2026'ను స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర పర్యాటక రంగంలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు దక్కిన గుర్తింపే ఈ అవార్డని పేర్కొన్నారు. నూతన పర్యాటక విధానం-2024-29, పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం, 'బ్రాండ్ ఏపీ' ప్రచారం, డిజిటల్ ప్రమోషన్ కార్యక్రమాలు రాష్ట్రానికి జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చాయని తెలిపారు.



# చమురు మంటల్లో సామాన్యుడు

## పెట్రో రేషనింగే ఏకైక మార్గమా?

చమురు మంటలు చల్లారేలా లేవు. ఇప్పటికే వరుసగా నాలుగుసార్లు పెట్రో ధరలను పెంచేశారు. వాణిజ్య సిలిండర్ ధరలు అమాంతంగా పైకి ఎగబాకాయి. పెట్రో సంక్షోభం ఇంకెన్నాళ్లో తెలియదు. అంతర్జాతీయం గా ముడి చమురు ధరలు పెరగడంతో భారత్ లాంటి దేశాలకు గుదిబండగా మారింది. ధరల దాడి ఇప్పట్లో ఆగేలా లేదు. పొదుపు మంత్రం పాటించిన ప్రధాని మోడీ అన్నింటా విఫలం అవుతోంది. పొదుపు ప్రభుత్వంలో కానరావడం లేదు. ధరలను అదుపు చేసే చిత్తశుద్ధి కనిపించడం లేదు. పెట్రో ధరలతో అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఉప్పులు, పప్పులు మొదలుకుని అన్నీ పెరుగుతున్నాయి. వంటనూనెల ధరలు సలసల కాగుతున్నాయి. వీటిపై సమీక్షించాల్సిన కేంద్రం మిన్నకుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినా, వాటి డిమాండ్ తగ్గడం లేదు. ఎందుకంటే ప్రతి ఒక్కరికీ పెట్రో, డీజిల్, గ్యాస్ అనివార్యం అయ్యింది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగడంతో వినియోగదారులు వేరే సరుకుల కొనుగోలు తగ్గించి పెట్రో ఉత్పత్తులను కొనుగోలు చేస్తారు. అందుచేత పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడు వాటి డిమాండ్ తగ్గకపోగా ఇతర సరుకుల డిమాండ్ పడిపోతుంది. దాని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యం దిశగా అడుగులు వేస్తుంది. చమురు ఉత్పత్తుల సరఫరా ఎంతగా తగ్గితే అంతగా వాటి ధరలు పెరుగుతాయి. తగ్గిపోయిన సరఫరాకు తగ్గట్టు వాటి డిమాండ్ తగ్గిపోవాలంటే అంత ఎక్కువగా వాటి ధరలు పెరగాలి. అప్పుడు ఆర్థిక వ్యవస్థ అంత తీవ్రంగా మాంద్యంలో కూరుకుపోతుంది. దీనిపై ఆర్‌బిఐ గానీ, కేంద్రం కానీ సమీక్షించి చర్యలకు ఉపక్రమించడం లేదు. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధంతో ప్రపంచ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కు దాటేసింది. ప్రజలపైకి పెరిగిన చమురు భారాలను నెట్టడం అనివార్యంగా అనుసరిస్తున్నారు. ధరలు పెంయడం మినహా మిగతా చర్యలపై కేంద్రంలోని ఏ పాలకులు ఆలోచన చేయడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ గురించి వారి అవగాహన రాహిత్యం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవాలి. చమురు ధరలు పెరగడం అనేది దాని సరఫరా తగ్గినందువలన సంభవించేది కాదు. నిజానికి ఇప్పుడు ఒకవైపు యుద్ధం కొనసాగుతున్నా, చమురు నిల్వలు సరఫరాను కొనసాగించగల స్థాయిలోనే ఉన్నాయి. చమురు నిల్వలకు కొరత ఏర్పడబోతుందన్న అంచనాలతో ధరలు పెంచేస్తున్నారు. సరఫరా తగ్గడం, అంతర్ఆజతీయంగా బ్యారెల్ ధరలు పెరగడంతో ఆ భారం ప్రజలపై నెట్టేస్తున్నారు. వాస్తవానికి ఆర్థిక మాంద్యం వల్లే చమురు సరఫరాకు, డిమాండ్‌కు మధ్య సమతూకం ఏర్పడుతుంది. పెట్రో కొరత ఏర్పడినప్పుడు విచ్చలవిడి వినయోగాన్ని అదుపు చేయాలి. ప్రధానంగా సంపన్న వర్గాల వినియోగాన్ని నియంత్రించాలి. చమురు దిగుమతులు తగ్గినప్పుడు ఆ ప్రభావం వలన వినిమయం కూడా తగ్గిపోయి, ప్రత్యామ్నాయాల వైపు దృష్టి మళ్ళి దేశీయ ఉత్పత్తుల కోసం డిమాండ్ పెరుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ మీద ఈ విధానం ప్రభావం చూపుతుంది. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగినప్పుడు దేశీయంగా పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచకపోతే ఆ పెట్రో ఉత్పత్తులను దేశీయంగా ఉత్పత్తి చేసేవారు. పంపిణీ చేసేవారు నష్టపోతారు. ఆ నష్టాన్ని ప్రభుత్వం సబ్సిడీ ద్వారా భరించవచ్చు. అప్పుడు చమురు దిగుమతులకు మనం డాలర్ల రూపంలో చెల్లించవలసినది 8 శాతం పెరుగుతుంది. పెట్రో ఉత్పత్తుల రేషనింగ్ ద్వారా సంపన్నుల వినిమయాన్ని అదుపు చేస్తే అప్పుడు వారి వినిమయం వేరే ఉత్పత్తులవైపు మరలుతుంది. ఉపాధి కూడా పెరగవచ్చు. అంతే కాదు, శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి, జీవన ప్రమాణాలు పడిపోకుండా నిలబడతాయి. కేవలం సంపన్నుల వినిమయాన్ని మాత్రమే రేషనింగ్ ద్వారా అదుపు చేస్తే దానివల్లే పెట్రో వినిమయం అవసరమైన మోతాదు మేరకు తగ్గిపోతుందని కూడా చెప్పలేము. ఇది అందరికీ వర్తించాలి. ఇక్కడ మోడీ ప్రకటించిన పొదుపును అందరూ పాటించేలా తప్పనిసరి చేయాలి. పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచడం గాని, తద్వారా కోట్లాదిమంది ప్రజల మీద భారాలను మోపడం కాని, దేశ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం పెరగడానికి దోహదపడుతుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడంతో, తక్కిన ఉత్పత్తుల వినియోగం బాగా తగ్గిపోయింది. పైగా వినియోగదారులే పెట్రో ధరల పెంపు భారాన్ని కూడా భరించవలసి వచ్చింది. దాంతో సర్వత్రా ద్రవ్యోల్బణ పరిస్థితులు నెలకొన్నాయి. ఢిల్లీలో కాలుష్యాన్ని కంట్రోల్ చేయడానికి వాహనాలపై ఆంక్షలు విధించారు. ఇప్పుడు పెట్రోల్ కోసం కూడా ఇలా అంక్షలు విధించి ప్రజలను భాగస్వాములను చేయాలి. తగిన పద్ధతిలో కట్టుదిట్టంగా దానిని అమలు చేయడం సాధ్యమే. ఇలా చయడంతో పాటు, కాలర్ల అమ్మకాలనపైనా ఆంక్షలు విధించాలి. దీంతో పెట్రో ఆదాతో పాటు, కాలుష్యం కూడా తగ్గగలదు. ఎన్నో ప్రత్యమ్నాయ పద్ధతులను అధ్యయనం చేయాల్సి ఉంది. అప్పుడే ధరల భారాన్ని ప్రజలపై పడకుండా చూడవచ్చు. నిల్వలు కరిగిపోకుండా చేయవచ్చు.



**డాక్టర్ కంచర్ల అచ్యుత రావు**
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

- పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు
- కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హార్ముజ్' జలసంధిని పూర్తిగా మూసివేత!



**న్యూఢిల్లీ, జూన్ 2:** పశ్చిమ ఆసియా (మిడిల్ ఈస్ట్)లో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లెబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని నిరసిస్తూ.. అమెరికాతో మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న దౌత్యపరమైన చర్చలను ఇరాన్ సోమవారం రద్దు చేసుకుంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'తస్నిమ్' ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు పూర్తిగా స్తంభించిపోవడంతో ఇరాన్ చర్చల బృందం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సదరు వార్తా సంస్థ పేర్కొంది. ఈ చర్చల నిలిపివేతపై ఇరాన్ ప్రతినిధులు స్పందిస్తూ.. "లెబనాన్‌లో ఇజ్రాయెల్ నిరంతరం సాగిస్తున్న అకృత్యాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. కాల్పుల విరమణ ఒప్పందానికి లెబనాన్ అంశం ఒక ముఖ్యమైన ముందస్తు షరతు. కానీ ఇప్పుడు లెబనాన్‌తో సహా అన్ని రంగాలలోనూ ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించింది. అందుకే మధ్యవర్తుల ద్వారా అమెరికాతో జరుపుతున్న చర్చలను, పత్రాల మార్పిడిని ఇరాన్ బృందం తాత్కాలికంగా నిలిపివేస్తోంది" అని తస్నిమ్ నివేదించింది. ఆక్రమిత ప్రాంతాల నుండి ఇజ్రాయెల్ దళాలు పూర్తిగా వెనక్కి వెళ్లాలని, అలాగే గాజా, లెబనాన్‌లలో సైనిక చర్యలను పూర్తిగా నిలిపివేయాలనే తమ డిమాండ్లు నెరవేరే వరకు అమెరికాతో దౌత్యపరమైన చర్చలను తిరిగి ప్రారంభించే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ నిర్ణయానికి కొద్దిసేపటి ముందే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ సోషల్ మీడియా వేదికగా అమెరికా, ఇజ్రాయెల్‌లను హెచ్చరించారు. లెబనాన్‌లో ఉద్రిక్తతలు పెంచడం అంటే.. అమెరికాతో కుదిరిన విస్తృత కాల్పుల విరమణ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని ఆయన స్పష్టం చేశారు. "ఇరాన్–అమెరికా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనేది నిస్సందేహంగా లెబనాన్‌తో సహా అన్ని రంగాలకు వర్తిస్తుంది. ఏదైనా ఒక రంగంలో దీనిని ఉల్లంఘిస్తే, అది అన్ని వైపులా ఉల్లంఘించినట్లే అవుతుంది. దీనివల్ల వచ్చే పరిణామాలకు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది." అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ పేర్కొన్నారు. అమెరికాతో దౌత్య సంబంధాలు తెంచుకోవడంతో పాటు, ఇరాన్ తన కూటమి దేశాలతో కలిసి అంతర్జాతీయంగా అత్యంత కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్'ను పూర్తిగా స్తంభించిపోయేలా చేయడానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు ప్రకటించింది. దీనితో పాటు ఎర్రసముద్రంలోని 'బాబ్ ఎల్ మండేబ్'జలసంధి లోనూ ఇతర వ్యూహాత్మక పంథాలను అస్త్రాలుగా మార్చి, ఇజ్రాయెల్ మరియు దానికి మద్దతు ఇస్తున్న దేశాలను ఆర్థికంగా, సైనికంగా 'శిక్షించాలని' ఇరాన్ కూటమి నిర్ణయించింది. గాజా, లెబనాన్‌లలో ఇజ్రాయెల్ క్రూరమైన ఆర్మీ ఆపరేషన్లను తక్షణమే ఆపాలని, లేదంటే ఈ ప్రతిఘటన మరింత తీవ్రంగా ఉంటుందని ఇరాన్ పట్టుబడుతోంది. ఈ పరిణామాల వల్ల అంతర్జాతీయ చమురు సరఫరాకు మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భారత్‌లో ఎబోలా టెన్షన్

**ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి**

**అప్రమత్తమైన భారత ప్రభుత్వం**




**న్యూఢిల్లీ, జూన్ 2:** కాంగో, ఉగాండా తదితర ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాధి వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలాలోని అత్యంత ప్రమాదకరమైన 'బుండిబుగ్యో' స్ట్రెయిన్ వేగంగా వ్యాపిస్తుండటంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా గైడ్‌లైన్స్ జారీ చేసింది. ముఖ్యంగా డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని భారతీయులను కోరినట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక ప్రకటన ద్వారా చెప్పింది. తాజా పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. మే 17, 2026న ఈ ఎబోలా వ్యాప్తిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్' గా ప్రకటించింది. అలాగే ఆఫ్రికా సీడీసీ సైతం దీనిని ఖండాంతర భద్రతా ముప్పుగా పరిగణించిందని 'ద హిందూ' పత్రిక తన నివేదికలో తెలిపింది. ఈ ప్రమాదకర పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మే చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పటిష్ఠ చర్యలు చేపట్టింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, విమానాశ్రయాల్లో పటిష్టమైన స్క్రీనింగ్, నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఇప్పటివరకు ఎబోలా (బుండిబుగ్యో స్ట్రెయిన్) కేసులు ఏవీ నమోదు కాలేదనీ, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ముందస్తు జాగ్రత్తగా అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్ తప్పనిసరి చేశారు. గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి నేరుగా వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించి వచ్చిన వారు కచ్చితంగా స్వీయ నిర్బంధంలో ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ గట్టిగా సూచించింది. ఒకవేళ ఆ ప్రయాణికులలో అకస్మాత్తుగా జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరేచనాలు, లేదా శరీరంలో ఎక్కడినుంచైనా అకారణంగా రక్తస్రావం కావడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే స్థానిక ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలి. సాయం కోసం వెంటనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ '1075' కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేసింది. సకాలంలో వైద్య సహాయం పొందడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, ఇతరులకు వ్యాధి సోకకుండా నిరోధించవచ్చని ది హిందూ రిపోర్ట్ చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పంపింది. ఆసుపత్రులలో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, పరీక్షల కోసం ల్యాబొరేటరీలను ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. విమానాశ్రయంలో ఎవరైనా అనుమానిత రోగులు గుర్తిస్తే వెంటనే వారిని ప్రత్యేక అంబులెన్సుల ద్వారా ఐసోలేషన్ సెంటర్లకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

# మరో రికార్డు దిశగా మోడీ

- 7 రోజుల్లో నెహ్రూ రికార్డుకు బ్రేక్
- వరుసగా అత్యధిక కాలం ప్రధానిగా కొత్త చరిత్ర
- జూన్ 10న ఎన్డీఏ ముఖ్యమంత్రుల సమావేశం
- చంద్రబాబు ప్రవేశపెట్టనున్న ప్రత్యేక తీర్మానం
- 9 వేల రోజుల పాలనా నాయకత్వానికి చేరువైన మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 2:** ప్రధాని నరేంద్ర మోడీ మరో చారిత్రాత్మక మైలురాయికి చేరువయ్యారు. మరో ఏడు రోజుల్లో భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న వరుసగా అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన రికార్డును అధిగమించనున్నారు. జూన్ 9 నాటికి మోడీ వరుసగా 4,398 రోజులు ప్రధానిగా కొనసాగి కొత్త రికార్డును నమోదు చేయనున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ 1952 మే 13న తొలి లోక్‌సభ ఎన్నికల అనంతరం ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత 1964 మే 27 వరకు వరుసగా 4,397 రోజుల పాటు ప్రధానిగా కొనసాగారు. ఇప్పుడు అదే రికార్డును మోడీ అధిగమించబోతున్నారు. 2014 మే 26న ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోడీ, 2019లో రెండోసారి, 2024లో మూడోసారి వరుస విజయాలు సాధించి పదవిలో కొనసాగుతున్నారు. ఈ చారిత్రాత్మక సందర్భంగా జూన్ 10న ఎన్డీఏ ముఖ్యమంత్రులు, మిత్రపక్షాల నేతల సమావేశం నిర్వహించేందుకు కూటమి సిద్ధమవుతోంది. మోడీ నాయకత్వంలో దేశం సాధించిన పురోగతి, కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన కీలక కార్యక్రమాలను ప్రశంసిస్తూ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించనున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానిగా మోడీ ఇప్పటికే అనేక రికార్డులను సొంతం చేసుకున్నారు. అత్యధిక కాలం పదవిలో కొనసాగిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా చరిత్ర సృష్టించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ పేరిట ఉన్న 2,272 రోజుల రికార్డును కూడా గతంలోనే అధిగమించారు. అలాగే వరుసగా మూడు సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా నిలిచారు. మోడీ రాజకీయ జీవితంలో మరో విశేషం కూడా ఉంది. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, 2014 మే వరకు ఆ పదవిలో కొనసాగారు. అనంతరం ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికైన ప్రభుత్వాలకు నిరంతరాయంగా నాయకత్వం వహిస్తూ సుమారు 9 వేల రోజుల పాలనా అనుభవాన్ని నమోదు చేశారు. దేశ రాజకీయ చరిత్రలో ఎన్నికైన ప్రభుత్వాలకు ఇంత సుదీర్ఘ కాలం నిరంతరాయంగా నాయకత్వం వహించిన నేతగా మోడీ కొత్త అధ్యాయాన్ని లిఖించబోతున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# సీబీఎస్ఈ అన్ స్క్రీన్ మార్కింగ్ వివాదం

**న్యూఢిల్లీ, జూన్ 2:** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆన్–స్క్రీన్ మార్కింగ్ కు సంబంధించిన వివాదం మరింత ముదురుతోంది. కోఎంప్ట్ ఎడ్యుటెక్ సంస్థకు కాంట్రాక్ట్ కేటాయించిన విధానంపై సీబీఎస్ఈ నుంచి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పూర్తి నివేదిక కోరింది. ఈ వ్యవహారంలో అవకతవకలు జరిగాయని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరించింది. కోఎంప్ట్ కు కాంట్రాక్టును కేటాయించేటప్పుడు అనుసరించిన విధానాలు, నిర్ణయం తీసుకునే పక్రియలో పాల్గొన్న అధికారులతో సహా, టెండర్ పక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని సీబీఎస్ఈని మంత్రిత్వ శాఖ కోరింది. తొలిసారిగా అమలు చేసిన ఆన్–స్క్రీన్ మార్కింగ్ విధానంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వేల ఫిర్యాదులు వచ్చాయి. కొన్ని సమాధాన పత్రాలు సరిగా స్కాన్ కాకపోవడం, పేజీలు కనిపించకపోవడం, మార్కుల లెక్కల్లో పొరపాట్లు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కొన్ని వేల జవాబు పత్రాలను తిరిగి మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాల్సి వచ్చింది . వివాదం రాజకీయ రంగు కూడా పులుముకుంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు (అఃఘాఇ బిఃనిటఃస ఇఃనీనిబిసనీలఃసబా). ఓఎస్ఎమ్ టెండర్ పక్రియలో మార్పులు చేసి కోఎంప్ట్‌కు అనుకూలంగా నిబంధనలను సడలించారని ఆరోపించారు. టెండర్ నిబంధనల్లో పలు మార్పులు జరిగాయని, దీంతో సంస్థకు అర్హత లభించిందని ఆయన పేర్కొన్నారు.



# తెలుగు ప్రజల హృదయేశ్వరి 'మల్లీశ్వరి'

తెలుగు చలనచిత్ర చరిత్రలో స్వర్ణ యుగానికి చెందిన గొప్ప చిత్రంగా మల్లీశ్వరి ఖ్యాతి గాంచింది. ఆ సినిమా భారతదేశం లోనే కాక ఇతర దేశాలలో కూడా చాలా రోజుల పాటు ప్రదర్శింప బడింది. రాచరికపు ఆడంబరాలను, ఆచారాలను చిత్రించినా ఆ సినిమా కమ్యూనిస్టు దేశమైన చైనా లోనే వంద రోజులకు పైగా ఆడింది. ఆ సినిమాకు మాటలు, పాటలు, కళ, నటన, సంగీతం, ఛాయా గ్రహణం, ఎడిటింగులతో సహా అంతా తానై బి.ఎన్.రెడ్డి నడిపించినవే. అందుకే కృష్ణశాస్త్రి "మల్లీశ్వరి సృష్టిలో మేమంతా నిమిత్త మాత్రులం. బి.ఎన్.రెడ్డి దీనికి సర్వస్వం." అన్నారు. శ్రీకృష్ణదేవ రాయలంటే ఆరాధనాభావమున్న, ఆంధ్రాంగ్ల సాహిత్యాలను విస్తృతంగా అధ్యయనం చేసిన బి.ఎన్.రెడ్డి రాయలవారి మీద ఒక సినిమా తీయాలని సంకల్పించారు. బి.ఎన్. తమ తొలి సినిమా 'వందేమాతరం' షూటింగు కోసం హంపి ప్రాంతానికి వెళ్ళినప్పటి నుండి అందుకు తగిన కథ కోసం వెదుకుతూనే ఉన్నారు. ఇల్లస్ట్రేటెడ్ వీక్లీలో వచ్చిన ఒక కథ, బుచ్చిబాబు వ్రాసిన "రాయల కరుణ కృత్యం" నాటిక కలిపి దేవులపల్లి కృష్ణశాస్త్రి చేత "మల్లీశ్వరి" స్క్రిప్టుగా అభివృద్ధి చేశారు. అయితే బుచ్చిబాబు పేరు కథా రచయితగా సినిమాలో స్థానం కల్పించ లేదు. 1951 డిసెంబర్ 20న విడుదలైన చిత్రం వాహినీ వారి మల్లీశ్వరి. ఇది దేవులపల్లి వారి తొలి సినిమా. అయన పాటలు – మాటలు, ర'సాలూరు' రాజేశ్వర రావు కమ్మని బాణీలు, ఎన్.టి.ఆర్., భానుమతిల అద్భుత నటన, ఘంటసాల – భానుమతి గార్ల విలక్షణమైన గాన పటిమ అన్నీ కలబోసిన రాగేశ్వరి మల్లీశ్వరి. శ్రీ కృష్ణ దేవరాయలు పాలించే విజయ నగరానికి సమీపాన నివసించే పల్లెటూరి యువ ప్రేమికులు మల్లి, నాగరాజు. తెలియక వెటకారానికి, మారువేషంలో వున్న రాయలు, పెద్దనలతో రాణివాసం పల్లకి కోరి, తద్వారా ప్రేమికులు విడిపోయి, విరహ వేదన అనుభవిస్తారు. అలనాడు మహాకవి కాళిదాసు ప్రేమికుల సంకేతాలను 'మేఘ సందేశం' గా రచించగా, ఈ చిత్రంలో నాయికా నాయకుల నడుమ తొణికిసలాడే ప్రణయ స్పందనా తరంగాలను 'ఆకాశ వీధిలో హాయిగా' తేలియాడే మబ్బు తునకతో పంపారు కృష్ణ శాస్త్రి. అంతేకాదు ఈ మల్లీశ్వరి మేఘమాల నిజంగానే దేశదేశాలు తిరిగింది, చైనాతో సహా. సాలూరికి ఇష్టమైన చక్కని ఈ పాటను రాగ మాలిక గా భీంపలాస్, కీరవాణి, హంసానంది రాగాలలో కూర్చి ఘంటసాల, భానుమతి గార్లతో అందాల ఓ మేఘమాల పాట పాడించారు సాలూరు వారు.

నందమూరి తారక రామారావు, భానుమతి, సురభి కమలాబాయి, బేబీ మల్లిక, మాస్టర్ వెంకటరమణ, న్యాపతి రాఘవరావు, ఋష్యేంద్ర మణి, శ్రీవాత్సవ, కుమారి, వంగర, కమలాదేవి తదితరులు తమ పాత్రలలో ఒదిగి పోయారు. చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు పరిపాలన నేపథ్యంలో ఈ చిత్ర కథ నడుస్తుంది. అప్పటి రాజవిధానం ప్రకారం రాజాంతః పురంలో పని చేయడానికి ఇష్టపడిన యువతులను వారింటికి పల్లకీ పంపి, వారి కుటుంబానికి ధన కనక బహుమానాలు ఇచ్చి, రాజాస్థానా నికి పిలిపించే వారు. కాని ఒకసారి అంతఃపురంలో చేరిన యువతు లకు బయటి మగవారితో సంబంధాలు నిషిద్ధం. ఈ నియమాన్ని అతిక్రమించిన వారికి ఉరిశిక్ష వేసేవారు. చిత్రంలో పాటలు అన్నీ విశేషంగా జనాదరణ పొందాయి. లంబోదర లకుమికరా – పురందర దాసు కీర్తన; కోతీ బావకు పెళ్ళంట, కోవెల తోట విడిదంట; పిలచిన బిగువటరా ఔరౌరా; ఔనా! నిజమేనా! మరతునన్నా మరువలేను; ఉషా పరిణయం యక్షగానం– కమలాదేవి, భానుమతి, పరుగులు తీయాలి, గిత్తలు ఉరకలు వేయాలి; మనసున మల్లెల మాలలూగెనే; ఆకాశ వీధిలో హాయిగా ఎగిరేవు ; ఎన్నినాళ్ళకీ బతుకు పండెనో, ఎంత హాయి ఈ రేయి నిండెనో; ఝుం ఝుం ఝుం తుమ్మెదా తుమ్మెదా తదితర పాటలు చిరస్థాయిగా నిలిచిపోయాయి. ఒక సంప్రదాయ గానం, మరొక పురందరదాసు కీర్తన (గణేశ ప్రార్థన) తప్పించి మిగిలినవన్నీ దేవులపల్లి కృష్ణశాస్త్రి రచనలే. స్త్రీలను ఆకర్షించేందుకు భక్తి పాటలను ఏదో విధంగా చొప్పించే రోజుల్లో ఈ సినిమాలో టైటిల్స్ శ్రీగణనాథం అనే గీతం తప్ప మిగతా పాటలన్నీ సినిమాకు ముఖ్య కథాంశమైన అనురాగం, ప్రణయం, రెండవ థీం అయిన విజయనగర వైభవం చుట్టూ ఉండేలా రూపొందించారు. మొత్తం పాటల స్వరకల్పనకు ఆరు నెలల కాలం పట్టింది సినిమాలో మల్లీశ్వరి నాగరాజు ముందు ప్రదర్శించిన నృత్య గానాలను మారువేషంలో చూసిన అల్లసాని పెద్దన ఆశువుగా ఆమెను మెచ్చుకుంటూ ఓ పద్యం చెప్పే సన్నివేశం ఉంది. అల్లసాని పెద్దన రాసినట్లుగా అల్లిక జిగిబిగితో రావాలన్న జాగ్రత్త వల్ల కృష్ణశాస్త్రితో 108 పద్యాలు రాయించుకుని అందులో ఒక్కటి ఎంపిక చేసుకున్నారు బి.ఎన్.రెడ్డి. మల్లీశ్వరి చలనచిత్రం ద్వారా చిత్రరంగానికి ప్రముఖ కవి, భావకవితోద్యమంలో ముఖ్యుడైన దేవులపల్లి కృష్ణశాస్త్రిని పరిచయం చేశారు. ఈ చిత్రాన్ని సర్వేపల్లి రాధాకృష్ణ చూశారు. ఆయన గమనించిన విషయం – చిత్రంలో మల్లి, నాగరాజులు, మారువేషంలో ఉన్న రాయలవారిని కలిసింది పెద్దవర్షం వచ్చిన కారణంగా. ఐతే రాయలవారు వీరితో మాట్లాడి తిరిగి వెళ్ళిపోయే సమయంలో గుర్రాల స్వారీ వల్ల ధూళి రేగుతుంది. ఇది ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# సైకిల్ సామాన్యుని రవాణా సాధనం

## నేడు ప్రపంచ సైకిల్ దినోత్సవం



సైకిల్ మానవ జీవితంతో మమేకమైన ముఖ్యమైన వాహనం. మామూలుగా మనిషి పరుగెత్తే వేగం కంటే ఆరు రెట్ల వేగంతో ఇది ప్రయాణం చేయగలదు. దాని బరువు కంటే డజను రెట్ల బరువును మోసుకెళ్ళ గలదు. శబ్దం చేయకుండా ఇది ప్రయాణం చేయగలదు. ప్రధానంగా రోడ్డు ఉన్నా లేకున్నా, అన్ని రకాల రోడ్లపై వెళ్ళటం, ఎక్కడైనా సరే ఆపడానికి వీలుండటం కారణాలుగా అనేక దేశాల్లో సామాన్య మానవునికి అందుబాటులో ఉండే సాధారణ, రవాణా సాధనంగా సైకిలు పరిగణించ బడుతోంది. ఇది బహుళ ప్రయోజనకారి. ప్రయాణానికి, వ్యాయమానికి, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగ పడుతుంది. ఒకప్పుడు పనులను వేగవంతం, సులభ తరం చేయడంలో దీని పాత్ర ఎంతో ముఖ్యంగా ఉండేది. సైకిల్ సరళమైన, సరసమైన, పర్యావరణ అనుకూల రవాణా సాధనం. వైద్య, ఆరోగ్య పరంగా, క్రీడలు నిర్వహించేందుకు కూడా ఉపయోగిస్తుంటారు. ప్రస్తుతం మారుతున్న ఆధునిక కాలంలో సైకిల్ వాడకం గణనీయంగా తగ్గి పోయింది. ఎన్నెన్నో సౌకర్యాలు వచ్చి సైకిల్ వాడకం మరుగున పడిపోయింది. ప్రపంచ సైకిల్ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 3న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించ బడుతుంది. సైకిల్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం నిర్వహణ కోసం 2016వ సంవత్సరం నుంచి ప్రపంచ సైక్లింగ్ అలయెన్స్ (డబ్ల్యూసీఏ), ఐరోపా సైక్లిస్ట్స్ సమాఖ్య (ఈసీఎఫ్)లు ఐక్యరాజ్య సమితిని విజ్ఞప్తి చేశాయి. 2018, ఏప్రిల్ లో 193 దేశాలు పాల్గొన్న ఐక్యరాజ్య సమితి 72వ సాధారణ సదస్సులో ఈ తీర్మానాన్ని ఆమోదించ బడింది.

సైకిలు ఒక సాధారణమైన రవాణా సాధనము. ఇది మానవ శక్తితో నడపబడే రెండు చక్రాల వాహనము. దీనిని 19వ శతాబ్దంలో ఐరోపాలో మొదటి సారిగా ఉపయోగించారు. ప్రపంచంలో ప్రస్తుతం చైనాలో సైకిలు ఉపయోగం ఎక్కువగా ఉంది. విశ్వవ్యాప్తంగా ఇంచుమించు ఒక బిలియను సైకిళ్ళు ఉపయోగంలో ఉన్నట్లు అంచనా ఇవి మనుషులకు బొమ్మలు, వ్యాయామంలో, మిలటరీ, పోలీస్, సమాచార సరఫరా మొదలైన వివిధ రకాలుగా ఉపయోగ పడుతున్నాయి. సైక్లింగ్ ఒక రకమైన క్రీడ. రిక్షా ఒకరకమైన మూడు చక్రాల సైకిలు. సైకిలును మరింత చిన్నగానూ, వేగంగా పోయే లాగానూ చేయటంలో లాసన్ అనే ఇంగ్లండు దేశీయుడు కృతకృత్యుడయ్యాడు. రెండు చక్రాల నడుమ క్రాంక్ నీ, ఫెడల్ నీ తొలిసారిగా అమర్చింది ఇతడే. ఫెడల్ ని తొక్కినప్పుడు తొక్కేవాడి కాళ్ళ శక్తిని ఫెడల్ లకు అమర్చిన గేర్ చక్రం నుంచి వెనక ఇరుసు వద్ద ఉన్న చిన్న గేర్ చక్రానికి అందించటం కోసం స్వీడన్ కి చెందిన హాన్స్ రెనాల్డ్ ఒక గొలుసును వాడాడు. క్రమంగా చక్రాలకు స్పోక్ లు, బాల్ బేరింగులు, గేర్ లు, కూర్చోవడానికి స్ప్రింగ్ సీటు కనుక్కోబడ్డాయి. 1890 లో పెద్ద ఎత్తున సైకిళ్ళను తయారు చేయటంమొదలయ్యే సరికి అవి ఇంచుమించు ప్రస్తుతం వాడుతున్న నమూనా ప్రకారమే ఉండేవి. అయితే వాటికి అప్పట్లో టైర్లు మాత్రం లేవు. ప్రముఖ చిత్రకారుడు లియొనార్డో డావిన్సీ సైకిలును పోలిన రఫ్ స్కెచ్ లు కొన్ని గీశాడు. 1690 లో ఫ్రాన్సు జాతీయుడు దిసీవ్రాక్ సైకిలులాంటి వాహనాన్ని తొలిసారిగా రూపొందించాడు. దాన్ని "హాబీ హార్స్" అని పిల్చేవారు. దానికి పెడల్స్ లేవు. 1840 లో స్కాట్లాండు జాతీయుడైన కిర్క్ పాట్రిక్ మాక్మిలన్ పెడల్స్ ను జతచేసి నిజమైన సైకిలు రూపును కల్పించాడు. తర్వాత కొన్ని మార్పులకు గురిఅయి 1900 సంవత్సరంలో ఆధునికమైన సైకిలు తయారైంది. ఇది ఇప్పటి సైకిలు మాదిరే ఉండేది. రహదారి భద్రతను మెరుగుపరచడానికి, పాదచారులు భద్రతను కాపాడటానికి సైకిల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోంది. శారీరక శ్రమను బలోపేతం సామాజిక దూరాలను సులభతరం చేయడానికి ఉపయోగ పడుతుంది. సైక్లింగ్ కావల్సిన ఉత్తమ పద్ధతులను, సరైన మార్గాలను అవలంబించేలా సభ్య దేశాలను ప్రోత్సహిస్తోంది. డయాబెటిస్ ఉన్నవారికి ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించడానికి ప్రపంచ సైకిల్ దినోత్సవం కృషిచేస్తోంది.

ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ స్వచ్ఛంద సంస్థలు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ సైకిల్ వాడకంపై, సైక్లింగ్ చేయడంవల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కలిగిస్తాయి. సమాజంలో సైక్లింగ్ సంస్కృతి తెర మరుగు కాకుండా చేయడానికి, ప్రోత్సహించడానికి కావాల్సిన ఉత్తమ పద్ధతులను సరైన మార్గాలను అవలంబించేలా సభ్య దేశాలను ప్రోత్సహిస్తుంది. రహదారి భద్రతను మెరుగు పర్చడానికి సభ్య దేశాలను ప్రోత్సహించడమే కాకుండా పాదచారుల భద్రతను కాపాడడానికి సైకిల్ వాడకాన్ని ఎంతో ప్రోత్సహిస్తుంది. పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజు పెరుగుతున్న నేపథ్యంలో సైకిళ్లు కొనేందుకు, సైకిళ్లపై వెళ్లేందుకు ఇప్పటికి కొందరు ఆసక్తి చూపిస్తున్నారు. తాము వాడుకున్న సైకిళ్లను అపురూపమైన వస్తువులుగా నేటికీ భద్రంగా దాచి ఉంచిన వారూ ఉన్నారు. తాత, తండ్రుల నుంచి సైకిల్ రిపేరు జీవనోపాధిగా, కుటుంబ పోషణ చేస్తున్న వారెందరో ఇప్పటికీ ఉ న్నారు. సైకిల్ తొక్కడం వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి. శారీరక వ్యాయమానికి సైకిల్ తొక్కడం ఎంతో మంచిది. బీపీ, మధుమోహం లాంటి వ్యాధులు దరిచేరకుండా ఉ ంటాయి. రోజుకు ఐదారు కిలోమీటర్లు సైకిల్ తొక్కినట్లయితే ఆరోగ్యానికి ఎంతో మంచిదని నిపుణులు సూచిస్తుంటారు. అంతేకాదు సైకిల్ తొక్కడం వల్ల శరీరం హుషారుగా పని చేస్తుంది. మానసిక ఉల్లాసం కలుగుతుంది. ఆరోగ్యం పది కాలాల పాటు పదిలంగా ఉంటుందని చెబుతుంటారు పెద్దలు. సైకిలు బొమ్మను ఒక ఎన్నికల గుర్తుగా భారతదేశంలో ఎన్నికల సంఘం వాడుతున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సమాజ్ వాది పార్టీ లకు ఎన్నికల గుర్తుగా సైకిలు బొమ్మ ఇవ్వబడింది.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# ఆధునిక శరీర ధర్మశాస్త్ర పితామహుడు విలియం హార్వే

## నేడు విలియం హార్వే వర్ధంతి



శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతి గురించి చాలా కాలం క్రితమే పరిశోధించి, భావి వైద్యులకు అపూర్వ విజ్ఞానాన్ని అందించిన గొప్ప శాస్త్రవేత్త విలియం హార్వే. మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెలతో పోల్చి చూసి శాస్త్ర బద్ధంగా అందజేసిన ఘనత విల్లియం హార్వేకు దక్కుతుంది. శరీరం ద్వారా రక్త ప్రసరణను కనుగొన్న మొదటి పరిశోధకుడు. శరీరంలో రక్త ప్రసరణను సరిగ్గా వివరించి, విలియం హార్వే, ధమనులు మరియు సిరలు పూర్తి సర్క్యూట్ ను ఏర్పరుస్తాయని చూపించాడు. సర్క్యూట్ గుండె వద్ద మొదలై గుండెకు తిరిగి వెళు తుందని అపూర్వ పరిశోధనల ఫలితాలను రుజువు పరిచాడు. మానవ శరీరంపై ఆసక్తి పెంచుకున్న హార్వే అనేక జంతువుల శరీర అంతర్భాగాలను క్షుణ్ణంగా పరిశీలించి గుండెకు, రక్త ప్రసరణ వ్యవస్థ కు సంబంధించి లోతుగా అధ్యయనం చేసిన క్రమంలో గుండె పనితీరు, రక్త ప్రసరణ విధానాలను గమనించాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టు కుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్పగలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు.

విలియం హార్వే (ఏప్రిల్ 1, 1578 – జూన్ 3, 1657) ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వైద్యశాస్త్రవేత్త. గుండె పనిచేసే తీరును, శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతిని చాలా క్రితమే వివరించి నేటి వైద్యులకు మార్గదర్శకుడయ్యాడు. నేడు హృదయం గురించి అందరికీ తెలుసు. రక్త ప్రసరణ వ్యవస్థ మొత్తం ఎలా నడుస్తుందో చెప్పగలుగుతున్నారు. అదే 16 వ శతాబ్దం వరకు గుండె గురించి దేవునికి తప్ప మానవ మాత్రులకు ఏమీ తెలియదు అని భావించే వారు. విలియం హార్వే ఇంగ్లండులోని ఫోక్స్టోన్‌లో 1578 ఏప్రిల్ 1న సంపన్నుడైన పట్టణ మేయరుకు పదిమంది సంతానంలో ఒకడిగా పుట్టాడు. పదిహేనవ యేట కేంబ్రిడ్జిలోని సైన్స్ కాలేజీలో చేరాడు. పట్టభద్రుడయ్యాడు. ఆపై వైద్య విద్య కోసం ఇటలీలోని పాడువా వైద్య విద్యాలయంలో చేరాడు. అక్కడ హరోనిమస్ ఫాబ్రీసియస్ అనే ప్రముఖ వైద్య శాస్త్రజ్ఞుని వద్ద శిష్యరికం చేశాడు. 1602 లో వైద్య శాస్త్రంలో పట్టా పుచ్చు కొనటమే కాకుండా ప్రత్యేకమైన యోగ్యతా పత్రాన్ని పొంద గలిగాడు. అక్కడి నుంచి లండన్ తిరిగి వచ్చాక ఇంగ్లండ్ రాజు మొదటి ఛార్లెస్ కొలువులో ఆస్థాన వైద్యుడిగా నియమితు డయ్యాడు. అంతటి హోదాలో ఉన్న సంపన్నులు ఎవరైనా విలాసంగా జీవితం గడిపేస్తారేమో కానీ, విలియం హార్వే మాత్రం కొత్త విషయాలు తెలుసు కోడానికి పరిశోధకుడిగా మారాడు. గుండెకు సంబంధించిన సందేహాలు మాత్రం ఆయనను వదలలేదు. గుండె నుండి బయలు దేరిన రక్తం రక్త నాళాలలో అటూ ఇటూ ప్రవహించి చివరికి హరించుకు పోతుందే తప్ప మళ్లీ గుండెను చేరదు అనే వాదంలో నిజం ఉన్నట్లు హార్వేకు తోచలేదు. పెద్ద పెద్ద సిరలలో కవాటాలు ఎందుకు ఉంటాయనే తపన కూడా ఆయనలో బయలు దేరింది. 1615 లో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్ లో ఆయన లెక్చరర్ గా నియమింప బడ్డాడు. చేపలు, కప్పలు, కోళ్ళ పిండాలను జాగ్రత్తగా పరిశీలిస్తూ వాటి రక్త ప్రసరణ గురించి ఎంతో క్షుణ్ణంగా అధ్యయనం చేయ సాగాడు. గుండె ముడుచు కోవటం వల్ల రక్తం ధమనుల ద్వారా రక్త నాళాలకు వెళుతుందని తెలుసు కున్నాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. గుండెలో నాలుగు గదులు ఉంటాయని, ధమనుల ద్వారా గుండె లోని రక్తం బయటికి పంప్ చేయ బడుతుందని, సిరల ద్వారా కవాటాలు రక్తాన్ని గుండె వైపుకి వెళ్ళనిస్తాయే కాని గుండె లోంచి రక్తాన్ని వెలుపలికి రానివ్వవని తెలుసు కున్నాడు. ఒక అర గంటలో శరీరంలో ఉన్న మొత్తం రక్తం గుండె నుండి వెలువడే రక్తమే ఎక్కువగా ఉ ంటుందని నాడీ వేగం, గుండె స్పందించే రేటు ఆధారంగా నిర్ధారించుకో గలిగాడు. చనిపోయిన ఖైదీల శరీరాలను అడుగడుగునా పరిశీలించడం ద్వారా గుండె ఒక పంపులాగా పనిచేస్తుందని, శరీరంలో సిరలు, ధమనుల ద్వారా రక్తం వలయా కారంలో ప్రవహిస్తుందని తెలుసు కున్నాడు. రక్తం ప్రవహించే మార్గంలో వాల్వులు ఎలా పనిచేస్తాయో కనిపెట్టాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్ప గలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు.

1628 లో, 50 సంవత్సరాల వయస్సులో, హార్వే తన పరిశోధనా ఫలితాలను ప్రచురించాడు – సాధారణంగా దీనిని డి మోటో కార్డిస్ – ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అని పిలుస్తారు. ఆంగ్లంలో అనాటమికల్ స్టడీస్ ఆన్ ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అండ్ బ్లడ్ ఇన్ యానిమల్స్ అంటారు. ఈ ప్రచురణ వైద్య శాస్త్ర చరిత్రలో అపూర్వమైనది. పరిశోధనల ద్వారా వచ్చిన ఫలితాలను మళ్ళీ పరిశోధనల ద్వారానే రూఢి పరచాలనే శాస్త్రవాది హార్వే. ఈ పుస్తకం ప్రచురించిన మూడు సంవత్సరాల తరువాత హార్వే మొదటి చార్లెస్ మహారాజుకు రాజ వైద్యునిగా నియమించ బడ్డాడు. కానీ రాజకీయ విపరిణామాల కారణంగా హార్వే లండన్ విడిచి పెట్టవలసి వచ్చింది. అప్పుడే కొంతమంది దుండగులు హార్వే ఇంటిలో లేని సమయం చూచి ఆయన నాలుగు దశాబ్దాలుగా సేకరించిన దాచుకున్న అమూల్యమైన విజ్ఞాన సంపద నంతా నాశనం చేశారు. అయినా హార్వే బాధ పడలేదు. నిరాశతో క్రుంగిపోలేదు. ప్రత్యుత్పత్తి, పిండాభివృద్ధి అంశాల మీద జీవితమంతా పరిశోధించాడు. 1651 లో "ఎక్సర్ సైజస్ ఆన్ ది జనరేషన్ ఆఫ్ ఆనిమల్స్" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ఈ పుస్తకం ప్రతులు అతి త్వరిత గతిలో అమ్ముడైపోయి కొత్త చరిత్రను సృష్టించాయి. హార్వే 1657 సంవత్సరం జూన్ 3 న మరణించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494



# బంగారం ధరలు స్థిరం

## వెండి రేట్లలోనూ మార్పులేదు

**హైదరాబాద్, జూన్ 2 :** పసిడి కొనుగోలు చేయాలనుకునే వారికి ఊరటనిచ్చే పరిస్థితులు కొనసాగుతున్నాయి. గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు మంగళవారం స్థిరంగా నమోదయ్యాయి. సోమవారం భారీగా తగ్గిన ధరలు ఈ రోజు ఎలాంట మార్పు లేకుండా కొనసాగడం కొనుగోలుదారులకు సానుకూల సంకేతంగా భావిస్తున్నారు. సోమవారం 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధరపై రూ.820 తగ్గగా, 22 క్యారెట్ల బంగారంపై రూ.750, 18 క్యారెట్ల బంగారంపై రూ.610 తగ్గుదల నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో ధరల కదలికలు, డాలర్ మారకపు విలువల్లో మార్పులు, పెట్టుబడిదారుల కొనుగోలు ధోరణులు బంగారం ధరలపై ప్రభావం చూపుతున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మంగళవారం ఉదయం 10 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,56,220 వద్ద కొనసాగుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,43,200గా ఉండగా, 18 క్యారెట్ల బంగారం ధర రూ.1,17,170 వద్ద స్థిరంగా ఉంది రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో కూడా బంగారం ధరలు ఇదే స్థాయిలో కొనసాగుతున్నాయి. విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, వరంగల్, ఖమ్మం, కడప, అనంతపురం వంటి ప్రాంతాల్లోనూ ధరల్లో ఎలాంటి మార్పు కనిపించలేదు. దీంతో ఇటీవల ధరలు మరింత పెరుగుతాయేమోనని ఎదురుచూస్తున్న వినియోగదారులు ప్రస్తుతం కొనుగోళ్లపై దృష్టి సారిస్తున్నారు. ఇక వెండి ధరల విషయానికి వస్తే, మంగళవారం వెండి రేట్లు కూడా స్థిరంగానే కొనసాగాయి. హైదరాబాద్ మార్కెట్‌లో 100 గ్రాముల వెండి ధర రూ.29 వేల వద్ద ఉండగా, కిలో వెండి ధర రూ.2.90 లక్షలుగా నమోదైంది. గత కొన్ని రోజులుగా వెండి ధరల్లో కూడా పెద్దగా హెచ్చుతగ్గులు కనిపించకపోవడం గమనార్హం. వచ్చే రోజుల్లో అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, అమెరికా వడ్డీ రేట్ల నిర్ణయాలు, డాలర్ బలహీనత లేదా బలపాటు, భౌగోళిక రాజకీయ పరిణామాలు బంగారం, వెండి ధరల దిశను నిర్ణయించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ధరలు స్థిరంగా ఉండటంతో ఆభరణాల కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న వినియోగదారులకు ఇది అనుకూల సమయంగా భావిస్తున్నారు.

# వాణిజ్య గ్యాస్ ధరల మోత.. సామాన్యులకు మాత్రం ఊరట

**న్యూఢిల్లీ, జూన్ 2 :** దేశవ్యాప్తంగా వాణిజ్య అవసరాల కోసం వినియోగించే ద్రవీభవన పెట్రోలియం వాయువు సిలిండర్ల ధరలను చమురు మార్కెటింగ్ సంస్థలు మరోసారి పెంచాయి. అయితే గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పులు చేయకపోవడంతో సాధారణ వినియోగదారులకు కొంత ఉపశమనం లభించింది. కొత్త ధరలు జూన్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి. తాజా సవరణల ప్రకారం రాజధాని ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరపై రూ.42 పెంపు జరిగింది. దీంతో ఒక్కో సిలిండర్ ధర రూ.3,113.50కు చేరుకుంది. కోల్‌కతాలో రూ.53.50 పెరగడంతో అక్కడి ధర రూ.3,255.50కు చేరింది. ముంబై, చెన్నై, హైదరాబాద్‌తో పాటు దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో కూడా ధరలను పెంచారు. అలాగే ఐదు కిలోల స్వేచ్ఛా వాణిజ్య సిలిండర్ ధరను రూ.11 పెంచడంతో ఢిల్లీలో అది రూ.821.50కు చేరింది. అయితే గృహ వినియోగదారులకు ఉపయోగపడే సబ్సిడీ, సాధారణ వంటగ్యాస్ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. దీంతో కుటుంబాల నెలవారీ ఖర్చులపై అదనపు భారం పడకుండా ప్రభుత్వం, చమురు సంస్థలు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అంతర్జాతీయ విమానయాన రంగానికి ఊరటనిస్తూ విమాన టర్బైన్ ఇంధనం ధరలను సుమారు 2.7 శాతం మేర తగ్గించారు. ఈ తగ్గింపు ప్రధానంగా విదేశీ విమాన సర్వీసులకు వర్తించనుంది. అయితే దేశీయ విమానయాన సంస్థలకు వర్తించే ఇంధన ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ ఇంధన సరఫరా వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో ఇంధన నిల్వలను బలోపేతం చేసేందుకు ఈ ధరల సవరణలు చేపట్టినట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ప్రపంచ మార్కెట్‌లో ముడి చమురు ధరల హెచ్చుతగ్గులు, సరఫరా భద్రత వంటి అంశాలు కూడా ఈ నిర్ణయాలపై ప్రభావం చూపినట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరల పెంపు ప్రభావం ముఖ్యంగా హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, క్యాటరింగ్ సంస్థలు మరియు చిన్న ఆహార వ్యాపారాలపై పడే అవకాశం ఉంది. వారి నిర్వహణ వ్యయాలు పెరగడంతో కొన్ని ప్రాంతాల్లో ఆహార పదార్థాల ధరలపై కూడా ప్రభావం కనిపించే అవకాశముందని వ్యాపార వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే గృహ వినియోగ సిలిండర్ల ధరలు యథాతథంగా ఉండటం వల్ల సామాన్య కుటుంబాలకు మాత్రం తక్షణ భారం తప్పిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# మారుతీకి రికార్డు అమ్మకాలు

**న్యూఢిల్లీ, జూన్ 2 :** దేశీయ ఆటోమొబైల్ రంగంలో అగ్రగామిగా కొనసాగుతున్న మారుతీ సుజుకీ ఇండియా మరో అరుదైన మైలురాయిని అధిగమించింది. గత మే నెలలో సంస్థ చరిత్రలోనే అత్యధిక నెలవారీ వాహన విక్రయాలను నమోదు చేసి కొత్త రికార్డు సృష్టించింది. అన్ని విభాగాల వాహనాలను కలిపి మొత్తం 2 లక్షల 42 వేల 688 యూనిట్ల విక్రయాలు సాధించడం ద్వారా భారతీయ వాహన రంగంలో తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించింది. భారతదేశంలో ప్రస్తుతం తీవ్రమైన పోటీ నెలకొన్నప్పటికీ, వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మారుతీ సుజుకీ ఈ స్థాయి అమ్మకాలు సాధించడం విశేషంగా మారింది. ముఖ్యంగా కుటుంబ అవసరాలకు అనుగుణంగా ఉండే ప్రయాణికుల కార్లు, క్రీడోపయోగ వాహనాలు, బహుళ ప్రయోజన వాహనాలకు మార్కెట్లో పెరుగుతున్న డిమాండ్ ఈ విజయానికి ప్రధాన కారణంగా నిలిచింది. విక్రయాల గణాంకాలను పరిశీలిస్తే, చిన్న కార్లు మరియు సెడాన్ విభాగంలో మారుతీకి చెందిన ప్రముఖ నమూనాలు అత్యధిక ఆదరణ పొందాయి. బాలెనో, స్విఫ్ట్, డిజైర్, వాగన్ ఆర్ వంటి ప్రజాదరణ పొందిన కార్లు కలిపి 1 లక్ష 90 వేల 337 యూనిట్ల విక్రయాలను నమోదు చేశాయి. మధ్యతరగతి కుటుంబాలకు అనువైన ధరలు, అధిక ఇంధన సామర్థ్యం, తక్కువ నిర్వహణ ఖర్చు, విశ్వసనీయ పనితీరు వంటి అంశాలు ఈ కార్లకు భారీ డిమాండ్ తీసుకువచ్చాయి. ఇక క్రీడోపయోగ వాహనాల విభాగంలో కూడా సంస్థ దూసుకుపోయింది. బ్రెజా, గ్రాండ్ విటారా, ఎర్టిగా, ఎక్స్‌ఎల్-6, జిమ్నీ వంటి వాహనాలు వినియోగదారులను ఆకట్టుకున్నాయి. ఈ విభాగంలో మొత్తం 79 వేల 267 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. ఆధునిక సాంకేతికత, ఆకర్షణీయమైన రూపకల్పన, మెరుగైన భద్రతా సదుపాయాలు, కుటుంబ ప్రయాణాలకు అనువైన విశాలమైన అంతర్గత స్థలం ఈ వాహనాల విజయానికి బలంగా నిలిచాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి మహానగరాల వరకు విస్తరించిన విక్రయ కేంద్రాలు, సేవా కేంద్రాల వ్యవస్థ కూడా సంస్థ విజయానికి ముఖ్య కారణంగా నిలుస్తోంది. వాహనం కొనుగోలు చేసిన తర్వాత కూడా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా మారుతీ మార్కెట్లో విశ్వాసాన్ని పెంచుకుంది. విడిభాగాల సులభ లభ్యత, తక్కువ నిర్వహణ వ్యయం, అధిక పునర్విక్రయ విలువ వంటి అంశాలు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. దేశీయ వాహన పరిశ్రమలో వినియోగదారుల అభిరుచులు మారుతున్నప్పటికీ, వాటికి అనుగుణంగా కొత్త నమూనాలను ప్రవేశపెడుతూ మారుతీ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. సాంకేతికత, నాణ్యత, వినియోగదారుల అవసరాల మధ్య సమతుల్యతను పాటించడం సంస్థ విజయ రహస్యంగా పరిశ్రమ నిపుణులు పేర్కొంటున్నారు. మే నెలలో నమోదైన ఈ చారిత్రక విక్రయాలు సంస్థ భవిష్యత్ వృద్ధికి మరింత బలాన్ని చేకూర్చనున్నాయి. పండుగల సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో, కొత్త వాహనాల కొనుగోళ్లపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతుండటంతో రాబోయే నెలల్లో కూడా మారుతీ సుజుకీ మరిన్ని రికార్డులు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# యూపీఐతో పీఎఫ్ డబ్బులు క్షణాల్లోనే ఖాతాలోకి!




**న్యూఢిల్లీ, జూన్ 2 :** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కలిగించే శుభవార్త అందించింది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది పీఎఫ్ ఖాతాదారులు ఇకపై తమ భవిష్య నిధి ఖాతాల్లోని అర్హత ఉన్న మొత్తాన్ని యూపీఐ ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసుకునే అవకాశం పొందనున్నారు. ఈ కొత్త వ్యవస్థకు సంబంధించిన సాంకేతిక పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయని, త్వరలోనే సేవలను ప్రారంభించనున్నట్లు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా వెల్లడించారు. ప్రస్తుతం పీఎఫ్ ఖాతా నుంచి నగదు ఉపసంహరించుకోవాలంటే దరఖాస్తు ప్రక్రియ, పరిశీలన, ఆమోదం వంటి దశల కారణంగా పలుమార్లు రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ముఖ్యంగా పెద్ద మొత్తాల ఉపసంహరణకు అదనపు ధ్రువీకరణ అవసరమవుతుండటంతో జాప్యాలు ఎదురవుతున్నాయి. కొత్త విధానం అమల్లోకి వచ్చిన తర్వాత ఈ సమస్యలకు ముగింపు పలకాలని అధికారులు భావిస్తున్నారు. పూర్తిగా డిజిటల్ విధానంలో సభ్యులు తమ ఖాతాలోని అర్హత ఉన్న మొత్తాన్ని కేవలం కొన్ని నిమిషాల్లోనే పొందగలుగుతారు. ఈ కొత్త సేవను భవిష్య నిధి సంస్థ మూడో దశ డిజిటల్ సంస్కరణల్లో భాగంగా అమలు చేయనుంది. సభ్యులు తమ మొబైల్‌లో ఉన్న ప్రభుత్వ సేవల వేదిక ద్వారా ఖాతాలో అందుబాటులో ఉన్న అర్హత మొత్తాన్ని పరిశీలించగలరు. అనంతరం యూపీఐ ఆధారిత ధ్రువీకరణ పూర్తి చేసి, ఆ మొత్తాన్ని తమ బ్యాంకు ఖాతాకు తక్షణమే బదిలీ చేసుకోవచ్చు. డబ్బు జమ అయిన వెంటనే యూపీఐ లావాదేవీలు, నగదు ఉపసంహరణలు లేదా ఇతర అవసరాల కోసం వినియోగించుకోవచ్చు. అనారోగ్యం, పిల్లల విద్య, వివాహం, గృహ నిర్మాణం వంటి అత్యవసర అవసరాల కోసం సభ్యులు వెంటనే నిధులు పొందగలగడం ఈ విధానం ప్రధాన ప్రయోజనంగా భావిస్తున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో డబ్బు కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సిన అవసరం లేకపోవడం ఉద్యోగులకు పెద్ద ఉపశమనం కలిగించనుంది. అయితే ఈ సదుపాయాన్ని పొందాలంటే కొన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. సభ్యుడికి చెల్లుబాటు అయ్యే యూనివర్సల్ అకౌంట్ నంబర్ ఉండాలి. ఆ ఖాతాకు ఆధార్, పాన్ కార్డులు అనుసంధానమై ధ్రువీకరణ పూర్తై ఉండాలి. అలాగే భవిష్య నిధి రికార్డుల్లో ఉన్న పేరు, పుట్టిన తేదీ వంటి వివరాలు ఆధార్‌లోని వివరాలతో పూర్తిగా సరిపోవాలి. వివరాల్లో తేడాలు ఉంటే సేవలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. భవిష్య నిధి ఖాతాలోని మొత్తం సొమ్మును ఒకేసారి ఉపసంహరించుకునే అవకాశం మాత్రం ఉండదు. ఉద్యోగి భవిష్యత్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఖాతాలోని కొంత మొత్తం శాశ్వతంగా భద్రపరుస్తారు. మిగిలిన అర్హత ఉన్న భాగాన్ని మాత్రమే సభ్యులు యూపీఐ ద్వారా పొందగలరు. సభ్యుల సేవలను మరింత సులభతరం చేయడానికి భవిష్య నిధి సంస్థ త్వరలో వాట్సాప్ ఆధారిత సమాచార సేవను కూడా అందుబాటులోకి తీసుకురానుంది. దీని ద్వారా సభ్యులు తమ ఖాతా నిల్వ, ఉపసంహరణ అర్హత, దరఖాస్తుల స్థితి వంటి వివరాలను కేవలం ఒక సందేశంతో తెలుసుకునే అవకాశం కల్పించనున్నారు. ఈ చర్యలతో భవిష్య నిధి వ్యవస్థను పూర్తిగా డిజిటల్, పారదర్శక మరియు వేగవంతమైన సేవా వేదికగా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

# మార్కెట్లు జోష్‌లో ముగింపు

**ముంబై, జూన్ 2 :** భారతీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాలతో ముగిశాయి. సమాచార సాంకేతిక, లోహాలు, వినియోగ వస్తువుల రంగాలకు చెందిన షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో ప్రధాన సూచీలు సానుకూలంగా కదిలాయి. అయితే భారత్-అమెరికా మధ్య జరుగుతున్న కీలక వాణిజ్య చర్చల నేపథ్యంలో పెట్టుబడిదారులు జాగ్రత్త ధోరణిని కొనసాగించారు. రోజంతా లాభనష్టాల మధ్య సాగిన ట్రేడింగ్ అనంతరం ముంబై స్టాక్ మార్కెట్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 382.50 పాయింట్లు పెరిగి 74,649.84 వద్ద ముగిసింది. జాతీయ స్టాక్ మార్కెట్ సూచీ నిఫ్టీ 100.95 పాయింట్లు లాభపడి 23,483.55 వద్ద స్థిరపడింది. ప్రధానంగా సమాచార సాంకేతిక రంగానికి చెందిన కంపెనీల షేర్లు మార్కెట్‌ను ముందుకు నడిపించాయి. సెన్సెక్స్‌లో సమాచార సాంకేతిక రంగ దిగ్గజాలు, పోర్టు సేవల సంస్థలు, సాంకేతిక సేవల కంపెనీల షేర్లు మంచి లాభాలను నమోదు చేశాయి. మరోవైపు విద్యుత్, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగాలకు చెందిన కొన్ని షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అయినప్పటికీ మొత్తం మార్కెట్‌పై సానుకూల ప్రభావం కొనసాగింది. పెద్ద కంపెనీలతో పాటు మధ్యతరహా, చిన్నతరహా కంపెనీల షేర్లలో కూడా కొనుగోళ్లు కనిపించాయి. మధ్యతరహా కంపెనీల సూచీ స్వల్ప లాభాలతో ముగియగా, చిన్నతరహా కంపెనీల సూచీ మరింత మెరుగైన ప్రదర్శన కనబరిచింది. ఇది మార్కెట్‌లో పెట్టుబడిదారుల విశ్వాసం కొనసాగుతోందనే సంకేతంగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. రంగాల వారీగా పరిశీలిస్తే సమాచార సాంకేతిక రంగం అత్యధిక లాభాలను నమోదు చేసింది. ప్రపంచ మార్కెట్లలో సానుకూల సంకేతాలు, కృత్రిమ మేధ, డిజిటల్ సేవలకు పెరుగుతున్న డిమాండ్ కారణంగా ఈ రంగంలోని షేర్లకు మద్దతు లభించింది. మరోవైపు ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగాల షేర్లు మాత్రం స్వల్ప ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, నిఫ్టీ ప్రస్తుతం కీలక నిరోధ స్థాయికి సమీపంలో ఉంది. సమీప భవిష్యత్తులో ఈ స్థాయిని అధిగమిస్తే మరింత ఎగబాకే అవకాశాలు ఉన్నాయని వారు చెబుతున్నారు. అదే సమయంలో దిగువ స్థాయిలు కీలక మద్దతు ప్రాంతాలుగా పనిచేసే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. ఇక దేశీయ మార్కెట్ల దృష్టి ప్రస్తుతం భారత్-అమెరికా మధ్య జరుగుతున్న ద్వైపాక్షిక వాణిజ్య చర్చలపైనే ఉంది. ఈ చర్చల ఫలితాలు ఎగుమతులు, దిగుమతులు, పెట్టుబడుల ప్రవాహంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అదనంగా రుతుపవనాల పురోగతి, ద్రవ్యోల్బణ గణాంకాలు, భారతీయ రిజర్వు బ్యాంకు వడ్డీ రేట్ల నిర్ణయాలు, అంతర్జాతీయ ముడి చమురు ధరల కదలికలు రానున్న రోజుల్లో మార్కెట్ దిశను నిర్ణయించే కీలక అంశాలుగా నిలవనున్నాయి. మొత్తంగా చూస్తే, దేశీయ మార్కెట్లు ప్రస్తుతం సానుకూల ధోరణిని కొనసాగిస్తున్నప్పటికీ అంతర్జాతీయ పరిణామాలు, ఆర్థిక విధానాలపై పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు మంగళవారం ట్రేడింగ్ స్పష్టంచేసింది.






# ఐదు టైటిళ్ల ఘనత సాధించిన కృనాల్

**బెంగళూరు, జూన్ 2 :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యంత విజయవంతమైన ఆటగాళ్ల జాబితాలో ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండోసారి ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలవడంతో కృనాల్ తన కెరీర్‌లో ఐదో ఐపీఎల్ టైటిల్‌ను అందుకున్నాడు. దీంతో ఐదు లేదా అంతకంటే ఎక్కువ ఐపీఎల్ ట్రోఫీలు గెలిచిన అత్యంత అరుదైన ఆటగాళ్ల సరసన నిలిచాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అత్యధిక టైటిళ్లు గెలిచిన ఆటగాళ్లలో రోహిత్ శర్మ, అంబటి రాయుడు చెరో ఆరు ట్రోఫీలతో అగ్రస్థానంలో ఉన్నారు. వారి తర్వాత ఐదు టైటిళ్లతో మహేంద్ర సింగ్ ధోనీ, హార్దిక్ పాండ్యా, కీరన్ పొలార్డ్, జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. ఇప్పుడు ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో కృనాల్ పాండ్యా కూడా చేరి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. ముంబై ఇండియన్స్ తరఫున 2017, 2019, 2020 సీజన్లలో మూడు టైటిళ్లు గెలిచిన కృనాల్, ఆ తర్వాత బెంగళూరు జట్టులో చేరి 2025, 2026 సీజన్లలో మరో రెండు ట్రోఫీలు అందుకున్నాడు. 2025లో బెంగళూరు జట్టులో చేరిన తర్వాత కృనాల్ ప్రదర్శన జట్టుకు ఎంతో ఉపయోగపడింది. గత సీజన్ ఫైనల్లో అత్యుత్తమ ఆటగాడిగా నిలిచిన అతడు, ఈ సీజన్‌లో కూడా ఆల్‌రౌండ్ ప్రతిభతో ఆకట్టుకున్నాడు. బ్యాటింగ్‌లో 226 పరుగులు చేయడంతో పాటు బౌలింగ్‌లో 14 వికెట్లు పడగొట్టి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టుపై ఒత్తిడి పెంచి విజయంలో తన వంతు పాత్రను సమర్థంగా నిర్వర్తించాడు. ఈ విజయంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ చరిత్రలో వరుసగా రెండుసార్లు టైటిల్ గెలిచిన మూడో జట్టుగా నిలిచింది. ఇంతకుముందు ఈ ఘనతను ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మాత్రమే సాధించాయి. బెంగళూరు జట్టు ఇప్పుడు ఆ రెండు దిగ్గజ జట్ల సరసన చోటు సంపాదించుకుంది. మ్యాచ్ అనంతరం స్పందించిన కృనాల్ పాండ్యా తన ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నాడు. ప్రతి ఐపీఎల్ ట్రోఫీ తనకు ఎంతో ప్రత్యేకమని, వాటిలో ఏదీ మరొకదానికంటే ఎక్కువ కాదని పేర్కొన్నాడు. పదకొండు సంవత్సరాల కెరీర్‌లో ఐదు టైటిళ్లు గెలవడం తన జీవితంలో మరపురాని ఘట్టమని తెలిపాడు. కష్టకాలాల్లోనూ జట్టుకు అండగా నిలిచిన అభిమానులకే ఈ విజయాన్ని అంకితం చేస్తున్నట్లు భావోద్వేగంగా వెల్లడించాడు. కృషి, పట్టుదల, జట్టుపై అంకితభావం ఉంటే ఎలాంటి విజయాలైనా సాధించవచ్చని కృనాల్ మరోసారి నిరూపించాడు. ఐదు ఐపీఎల్ టైటిళ్లతో అతడు ఇప్పుడు లీగ్ చరిత్రలో అత్యంత విజయవంతమైన ఆల్‌రౌండర్లలో ఒకడిగా నిలిచిపోయాడు.




# ఒక్క పరుగుతో ఐర్లాండ్ సంచలనం

**డబ్లిన్, జూన్ 2 :** మహిళల అంతర్జాతీయ ట్వంటీ-20 క్రికెట్‌లో ఐర్లాండ్ జట్టు చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ముక్కోణపు సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో డక్‌వర్త్-లూయిస్-స్టెర్న్ విధానం ప్రకారం ఒక్క పరుగుతో విజయం సాధించింది. మహిళల ట్వంటీ-20ల్లో వెస్టిండీస్‌పై ఐర్లాండ్‌కు ఇదే తొలి విజయం కావడం విశేషం. ఈ గెలుపుతో ఫైనల్ అవకాశాలను కూడా ఐర్లాండ్ సజీవంగా ఉంచుకుంది. టాస్ గెలిచిన వెస్టిండీస్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. జట్టు కెప్టెన్ హేలీ మాథ్యూస్ ఒక పరుగు మాత్రమే చేసి నిరాశపరిచింది. టేలర్, డాటిన్ వంటి అనుభవజ్ఞులూ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. 43 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును షెమైన్ క్యాంప్‌బెల్ ఆదుకుంది. ఆమె కీలక ఇన్నింగ్స్ ఆడగా, చివర్లో గ్లాస్కో వేగంగా పరుగులు సాధించి జట్టుకు పోటీ స్కోరు అందించింది. 142 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ ఆరంభంలోనే వికెట్లు కోల్పోయినా కెప్టెన్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్ అసాధారణ పోరాటం చేసింది. ఆమె దూకుడైన బ్యాటింగ్‌తో జట్టును విజయపథంలో నడిపించింది. 14.1 ఓవర్లకు ఐర్లాండ్ 95 పరుగులకు ఐదు వికెట్లు కోల్పోయిన దశలో వర్షం ఆటకు అంతరాయం కలిగించింది. ఆ సమయంలో డక్‌వర్త్-లూయిస్-స్టెర్న్ లెక్కల ప్రకారం ఐర్లాండ్ లక్ష్యానికి మూడు పరుగులు వెనుకబడి ఉంది. వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోయే పరిస్థితి రావడంతో ఐర్లాండ్ బ్యాటర్లు కనీసం ఒక బంతి అయినా ఆడాలని పట్టుబట్టారు. అనంతరం జరిగిన కీలక బంతిని లూయిస్ లిటిల్ బౌండరీకి తరలించాడు. అదే మ్యాచ్ మలుపు తిప్పింది. వెంటనే వర్షం మళ్లీ తీవ్రంగా కురవడంతో అంపైర్లు ఆటను నిలిపివేశారు. ఆ సమయానికి డక్‌వర్త్-లూయిస్-స్టెర్న్ విధానం ప్రకారం ఐర్లాండ్ ఒక పరుగు ఆధిక్యంలో ఉండటంతో విజేతగా ప్రకటించారు. ఐర్లాండ్ కెప్టెన్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్ 46 బంతుల్లో 71 పరుగులతో అజేయంగా నిలిచి జట్టు విజయానికి ప్రధాన కారణమైంది. బౌలింగ్‌లోనూ కీలక పాత్ర పోషించి సర్వతోముఖ ప్రతిభను కనబరిచింది. ఆమె ప్రదర్శన మ్యాచ్ గెలుపులో నిర్ణాయకంగా మారింది. ఈ ముక్కోణపు సిరీస్‌లో ఐర్లాండ్, వెస్టిండీస్, పాకిస్థాన్ మహిళల జట్లు పాల్గొంటున్నాయి. ప్రస్తుతం ఐర్లాండ్, వెస్టిండీస్ జట్లకు సమానంగా నాలుగు పాయింట్లు ఉన్నప్పటికీ మెరుగైన నెట్ రన్‌రేట్ కారణంగా వెస్టిండీస్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన పాకిస్థాన్ జట్టు పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది. ఇంకా మిగిలిన మ్యాచ్‌లు ఉండటంతో ఫైనల్‌కు చేరే పోరు మరింత ఆసక్తికరంగా మారింది.






# డోపింగ్ ఉచ్చులో దీక్ష..

## కామన్‌వెల్త్ ఆశలకు ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, జూన్ 2 :** భారత అథ్లెటిక్స్‌కు మరోసారి డోపింగ్ వివాదం షాక్ ఇచ్చింది. దేశానికి చెందిన ప్రముఖ మధ్యదూర పరుగుల క్రీడాకారిణి కేఎం దీక్ష డోపింగ్ పరీక్షలో చిక్కుకున్నట్లు వెలువడుతున్న వార్తలు క్రీడా వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. 1500 మీటర్ల విభాగంలో జాతీయ రికార్డు హోల్డర్‌గా గుర్తింపు పొందిన దీక్ష శాంపిల్‌లో నిషేధిత ఉత్ప్రేరకం ఆనవాళ్లు లభించినట్లు సమాచారం. దీంతో వచ్చే కామన్‌వెల్త్ క్రీడల్లో ఆమె పాల్గొనే అవకాశాలపై అనిశ్చితి నెలకొంది. క్రీడా వర్గాల సమాచారం ప్రకారం, దీక్ష శాంపిల్‌లో స్టానోజోలోల్ అనే నిషేధిత పదార్థం ఉన్నట్లు ప్రాథమిక పరీక్షల్లో గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ నిషేధిత జాబితాలో ఉన్న ఈ పదార్థం శారీరక సామర్థ్యాన్ని కృత్రిమంగా పెంచే అనబాలిక్ ఏజెంట్‌గా పరిగణించబడుతుంది. ఈ నేపథ్యంలో మే నెల చివరి వారంలో దీక్షకు సంబంధిత అధికారులు నోటీసు పంపినట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు ఆమెపై అధికారిక సస్పెన్షన్ విధించలేదు. అయినప్పటికీ, డోపింగ్ ఆరోపణలు నిజమని తేలితే దీక్షపై నాలుగేళ్ల వరకు నిషేధం విధించే అవకాశం ఉందని క్రీడా నిపుణులు చెబుతున్నారు. అలా జరిగితే ఆమె కెరీర్‌కు మాత్రమే కాకుండా భారత అథ్లెటిక్స్‌కు కూడా పెద్ద దెబ్బగా మారనుంది. ముఖ్యంగా కామన్‌వెల్త్ క్రీడలకు ముందు ఈ వివాదం తలెత్తడం భారత బృందానికి ఆందోళన కలిగిస్తోంది. దీక్ష గత ఏడాది అమెరికాలో జరిగిన అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీలో అద్భుత ప్రదర్శన కనబరిచి కొత్త జాతీయ రికార్డు నెలకొల్పింది. 1500 మీటర్ల రేసును 4 నిమిషాల 4.78 సెకన్లలో పూర్తి చేసి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ఆ ప్రదర్శనతో అంతర్జాతీయ స్థాయిలోనూ ఆమె పేరు మార్మోగింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో జైపూర్‌లో జరిగిన భారత అథ్లెటిక్స్ సిరీస్‌లో స్వర్ణ పతకం సాధించిన తర్వాత ఆమె ఎలాంటి పోటీల్లోనూ పాల్గొనలేదు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ అథ్లెటిక్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్న దీక్ష ఇటీవల అక్కడి నుంచి తప్పుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం డోపింగ్ ఆరోపణలపై ఆమె నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అలాగే ఆమె కోచ్ కూడా ఈ వ్యవహారంపై వ్యాఖ్యానించేందుకు నిరాకరించారు. డోపింగ్ కేసులు భారత క్రీడారంగాన్ని తరచూ ఇబ్బందులకు గురిచేస్తున్న తరుణంలో దీక్ష వ్యవహారం మరోసారి క్రీడాకారులపై పర్యవేక్షణ, అవగాహన కార్యక్రమాల అవసరాన్ని గుర్తుచేస్తోంది. విచారణ పూర్తయ్యే వరకు అధికారిక నిర్ణయం వెలువడకపోయినా, ఈ వ్యవహారం భారత అథ్లెటిక్స్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.




# ఢిల్లీలో ఆఫ్ఘన్ 'హోమ్' సిరీస్

**న్యూఢిల్లీ, జూన్ 2 :** క్రికెట్ చరిత్రలో అరుదైన ఘట్టానికి రంగం సిద్ధమవుతోంది. ఆఫ్ఘనిస్థాన్ జట్టు తొలిసారిగా భారత జట్టుకు ఆతిథ్యం ఇవ్వనుంది. అయితే ఈ 'హోమ్' సిరీస్‌కు వేదిక కూడా భారతదేశమే కావడం విశేషం. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో మూడు ట్వంటీ-20 మ్యాచ్‌ల సిరీస్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారత క్రికెట్ నియంత్రణ మండలి, ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు మధ్య ఉన్న స్నేహపూర్వక సంబంధాల నేపథ్యంలో ఈ సిరీస్ సాధ్యమవుతోంది. పరస్పర పర్యటనల ఒప్పందంలో భాగంగా ఆఫ్ఘనిస్థాన్ చేసిన ప్రతిపాదనకు భారత బోర్డు సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సమాచారం. అవసరమైన ప్రక్రియలు పూర్తయిన తర్వాత అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. గతంలో కూడా ఇతర దేశాల క్రికెట్ బోర్డులకు సహకారంగా భారత బోర్డు ఇలాంటి సిరీస్‌ల నిర్వహణకు మద్దతు ఇచ్చింది. ఈ సిరీస్ కోసం ఢిల్లీని వేదికగా ఖరారు చేయడంలో భారత బోర్డు కీలక పాత్ర పోషించింది. సెప్టెంబర్ 13, 16, 19 తేదీల్లో మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ మ్యాచ్‌ల నిర్వహణ కోసం స్థానిక క్రికెట్ సంఘం తమ దేశీయ టోర్నీ షెడ్యూల్‌లో కూడా మార్పులు చేయడానికి సిద్ధమవుతోంది. స్వదేశంలో రాజకీయ, భద్రతా పరిస్థితుల కారణంగా ఆఫ్ఘనిస్థాన్ గత పదేళ్లుగా తమ అంతర్జాతీయ 'హోమ్' మ్యాచ్‌లను భారత్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో నిర్వహిస్తోంది. గతంలో ఐర్లాండ్, బంగ్లాదేశ్ జట్లతో జరిగిన పలు సిరీస్‌లకు కూడా భారత నగరాలే వేదికలయ్యాయి. ఇదిలా ఉండగా, ఈ ట్వంటీ-20 సిరీస్‌కు ముందే ఆఫ్ఘనిస్థాన్ జట్టు మరోసారి భారత్‌కు రానుంది. జూన్ 6 నుంచి 20 వరకు ఒక టెస్టు మ్యాచ్, మూడు వన్డేల సిరీస్‌లో పాల్గొననుంది. జూన్ 6న న్యూ చండీగఢ్‌లో ఏకైక టెస్టు మ్యాచ్ జరగనుండగా, జూన్ 14, 17, 20 తేదీల్లో వరుసగా ధర్మశాల, లక్నో, చెన్నై వేదికలుగా వన్డే మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఈ రెండు ఫార్మాట్లలోనూ హష్మతుల్లా షాహిదీ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు.

# వైభవ్ విజయంపై ఐఐఎం అధ్యయనం

**ఇండోర్, జూన్ 2 :** చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభతో క్రికెట్ ప్రపంచాన్ని ఆకట్టుకున్న యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల దృష్టిని కూడా ఆకర్షించాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే ఒత్తిడిని జయిస్తూ అత్యున్నత స్థాయిలో రాణించిన అతడి విజయ రహస్యాలను తెలుసుకునేందుకు ఇండోర్ భారతీయ నిర్వహణ సంస్థ ప్రత్యేక అధ్యయనాన్ని ప్రారంభించింది. 'వైభవ్ నమూనా' పేరుతో చేపట్టనున్న ఈ పరిశోధనలో క్రీడలు, మనస్తత్వ శాస్త్రం, నిర్వహణ రంగాల నిపుణులు కలిసి పనిచేయనున్నారు. ఒక యువ క్రీడాకారుడి ఎదుగుదలపై దేశంలోనే ఈ తరహా బహుముఖ అధ్యయనం జరగడం విశేషంగా మారింది. ఇటీవల ముగిసిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌లో రాజస్థాన్ జట్టు తరఫున బరిలోకి దిగిన వైభవ్ తన దూకుడు బ్యాటింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు. మొత్తం 16 ఇన్నింగ్స్‌ల్లో 48.50 సగటుతో 776 పరుగులు సాధించి టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అంతేకాకుండా 237.30 స్ట్రైక్‌రేట్‌తో ప్రత్యర్థి బౌలర్లపై ఆధిపత్యం చెలాయించాడు. ఒకే సీజన్‌లో 72 సిక్సర్లు బాదుతూ, ఎన్నో సంవత్సరాలుగా నిలిచిన రికార్డును అధిగమించాడు. అతడి అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా సీజన్‌లో ఉత్తమ యువ ఆటగాడు, అత్యుత్తమ దూకుడు బ్యాటర్ అవార్డులు కూడా వరించాయి. ఈ నేపథ్యంలో వైభవ్ సాధించిన విజయాల వెనుక ఉన్న మానసిక, సామాజిక, కుటుంబ, శిక్షణ సంబంధిత అంశాలను లోతుగా పరిశీలించాలని అధ్యయన బృందం నిర్ణయించింది. చిన్న వయసులోనే అంతటి ఒత్తిడిని ఎలా తట్టుకున్నాడు? అత్యున్నత స్థాయిలో నిలదొక్కుకునేందుకు ఎలాంటి అలవాట్లు, క్రమశిక్షణ, మద్దతు వ్యవస్థలు దోహదపడ్డాయి? వంటి అంశాలపై పరిశోధన సాగనుంది. ప్రతిభ ఒక్కటే విజయానికి సరిపోదని, కుటుంబ సహకారం, మార్గదర్శకుల ప్రోత్సాహం, కఠోర శ్రమ, మానసిక స్థైర్యం వంటి అంశాలు కలిసి విజేతను తయారు చేస్తాయని నిపుణులు భావిస్తున్నారు. అధ్యయనంలో భాగంగా వైభవ్ కుటుంబ సభ్యులు, కోచ్‌లు, సహచర ఆటగాళ్లు, క్రీడా మానసిక నిపుణులతో కూడా మాట్లాడనున్నారు. ఒక యువ క్రీడాకారుడు అత్యధిక అంచనాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, ప్రజాదరణ వల్ల వచ్చే ఒత్తిడిని ఎలా ఎదుర్కొంటాడనే అంశాలను కూడా విశ్లేషించనున్నారు. ప్రస్తుతం యువతలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి పరిస్థితుల్లో ఈ పరిశోధన విలువైన సూచనలు అందించగలదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ అధ్యయనం ద్వారా వెలువడే నివేదిక భవిష్యత్‌లో క్రీడాకారుల శిక్షణా విధానాలు, ప్రతిభావంతుల గుర్తింపు కార్యక్రమాలు, విద్యాసంస్థలు అనుసరించే మార్గదర్శకాలకు ఉపయోగపడే అవకాశముంది. అలాగే కార్పొరేట్ రంగంలో ప్రతిభ నిర్వహణ, నాయకత్వ వికాసం, ఒత్తిడి నిర్వహణ వంటి అంశాలకూ ఈ అధ్యయనం కీలక పాఠాలు అందించనుందని పరిశోధకులు చెబుతున్నారు. వైభవ్ సూర్యవంశీ విజయగాథ కేవలం క్రికెట్‌కే పరిమితం కాకుండా, అసాధారణ ప్రతిభను ఎలా సంరక్షించాలి, ఎలా అభివృద్ధి చేయాలనే అంశాలపై దేశానికి ఒక కొత్త దిశను చూపించబోతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



# పసుపు రంగు దుస్తుల్లో మెరిసిన తమన్నా



దక్షిణాది నుంచి బాలీవుడ్ వరకు తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ నటి తమన్నా భాటియా మరోసారి తన స్టైలిష్ లుక్‌తో అభిమానులను ఆకట్టుకుంది. ఇటీవల ఓ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె పసుపు రంగు మాక్సీ దుస్తుల్లో కనిపించి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది. సాధారణతకు, హుందాతనానికి ప్రాధాన్యత ఇస్తూ ఆమె ఎంచుకున్న ఈ దుస్తులు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చనీయాంశమ య్యాయి. లేత పసుపు రంగులో రూపొందిన ఈ దుస్తులు వేసవి కాలానికి అనువుగా ఉండటమే కాకుండా, తమన్నా వ్యక్తిత్వానికి మరింత అందాన్ని చేకూర్చాయి. భుజాలపై సున్నితంగా అమర్చిన పట్టీలు, శరీరాకృతికి సరిపోయే విధంగా రూపొందించిన పైభాగం, కిందికి వెళ్లే కొద్దీ అలల మాదిరిగా కనిపించే పొరలు ఈ దుస్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నడుస్తున్న సమయంలో దుస్తులు అందించే సహజమైన కదలిక ఆమె రూపానికి మరింత హుందాతనాన్ని జోడించింది. తన లుక్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు తమన్నా సాదాసీదా శైలినే ఎంచుకుంది. అతిగా అలంకరణలకు దూరంగా ఉంటూ, సున్నితమైన మేకప్‌తో సహజమైన అందాన్ని ప్రతిబింబించింది. అలాగే సాధారణ హెయిర్ స్టైల్‌తో తన మొత్తం రూపాన్ని సమతుల్యంగా మలిచింది. ఆమె ధరించిన ఆభరణాలు కూడా అధిక ఆడంబరానికి దూరంగా ఉండి, క్లాసిక్ శైలిని ప్రతిబింబించాయి. నటనతో పాటు వ్యాపార రంగంలోనూ తమన్నా విజయవంతంగా ముందుకు సాగుతోంది. 'తమన్నా ఫైన్ జ్యువెలరీ' పేరుతో ఆమె ప్రారంభించిన ఆభరణాల వ్యాపారం క్రమంగా విస్తరిస్తోంది. ప్రత్యేక డిజైన్లతో రూపొందించిన వజ్రాభరణాలను వివిధ కార్యక్రమాల్లో ధరించడం ద్వారా ఆమె తన బ్రాండ్‌కు మరింత గుర్తింపును తీసుకువస్తోంది. ఒక నటిగా కాకుండా, మహిళా వ్యాపారవేత్తగా కూడా ప్రతిభను చాటుకుంటోంది. సినిమాల విషయానికి వస్తే, తమన్నా ప్రస్తుతం పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో బిజీగా ఉంది. విభిన్న కథాంశాలతో కూడిన చిత్రాలను ఎంపిక చేసుకుంటూ తన నటనా ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. వాణిజ్య చిత్రాలతో పాటు కొత్త తరహా పాత్రలను కూడా స్వీకరిస్తూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఫ్యాషన్, వ్యాపారం, నటన అనే మూడు రంగాల్లోనూ సమానంగా రాణిస్తూ తమన్నా తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంది. ప్రతి సందర్భంలోనూ తన అభిరుచి, ఆత్మవిశ్వాసం, హుందాతనాన్ని ప్రతిబింబిస్తూ ఆమె యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ఆమె తాజా చిత్రాలకు అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తుండగా, ఆమె స్టైల్ మరియు వ్యక్తిత్వంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# 'మస్సా మస్సా' సందడి

**'పెద్ది'పై అంచనాలు మరింత పెంచిన శక్తివంతమైన పాట!**




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, దర్శకుడు బుచ్చిబాబు సానా రూపొందించిన ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమైంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన 'మస్సా మస్సా' పూర్తి వీడియో పాట అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన కొద్ది గంటల్లోనే ఈ పాట సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చనీయాంశమైంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చగా, అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. విశాల్ మిశ్రా ఆలపించిన ఈ పాటలో గ్రామీణ వాతావరణం, కుస్తీ పోటీలు, కఠిన సాధన, లక్ష్యసాధన కోసం కథానాయకుడు చేసే పోరాటాన్ని ప్రభావవంతంగా ఆవిష్కరించారు. ఈ పాటలో రామ్ చరణ్ చూపించిన శారీరక మార్పు, కుస్తీ కోసం చేసిన కఠోర శ్రమ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. శక్తివంతమైన హావభావాలు, గ్రామీణ యువకుడి రూపంలో కనిపించిన తీరు అభిమానుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. సాధారణ యువకుడు జీవితంలోని సవాళ్లను అధిగమించి తన లక్ష్యాన్ని చేరుకునే ప్రయాణాన్ని ఈ పాట ప్రతిబింబిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని కేవలం క్రీడా నేపథ్య కథగా కాకుండా భావోద్వేగాలు, ప్రేరణాత్మక అంశాలతో కూడిన చిత్రంగా తెరకెక్కించినట్లు ఇప్పటికే వెల్లడించారు. తాజాగా విడుదలైన ఈ పాట కూడా అదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. చిత్రంలో కథానాయకుడి పాత్ర ఎంత బలంగా ఉండబోతోందో ఈ పాట ద్వారా మరోసారి అర్థమవుతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. జూన్ 4న విడుదల కానున్న 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం విడుదలైన 'మస్సా మస్సా' పాట మాత్రం చిత్రంపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది.

# మ్యాజికల్ మే అంటూ త్రిష పోస్ట్..



స్టార్ హీరోయిన్ త్రిష తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. తనకు ఎంతో ఇష్టమైన 'మ్యాజికల్ మే' నెల జ్ఞాపకాలను, ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. "40 ఏళ్ల వయసులో 25 ఏళ్ల అమ్మాయిలా కనిపించడం గొప్ప కాదు.. 20 ఏళ్ల వయసులో ఉన్న యువతులు 40 ఏళ్ల ప్రాయాన్ని చూసి భయపడకుండా, ఆ వయసు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసేలా చేయడమే నా లక్ష్యం" అనే వ్యాఖ్యను కూడా జత చేశారు. దీంతో అది చూసిన వారంతా విజయ్ సీఎం అవ్వడంతో మ్యాజికల్ మే అని క్యాప్షన్ పెట్టారని చర్చించుకుంటున్నారు. వీరి రిలేషన్‌పై ఈ పోస్ట్‌తో హింట్ ఇచ్చారని అంటున్నారు.

# బోయపాటి, వెంకటేష్ కాంబోలో కొత్త సినిమా!



దర్శకుడు బోయపాటి శ్రీను, వెంకటేష్‌తో కలిసి కొత్త సినిమా చేయనున్నట్లు తెలుస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'తులసి' సినిమా సూపర్ హిట్ అయింది. ప్రస్తుతం వెంకటేష్ త్రివిక్రమ్, అనిల్ రావిపూడి దర్శకత్వంలో సినిమాలు చేస్తున్నారు. ఆ సినిమాలు పూర్తయిన తర్వాత బోయపాటితో సినిమాపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. బోయపాటి శ్రీను తన కెరీర్‌లో భారీ విజయాన్ని సాధించి, తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది.

# దీపికాకు జాన్వీ స్ట్రాంగ్ కౌంటర్?



సినిమా పరిశ్రమలో ప్రస్తుతం అత్యంత చర్చనీయమైన అంశాల్లో వర్క్ కల్చర్ ఒకటి. ముఖ్యంగా బాలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీల్లో పని గంటలు, షూటింగ్ విధానం, ఆర్టిస్టులపై ఉండే ఒత్తిడి వంటి అంశాలపై తరుచు చర్చ జరుగుతునే ఉంటుంది. అయితే, ఈ చర్చకు కేంద్రబిందువుగా నిలిచింది బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె. స్పిరిట్, కల్కి 2 వంటి భారీ ప్రాజెక్ట్‌ల నుంచి ఆమె తప్పుకున్నారనే వార్తలు వచ్చిన తర్వాత.. పని గంటల వివాదం ఇండస్ట్రీ మొత్తం చర్చనీయంగా మారుతుంది. దీపికా పదుకొణె రోజుకు పరిమిత గంటలే పని చేయాలనే నిబంధన పెట్టారని, షూటింగ్ షెడ్యూల్స్ విషయంలో కొన్ని అభిప్రాయ భేదాలు తలెత్తాయని అప్పట్లో ప్రచారం జరిగింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో టాలీవుడ్ వర్క్ కల్చర్‌పై రకరకాల కథనాలు వెలువడ్డాయి. ముఖ్యంగా టాలీవుడ్ లో రోజుకు 12 నుంచి 14 గంటల పాటు షూటింగ్‌లు జరుగుతాయని, ఆర్టిస్టులపై భారీ ఒత్తిడి ఉంటుందని కొందరు వ్యాఖ్యానించారు. అయితే, ఈ వివాదంపై తాజాగా బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ చేసిన వ్యాఖ్యలు కొత్త మలుపు తిప్పాయి.'దేవర' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన జాన్వీ కపూర్, ప్రస్తుతం రామ్ చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె టాలీవుడ్‌లో తనకు ఎదురైన అనుభవాలను పంచుకుంది. తెలుగు సినిమా సెట్స్‌లో సమయపాలనకు చాలా ప్రాధాన్యత ఇస్తారని, పనిగంటలను చాలా క్రమబద్ధంగా ప్లాన్ చేస్తారని ఆమె వెల్లడించింది. నటీనటులతో పాటు టెక్నీషియన్ల సంక్షేమాన్ని కూడా ఇక్కడ ఎంతో గౌరవిస్తారని పేర్కొంది. జాన్వీ మాటల్లో చెప్పాలంటే.. టాలీవుడ్‌లో లంచ్ బ్రేక్ అనేది కేవలం పేరుకే ఉండదట. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భోజనం చేసి, కాసేపు విశ్రాంతి తీసుకునేలా ప్రత్యేక సమయం కేటాయిస్తారట. ఆ తర్వాత మళ్లీ షూటింగ్‌లో పాల్గొనడం వల్ల పనితీరు మరింత మెరుగ్గా ఉంటుందని ఆమె అభిప్రాయపడింది. అంతేకాకుండా దేవర, పెద్ది సినిమాల షూటింగ్ సమయంలో తాను రోజుకు 9 గంటలకు మించి ఎప్పుడూ పని చేయలేదని స్పష్టం చేసింది.



# తాప్సీ అందాల హవా..

**సోషల్ మీడియాలో మళ్లీ సందడి**

తెలుగు చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుని, అనంతరం హిందీ చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా ఎదిగిన తాప్సీ పన్ను మరోసారి వార్తల్లో నిలిచింది. అందం, అభినయం, విభిన్న పాత్రల ఎంపికతో ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకున్న ఈ నటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో తన తాజా చిత్రాలతో ఆకట్టుకుంటోంది. 2010లో విడుదలైన 'ఝుమ్మంది నాదం' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన తాప్సీ తొలి సినిమాతోనే మంచి గుర్తింపు పొందింది. సహజమైన నటన, ఆకర్షణీయమైన వ్యక్తిత్వంతో యువతలో ప్రత్యేక అభిమాన వర్గాన్ని ఏర్పరుచుకుంది. ఆ తర్వాత 'మిస్టర్ పర్‌ఫెక్ట్', 'గుండెల్లో గోదారి', 'సాహసం', 'ఆనందో బ్రహ్మ' వంటి చిత్రాల్లో నటించి తన ప్రతిభను చాటుకుంది. తెలుగు చిత్రాల్లో వరుస అవకాశాలు వచ్చినప్పటికీ, తాప్సీ తన కెరీర్‌ను మరింత విస్తరించాలనే లక్ష్యంతో హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. అక్కడ కూడా తక్కువ కాలంలోనే తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించింది. వాణిజ్య చిత్రాలతో పాటు కథానాయిక ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంపిక చేసుకుంటూ నటిగా తన ప్రత్యేకతను నిరూపించుకుంది. 'పింక్', 'బేబీ', 'ది ఘాజీ అటాక్', 'నామ్ షబానా', 'ముల్క్', 'బద్లా', 'మిషన్ మంగళ్', 'తప్పడ్', 'సాండ్ కీ ఆంఖ్', 'హసీన్ దిల్‌రుబా', 'డుంకీ' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ముఖ్యంగా మహిళా ప్రధాన కథాంశాలతో రూపొందిన చిత్రాల్లో ఆమె నటనకు విశేష ఆదరణ లభించింది. ప్రస్తుతం కూడా తాప్సీ చేతిలో పలు భారీ చిత్రాలు ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒకవైపు అగ్ర హీరోల సరసన నటిస్తూనే, మరోవైపు మహిళా కేంద్రిత కథలను ప్రోత్సహిస్తూ తన సినీ ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. సినిమాలతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ తాప్సీ చురుకుగా ఉంటుంది. షూటింగ్ విరామ సమయంలో విదేశీ పర్యటనలు చేస్తూ, అక్కడి అందమైన ప్రదేశాల్లో దిగిన చిత్రాలు, వీడియోలను అభిమానులతో పంచుకుంటోంది. ఆమె పంచుకునే ప్రతి ఫొటో నెట్టింట వైరల్‌గా మారుతోంది. ఇటీవల ఆమె పంచుకున్న తాజా చిత్రాలు కూడా అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సొగసైన దుస్తుల్లో స్టైలిష్‌గా కనిపించిన తాప్సీ, తన ప్రత్యేకమైన చిరునవ్వుతో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రాలపై అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తూ, ఆమె అందం రోజురోజుకీ మరింత పెరుగుతోందని వ్యాఖ్యానిస్తున్నారు. విభిన్న పాత్రలు, బలమైన కథల ఎంపిక, అద్భుతమైన నటనతో భారతీయ చిత్రసీమలో ప్రత్యేక గుర్తింపు పొందిన తాప్సీ పన్ను, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/A2169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 08914540746

KANCHARLA
# మనసులో మాట
# ఉత్తరాంధ్ర
విశాఖపట్నం | విజయనగరం | అనకాపల్లి
శ్రీకాకుళం | అల్లూరి జిల్లా (పాడేరు) | పార్వతీపురం
బుధవారం 3 జూన్ 2026 పేజీలు 16

## గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు సాధించిన దివ్యాంగుడు బోని గిడియన్

**విశాఖసిటీ..జూన్2(మనసులో మాట):**



విశాఖ అరిలోవ ప్రాంతానికి చెందిన అంధుడు బోని గిడియన్ గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు సాధించి నగరానికి గర్వకారణంగా నిలిచారు. హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ గిడియన్, 3డి పియానో కీబోర్డ్ ఆధారంగా ఆన్‌లైన్ మ్యూజిక్ స్కూల్‌ను 2025లో ప్రారంభించారు.2026 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లోని జ్యురిస్టన్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో 22 దేశాలకు చెందిన సుమారు 2000 మంది కళాకారులు కీబోర్డ్ వాయించారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు ప్రతినిధులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ..మిగతా 5లో



## కీబోర్డ్ స్వరాలతో గిన్నిస్ ఘనత

**రాంబిల్లి జూన్ 2 మనసులో మాట :**

సంగీత సాధనతో ప్రపంచ వేదికపై మరోసారి తన ప్రతిభను చాటుకున్న అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం నారాయణపురానికి చెందిన నగిరెడ్డి ప్రభాకర్ (మోజెస్) రెండోసారి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి అరుదైన ఘనతను అందుకున్నారు.

..మిగతా 5లో



## గుల్లలపాలెం ఆసుపత్రికి సుస్తి

- వైద్యులు ఉండరు
- మందులు ఉండవు
- సిబ్బందికి జీతాలు లేవు

- పేదవాడికి వైద్యం కరువు
- ప్రజా పతినిధులు పట్టించుకోరు
- హామీలన్నీ..... బుట్ట దాఖలు
- దీనస్థితిలో ప్రాథమిక ఆసుపత్రి
- ప్రైవేట్ పరం చేస్తే ఇలాగే ఉంటుంది
- పశ్చిమ లో ఉన్న ఏడు వార్డులకు ఇదే పెద్ద ఆసుపత్రి

**మల్కాపురం ప్రతినిధి: జూన్ (మనసులో మాట):**

పేద ప్రజలకు ఆరోగ్యం బాగోకపోతే ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తారు. మరి ఆసుపత్రికి బాగోపోతే పరిస్థితి ఏంటి..? అనే పరిస్థితుల్లో పశ్చిమ నియోజకవర్గం లో 60 వ వార్డులో గల గుల్లల పాలెం, రిఫరల్ ఆసుపత్రి పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ ఉన్న ఏడు వార్డులకు చెందిన పేద ప్రజలకు వైద్య సేవలు అందించవలసిన ఆసుపత్రికి సుస్థి చేయడంతో ప్రజలు వైద్యపరంగా ..మిగతా 7లో



## కరవు నేలలో పచ్చని విప్లవం

- జిల్లా కలెక్టర్ చొరవతో కోటసీతారాంపురం రైతులు సాధించిన విజయం

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి :**

ఒకప్పుడు తాగునీటికి సైతం అల్లాడిన ఆ ఊరు నేడు పచ్చని పంటలతో, సిరులతో కళకళలాడుతోంది. ఎండమావుల నేలగా మారిన ఆ గ్రామం జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి చూపిన చొరవతో ఇప్పుడు జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన గా నిలిచింది. అదే పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలంలోని కోటసీతారాంపురం గ్రామం ఒకప్పుడు కరవు కోరల నుంచి నేడు ఆ గ్రామ రైతులు సాధించిన ..మిగతా 5లో

## చిన్నారుల్లో వైకల్యాల ముందస్తు గుర్తింపునకు ఏఐ స్క్రీనింగ్ శిక్షణ ప్రారంభం





- జిల్లా కలెక్టర్ నిషాంతి.టి

**పాడేరు రూరల్, జూన్ 2**
**మనసులో మాట:**

0 నుండి 6 సంవత్సరాల లోపు చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలు, అభివృద్ధి లోపాలు మరియు వైకల్యాలను ముందస్తుగా గుర్తించేందుకు ఉద్దేశించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎనేబుల్డ్ స్క్రీనింగ్ జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిషాంతి.టి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించిన కలెక్టర్, ఆధునిక సాంకేతికతను వినియోగించి చిన్నారుల్లో లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సకాలంలో వైద్య సేవలు అందించి వైకల్యాల బారిన ..మిగతా 2లో

# మంగళగిరిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వర్క్‌షాప్‌లో ప్రగడ పాల్గొన్నారు



**అచ్చ్యుతాపురం జూన్ 2 మనసులో మాట.**

మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వర్క్ షాప్ కార్యక్రమంపై జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు ,రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ,చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు , ఏ ఐ ఎఫ్ యు డి సి చైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ,యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖర్,గవర కార్పోరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర ,రాష్ట్ర కార్యదర్శి మరియు అనకాపల్లి నియోజకవర్గ పరిశీలకులు అనంత లక్ష్మి పాల్గొని నియోజవర్గాలలో ఈనెల 14వ తేదీ నుండి వచ్చేనెల 15 తేదీ వరకు ఈ కార్యక్రమం జరగనుందని తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులలో అవగాహన కలిగించాలి

- **5 న అన్ని పాఠశాలల్లో విస్తృతంగా మొక్కలు నాటాలి**
- **జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి , జూన్ 2 (మనసులో మాట ):**

భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, పచ్చని వాతావరణాన్ని అందించాలంటే చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

46 పాఠశాలల్లో గుంతలు తవ్వి మొక్కలు నాటాలని అందులో 43 పాఠశాలలు రూరల్ మండలాల్లోనూ మూడు పాఠశాలలు అర్బన్ మండలంలోనూ ఉన్నాయన్నారు. ఎన్ ఆర్ వి జి ఎస్ సహాయముతో మొత్తం గుంతలు తవ్వాలని 46 స్కూల్ ప్రిన్సిపల్ మరియు పిల్లలు పాల్గొని మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. సోషల్ వెల్ఫేర్, బిసీ వెల్ఫేర్, కేజీబీవీ రెసిడెన్షియల్ స్కూల్ తో కలిపి 46 రకాల స్కూల్లో ఈ కార్యక్రమం ప్రారంభించాలని, ఎన్ జి హెచ్ ఎస్ ప్రోగ్రాం లో ఒక్కొక్క ఎన్జీవో హృదయపూర్వకముగా పనిచేయాలని పేర్కొన్నారు. అన్ని స్కూల్లోనూ, మరియు హాస్టల్లోనూ మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మలాదేవి, బిసీ వెల్ఫేర్ ఆఫీసర్ కె శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ బి. రామనాథం మరియు బీసీ వెల్ఫేర్ స్కూల్స్ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# గుల్లలపాలెం ఆసుపత్రికి సుస్తి







**(మొదటి పేజీ తరువాయి)**

అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు ఈ ఆసుపత్రి జీవీఎంసీ అధీనంలో ఉండేది. ఆ సమయంలో వైద్యులతో పాటు మందులు, వైద్య పరీక్షలు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రజలకు ఎంతో మేలు చేకూరేది. కానీ రాను రాను పాలకుల అసమర్థతకు నిదర్శనంగా ఈ ఆసుపత్రిని ప్రైవేట్ పరం కావడంతో, ఈ ఆసుపత్రిలో వైద్యం అటకెక్కింది. ప్రస్తుతం ఈ ఆసుపత్రి" బెహరా ఆసుపత్రి"ఆధ్వర్యంలో నడుస్తుంది. పై సంస్థ నిర్లక్ష్యానికి పేదలకు అందవలసిన వైద్యం నీరుగారిపోయింది.

**వైద్యులు , మందులు కరువు.....**

ఈ ఆసుపత్రిలో వైద్యులతో పాటు సంవత్సరాల తరబడి మందులు కొరత కూడా పుష్కలంగా ఉండడంతో పేద ప్రజలకు అందవలసిన వైద్యం అందని ద్రాక్షాల విలవిలలాడుతుంది.

**సిబ్బందికి జీతాలు లేవు......**

పట్టించుకునే నాధుడే లేడు....

ఈ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి గత ఆరు నెలల బట్టి జీతాలు చెల్లించకపోవడంతో వారి ఆర్థిక పరిస్థితి రోజురోజుకు మరింత దీన పరిస్థితుల్లోకి వెళ్లడం గమనించవచ్చు, కొన్ని ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి ఏర్పడుతుందని ఆరు నెలలకు ఒకసారి జీతం చెల్లించడంతో మా పరిస్థితి ఏంటి అని ఇక్కడ సిబ్బంది వాపోతున్నారు. ఆర్థిక పరిస్థితులతో సతమతమవుతూ పిల్లల్ని చదివించుకోలేని స్థితిలో ఉన్నామని సిబ్బంది తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజాప్రతినిధులు పట్టించుకోరు. .....**

కొన్ని పదుల సంవత్సరాల క్రితం నుంచి ఈ ఆసుపత్రిలో ఇదే పరిస్థితి నెలకొంటుంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ ఆసుపత్రి చరిత్ర మాత్రం దీనస్థితిలోనే ఉండటం గమనించదగ్గ విషయం. ప్రస్తుత పాలకులు పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని, ఈ ఆసుపత్రిలో అన్ని వైద్య సౌకర్యాలు కల్పిస్తామని ప్రజా ప్రతినిధులు చెప్పడం హామీలు ఇవ్వడమే తప్ప అవి ఆచరణలో పెట్టకపోవడం పై స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులపై నిస్సహాహిత వ్యక్తం చేస్తున్నారు.

# చిన్నారుల్లో వైకల్యాల ముందస్తు గుర్తింపునకు

## ఏఐ స్క్రీనింగ్ శిక్షణ ప్రారంభం





**(మొదటి పేజీ తరువాయి)**

పడకుండా కాపాడవచ్చని తెలిపారు. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ఈ శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకుని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న “నవచేతన” కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, అభ్యాస సామర్థ్యాలు మరియు సమగ్ర అభివృద్ధికి అవసరమైన సేవలు అందుతాయని వివరించారు.

జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ సాధికారత అధికారిణి సి.హెచ్. ఝాన్సీ మాట్లాడుతూ, సూపర్‌వైజర్లు, సీడీపీఓలు మరియు వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఈ నెల 5, 6, 8, 9 తేదీలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి. ప్రతాప్, సైక్యాట్రిస్ట్ డాక్టర్ టి.ఎస్.ఎన్. రాజు, పీడియాట్రీషియన్లు డాక్టర్ శివకుమార్, డాక్టర్ చంద్రమోహన్, సీడీపీఓలు, వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ నవ నిర్మాణ సభకు అనుమతి నిరాకరణ అర్థరహితం : గురాన అయ్యలు

**విజయనగరం, జూన్ 2 (మనసులో మాట) :**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ జనసేన సాధక్ సమ్మేళనం' ఇండోర్ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై జనసేన పార్టీ నాయకుడు గురాన అయ్యలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయం పూర్తిగా అర్థరహితమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు, రాష్ట్రానికి చెందిన సుమారు 2000 మంది క్రియాశీలక కార్యకర్తలతో (సాధకులతో) పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రాష్ట్ర అభివృద్ధిలో జనసేన పోషించాల్సిన పాత్రపై దిశానిర్దేశం చేసుకునేందుకు ఈ అంతర్గత సమావేశాన్ని ఏర్పాటు చేయడమైందన్నారు. గచ్చిబౌలిలోని 'సంధ్య కన్వెన్షన్ హాల్'లో నిత్యం ఎన్నో సాంస్కృతిక, రాజకీయ, కార్పొరేట్ కంపెనీల సమావేశాలు నిరంతరాయంగా జరుగుతూనే ఉంటాయని, అప్పుడు ఎప్పుడూ రాని 'పార్కింగ్ సమస్య'ను కేవలం జనసేన పార్టీ కార్యక్రమానికి అడ్డంకిగా చూపడం సహేతుకం కాదని గురాన అయ్యలు ఆరోపించారు. ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ వ్యాఖ్యలను ఆయనే స్వయంగా ఉపసంహరించుకున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున కూడా ఎలాంటి చర్యలు ఉండవని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే ప్రజాముఖంగా స్పష్టం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఎలాంటి వివాదాలు లేకపోయినా, కావాలనే ఆంక్షలు విధించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, పార్టీ బలోపేతం కోసం శాంతియుతంగా ఇండోర్ సమావేశం నిర్వహించుకునే హక్కును కాలరాయడం సరికాదని, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తమ నిర్ణయాన్ని పునరాలోచించాలని గురాన అయ్యలు డిమాండ్ చేశారు.

# చిన్నారులకు సమగ్రాభివృద్ధిపై శిక్షణ





**విజయనగరం టౌన్, జూన్ 2 (మనసులో మాట) :**

చిన్నారుల సమగ్రాభివృద్ధి, ఆరోగ్య స్థితిని మరింత సమర్థవంతంగా అంచనా వేసేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత స్క్రీనింగ్ కార్యక్రమంపై మంగళవారం స్థానిక మహిళా ప్రాంగణంలో మెడికల్ ఆఫీసర్లు, సిడిపీఓలు, సూపర్వైజర్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ శిక్షణలో 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో ఎదుగుదల లోపాలు, పోషకాహార స్థితి, అభివృద్ధి మైలురాళ్లు, ఇతర ఆరోగ్య సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఐ.సి.డి.ఎస్. పీడీ బాలామణి తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా "నవచేతన" అనే ప్రత్యేక ఏఐ యాప్ సహాయంతో పిల్లల ఆరోగ్య పరిస్థితిని విశ్లేషిస్తారని తెలిపారు. ఇందులో ముఖ్యంగా 3 పద్ధతుల ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధిని అంచనా వేయాలని అన్నారు. యాప్ ద్వారా చిన్నారుల శారీరక, మానసిక స్థితిని నేరుగా పరిశీలించడం, తల్లిదండ్రులు లేదా సంరక్షకులను అడిగే ప్రశ్నల ద్వారా సమాచారాన్ని సేకరించడం చేయాలన్నారు. ఈ సమావేశంలో టి.ఓ.టి శిక్షణ పొందిన డా. బాలసుబ్రహ్మణ్యం, సి.డి.పీ.ఓలు, పీ.డి శిక్షణ అందించారు.

# గ్రామాల్లో పరిశుభ్రత కోసమే స్వచ్ఛరథం పథకం..

**కురుపాం జూన్ 2 (మనసులో మాట)**



గరుగుబిల్లి మండలం రావివలస గ్రామంలో మాజీ ఎం.పి.పి కోట గౌరీ ,మంగళవారం స్వచ్ఛ రథం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రత ఉండాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ పథకం ప్రవేశ పెట్టిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ ఇండ్ల లో ఉన్న చెత్తను గ్రామ వీధుల్లో కాల్వల్లో ఇక వేయవద్దని, ఈ స్వచ్ఛ రథం వద్ద చెత్త ఇచ్చి ఉపయోగ వస్తువులు తీసుకోవాలన్నారు.పాడైన ప్లాస్టిక్ బాటిల్, ప్లాస్టిక్ వస్తువులు, ఇనప సామాన్లు, పాత బట్టలు ను ఇచ్చి ఉల్లిపాయలు, సబ్బులు ఇంటికి అవసరమైన వస్తువులను స్వచ్ఛ రథం నుంచి తీసుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఈవో.పి ఆర్ .డి , స్పెషల్ ఆఫీసర్ జోష్ణ , సెక్రటరీ శశి , సచివాల సిబ్బంది, గ్రామ ప్రజలు మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చొక్కాపు దోమోదర్ రావు నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు గంట సీతమ్మ నాయుడు, సీనియర్ నాయకులు గుంట రెడ్డి సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ గొర్లి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రం నుండి తొలగించిన సిమెంట్ బస్తాలు



- **వెంటనే స్పందించిన గొలుగొండ ఏవో**
- **రైతు భరోసా కేంద్రంలో ఉన్న సిమెంట్ బస్తాలు ట్రాక్టర్ లో తరలిస్తున్న దృశ్యం**

**గొలుగొండ,జూన్2,(మనసులో మాట):**

గొలుగొండ మండలం నాగాపురం రైతు భరోసా కేంద్రంలో సిమెంట్ బస్తాల నిల్వల అంశం వెలుగులోకి వచ్చిన వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు. వ్యవసాయ అధికారి (ఏవో) సుధారాణి స్పందించి కేంద్రంలో నిల్వ ఉంచిన సిమెంట్ బస్తాలు వెంటనే బయటకు తరలించాలని చెప్పడంతో సిమెంట్ బస్తాలను ట్రాక్టర్ లో బయటకు తరలించారు. రైతుల ప్రయోజనాలకు సంబంధించిన అంశాన్ని అధికారులు సత్వరంగా గుర్తించి స్పందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతులకు సేవలు అందించే కేంద్రాలుగా కొనసాగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలు రైతుల్లో విశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఇదే విధంగా చొరవ చూపాలని, రైతుల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులు ఆకాంక్షించారు. రైతు భరోసా కేంద్రాలు తమ అసలు లక్ష్యానికి అనుగుణంగా పనిచేసేలా చర్యలు తీసుకోవడం పట్ల గ్రామ రైతులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం..



- **మెరక గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు**

**నక్కపల్లి, జూన్ 2 (మనసులో మాట) :**

రెండు శాఖల మధ్య అధికారుల సమన్వయ లోపంతో మండలంలోని మెరక గ్రామాల ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకరరావు ఆరోపించారు. విద్యుత్తు, గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయం చేసుకుని తక్షణమే తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని మంగళవారం గ్రామీణ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శివప్రసాద్ ను జనసేన పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మండల జనసేన పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ఇటీవల సంభవించిన ఈదురుగాలుల బీభత్సంతో గుడ్లుపాడు తో పాటు చుట్టు పక్క గ్రామాల్లో కూడా తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఏఈ దృష్టికి తీసుకువచ్చారు. అకస్మాత్తుగా సంభవించిన ఈదురుగాలులు, వర్షంతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో మంచినీటి సరఫరా కూడా నిలిచిపోయిందన్నారు. అప్పటినుండి గుల్లిపాడు పరిసర గ్రామ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎదురుగాళ్ల బీభత్సం సృష్టించి పద రోజులు గడుస్తున్నాయన్నారు.

# 8 న మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా
## సిఐటియు పిలుపు



**బొబ్బిలి, జూన్ 2,(మనసులో మాట)**

మధ్యాహ్నం భోజనం కార్మికులుకు అన్యాయం చేయొద్దని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శంకరరావు అన్నారు. ఈరోజు మధ్యాహ్నం భోజన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ కిచెన్ పెట్టి రాష్ట్రంలో 80 వేల మంది మధ్యాహ్నం భోజనం కార్మికులు ఉపాధిని దెబ్బ కొట్టొద్దు అని అన్నారు, మధ్యాహ్నం భోజనం కార్మికులు అనేక సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క నిత్యవసర వస్తు ధరలు విపరీతంగా పెరుగుతున్న మెనూ ఛార్జీలు పెంచడం లేదు ప్రమాదాలు జరిగితే ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, 3000 జీతంతో బతకలేకపోతున్నాం, 10000 కి పెంచండి అని యూనిఫారాలు ఇవ్వాలని గ్యాస్ ప్రభుత్వం సప్లై చేయాలని డిమాండ్లతో జూన్ 8 విజయనగరం కలెక్టర్ ఆఫీస్ వద్ద ఉదయం 10 గంటలకు జరిగే ధర్నాలో మధ్యాహ్నం భోజన కార్మికులందరూ పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మధ్యాహ్నం భోజన కార్మికుల యూనియన్ నాయకులు కేతిరెడ్డి హేమ, రామలక్ష్మి, వరలక్ష్మి, లంక లక్ష్మి మధ్యాహ్నం భోజన కార్మికులు పాల్గొన్నారు

# ప్రజలను వంచించి, వెన్నుపోటు పొడిచారు
## : చిన్న శ్రీను





**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, జూన్ 2:**

తెలుగు దేశం పార్టీ ఎన్నికల్లోనూ, అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రెండేళ్లలోనూ ప్రజలను వంచించి, వెన్నుపోటు పొడిచిందని వైసీపీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆరోపించారు. స్థానిక వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం చిన్న శ్రీను మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 'చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు' పేరుతో పోస్టర్, బుక్లెట్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూన్ 4, 2024న ఎన్నికలు ఫలితాలు వెలువడ్డాయని, 2026 జూన్ 4 తో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి కావొస్తోందని తెలిపారు. జూన్ 12కు చంద్రబాబు నాయుడు సీఎంగా పదవీ ప్రమాణ స్వీకారం చేసి రెండేళ్లు పూర్తవుతుందని చెప్పారు. ఈ రెండేళ్లలో ప్రజల కష్టనష్టాల దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ సీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు వెన్నుపోటు అని ఎందుకు అంటున్నామంటే ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలు టీడీపీ ఇచ్చిందని, కూటమి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా రెండేళ్లు ప్రజలను వంచించారని విమర్శించారు. చంద్రబాబు వెన్నుపోటు పాలనను ప్రజలకు తెలియచేసే ఉద్దేశంతో జూన్ 4 నుంచి 12 వరకు మూడు రకాలైన కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు.

# పిల్లలకు మట్టి బొమ్మలు తయారీ పై పోటీ





**పాలకొండ, మే2,మనసులో మాట:స్థానిక**

శాఖా గ్రంధాలయం లో వేసవి శిక్షణ శిబిరంలో 36 వ రోజు పిల్లలకు మట్టి బొమ్మల తయారు చేయడం లోపోటీ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్కువ మంది పిల్లలు పోటీలో పాల్గొన్నారు. పోటీలో విజేతలకు వేసవి శిబిరం చివరి రోజు ఈ నెల 6 వ తేదీ శనివారం పెద్దలతో బహుమతి ప్రధానం కార్యక్రమం జరుగుతుంది .. రేపటి రోజున స్వచ్ఛ భారత్ పైన చిత్ర లేఖనం పోటీ వుంటుంది.ఈ కార్యక్రమం పర్యవేక్షణ నూకాల నగేష్ కుమార్ మాస్టర్,స్థానిక గ్రంధాల అధికారి గణేష్ బాబు పాల్గొన్నారు.

# మలేరియా రహిత సమాజం అందరి లక్ష్యం కావాలి
## : పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ హేమలత

**గంట్యాడ, జూన్ 2 ( మనసులో మాట):**



మలేరియా రహిత సమాజం అందరి లక్ష్యం కావాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మంగళవారం గంట్యాడలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ హేమలత పిలుపునిచ్చారు. జాతీయ మలేరియా వ్యతిరేక మాసోత్సవాలలో భాగంగా గంట్యాడ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి పలు నినాదాలు చేసుకుంటూ గ్రామా పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమలత మాట్లాడుతూ, మలేరియా వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. మలేరియా వ్యాధికి దోమలు ప్రధాన కారణమని, దోమలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ మిషన్ పై జూన్ 3 నుంచి మండల స్థాయి శిక్షణ
## : ఎంపీడీవో ఆర్ వి రమణమూర్తి

**గంట్యాడ, జూన్ 2 (మనసులో మాట):**



స్వచ్ఛభారత్ మిషన్ ను సమర్థవంతంగా అమలు చేసే కార్యక్రమంలో భాగంగా గంట్యాడ మండల పరిధిలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు స్వయం సహాయక సంఘాల సభ్యులకు జూన్ మూడో తేదీ నుంచి మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలు గంట్యాడ లో జరుగుతాయని, మంగళవారం గంట్యాడలో ఎంపీడీవో ఆర్ వి రమణమూర్తి తెలిపారు. గంట్యాడలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ, జూన్ మూడో తేదీ నుంచి 24వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు.

# ఎన్సీసీ క్యాంపు అధీనంలోకి ప్రతిభా విద్యాలయం

**సబ్బవరం , జూన్ 2, మనసులో మాట:**



సబ్బవరం మండల కేంద్రంలో గల ప్రతిభా విద్యాలయం మంగళవారం నుంచి కేంద్ర ప్రభుత్వ అధీనంలో గల ఎయిర్ వింగ్ ఎన్. సీ. సీ క్యాంప్ అధీనంలోకి తీసుకున్నారని ప్రతిభా విద్యాలయం హై స్కూల్ డైరెక్టర్ ఆదిరెడ్డి శరత్ తేజ, కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ లు తెలిపారు.

భారత ప్రభుత్వం త్రివిధ దళాల్లో ఒక భాగమైన ఎయిర్ ఫోర్స్ కు సంబంధించిన శిక్షణను 10 రోజుల పాటు ఇక్కడి ప్రతిభా విద్యాలయం ఆవరణ ను కమాండర్స్ ఎంపిక చేసుకోగా, వారికి తగిన వసతి,సౌకర్యం కల్పించేందుకు అంగీకారం తెలుపామని, వారి క్రమశిక్షణ కు తగిన విధంగా పర్యవేక్షణకు హాజరయ్యే ఉన్నతాధికారుల కు సౌకర్య వంతంగా స్కూల్ ప్రాంగణం తీర్చి దిద్దామని వెల్లడించారు.

అలాగే ఈ ఏడాది విద్యా సంవత్సరం నుంచి ఇక్కడి నిర్వహిస్తున్న ఎయిర్ వింగ్ ఎన్ సీ సీ క్యాంప్ లో కి ప్రతిభా విద్యాలయం విద్యార్థులకు అవకాశం కల్పించారని ప్రతిభ యాజమాన్యం ప్రకటించింది.

దీంతో ఉమ్మడి విశాఖ జిల్లా లో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో పాటు జాతీయ విశ్వవిద్యాలయాల ఏర్పాటు, జరిగిన నేపధ్యంలో ఇలాంటి త్రివిధ దళాల శిక్షణలు రావటంతో సబ్బవరం భవిషత్ లో ఎడ్యుకేషనల్ హబ్ గా తయారవ టా నికి ఎంతో దూరం లేదని గూగుల్ డేటా సెంటర్ లు లాంటి భారీ ప్రాజెక్ట్ ల కు సంబంధించిన అనుబంధ సంస్థలు ఇక్కడికి వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు.

మనసులో మాట

# ఏఐ సాంకేతికతతో చిన్నారుల ఆరోగ్య సమస్యల ముందస్తు గుర్తింపు

- అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మెరుగుదలకు ప్రత్యేక కార్యాచరణ...
- జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి




**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , జూన్ 2 :**

చిన్నారుల ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి వారికి సకాలంలో వైద్య సేవలు అందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ హాల్‌లో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "06 సంవత్సరాల పిల్లలకు ఏఐ ఆధారిత ఈసీడీ స్క్రీనింగ్" జిల్లా స్థాయి రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కరరావు, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కనకదుర్గ, డా. జగన్మోహన్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పిల్లల ఎదుగుదలలో లోపాలు, పోషకాహార సమస్యలు, ఆరోగ్య సంబంధిత ఇబ్బందులను ముందుగానే గుర్తించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సాంకేతిక విధానాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించడం ద్వారా చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచేందుకు సిబ్బందిని పనితీరు ఆధారంగా ఏ, బీ, సీ కేటగిరీలుగా వర్గీకరించి వెనుకబడిన కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పోషణ్ ట్రాకర్ డేటాను విశ్లేషించి సమస్యలను గుర్తించి పరిష్కరిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి కె. సుధ, జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఏపీ ఎస్ఎస్డీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నక్కలపేటకు.. 'దారేది'..?



- నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు
- పట్టించుకోని కూటమి నేతలు

**పాలకొండ, మే2,మనసులో మాట:**

పాలకొండ పట్టణంలోని నక్కలపేట వీధి వాసులకు సరికొత్త సమస్య ఎదురైంది. శ్రీ షీర్డిసాయి బాబా ఆలయం వెనుక భాగంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో ఇటీవల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించారు. చాలా శుభపరిణామం. కానీ ఆ కేంద్రంగా ఎదురు ఉన్న నక్కలపేటకు దారి లేకుండా ప్రహరీ గోడ నిర్మాణం పై స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పట్టణ ఆరోగ్య అభివృద్ధి కేంద్రం ప్రారంభోత్సవం రోజున స్థానికులు కూటమి నేతలకు వినతిని సమర్పించుకున్నారు. ఆ దారి స్థానికులతోపాటు ఆ ప్రాంతములో ఉన్న సత్యసాయి స్కూల్, ఇందిరా నగర్, వడమ కాలనీ వాసులకు పట్టణ ఆరోగ్య కేంద్రానికి సులువైన మార్గం. అటువంటి మార్గంలో ప్రహరీ గోడ నిర్మించి స్థానికులను ఇబ్బంది పాలచేయడం పట్ల సర్వత్ర ఆగ్రహం వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా కూటమి నేతలు స్పందించి పట్టణ ఆరోగ్య కేంద్రం గుండా నక్కలపేటకు దారి ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.ప్రహరీ గోడ వద్ద చిన్న గేటు ఏర్పాటు చేయాలని,లేనిపక్షంలో తాము నిరసనను తీవ్రతరం చేస్తామని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మలేరియా నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డా. రేఖ

**హుకుంపేట జూన్ 2 మనసులు మాట**



హుకుంపేట మండలంలోని ఉప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉప్ప వారపు సంతలో మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. రేఖ మాట్లాడుతూ, మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుందని, ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమతెరలు వినియోగించాలని, జ్వరం వచ్చిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. గ్రీష్మ, విస్తరణ అధికారి మహేష్, సూపర్‌వైజర్ మోహనరావు మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ మొదటి వార్షికోత్సవం

**ఎలమంచిలి టౌన్ , జూన్ 2,మనసులో మాట,**



మండలం లైను కొత్తూరు గ్రామంలో శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి మొదటి వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. గ్రామస్తులు ఉదయారు గంటల నుండి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు ఆచరించారు.ఈ సందర్భంగా ఎలమంచిలి టిడిపి, జనసేన నాయకులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు గొర్లె నానాజీ, జనసేన పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, రూరల్ టిడిపి పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, సోమనాయుడు, పైడి రెడ్డి, నాయుడు, స్వామివారిని దర్శించుకుని తీర్థం ప్రసాదంలో స్వీకరించారు.

# హెల్మెట్ లేకుంటే జరిమానా తప్పదంటున్న పోలీసులు

**అనంతగిరి జూన్ 2 మనసులో మాట**





అల్లూరి జిల్లా అనంతగిరి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ శంకర్ ఆదేశాల మేరకు మంగళవారం వాహనాలు తనిఖీలు నిర్వహించారు విధులు నిర్వహిస్తున్న అనంతగిరి పోలీస్ కానిస్టేబుల్ పి వివేక్ పి వివేక్ మాట్లాడుతూ ప్రయాణ సమయంలో ప్రయాణికులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంపౌండ్ దగ్గర పలు వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించని వారికి 1035 రూపాయలు చాలానా విధించి వాహనదారులకు అవగాహన పరిచారు వాహనదారులు కారు నడిపేటప్పుడు డ్రైవర్ తో సహా ప్రయాణికులందరూ సీటు బెల్టు తప్పనిసరి ధరించుకోవాలని కోరారు. ఇందుకుగాను ప్రతి ప్రయాణికుడు కిలో మీటర్ దూరం వెళ్లాలన్న హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలసి ఉందని ఆయన పేర్కొన్నారు

# ముగిసిన బాక్సింగ్ సమ్మర్ క్యాంపు

**విజయనగరం టౌన్, జూన్ 2 (మనసులో మాట) :**



బాక్సింగ్ ఒక క్రమశిక్షణతో కూడుకున్న క్రీడ అని, ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ ఆక్టివిటీగా ఉపయోగపడుతుందని టూ టౌన్ ఎస్ఐ కొండపల్లి ప్రమీల తెలిపారు. స్థానిక గాజులరేగలో నిర్వహించిన బాక్సింగ్ సమ్మర్ క్యాంప్ ను మంగళవారంతో ముగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ ప్రమీల మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రమశిక్షణ, సత్ప్రవర్తన అలవడుతాయని, వాటిని నిజ జీవితంలో కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గాజులరేగ 48వ వార్డు కార్పొరేటర్ నడిపిల్లి ఆది నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, కోచ్లు పాల్గొన్నారు.

# సాంకేతిక నైపుణ్యాలు అలవర్చుకోవాలి : జాయింట్ కలెక్టర్ జేసీ





- **శ్రీకాకుళంలో 'ల్యాబ్ ఆన్ వీల్స్' బస్సు ప్రారంభం**

**శ్రీకాకుళం, జూన్ 2 (మనసులో మాట) :**

నేటి తరం విద్యార్థులు భవిష్యత్తు సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ నైపుణ్యాలు, ఆవిష్కరణాత్మక దృక్పథాన్ని అలవర్చుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, సైన్స్ అండ్ టెక్నాలజీపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా 'ల్యాబ్ ఆన్ వీల్స్' బస్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సైతం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేసేందుకు ఏపీఎస్ఎస్డీసీ ల్యాబ్ ఆన్ వీల్స్ ద్వారా చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. ఈ మొబైల్ ల్యాబ్‌లో విద్యార్థులకు రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కోడింగ్, 3డి ప్రింటింగ్, ఎలక్ట్రానిక్స్ వంటి ఆధునిక అంశాలపై ప్రాయోగిక శిక్షణ ఇస్తారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి కె. సుధ, జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఏపీఎస్ఎస్డీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అవగాహన సదస్సు!.



- **రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందించాలి**
- **డీఈఓ రామకృష్ణారావు**

**అనంతగిరి, జూన్ 2( మనసులో మాట ):**

అల్లూరి జిల్లా అనంతగిరి పాఠశాలల్లో వంట తయారీలో పరిశుభ్రత పాటించడంతో పాటు విద్యార్థులకు పోషక విలువలతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) డాక్టర్ కె. రామకృష్ణారావు సూచించారు. మండలంలోని శివలింగపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఈఓ రామకృష్ణారావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకే విద్యాశాఖ 'పీఎం పోషణ్' కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. గిరిజన ప్రాంత విద్యార్థుల

# కరవు నేలలో పచ్చని విప్లవం

- **జిల్లా కలెక్టర్ చొరవతో కోటసీతారాంపురం రైతులు సాధించిన విజయం**

**పార్వతీపురం జూన్ 2 మనసులో మాట జిల్లా ప్రతినిధి**



ఒకప్పుడు తాగునీటికి సైతం అల్లాడిన ఆ ఊరు నేడు పచ్చని పంటలతో, సిరులతో కళకళలాడుతోంది. ఎండమావుల నేలగా మారిన ఆ గ్రామం జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి చూపిన చొరవతో ఇప్పుడు జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన గా నిలిచింది. అదే పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలంలోని కోటసీతారాంపురం గ్రామం ఒకప్పుడు కరవు కోరల నుంచి నేడు ఆ గ్రామ రైతులు సాధించిన అద్భుత ప్రగతి ప్రయాణం ఇది. గత కొన్నేళ్ల క్రితం వరకు కోటసీతారాంపురం అంటే కరవుకు, వలసలకు కేరాఫ్ అడ్రస్. నీటి కొరత వల్ల వ్యవసాయం సాగక, ఉపాధి దొరక్క ఊర్లోని యువతంతా హైదరాబాద్, విశాఖపట్నం వంటి మహా నగరాలకు వలస బాట పట్టేవారు. ఉన్న ఊరిని వదిలి, కూలీలుగా మారడం ఆ గ్రామ ప్రజల జీవితాల్లో నిత్యకృత్యమైంది. ఇటువంటి తరుణంలో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి చూపిన చొరవతో గ్రామ ముఖచిత్రమే పూర్తిగా మారి మరేందరికో ఆదర్శంగా నిలిచింది. చీకటిలో ఉండే తమ జీవితాలను వెలుగులోకి మార్చిన జిల్లా కలెక్టర్‌కు, గ్రౌండ్ వాటర్ , వ్యవసాయ శాఖ అధికారులకు రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం, అధికారుల సరైన ప్రణాళిక, రైతుల పట్టుదల కలిస్తే కరవు నేలనైనా సస్యశ్యామలం చేయవచ్చని కోటసీతారాంపురం నిరూపించింది.

# శతాబ్దాలు గడుస్తున్న పూర్తికాని కొనుగోలు కేంద్రం





- **శిథిలం కావడంతో పశువుల దొడ్డగా మారిన భవనం**

**అనంతగిరి జూన్ 2 మనసులో మాట**

అల్లూరి జిల్లా అనంతగిరి మండలం వాలసి గ్రామంలో నిర్మాణపు దశలోనే నిలిపివేసిన కొనుగోలు కేంద్రం పూర్తిగా శిథిలం అవడంతో పశువుల దొడ్డగా ఉపయోగపడుతున్న భవనమని వాలాసి గ్రామైక్య సంఘ సభ్యులు కొర్ర గుండమ్మ సిర్గం రాజులమ్మ కుర్ర గౌరమ్మ తెలిపారు కొనుగోలు కేంద్రం 2006 లో ప్రారంభమైన ఈ భవన నిర్మాణం శతాబ్దాలు గడుస్తున్న ఇప్పటికీ పూర్తి కాలేదు 2026 లో రెండు లక్షల రూపాయలతో ఇందిరా క్రాంతి పథకం నిధులు కేటాయించి వాలాసి పంచాయితీ వాలాసి గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో వాలసి నిమ్మలపాడు బొడ్డపాడు గ్రామైక్య సంఘాలకు సంబంధించి 35 స్వయం సహాయక సంఘాలకు కలుపుకొని గతంలో ఉన్న సి ఎఫ్ కమ్యూని స్పెషలిస్ట్ చీడగా నాగేష్ ముగ్గురు గ్రామైక్య సంఘ సభ్యులకు ఆధ్వర్యంలో జరిగిన నిర్మాణపు పనులు పూర్తికాకుండా అర్ధంతరంగా పనులు నిలిపివేయడంతో శిథిలమైన ఈ భవనంలో గ్రామానికి చెందిన కొంతమంది రైతులు వారి దుక్కి పశువులను పశువులపాకగా ఉపయోగించుకుంటున్నారని సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు

# స్వచ్ఛ రథం ను ప్రారంభించిన నాయకులు

**పాయకరావుపేట జూన్ 2 మనసులో మాట.**



రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పాయకరావుపేట గ్రామ పంచాయతీకి ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథంను ఎంపీడీవో సమక్షంలో నాయకులు ప్రారంభించారు.చెత్త రిక్షాలను పంచాయతీ కార్యదర్శులకు అందించారు.మండల పరిధిలో 17 గ్రామాలకు రిక్షాలు మంజూరయ్యాయి.ఈ కార్యక్రమం రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెది రెడ్డి చిట్టిబాబు,టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు,బొంది కాశీ విశ్వనాథ్,కంకిపాటి వెంకటేశ్వరరావు,చిక్కాల శ్రీను,గిరిధర్,మలిపెద్ది వెంకట రమణ,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మనసులోమాట

# జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి వేగంగా అడుగులు





**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, జూన్ 2:**

జిల్లాలో కొత్తగా ఏర్పాటు కాబోతున్న వివిధ పారిశ్రామిక ప్రాజెక్టులు, ఫ్యాక్టరీలకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని తమ ఛాంబర్లో మంగళవారం నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్‌తో కలిసి ఆయన ఆర్డీవోలు, తాసిల్దార్లతో విస్తృతంగా చర్చించారు. నిర్దేశిత గడువులోగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి పారిశ్రామికవేత్తలకు భూములను అప్పగించాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ మరియు పారిశ్రామిక అవసరాల కోసం జిల్లాలోని ప్రతి మండలంలో కనీసం 100 ఎకరాలకు తగ్గకుండా ప్రభుత్వ లేదా అసైన్డ్ భూములను ముందస్తుగా గుర్తించి సిద్ధంగా ఉంచాలని తాసిల్దార్లకు సూచించారు. పరిశ్రమల స్థాపన కోసం భూములు కోల్పోతున్న స్థానిక రైతులకు పూర్తి న్యాయం జరిగేలా చూడాలని, ఆయా పరిశ్రమల్లోనే వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతిపాదిత, ప్రస్తుతం పరిశీలనలో ఉన్న పలు కీలక ప్రాజెక్టుల భూ అవసరాలు, వాటి ప్రస్తుత స్థితిగతులపై చర్చించారు. బయోన్యూట్రిషన్ ఫుడ్స్ మరియు ప్రిసిషన్ ఫెర్మెంటేషన్ రంగంలో రూ. 1,440 కోట్ల భారీ పెట్టుబడితో ప్రతిపాదించిన ఉమెనోవా ఆగ్రో ఫుడ్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు ద్వారా దాదాపు 2,500 మందికి ప్రత్యక్షంగా, 10,000 మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ ప్రాజెక్టుకు 160 ఎకరాల భూమి అవసరం కాగా, సంస్థ ప్రతినిధులు ఇప్పటికే కొండకిండాం ప్రాంతాన్ని సందర్శించారు. అయితే, ప్రాజెక్టు స్థాపనకు పక్క గ్రామంలో అదనపు భూమి కావాలని వారు కోరడంతో, ఆ మేరకు భూసేకరణ సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మామిడి, పనస పండ్ల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం రూ. 50 కోట్ల పెట్టుబడితో ముందుకు వచ్చిన సన్‌రైజ్ నేచర్ ఫుడ్స్ ద్వారా 300 మందికి ప్రత్యక్షంగా, 50 మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది. భోగాపురం మండలం కొంగవానిపాలెం గ్రామంలోని 20 ఎకరాల అసైన్డ్ భూములను ఈ ప్రాజెక్టుకు కేటాయించాలని నిర్వాహకులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేయగా, సదరు భూముల కేటాయింపుపై తక్షణమే సాధ్యాసాధ్యాల నివేదిక సమర్పించాలని భోగాపురం తాసిల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు.

# రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడా పోటీలకు నలుగురు క్రీడాకారులు ఎంపిక



**నర్సీపట్నం రూరల్, జూన్ 2, (మనసులో మాట) :**

ఈనెల 6 7 8 తేదీలలో పల్నాడు జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడా పోటీలకు నర్సీపట్నం నుండి నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈనెల 1న జిల్లాలోని అచ్యుతాపురం భోగాపురం మైదానంలో అనకాపల్లి జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 18 బాల బాలికల జట్లు ఎంపికలు జరిగాయి. ఈ ఎంపిక పోటీలలో నర్సీపట్నం ప్రాంత వాసులైన ఆర్.వినయ్ పార్థసారథి, ఎస్ గణేష్, కే గుణశేఖర్, ఎం భార్గవతేజ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నలుగురు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి జూన్ 6,7,8 తేదీలలో పల్నాడు జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొంటారని అసోసియేషన్ సభ్యుడు, నర్సీపట్నం కబడ్డీ కోచ్ మజ్జి సాయి వెంకట హరినాథ్ తెలిపారు.

# డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ వినియోగం – జాగ్రత్తలు మరియు బాధ్యతలు

- **జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ...**



**కురుపాం, జూన్ 02:**

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి టి. కనకదుర్గ ఆధ్వర్యంలో గరుగుబిల్లి మండలం, సంతోషిపురం గ్రామంలో "డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ వినియోగం - జాగ్రత్తలు మరియు బాధ్యతలు" అనే అంశంపై కిశోర బాలికలతో ముఖాముఖి సంభాషణ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ, యుక్తవయస్కులకు స్మార్ట్ ఫోన్ అధిక వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు స్క్రీన్ టైమ్ నియంత్రణపై అవగాహన కల్పించారు. అదేవిధంగా స్మార్ట్ ఫోన్‌లను అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించాలని, అధిక స్క్రీన్ టైమ్ కారణంగా కంటి సమస్యలు, నిద్రలేమి, ఏకాగ్రత లోపం, చదువుపై ఆసక్తి తగ్గడం, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపారు

# కీబోర్డ్ స్వరాలతో గిన్నిస్ ఘనత



**రాంబిల్లి జూన్ 2 మనసులో మాట**

సంగీత సాధనతో ప్రపంచ వేదికపై మరోసారి తన ప్రతిభను చాటుకున్న అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం నారాయణపురానికి చెందిన నగిరెడ్డి ప్రభాకర్ (మోజెస్) రెండోసారి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి అరుదైన ఘనతను అందుకున్నారు.

మూడు నెలల క్రితం హైదరాబాద్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లండన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన కీబోర్డ్ వాయిద్య పోటీల్లో ఆయన విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో 22 దేశాలకు చెందిన సుమారు 2,000 మంది కళాకారులు పాల్గొన్నారు. వీరిలో 70 సంవత్సరాల లోపు వయస్సు గల 777 మంది కళాకారులు ఒక గంటపాటు అవిరామంగా కీబోర్డ్ వాయించి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు విజేతలుగా ఎంపిక చేశారు.

ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలిలోని విక్టరీ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విజయవాడకు చెందిన హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకుడు ఆగస్టీన్ దండింగి చేతుల మీదుగా నగిరెడ్డి ప్రభాకర్‌కు గిన్నిస్ వరల్డ్ రికార్డు ధ్రువీకరణ పత్రం అందజేశారు.

ప్రపంచ రికార్డుల పుటల్లో తన పేరును మరోసారి లిఖించుకున్న ప్రభాకర్, యువ కళాకారులకు ఆదర్శంగా నిలుస్తున్నారని సంగీతాభిమానులు ప్రశంసిస్తున్నారు. ఈ అరుదైన విజయంతో నారాయణపురం గ్రామానికి, అనకాపల్లి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రశాంతంగా ఎస్ఎస్సీ అడ్వాన్స్డ్ పరీక్షలు

- **జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరావు**

**పార్వతీపురం, జూన్ 2:**

జిల్లాలో 4 పరీక్షా కేంద్రాల్లో జరుగుతున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ, ఏపిఓఎస్ఎస్ పది, ఇంటర్మీడియట్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాంఘీక, గణితం, రసాయన, మరియు ఆర్థిక శాస్త్రం పరీక్షలు నిర్వహించడం జరిగిందని వివరించారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా పరీక్షలు సజావుగా జరిగాయని పేర్కొన్నారు. ఎస్ఎస్ సిలో 140 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా 102 మంది విద్యార్థులు పరీక్షలు రాసారని చెప్పారు. అలాగే ఏపిఓఎస్ఎస్ పది మరియు ఇంటర్మీడియట్ పరీక్షలకు 138 విద్యార్థులు పరీక్షలు రాయాలని కానీ 105 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని అన్నారు. హాజరుశాతం పది సప్లిమెంటరీకి 72.85 శాతం కాగా, ఏపిఓఎస్ఎస్ పది మరియు ఇంటర్మీడియట్ పరీక్షలకు 76.08 శాతం నమోదు అయిందని పేర్కొన్నారు. స్క్వాడ్ సిబ్బంది మొత్తం 6 పరీక్షా కేంద్రాలలో తనిఖీలు నిర్వహించారని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# పైడమ్మ తల్లి జాతరలో కన్నబాబు భక్తిశ్రద్ధలు

**నాతవరం జూన్ 1 (మనసులో మాట)**

నాతవరం మండలం వెదురుపల్లి గ్రామంలో మంచినీళ్లు ట్యాంక్ లు పరిస్థితి ఎంత దురదృష్టకరంగా మారాయి ఎదురుపల్లి ప్రజలకు ఈ ట్యాంకుల నీలే ఆధారం ట్యాంకులు చుట్టూ పిచ్చి మొక్కలు మురికి నీరుతో ఈ ట్యాంకులు మునిగి ఉన్నాయి ఈ ట్యాంకులో నీళ్లు తాగితే ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎన్నో తలెత్తుతాయి ఈ ట్యాంకు లోని ఏ రోజు కూడా బీజింగ్ పౌడర్ వేయడం కానీ క్లీనింగ్ చేయడం కానీ జరగలేదు ఈ ట్యాంకులు చూసి ప్రజలు ఆందోళన చెందుతున్నారు . ఈ ట్యాంకుస్తు మొరిగినీరుతో నిండివండడం వల్ల దోమల ఎన్నో ఉన్నాయి ఈ నీరు తాగడం వల్ల ప్రజలకు డెంగ్యూ మలేరియా జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుంది. అంతేకా కుండా స్కూల్ బిల్డింగ్ ట్యాంకు దగ్గర గా ఉండటం వల్ల స్కూల్లో ఉన్న పిల్లలకు కూడా వ్యాధులు సోకే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.దీనికి కారణం అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్లే ఈ ట్యాంకుల పరిస్థితి ఎలా ఉందని అంటున్నారు దీనిపై అధికారులు వెంటనే స్పందించి ఈ మంచినీటి ట్యాంకులను క్లీనింగ్ చేయాలని కోరారు. ప్రభుత్వం లక్షలు లక్షలు పెట్టి టాంకులు కట్టిస్తే మెయింటినెన్స్ లేక ఎలా అవుతుందని అంటున్నారు

# హైటెక్ పరిశ్రమ ఉద్యోగి అనుమానాస్పద మృతి

**రాంబిల్లి జూన్ 2 మనసులో మాట**



రాంబిల్లి మండలంలోని హైటెక్ పరిశ్రమలో పనిచేస్తున్న పిల్లి అప్పారావు (44) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై సీఐ నరసింగరావు తెలిపిన వివరాల ప్రకారం, అప్పారావు మృతి చెందినట్లు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి . అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు . మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో విచారణ చేపట్టి .

# పూడిక తీత పనులు పరిశీలన



**విజయనగరం టౌన్, జూన్ 2 (మనసులో మాట) :**

ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ బాలస్వామి ఆదేశాలతో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి నగరంలో పలుచోట్ల జరుగుతున్న కాలువల్లో పూడిక తీత పనులను మంగళవారం పరిశీలించారు. వైఎస్సార్ నగర్ ప్రాంతంలో 41వ సచివాలయ పరిధిలో ప్రధాన కాలువలో పేరుకుపోయిన చెత్తా చెదారాలను జెసిబిల సహాయంతో తొలగించి వేశారు. ప్రక్షాళన చేసిన చెత్తాచెదారాలను అక్కడి నుంచి వెంటనే తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆయా కార్యక్రమాలను ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి దగ్గరుండి పర్యవేక్షించారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు. రానున్న వర్షాకాలంలో ఎక్కడ నీరు నిలవ లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ క్లీన్ స్వీప్ కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

# వైసీపీ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ (సర్) పై అవగాహన సదస్సు





- నాయకులు ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా వైసీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ పిలుపు

**ఎచ్చెర్ల జూన్ 2 (మనసులో మాట):**

వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి దిశానిర్దేశంతో శ్రీకాకుళం జిల్లా వైసీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ ముఖ్య అతిధిగా, ఎచ్చెర్ల నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మరియు వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త గొర్లె కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. రణస్థలం మండలకేంద్రంలోని ఒక ప్రైవేట్ కన్వెన్ నందు ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) పై వైసీపీ బూత్ లెవెల్ ఏజెంట్లకు వైస్సార్సీపీ నాయకులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధి గా పాల్గొన్న జిల్లా వైసీపీ పరిశీలకులు కుంభ రవిబాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ తో అడ్డగోలుగా ఓట్లు తొలగింపు కార్యక్రమం జరుగుతుందని వైసీపీ నాయకులు, ఏజెంట్ లు అప్రమత్తం గా ఉండాలని సూచనలు చేశారు నియోజకవర్గం ఇంచార్జ్ గొర్లె కిరణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికలసంఘం నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ పై ప్రతిఒక్క వైసీపీ నాయకుడు బూత్ లెవెల్ ఏజెంట్ లు అవగాహన కలిగి ఉండి వైసీపీకి పడే ఓటును అన్యాయంగా తొలగించబడుకుండ కాపాడాలని సూచించారు.

# మత్స్యగుండంలో యోగాంధ్ర–2026 ఏర్పాట్ల పరిశీలన

- జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ

**పాడేరు రూరల్(హుకుంపేట) జూన్ 2 మనసులో మాట:**



'యోగాంధ్ర ఉద్యమం-2026' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 8వ తేదీన హుకుంపేట మండలం మఠం పంచాయతీ పరిధిలోని ప్రముఖ పుణ్య క్షేత్రం మత్స్యగుండం వద్ద నిర్వహించనున్న యోగా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ మంగళవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె సంబంధిత జిల్లా అధికారులతో కలిసి మత్స్యగుండం ప్రాంతాన్ని సందర్శించి, యోగా కార్యక్రమం నిర్వహించనున్న స్థలాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, ఇతర మౌలిక వసతుల కల్పనపై అధికారుల తో సమీక్ష నిర్వహించారు.

యోగ కార్యక్రమంలో పాల్గొనే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణలో నాణ్యత, భద్రతా ప్రమాణాలను పాటిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ పర్యటనలో మాజీ సర్పంచ్ మఠం శాంతికుమారి, మండల తహసీల్దార్, శ్రీనివాస్ ఎంపీడీవో రమాదేవి, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సూచనలతో అభినయ్ దర్శన్ పాదయాత్రకు విరామం

- రెండు నెలల అనంతరం పాదయాత్ర ప్రారంభిస్తామని ప్రకటన

**నర్సీపట్నం రూరల్, జూన్ 2, ( మనసులో మాట) :**



ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన అభినయ్ దర్శన్ రాజకీయ పాదయాత్రకు పోలీసుల సూచనలతో బ్రేక్ పడింది. ఆయనపై పెట్టిన కేసులో మంగళవారం చింతపల్లి కోర్టుకు హాజరైన ఆయన తిరుగు ప్రయాణంలో నర్సీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ, తన కేసులో చార్జ్ షీట్ వేయడానికి సుమారు రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉన్నందున పోలీసుల సూచనలతో తాను పాదయాత్రను వాయిదా వేసుకున్నానని తెలిపారు. మరో రెండు నెలల అనంతరం తిరిగి పాదయాత్ర ప్రారంభిస్తామన్నారు. తన కేసును జూలై 17 కు కోర్టు వాయిదా వేసిందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. చట్టంపై, న్యాయ స్థానంపై తనకు అపారమైన గౌరవం ఉందన్నారు. రాజకీయ పాదయాత్రకు విరామం ఇస్తున్నాం కానీ ప్రజా సమస్యలపై కార్యాచరణకు విరామం ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో 30 ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాలు ఉన్నాయని, ఈ విరామ సమయంలో ఆ నియోజకవర్గాల ప్రజలను కలుస్తామని తెలిపారు.

# స్మార్ట్ కిచెన్లు రద్దుచేసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- భోజన పథకం యూ నియన్ డిమాండ్



**సాలూరు, జూన్ 2,(మనసులో మాట) :**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాఠశాల భోజన పథకంలో స్మార్ట్ కిచెన్ లో పేరుతో పథకాన్ని పెట్టాలని నిర్ణయాన్ని వెంటనే విరమించుకొని, అందులో పని చేస్తున్న కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు చెల్లించాలని భోజన పథకం కార్మికుల సంఘం, సిఐటియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మన్యం జిల్లా సాలూరు పట్టణంలో భోజన పథకం కార్మికుల శిక్షణ కార్యక్రమం సందర్భంగా భోజన విరామం సమయంలో భోజన కార్మికుల ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై నిరసన తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి భోజన పథకం కార్మికుల సంఘం గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ వై నాయుడు, భోజన పథకం కార్మికుల సంఘం నాయకులు రేవతి, లక్ష్మి , షేక్ షాజు, చొక్కాపు సుశీల మాట్లాడారు.

రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తారు అనే ఆశతో కార్మిక వర్గం ఉన్నారని ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్నా భోజన పథకం కార్మికులు ప్రధాన సమస్యలు ఏవి నేటికీ పరిష్కారం చేయలేదని తీవ్ర నిరాశలో ఉన్న కార్మిక వర్గానికి, మరింత నిరాశ మిగిల్చేలా స్మార్ట్ కిచెన్ల పేరుతో పథకాన్ని తప్పుదోవ పట్టించే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.

## గరిమండ వారపు సంతలో మంప పోలీసుల అవగాహన సదస్సు





**కొయ్యూరు జూన్ 2 (మనసులో మాట):**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంప పోలీస్ స్టేషన్ పరిధిలోని గరిమండ గ్రామంలో నిర్వహించే వారపు సంతను సబ్ ఇన్స్పెక్టర్ సీదరి శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా మారుమూల గ్రామాల నుండి సంతకు వచ్చిన ప్రజలు, వ్యాపారులతో ఆయన నేరుగా ముఖాముఖి మాట్లాడారు. వారి గ్రామాల్లోని సామాజిక, ఆర్థిక పరిస్థితులను, వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంతకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, మహిళలు, బాలికల భద్రతకు ప్రభుత్వం, పోలీస్ శాఖ కల్పిస్తున్న రక్షణ చర్యల గురించి వివరించారు. మహిళలు వేధింపులకు గురైతే భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని, అత్యవసర సమయాల్లో పోలీసు సహాయం ఎలా పొందాలో అవగాహన కల్పించారు. అలాగే, ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఆన్లైన్ సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# స్మార్ట్ ఫోన్ల వినియోగం – జాగ్రత్తలు మరియు బాధ్యతలు పై అవగాహన

- అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీ కార్యకర్త పి హేమలత



**మునగపాక, జూన్ 2, మనసులో మాట**

మునగపాక మండలం మునగ పాక గ్రామంలో స్మార్ట్ఫోన్ వినియోగం - జాగ్రత్తలు మరియు బాధ్యతలు" అనే అంశంపై కిశోర బాలికలతో ముఖాముఖి సంభాషణ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్త హేమలతమాట్లాడుతూ, అంగనవాడి కేంద్రం 8 లో నిర్వహించిన కార్యక్రమంలో,యుక్తవయస్కులకు స్మార్ట్ ఫోన్ అధిక వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు స్క్రీన్ టైమ్ నియంత్రణపై అవగాహన కల్పించారు. అదేవిధంగా స్మార్ట్ ఫోన్లను అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించాలని, అధిక స్క్రీన్ టైమ్ కారణంగా కంటి సమస్యలు, నిద్రలేమి, ఏకాగ్రత లోపం, చదువుపై ఆసక్తి తగ్గడం, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు మరియు యుక్తవయస్కులు సామాజిక మాధ్యమాలు, ఆన్లైన్ గేమ్స్కు బానిస కాకుండా తమ సమయాన్ని చదువు, క్రీడలు మరియు సృజనాత్మక కార్యక్రమాలకు కేటాయించాలని సూచించారు.

# విద్యార్థుల పరిశోధన కోసం పార్థివ దేహం అప్పగింత





- తండ్రి కోరికను నెరవేర్చిన కుమార్తె
- మరో ఇద్దరు జీవితాలకు వెలుగు

**విజయనగరం (మనసులో మాట) జూన్ 2 :**

జీవించినంత కాలం అనేక ధార్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు తన మరణానంతరం కూడా వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం తన పార్థివదేహాన్ని ఉపయోగపడాలన్న ఆ తండ్రి కోరికను కుమార్తె పూసపాటి రమాదేవి నెరవేర్చారు.విశాఖ జిల్లా భీమునిపట్నం మండలం రాజులతాళ్లవలసకు చెందిన దాట్ల సూర్య అప్పలరాజు (87) వృద్ధాప్య సమస్యతో మంగళవారం మృతి చెందారు. మరణించిన తన తండ్రి కోరికను నెరవేర్చాలని కార్నియాలను దానం చేశారు.అదే విధంగా ఆయన పార్థివ దేహాన్ని అఖిలభారత శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షిణగం శివాజీ సహకారంతో విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించారు. ఈ సందర్భంగా శరీర,అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివాజీ మాట్లాడుతూ వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం తన మరణానంతరం పార్థివదేహాన్ని ప్రభుత్వం మెడికల్ కళాశాలకు అప్పగించాలన్న సూర్య అప్పలరాజు కోరికను నెరవేర్చిన ఆయన కుమార్తె రమాదేవికి అఖిల భారత శరీర, అవయవదాతల సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.మృతుని కోరిక మేరకు ఆయన కుటుంబ సభ్యులు విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంపీహెచ్ఒగా పనిచేస్తున్న,సామాజిక కార్యకర్త టీబీఎస్ వర్మ రాజుకు సమాచారం అందజేయడంతో సూర్య అప్పలరాజు పార్థివ దేహాన్ని విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించినట్లు చెప్పారు.

## 5న అరకులోయ మండల ప్రజా పరిషత్ సర్వసభ సమావేశం

- ఎంపీడీవో వీసం ప్రసాద్



**అరకులోయ, జూన్ 2( మనసులో మాట):**

5న( శుక్రవారం) అరకులోయ మండల ప్రజా సమావేశం ఉదయం 10 గంటలనుండి మండల ప్రజాపరిష సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు రంజపల్లి ఉషారాణి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు అరకులోయ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి వీసం ప్రసాద్ తెలిపారు. ఎంపీడీవో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మండల సర్వ సభ సమావేశంలో మండల పరిధిలో అమలవుతున్న వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు, గ్రామస్థాయి మౌనిక సదుపాయాల కల్పన, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించటం జరుగుతుందని ఎంపీడీవో వీసం ప్రసాద్ పేర్కొన్నారు. అలాగే మండల అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై సభ్యుల అభిప్రాయాలు సూచనలు స్వీకరించి తగు నిర్ణయం తీసుకోనున్న మన్నారు. మండల ప్రజా పరిషత్ సర్వ సభ సమావేశానికి మండలానికి చెందిన ఎంపీటీసీలు, సంబంధిత శాఖల అధికారులు మరియు ప్రత్యేకఆహ్వానితులు తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

# మెగా రక్తదాన వైద్య శిబిరాలకు విశేష స్పందన



గాజువాక (మనసులోమాట )జూన్ 2

పెదగంట్యాడ మునసినాయుడుపాలెం సామాజిక భవనం ప్రాంగణంలో బిజేపి నేత మునసయ్య ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం,ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు, డిసిసిబి చైర్మన్ కోన తాతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజేపి జిల్లా కార్యవర్గం సభ్యులు కిలాని మునసయ్య పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వేసవి కాలంలో యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. వారికి సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి ,బిజేపి నాయకులు గూటూరు శంకరరావు,సోంబాబు,యువశ్రీ,జగదీష్,నాగేశ్వరరావు, వరలక్ష్మి,అనిత,భువనేశ్వరి,జాగారపు శ్రీను,వినోద్ బాలు,సియ్యాద్రి అప్పలరాజు,టిడిపి నాయకులు పెంటారావు,మొల్లి పెంటిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేయమంటున్న జిల్లా ఉన్నతాధికారులు : భారత్ ఆదివాసీ పార్టీ

కొయ్యూరు, జూన్ 2 (మనసులో మాట):



ఐదో షెడ్యూల్డ్, భూ బదలాయింపు నిషేధ చట్టాలైన 1917, 1/59, 1/70లను నిర్వీర్యం చేసేలా జిల్లా ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్నారని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. మండల స్థాయిలోని తహశీల్దార్, ఉప తహశీల్దార్ల పై ఉన్నతాధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేస్తూ ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆయన పేర్కొన్నారు.కొయ్యూరు మండలంలోని ఆడాకుల, ఆర్.కొత్తూరు గ్రామాలు సంపూర్ణంగా ఐదో షెడ్యూల్డ్ భూభాగంలో ఉన్న ఏజెన్సీ గ్రామాలు. అయితే, ఆయా గ్రామాల్లో నివాసం ఉంటున్న గిరిజనేతరులు తాము సాగు చేసుకుంటున్న భూములను వెబ్ ల్యాండ్‌లో నమోదు చేసి, పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని గత కొంతకాలంగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో రాజబాబు మాట్లాడుతూ, ఐదో షెడ్యూల్డ్ భూభాగంలో ఆదివాసీలకు తప్ప ఇతరులకు ఎటువంటి హక్కులు లేవని స్పష్టం చేశారు. ఆఖరికి మైదాన ప్రాంత గిరిజనులకు సైతం ఈ ఏజెన్సీ ప్రాంతాల్లో భూమిపై హక్కులు ఉండవని గుర్తుచేశారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుండి కొత్తగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లాకు కలెక్టర్లు మారినప్పుడల్లా, కొత్త కలెక్టర్ వద్దకు వెళ్లి గిరిజనేతరులు పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవడం పరిపాటిగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ చొరవ తీసుకుని, ఇది ఐదో షెడ్యూల్డ్ ప్రాంతమని, ఇక్కడ గిరిజనేతరులకు భూమిపై హక్కుల్లేవని వివరించడంతో అప్పటి కలెక్టర్లు వెనక్కి తగ్గారని గుర్తుచేశారు. గతంలో పని చేసిన మాజీ కలెక్టర్ దినేష్ కుమార్‌కు కూడా చట్టాల గురించి పూర్తిగా వివరించామని, దాంతో ఆయన కూడా నిబంధనల ప్రకారం వెనక్కి తగ్గారని తెలిపారు. ఈ భూ అక్రమాల ప్రక్రియ వల్ల ముందుగా మండల స్థాయి అధికారులే ఇరుక్కునే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు.

# వెలుచూరి సమీపంలో గుర్తుతెలియని మృతదేహం

రాంబిల్లి జూన్ 2 మనసులో మాట



రాంబిల్లి మండలంలోని వెలుచూరి గ్రామ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది.

సీఐ నరసింగరావు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామ తోటలలో మృతదేహం ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదని తెలిపారు.

# సీఎం సహాయనిధి పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

- చెక్కును అందజేస్తున్న కూటమి నాయకుడు ఆడారి జనార్దన్ రావు

మునగపాక, జూన్ 2, మనసులో మాట



ముఖ్యమంత్రి సహాయ నిధి కింద, మూలపేట పంచాయతీలో ఎలమంచిలి శాసనసభ్యులు, సుందరపు విజయ్ కుమార్ ,సిఫార్సు మేరకు, అల్ల రాజు కుటుంబానికి ,వైద్య ఖర్చులు, నిమిత్తం. 43,000, వేల రూపాయలు చెక్కును, కూటమి నాయకులు, ఆడారి జనార్దన రావు ,(మండల టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు )(జెకె బ్రదర్స్ ),చేతుల మీదుగా, ఎలమంచిలి ఆర్ అండ్ బి , ఎమ్మెల్యే కార్యాలయం దగ్గర, ఇవ్వడం జరిగింది. రాజు కుటుంబం మొత్తం, కూటమి ప్రభుత్వం, ఎంతో మాకు మేలు చేసిందని హర్షం వ్యక్తం చేశారు.

# వైస్సార్ కాంగ్రెస్ అధ్యక్షులు కే కే రాజు కు సన్మానం



గాజువాక (మనసులోమాట )జూన్ 2

వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ 87 వార్డు అధ్యక్షులు బొద్ద గోవింద్ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె కె రాజు ని ఇటీవలే నూతనంగా నియమించిన వార్డు మరియు జిల్లా కమిటీ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో ముద్దపు దామోదరరావు, ప్రగడ శ్రీనివాసరావు, మూర్తి, బాబ్జి తదితరులు పాల్గొన్నారు

# రసవత్తరంగా ఎన్ ఈ ఆర్ ఎలైట్ కప్ టోర్నమెంట్

- లావేరు తో సిగడాం ఢీ

ఎచ్చర్ల, జూన్ 2 ( మనసులో మాట):



ఉత్కంఠభరితంగా సాగిన తొలి మ్యాచ్‌లో లావేరు జట్టు అద్భుతమైన ఆటతీరుతో విజయం సాధించింది.

లావేరు - 12 ఓవర్లలో 124 పరుగులు

జి.సిగడాం - 12 ఓవర్లలో 97 పరుగులు

28 పరుగుల తేడాతో లావేరు జట్టు ఘన విజయం సాధించి తదుపరి దశకు అర్హత సాధించింది. విజేత జట్టుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సుదీక్ష విద్యార్థుల ప్రతిభ

గాజువాక (మనసులోమాట )జూన్ 2



ఆల్ ఇండియా జెఈఈ అడ్వాన్స్డ్ లో కూర్మన్నపాలెం సుదీక్ష విద్యార్థిని, విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.

కళాశాల ఫౌండర్ అండ్ చైర్మన్ అప్పలనాయుడు చేతుల మీదగా ప్రతిభ సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు జ్ఞాపకలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా జెఈఈ అడ్వాన్స్డ్ లో సుదీక్ష విద్యార్థి శామ్యూల్ మన్నారెడ్డి 249 ర్యాంక్ సాధించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.జ్యోతి స్వరూప్ నాయక్ 1421 ర్యాంక్,అలాగే 10 మందికి పైగా విద్యార్థులు ర్యాంకులు సాధించి సుదీక్ష సత్తా చాటారని అన్నారు. కూర్మన్నపాలెం ప్రాంతం తో పాటు చుట్టు పక్కల ఉన్న అన్ని ప్రాంతాల నుంచి సుదీక్షలో చేర్పించి అండగా నిలబడిన ప్రతి ఒక్క తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లలకు అద్భుతమైన ర్యాంకులు వచ్చేలాగా కృషి చేసిన సుదీక్ష యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధారాణి, ఏజీఎం రామశంకర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను దగా చేసిన వైసీపీకి డీఎస్సీపై మాట్లాడే అర్హత లేదు

నిరుద్యోగులను దగా చేసిన వైసీపీకి డీఎస్సీ పై మాట్లాడే అర్హత లేదు

- **ఐదేళ్లలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు భర్తీ లేదు**
- **డీఎస్సీ లేని ప్రభుత్వంగా జగన్ చెత్త రికార్డ్**
- **డీఎస్సీ అంటే చంద్రబాబు... చంద్రబాబు అంటే డీఎస్సీ**
- **నిరుద్యోగులను దగా చేసిన ఘనత వైసీపీదే**
- **వైసీపీ ప్రభుత్వంలో గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ అట్టర్ ఫ్లాప్**

**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, జూన్ 2 :**

ఐదేళ్ల వైసీపీ పాలనలో లక్షలాది నిరుద్యోగులను దగా చేసిన జగన్‌కు, వైసీపీ నేతలకు డీఎస్సీ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాం



ధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే చెప్పిన టైంకు 16 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేసి... పారదర్శకంగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిందన్నారు. పని పాటాలేని వైసీపీ నేతలు నియామకాలు పూర్తయిన ఆరేడు నెలలకు డీఎస్సీలో అక్రమాలు అంటూ విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమైక్య రాష్ట్రం నుంచి ఎందరో ముఖ్యమంత్రులు పాలించినా ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయని ముఖ్యమంత్రిగా చెత్త రికార్డును వైఎస్. జగన్మోహన్ రెడ్డి సొంతం చేసుకున్నారని కొండపల్లి విమర్శించారు. నిరుద్యోగులను ఐదేళ్లుగా మాయ మాటలతో వంచించి మోసం చేసిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. చంద్రబాబు అంటేనే డీఎస్సీలు, ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పెట్టింది పేరని మంత్రి కొండపల్లి ప్రశంసించారు. 9 డీఎస్సీలతో 2 లక్షలకు పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసిన రికార్డు చంద్రబాబుకే సొంతమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా 1996 1998 2000 2001 2002 2003 సంవత్సరాలలో 6 డీఎస్సీలు, రాష్ట్ర విభజన తర్వాత 2014 2018 లో రెండు డీఎస్సీలు నిర్వహిస్తే... గత 2024 ఎన్నికలకు ముందు 6 వేల అరకొరా పోస్టులతో నోటిఫికేషన్ రిలీజ్ చేసిన జగన్ చేతులు దులుపుకున్న విషయం వైసీపీ నేతలకు తెలియదా? అని కొండపల్లి ప్రశ్నించారు.

## మాజీ సర్పంచ్ తెంటు రామారావు మృతికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు

**బొబ్బిలి, జూన్ 2,(మనసులో మాట)**

బాడంగి మండలం తెంటువలస గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తెంటు రామారావు గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ (మంగళవారం) ఉదయం తుదిశ్వాస విడిచారు.ఈ విషయం తెలుసుకున్న బొబ్బిలి మాజీ శాసనసభ్యులు శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు మంగళవారం సాయంత్రం తెంటువలస గ్రామానికి చేరుకున్నారు. రామారావు భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారిని ఓదార్చారు. గ్రామం ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శంబంగి వారితో పాటు బాడంగి మండల పార్టీ అధ్యక్షులు యమల శివ ప్రసాద్, బాడంగి జడ్పీటీసీ పెద్దింటి రామారావు,బొబ్బిలి నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ బేతనపల్లి శంకర్ రావు,ఎంపీపీ ప్రతినిధి తెంటు మధుసూదన్ రావు,జిల్లా పార్టీ మెంబర్ ఆవు సత్యనారాయణ,తోట రాజశేఖర్ మరియు ఇతర ముఖ్య నాయకులు, స్థానిక పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు, పెద్దలు పాల్గొన్నారు.

# జనగణన ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి...

- **పట్టుచెన్నూరు, పగులుచెన్నూరు గ్రామాల్లో జిల్లా ఇన్‌ఛార్జ్, తహశీల్దార్ పర్యటన....**

**సాలూరు జూన్2మనసులో మాట:-**

మండల పరిధిలోని గిరి శిఖర ప్రాంతాల్లో సాగుతున్న జనగణన ఎన్యూమరేషన్ ప్రక్రియను మంగళవారం నాడు జిల్లా సెన్సస్ ఇన్‌ఛార్జ్ కేశవరావు, తహశీల్దార్‌తో కలిసి పట్టుచెన్నూరు, పగులుచెన్నూరు, కోటియ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న ఇళ్ల గణన, నమోదు ప్రక్రియను వారు స్వయంగా పరిశీలించి, ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు. ఏ



ఒక్క ఇల్లుగానీ, వ్యక్తిగానీ నమోదు కాకుండా విడిపోకూడదని, వివరాల నమోదులో పూర్తి పారదర్శకత వహించాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కేశవరావు స్పష్టం చేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సెన్సస్ ఎన్యూమరేటర్లు, స్థానిక గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంవీపీ కాలనీ రైతుబజార్లో డ్రా ద్వారా పారదర్శకంగా స్టాల్స్ కేటాయింపు



**విశాఖ ఎంవీపీ కాలని, జూన్ 2, మనసులో మాట.**

నగరంలోని ఎంవిపి కాలని రైతు బజార్లో ఉన్న రైతులకి వారం వారం డ్రా పద్ధతి ద్వారా స్టాల్స్ కేటాయించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం వ్యవసాయ, వాణిజ్య, మార్కెటింగ్ ఉపసంచాలకులు శ్రీనివాస కిరణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నగరంలోని రైతు బజార్ల లో ప్రతి వారం డ్రా తీసి రైతులకు స్టాల్స్ కేటాయిస్తున్నా మన్నారు. ఎంవిపి రైతు బజార్లో ఉదయం వచ్చే రైతులు 65 మందికి స్టాల్స్, సాయంత్రం వచ్చే రైతులు 50 మందికి స్టాల్స్ డ్రా తీసి ఆయా షాపులను వారికి కేటాయించారు. ఈ డ్రాలో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా రైతులందరి సమక్షంలోనే తీయటం జరిగింది. ఇక నుండి రైతుబజార్లో ఉన్న అన్ని స్టాల్స్ కి ఇదే డ్రా పద్ధతి ద్వారా స్టాల్స్ కేటాయిస్తా మన్నారు. రైతు బజార్లోని డ్వాక్రా, ఫ్రూట్స్, లెమన్, కొబ్బరికాయలు, పువ్వులు, ఆకు కూరలు వంటి స్టాల్స్ కి కూడా వారం వారం డ్రా పద్ధతి ద్వారా స్టాల్స్ కేటాయిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ అధికారి కె.వరహాలు, సహాయకుడు కనక రాజు, దేముడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదుపై రభస..

## విచారణలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం



**చీపురుపల్లి, జూన్ 2 ( మనసులో మాట):**

చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని జడ్పీటీసీ, ఎంపీపీ కార్యాలయాల్లో ప్రైవేట్ వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని జనసేన నాయకులు చేసిన పీజీఆర్ఎస్ ఫిర్యాదుపై జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి మంగళవారం విచారణ నిర్వహించారు. ఎంపీడీవో ఐ. సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విచారణ సందర్భంగా జనసేన నాయకులు, జడ్పీటీసీ ప్రతినిధుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. తమపై ఆధారాలు లేని తప్పుడు ఫిర్యాదులు చేశారని వైఎస్సార్‌సీపీ శ్రేణులు జనసేన నాయకులను నిలదీయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరు వర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకోవడంతో కొంతసేపు ఉద్విగ్న వాతావరణం నెలకొంది. అయితే ఎంపీడీవో సురేష్ జోక్యం చేసుకుని ఇరు వర్గాలను శాంతింపజేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం జిల్లా పరిషత్ సీఈవో సమక్షంలో ఫిర్యాదుకు సంబంధించి నిర్వహించిన విచారణపై తాను సంతృప్తి చెందుతున్నట్లు జనసేన నాయకుడు లిఖితపూర్వకంగా తెలియజేయడంతో వివాదం సద్దుమణిగింది.

# టీడీపీలో ముదురుతున్న వలసల వివాదం!

- మహానాడు తీర్మానాలను తుంగలో తొక్కారంటూ మండల తెలుగు యువత అధ్యక్షుడు శ్యామ్ కుమార్ ఆవేదన



**అనంతగిరి జూన్ 2 (మనసులో మాట ):**

అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీలో వలస నాయకుల ప్రాధాన్యతపై అంతర్గత అసంతృప్తి మరింత ముదిరింది. కష్టకాలంలో పార్టీని నమ్ముకుని అంకితభావంతో పనిచేసిన సీనియర్ కార్యకర్తలు, యువత ప్రస్తుతం పార్టీ కార్యకలాపాలకు దూరమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని మండల తెలుగు యువత అధ్యక్షుడు దుంబరి శ్యామ్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇతర పార్టీల నుంచి వచ్చిన వలస నాయకులకు తెలుగుదేశం పార్టీలో ఎలాంటి పదవులు ఇవ్వకూడదని, పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత కల్పించకూడదని మహానాడు వేదికగా యువ నాయకుడు నారా లోకేశ్ స్పష్టమైన తీర్మానం చేశారని శ్యామ్ కుమార్ గుర్తుచేశారు. కానీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనంతగిరి మండలంలో చోటుచేసుకుంటున్న కొన్ని ఏకపక్ష పరిణామాలు.. క్షేత్రస్థాయిలోని నిజమైన కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తిని పెంచుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

**వైసీపీ వలసదారులకే అగ్రతాంబూలమా?:**

రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇతర పార్టీలకు చెందిన కొందరు నాయకులు స్వప్రయోజనాల కోసమే పార్టీలో చేరుతున్నారని శ్యామ్ కుమార్ విమర్శించారు. అలాంటి వలసవాదులకే స్థానికంగా అధిక ప్రాధాన్యత లభిస్తోందని మండిపడ్డారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను పక్కనపెట్టి, ఇటీవల వైసీపీ నుంచి చేరిన వలస నాయకులకే పదవులు, అవకాశాలు కల్పించడం వల్ల అసలు కార్యకర్తల్లో తీవ్ర నిరాశ నెలకొంటోందని చెప్పారు.

**సమావేశాల్లో సీనియర్లకు దక్కని గుర్తింపు:**

మండల స్థాయిలో నిర్వహించే పార్టీ కార్యక్రమాల్లో కూడా ఇదే వివక్ష కనిపిస్తోందని శ్యామ్ కుమార్ ఆరోపించారు. అధికారిక వేడుకలు, సమావేశాల నిర్వహణలో సీనియర్ నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లేకుండా.. కొత్తగా చేరిన నాయకులే ముందుండేలా పరిస్థితులు సృష్టిస్తున్నారని అన్నారు. దీంతో దశాబ్దాలుగా పార్టీ కోసం పనిచేసిన వారు మనస్తాపానికి గురై కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం దృష్టి సారించి, సీనియర్ కార్యకర్తలు, కొత్తగా చేరిన నాయకుల మధ్య సమన్వయం సాధించే చర్యలు తీసుకోవాలని పలువురు పార్టీ శ్రేణులు కోరుతున్నాయి.

# గిరిజనుల నిర్మాణాలకు అడ్డంకులు

- గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలపై ఎందుకు చర్యలు లేవు?
- గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర
- గిరిజనులు అంటే అధికారులకు చిన్న చుపు ఎందుకు?



**హుకుంపేట జూన్ 02 మనసులో మాట**

గిరిజనులు తమ హక్కుల భూముల్లో నిర్మాణాలు చేపడితే చట్టవిరుద్ధమని చెప్పి అడ్డుకోవడం, అదే సమయంలో గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం 1/70 చట్టం ఉల్లంఘనకు నిదర్శనమని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర విమర్శించారు.

హుకుంపేట మండలంలో సర్వహక్కులు కలిగిన ఆదివాసి కంబ శ్రీను స్వయం ఉపాధి కోసం నిర్మించుకుంటున్న భవనాన్ని నిలిపివేయాలని రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మండల కార్యదర్శి టి. కృష్ణారావు, నాయకులు వి. లక్ష్మణరావుతో కలిసి స్థలాన్ని మంగళవారం పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడాతు జిల్లా వ్యాప్తంగా గిరిజనేతరులు పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ వాటిని అడ్డుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కానీ గిరిజనులు తమ హక్కుల భూముల్లో నిర్మాణాలు చేపడితే మాత్రం వెంటనే చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు.

షేక్ వహీద్, లంకా శ్రీను, భాస్కర్, కాకినాడ విజయ మొదమాంబ చేపడుతున్న నిర్మాణాలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కంబ శ్రీనుకు ప్రభుత్వం కేటాయించిన 3.5 సెంట్ల స్థలంలో కాకినాడ విజయ మొదమాంబ 2.5 సెంట్లు ఆక్రమించుకుందని పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించలేదన్నారు.

ఇప్పటికే విజయ మొదమాంబ సర్వే నంబర్లు 43, 75(1), 75(2), 37లలో గణనీయమైన భూములను ఆక్రమించి భవనాలు నిర్మించుకున్నారని, దీనిపై గిరిజన సంఘం అనేకసార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదని తెలిపారు. అక్రమ నిర్మాణాలకు కొందరు అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు ఈగల్ సెల్ ప్రత్యేక నిఘా

**పార్వతీపురం మనసులో మాట , జూన్ 02 :**

జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ సెల్ ఆధ్వర్యంలో రైళ్లలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఐజీపీ ఆకే రవి కృష్ణ, ఐపీఎస్, ఈగల్ ఎస్పీ (ఆపరేషన్స్) ఎం. మహేశ్వర్ రాజు, ఐపీఎస్, ఈగల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేష్ బాబు ఆదేశాల మేరకు సోమవారం సంయుక్త తనిఖీలు నిర్వహించారు.



రైలు నంబర్ 17244 రాయగడ-గుంటూరు ఎక్స్‌ప్రెస్‌లో సీతానగరం ఎస్ఐ, సీసీఎస్ సిబ్బంది, జీఆర్‌పీ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం కలిసి పార్వతీపురం రైల్వే స్టేషన్ నుంచి గజపతినగరం రైల్వే స్టేషన్ వరకు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల సామగ్రి, రైలు బోగీలను పరిశీలించినప్పటికీ ఎటువంటి మత్తు పదార్థాలు గుర్తించబడలేదని అధికారులు తెలిపారు.

జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు రైళ్లు, బస్సులు, ఇతర ప్రజా రవాణా మార్గాల్లో ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఈగల్ సెల్ అధికారులు వెల్లడించారు.

# ట్రాఫిక్ పోలీసులకు సమ్మర్ కిట్స్ పంపిణీ



**పాలకొండ, మే2,మనసులో మాట:**

వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఎండల్లో ప్రజల రక్షణ కొరకు విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ట్రాఫిక్ పోలీసు సిబ్బంది సంక్షేమానికి అందించిన ప్రత్యేక నిధులతో కొనుగోలు చేసిన హ్యాట్స్, చలవ కళ్ళద్దాలు,మాస్కులు,ఓ. ఆర్. ఎస్ ప్యాకెట్స్ వాటర్ బాటిల్‌తో కూడిన సమ్మర్ కిట్స్ ను జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు పాలకొండ పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పాలకొండ ఎస్సై వెంకన్న సమ్మర్ కిట్స్ ని అందజేసారు.వీటిని ట్రాఫిక్ కంట్రోల్ సమయం లో ఎండ తీవ్రత నుండి రక్షణ పొందాలని సూచించారు.

# 3న సామ్ పిస్టన్ పరిశ్రమ-2 వద్ద 48 గంటల ధర్నా

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి తేజేశ్వరరావు



**ఎచ్చర్ల జూన్ 2 (మనసులో మాట)**

శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం,రణస్థలం మండలం వరిసాం శ్యాంక్రగ్ పిస్టన్స్ అండ్ రింగ్స్ ప్లాంట్ 2 యూనియన్ ముఖ్య నాయకులు 7గురిని యాజమాన్యం అక్రమంగా చేసిన డిస్మిస్‌లను రద్దు చేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 30 సంవత్సరాల సర్వీసు పూర్తయిందనే పేరుతో అక్రమంగా తొలగించిన కార్మికులందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. జేసిఎల్ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని, వేతన ఒప్పందం చేయాలని, పెండింగ్ సమస్యల పరిష్కారానికై జూన్ 3వ తేదీన వరిసాం పరిశ్రమ వద్ద ఉదయం 10 గంటలకు కార్మికుల కుటుంబాలతో 48 గంటల ధర్నా నిర్వహిస్తున్నామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి తేజశ్వరరావు పత్రికాముఖంగా తెలిపారు. కార్మిక ప్రజా సంఘాల నాయకులు హాజరై కార్మికుల పోరాటానికి మద్దతు తెలియ చేస్తున్నట్లు ఆయన అన్నారు.

మనసులోమాట

# విధులు బహిష్కరించిన పంచాయతీ కార్మికులు

- పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్

**గజపతినగరం జూన్ 2 తేదీ మనసులో మాట:-**



మండలంలో పురిటి పెంట మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు 4 నెలల బకాయి జీతాలు చెల్లించాలని మంగళవారం నుండి విధులు బహిష్కరిస్తున్నామని కార్మికులు తెలిపారు. ఈ మేరకు పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ... ఫిబ్రవరి, మార్చ్, ఏప్రిల్, మే నెల జీతాలు ఇవ్వలేదు. నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకపోతే కుటుంబాన్ని ఏ విధంగా పోషించాలి, ద్వాక్రా ,కరెంట్ బిల్లు విద్య ,వైద్యం కి కనీస అవసరాలకు కూడా అప్పులు చేయలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అనేకమార్లు పంచాయతీ కార్యదర్శి గారితో చర్చలు జరిపిన ఫలితం లేదు. 15 ఫైనాన్స్ డబ్బులు వారం రోజుల క్రితం డ్రా చేసి పదివేలు చొప్పున మాత్రం అడ్వాన్స్ ఇచ్చారు మిగిలిన బకాయి జీతాలు చెల్లించాలని అడుగుతుంటే ఆ బిల్లు పెట్టడానికి దానికి ఒక టైం ఉంది దాని ప్రకారం మాత్రమే పెట్టగలుగుతాము అని నెల నెలచెప్పుకోస్తున్నారు. కావున అనివార్య పరిస్థితిలో నేటి నుండి పనులు బంద్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికుల సంఘం నాయకులు జి.కృష్ణ, భాస్కరరావు, గోవిందా, వంశీ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత నేపథ్యంలో మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**చీపురుపల్లి, జూన్ 2 (మనసులో మాట ):**



వేసవి ఎండలు తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు దోహదపడే ఉద్దేశంతో మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

మంగళవారం చీపురుపల్లి బస్టాండ్, దేవాలయాల పరిసర ప్రాంతాల్లో రిక్షా కార్మికులు, చిరు వ్యాపారులు, ప్రయాణికులు, భిక్షాటన చేసేవారు, అలాగే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బి.వి. గోవిందరాజులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎండల ప్రభావం నుంచి ప్రజలు రక్షించుకోవడానికి తగినంత నీరు, ద్రవ పదార్థాలు తీసుకోవాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ పల్లా వెంకయ్య, ఎం. కృష్ణమూర్తి, పసన రవి, వైకుంఠరావు, బి.వి. గోవిందరాజులు తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎం.వి.ఆర్ దాతృత్వంతో పేదలకు దైవదర్శనాలు...

- పేద భక్తుల కోసం ఉచిత బస్సు సౌకర్యం....
- ఎం.వి.ఆర్ ను అభినందించిన తుమ్మపాల ప్రజలు..

**అనకాపల్లి రూరల్ జూన్ 2 (మనసులో మాట):**




ప్రముఖ సంఘ సేవకులు పారిశ్రామికవేత్త బిజెపి రాష్ట్ర నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్యాత్మిక సేవలతో భక్తులకు దైవ దర్శన భాగ్యం కలుగుతుందని తుమ్మపాల మహిళలుకొనియాడారు.అనకాపల్లి నియోజకవర్గం, అనకాపల్లి మండలం, తుమ్మపాల గ్రామం (సంతబయలు) హిందూ సంస్కృతి, సాంప్రదాయం కోసం ముత్యాల వెంకటేశ్వరరావు చేసే ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి శారద గృహ నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘంలో 16 పంచాయతీల మహిళా సంఘాల మహిళా అధ్యక్షులకు అనకాపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఇంచార్జ్ గైపూరి రాజు వివరించారు. .ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాండ్రేగుల సూర్యారావు,వెంకటరావు, తాతారావు, బండి రాధిక, స్థానికులు పాల్గొన్నారు.

# ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**:మువ్వల శ్రీనివాసరావు**



**బొబ్బిలి, జూన్ 2,(మనసులో మాట)**

రాష్ట్ర విభజన జరిగి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 అమలుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర శ్వేత పత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా అధికార ప్రతినిధి మువ్వల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గత 12 ఏళ్లుగా అధ్యక్షులు సోనియాగాంధీ సూచనలు మేరకు ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హోదా తో పాటు పలు అభివృద్ధి హామీలు ప్రకటించారని గుర్తు చేశారు. హామీలు అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ప్రత్యేక హోదా, పోలవరం జాతీయ ప్రాజెక్టు, పారిశ్రామిక కారిడార్లు, రైల్వే మౌలిక సదుపాయాలు, ఓడరేవులు, కేంద్ర విద్యాసంస్థలు, ఉపాధి కల్పన ప్రాజెక్టులు వంటి కీలకమైన అంశాలలో ఆశించినంత పురోగతి కనిపించలేదని మువ్వల అన్నారు. విభజనతో రాజధాని, ప్రధాన ఆదాయ వనరులను కోల్పోయిన ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా అత్యంత అవసరమని కానీ ఇప్పటివరకు అమలకు నోచుకోలేదని మువ్వల అన్నారు. తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చారని కేంద్రంపై ఒత్తిడి తేవడంలో విఫలం అయ్యారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం కేవలం రాజకీయ హామీల పత్రం కాదని భారత పార్లమెంట్ ఆమోదించిన చట్టబద్ధమైన హక్కుల పత్రిక అని మువ్వల అన్నారు. చట్టంలోని ప్రతి అంశం అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించి ఇప్పటివరకు జరిగిన పురోగతి పెండింగ్ అంశాలపై ప్రజలకు స్పష్టత ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని మువ్వల డిమాండ్ చేశారు.

# చీపురుపల్లిలో రాజాం వాసి మృతి



**చీపురుపల్లి, జూన్ 2 (మంచి మాట ):**

చీపురుపల్లి పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న వ్యాపార సముదాయాల వద్ద సోమవారం రాజాం వాసి మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. మృతుడు రాజాం మల్లికార్జున కాలనీకి చెందిన అలజంగి రమేష్ (42)గా గుర్తించారు.

చీపురుపల్లి పోలీసుల వివరాల మేరకు, రమేష్ జియ్యమ్మవలస మండల పరిషత్ కార్యాలయంలో సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేకపోవడంతో చీపురుపల్లి పట్టణంలో సంచరిస్తూ తిరుగుతున్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, అవసరమైన ప్రక్రియలు పూర్తి చేసిన తర్వాత మృతదేహాన్ని వారికి అప్పగించినట్లు తెలిపారు.

ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. మృతుడి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ఆవిష్కరణ



**గాజువాక (మనసులోమాట )జూన్ 2**

రెండేళ్లుగా చంద్రబాబు దుర్మార్గ, రాక్షస, అరాచక పాలనపై వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ను ఈరోజు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి గాజువాక నియోజకవర్గం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, వార్డు పరిశీలకులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, వార్డు అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో ఈదురుగాలుల బీభత్సం స్తంభించిన ప్రజాజీవనం

**గజపతినగరం జూన్ 2 తేదీ (మనసులో మాట):-**



గజపతినగరం మండల వ్యాప్తంగా మంగళవారం మధ్యాహ్నం వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. తీవ్రమైన ఎండల నుంచి ఉపశమనం లభించినప్పటికీ, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో మండల ప్రజానికం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒక్కసారిగా కురిసిన ఈ భారీ వర్షం ధాటికి ప్రజలు ఎక్కడికక్కడ స్తంభించిపోయారు. రోడ్లపై వాహనదారులు, ప్రయాణికులు సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందారు.గత మూడు వారాలుగా మండలంలో వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. తరచూ ఇలాంటి భారీ ఈదురుగాలులు సంభవిస్తుండటంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

# అక్రమ కొళాయి కనెక్షన్లను తొలగించాలి



**కోటవురట్ల (మనసులో మాట) జూన్2:**

బోడపాలెం, కొత్తూరు గ్రామాల్లో ప్రజలు తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పలువురు ఎంపీడీవో చంద్రశేఖరకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎంపీడీవో, గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం ఏఈ శ్రీనివాస్ మంగళవారం రెండు గ్రామాల్లో పర్యటించి పరిస్థితి పరిశీలించారు. పలువురు అక్రమ కొళాయి కలెక్షన్లు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఈ సమస్య ఏర్పడిందని అధికారులు గుర్తించారు. అక్రమ కొళాయిలు ఏర్పాటు చేసుకున్న వారికి నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవో గ్రామ కార్యదర్శి చంద్రకాంత్ పడాల్ ను ఆదేశించారు. అలాగే రెండు గ్రామాల్లో అదనంగా మంచినీటి ట్యాంకులు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు.

# 5 నుండి సముద్ర ఆహారఎగుమతులపై విశాఖలో నేషనల్ వర్క్‌షాప్





- **నోవోటెల్ హోటల్ వేదిక**
- **హాజరుకానున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు, వ్యాపార, పరిశోధనా సంస్థల ప్రతినిధులు**
- **సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్**

**విశాఖసిటీ..జూన్2(మనసులో మాట)**

భారత ప్రభుత్వం మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈనెల జూన్ 5, 6 లలో విశాఖపట్నంలోని నోవోటెల్ హోటల్‌లో నిర్వహించనున్న "నేషనల్ వర్క్‌షాప్ ఆన్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్" కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. ఈ మేరకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. నోవాటెల్ వేదికగా జరిగే వర్క్‌షాప్‌కు కేంద్ర మంత్రులు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులు, సముద్ర ఆహార ఎగుమతిదారులు, ఎగుమతి ప్రోత్సాహక సంస్థలు, స్టార్టప్ సంస్థలు, ఐసీఏఆర్ మత్స్య పరిశోధనా సంస్థల ప్రతినిధులు తదితరులు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

# వేసవిలో తాటి ముంజులకు మంచి గిరాకీ

**మునగపాక, జూన్ 2, మనసులో మాట**



వేసవి కాలం వచ్చిందంటే తాటి ముంజల కోసం జనం పోటీ పడతారు. వేసవి దాహార్తిని తీర్చేందుకు ఈ తాటి ముంజలు ఎంతగానో దోహదపడతాయని ప్రజలు నమ్మకంతో తాటి ముంజలు కొనుగోలుకు శ్రద్ధ చూపుతారు. మండల కేంద్రం మునగపాక లో గత నెల రోజులుగా తాటి ముంజలు వ్యాపారం చేసుకునే శెట్టిబలిజ కులస్తులు మంచి డబ్బు సంపాదిస్తున్నారు. డజను ముంజులు 60 రూపాయలు చొప్పున ప్రజలు విక్రయిస్తున్నారు. చిన్నపిల్లలకు తాటు ముంజలంతే ఎంతో ఎంతో ఇష్టం. అరబ్బు పాలెం గ్రామం నుండి ఎక్కువమంది అనకాపల్లి, గవరపాలెం, మునగపాక, నాగులపల్లి గ్రామాలకు వెళ్లి తాటి ముంజులు అమ్మి జీవనోపాధి సాగిస్తున్నారు. ప్రతి వ్యాపారి రోజుకు 1000 రూపాయల వరకు సంపాదిస్తూ పొట్టకూటి కోసం పనిచేస్తున్నారు.

# పోస్టల్ పథకాలపై ఉపాధి హామీ వేతనదారులకు అవగాహన

**గజపతినగరం జూన్ 2 తేదీ (మనసులో మాట):-**



ఉపాధి హామీ వేతనదారులు పోస్టల్ పొదుపు మరియు బీమా పథకాలను వినియోగించుకోవాలని సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర అన్నారు.మంగళవారం మండలంలోని పాతబగ్గాం గ్రామంలో ఉపాధి హామీ వేతనదారులతో సమావేశం నిర్వహించారు.పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్ళి పొదుపు పథకాలైన సుకన్య సమృద్ధి,మంత్లీ ఇన్కమ్ స్కీమ్ తదితర పథకాల గురించి వివరించారు.అదే విధంగా విజయనగరం డివిజన్ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు ( IPPB) బ్రాంచ్ మేనేజర్ సతీష్ ప్రమాద బీమా పై మాట్లాడారు.పాముకాటు,విద్యుత్తు షాక్,అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఈ యొక్క బీమా చేసుకున్నవారి కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లెంక పద్మావతి,మెయిల్ ఓవర్సీర్స్ ఈశ్వర రావు,సురేష్,స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లీలాకృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు..

# ప్రగతి సాధనలో యంగ్ ప్రొఫెషనల్స్ కీలక పాత్ర పోషించాలి

- జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్
- కేపీఐల మెరుగుదల, ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక కృషి చేయాలి
- విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సభ్యులు, అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



**విశాఖసిటీ..జూన్2(మనసులో మాట)**

జిల్లాలో ప్రభుత్వ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం, ప్రజల సంతృప్తి స్థాయిని పెంపొందించడం, 202627 సంవత్సర లక్ష్యాల సాధనకు సమర్థవంతమైన కార్యాచరణ రూపొందించడంలో యంగ్ ప్రొఫెషనల్స్ కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లో నియోజవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ యంగ్ ప్రొఫెషనల్స్, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల పనితీరును కీలక పనితీరు సూచికలు, ప్రజా అభిప్రాయ సర్వేలు, సేవల అందజేత ప్రమాణాల ఆధారంగా సమీక్షించారు. ప్రజలకు అందుతున్న సేవలపై నిరంతరం అభిప్రాయాలు సేకరించి, వాటి ఆధారంగా సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అమలవుతున్న విజన్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తూ ఉపాధి కల్పన, ప్రజా సేవల విస్తరణ, ప్రత్యేక అధికారులతో సమన్వయం, అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS)ను మరింత సమర్థవంతంగా నిర్వహించి, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించవచ్చని అన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా సామాజిక బాధ్యత కార్యక్రమాల కింద బాధితులకు సహాయ సహకారాలు అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, సీపీవో శ్రీనివాసరావు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి టి. గోవిందు, జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం....

## డాక్టర్ జగన్ మోహన్

**పార్వతీపురంమనసులో మాట,, జూన్ 2 :**

ఆర్.బి.ఎస్.కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు మంగళవారం తన పుట్టినరోజు సందర్భంగా అందుబాటులో ఉన్న అనాధలకు నిత్యావసర వస్తు రూపంలో చేసే దానం కొంతలో కొంత ఆదుకుంటుందని సదుద్దేశంతో పార్వతీపురం మునిసిపల్ రాయగడ రోడ్డు శివారున గల జట్టు ఆశ్రమంలో అనాధ పిల్లలకు రిఫండ్ ఆయిల్, కంది



పప్పు, మినప,శనగ పప్పులు, నిత్యావసర సరుకులు, బిస్కెట్లు అందజేశారు. వారితో కొద్ది సేపు మాట్లాడి అక్కడ పిల్లల ఆరోగ్య స్థితి గతుల తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అనాథలకు, పేదలకు సేవ చేయడం ఎంతో సంతృప్తి నిస్తుందన్నారు. అలాగే తన స్వగ్రామమైన సీతానగరం మండలం బూర్జ గ్రామంలో వృద్ధులకు గొడుగులను పంచిపెట్టారు. కార్యక్రమంలో జట్టు ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధికి టైలరింగ్ దోహదం

**డుంబ్రిగుడ, జూన్ 02, మనసులో మాట: -**

గిరిజన మహిళల స్వయం ఉపాధికి టైలరింగ్ శిక్షణ దోహద పడుతుందని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దేవదాసు అన్నారు. సాగరలో వెలుగు ఆధ్వర్యాన టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు కుట్టు మిషన్తో ఇంటిల్లి పాదిలో ఆర్థిక స్వాలంభనకు ఎదిగేందుకు దోహద పడుతుందన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన



మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నాయన్నారు. వెలుగు, బ్యాంకు లింకేజీ రుణాల కల్పనతోపాటు ఆర్థికంగా ఎదిగేలా స్వయం ఉపాధి బాటలో పయనించేలా వృత్తి నైపుణ్యాలపై శిక్షణ ఇస్తూ వారి అర్థికాభివృద్ధికి బాటలు వేస్తోందని ఆయన పేర్కొన్నారు. శిక్షణ నిపుణులు, వెలుగు సిబ్బంది, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీఆర్టీల వేతనాలు చెల్లించాలి

**డుంబ్రిగుడ, జూన్ 02, మనసులో మాట: -**

పాడేరు ఐటీడీఏ పరిధి గిరిజన ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న సీఆర్టీలకు బకాయి పడిన మార్చి, ఏప్రిల్ నెలల వేతనాలు చెల్లించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలక్రిష్ణ డిమాండ్ చేశారు రెండు నెలల వేతనాలు చెల్లించకపోవడంతో సీఆర్టీలు ఇబ్బందులు పడుతున్నార్నారు. ఇంటి అద్దెలు, ఈఎంఐలు, కుటుంబ పోషణకు కష్టతరంగా మారిందన్నారు. బయట వడ్డీలకు అప్పులు తీసుకుని కుటంబాలను నెట్టుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పిల్లల చదువుకు ప్రైవేటు పాఠశాలలకు పుస్తకాలు తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామన్నారు. పాఠశాలలు పునఃప్రారంభానికి ముందే రెవెన్యూవల్ చేయాలని ఆయన కోరారు. ఆ సంఘం నాయకులు రాంప్రసాద్, మహేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో గంజాయి పై దృష్టి పెట్టండి



**బొబ్బిలి, జూన్ 2,(మనసులో మాట)**

బాడంగి పోలీస్ స్టేషన్ లో మంగళవారం సచివాలయం మహిళా పోలీస్ లతో కొత్త గా వచ్చిన ఎస్. ఐ. సూర్య కుమారి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె వారితో మాట్లాడుతూ గ్రామాలలో గంజాయి అమ్మకాలు, వాడకం పైన యువత నడవడిక పై దృష్టి పెట్టాలని, అలాగే రానున్న లోకల్ బాడీ ఎలక్షన్ దృష్ట్యా అన్ని పార్టీ లతో నాయకులతో సమన్వయ కలిగి ఉండాలని, ప్రతి ఒక్క మహిళా ల చరవాణి లో శక్తి యాప్ డౌన్లోడ్ చేంచాలని అని తెలిపారు. అనంతరం మేయన్ రోడ్డు పై వాహనాలు అపి సరియైన పత్రాలు లేని వారికీ, హెల్మెట్ లేనివారికి, చలానా లు కట్టించారు. అలాగే డ్రంక్ & డ్రైవ్ చేసి వాహనాలు నడప రాదని, హెల్మెట్ తప్పని సరిగా వాడాలని సూచించారు.

# జాకరవలసలో నీటి కష్టాలను తీర్చండి



**డుంబ్రిగుడ, జూన్ 02, మనసులో మాట:**

పోతంగి పంచాయతీ జాకరవలస గ్రామంలో తాగునీటి కష్టాలను తీర్చాలని వైకాపా మండల అధ్యక్షుడు పరాశురాం డిమాండ్ చేశారు. 30కుటుంబాలు ఉన్న ఆ గ్రామంలో చేతిపంపుపైనే ఆధారపడి తాగునీటి అవసరాలను తీర్చుకుంటున్నారని అన్నారు. వేసవి నేపథ్యంలో చేపతి పంపు ద్వారా అందుతున్న తాగునీరు అంతంత మాత్రంగా వస్తుండడంతో అవసరాలు తీరుడం లేదన్నారు. గత్యంతరం లేక గ్రామస్థులు పెదగెడ్డను ఆశ్రయించి కలుషిత నీటితో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించి జాకరవలసలో తాగునీటి సౌకర్యం కల్పించి గిరిజనులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఆ పార్టీ నాయకులు రాందాస్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు పనులు తనిఖీకి వచ్చిన ఉపాధి హామీ సిబ్బంది



**పాలకొండ, జూన్ 2, మనసులో మాట:**

పాలకొండ మండలం వెలగవాడ పంచాయతీ పరిధిలో గల పిఆర్ రాజు పేటలో నరసింహ చెరువు పనులు నత్త నడకన సాగుతుందని, సకాలంలో దీనికి కేటాయించిన రూ 15 లక్షల నిధులు జలధార ద్వారా పని చేయించాలని అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు పాలకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి తెలపగా ఎంపీడీఓ(ఇన్చార్జి), ఏపీఓ గౌరీనాద్, టెక్నికల్ అసిస్టెంట్ రామినాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్. బుల్లి వచ్చి చెరువు పని చూసి సంతృప్తి చెందలేదు. దీనిపై అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు వారితో 50 దినాలుగా వంద మంది ఉపాధి వేతనదారులు పని చేశారని, నిబంధనల ప్రకారం రోజుకు ఒక మనిషి చదరపు మీటరు పని చేయాలని నిబంధన ఉంది. కనీసం అరమీటరు చేసినా 2500 మీటర్లు ఉండాలని కేవలం వంద మీటర్లు కూడా పని చేయలేదు. ఏ బేసిక్‌పై మీరు వేతనాలు చెల్లించారని ప్రశ్నించగా గతంలో ఏదో పొరపాటు జరిగింది. ఈ లక్ష్మివారం నుంచి మేము దగ్గరుండి పని చేయిస్తామని ప్రసాదరావును ఒప్పించారు. వీరితో పాటు జలవనరుల శాఖ జేఈ కూడా వచ్చారు. మార్కింగ్ చేసి దగ్గరుండి పని చేయిస్తామని తెలపడంతో ప్రసాదరావు శాంతించారు.

# సమ్మర్ లో ఇవి పాటిస్తే.. మీరు సేఫ్

- **డా.యశ్వంత్ చెప్పిన చిట్కాలు**

**ఎచ్చెర్ల జూన్ 2 (మనసులో మాట):**




రణస్థలం మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న సూర్య హాస్పిటల్ చిన్నపిల్లల వైద్య నిపుణులు తీవ్రమైన ఎండను నివారించండి: ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య (లేదా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య) బయటకు వెళ్లవద్దు.

**నీటిని తీసుకునే వ్యూహం:**

ప్రతిరోజూ 34 లీటర్ల నీటిని త్రాగండి. కెఫిన్ ఉన్న పానీయాలకు బదులుగా నీరు, కొబ్బరి నీరు, మజ్జిగ లేదా నిమ్మ రసం వంటివి ఎంచుకోండి. దుస్తులు & రక్షణ: లేత రంగు, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించండి మరియు టోపీ లేదా గొడుగుతో మీ తలను రక్షించుకోండి. వాహన భద్రత: పిల్లలను లేదా పెంపుడు జంతువులను పార్క్ చేసిన కారులో ఒక్క నిమిషం కూడా వదిలిపెట్టవద్దు. పిల్లలు మరియు కుటుంబ సంరక్షణ అధిక ప్రమాదం: పిల్లల శరీరం వేగంగా వేడెక్కి, నెమ్మదిగా చల్లబడుతుంది. కాబట్టి వారు వేడికి ఎక్కువగా గురవుతారు.

**నివారణ :**

రోజుకు రెండుసార్లు స్నానం చేయించండి. మరియు పిల్లలు తగినంత నీరు తాగేలా చూసుకోండి. లక్షణాలు : వడదెబ్బ సంకేతాలైన అధిక చెమట, అలసట, తల తిరగడం మరియు వికారం వంటి వాటిని గమనించండి. ఆరోగ్య హెచ్చరిక సంకేతాలు

**వడదెబ్బ :**

ఇది గందరగోళం, అధిక జ్వరం లేదా స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలతో కూడిన ఒక వైద్య అత్యవసర పరిస్థితి. సహాయం ఎప్పుడు కోరాలి: తల తిరగడం, తలనొప్పి లేదా తీవ్రమైన అలసటను నిర్లక్ష్యం చేయకూడదు.

# జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు

**విజయనగరం, జూన్ 2 (మనసులో మాట) :**



ప్రపంచ యోగా దినోత్సవం (జూన్ 21) సందర్భంగా జిల్లాలో కౌంట్‌డౌన్ కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 21న నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు, యోగా ప్రదర్శనలు, ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

**ప్రకృతి ఒడిలో 'పర్యాటక యోగా'.. ప్రత్యేక ఆకర్షణ!**

జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో యోగా పట్ల ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా "పర్యాటక యోగ", ఉపాధి వేతనదారులతో మెగా యోగా ప్రదర్శన తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

ఇందులో భాగంగా:

**జూన్ 10వ తేదీన:** ఆధ్యాత్మిక కేంద్రం రామ నారాయణం వద్ద 500 మందితో ప్రత్యేక యోగా ప్రదర్శన జరుగుతుంది.

**జూన్ 12వ తేదీన:** ఆహ్లాదకరమైన చింతపల్లి బీచ్ తీరాన సుమారు 500 మందితో యోగా ప్రదర్శనలు నిర్వహిస్తారు.

**కలెక్టర్ పిలుపు:**

"యోగాతో ఆరోగ్యం యోగాతో ఆనందం" అనే ఉద్దేశంతో ఈ వేడుకలను ప్లాన్ చేశాం. ప్రకృతి సోయగాల నడుమ నిర్వహించే ఈ పర్యాటక యోగా కార్యక్రమాల్లో జిల్లా ప్రజలు, యువత, పర్యాటకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలి. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.

# అరకు సమస్యలపై వైఎస్ జగన్‌తో ఎమ్మెల్యే మత్స్యలింగం చర్చలు

**అనంతగిరి,జూన్ 2 (మనసులో మాట ):**



అనంతగిరితాడేపల్లి: అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకు నియోజకవర్గ శాసన సభ్యులు రేగం మత్స్యలింగం, అనంతగిరి మండలం వాలసి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సెంబి సన్యాసిరావు మంగళవారం తాడేపల్లిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అరకు నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలను, అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాజీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వైఎస్ జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల పక్షాన పోరాడటానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు

# పోలీసులకు చిక్కిన 11మంది పేకాటరాయుళ్లు

**విజయనగరం, జూన్ 2 (మనసులో మాట) :**



విజయనగరం జిల్లా గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ శివార్లలోని మామిడి తోటలో పేకాట ఆడుతున్న వారిపై స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడ్ చేసి, 11మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి బెట్టింగులకు వినియోగిస్తున్న రూ.1,73,830/ నగదు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ తెలిపారు. తమకు వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ శివార్లలోని మామిడితోటలో పేకాట ఆడుతున్న వారిపై స్పెషల్ బ్రాంచ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడ్ చేశారని పేర్కొన్నారు. పేకాట రాయుళ్లను తదుపరి చర్యలు నిమిత్తం గజపతినగరం పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో పేకాట, కోడిపందాలు, గొర్రి పందాలు, బెట్టింగులు వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే దాడులు తప్పవని, అటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిపైనా, పాల్గొన్న వారిపైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జూన్ 7 నుంచి 20వరకు యోగా

**• 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు**



**గుంటూరు, జూన్ 2( మనసులో మాట):**
అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను 'యోగాంధ్ర 2026' పేరుతో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ మంగళవారం తెలిపారు. 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్ నినాదంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరుగుతాయని చెప్పారు. యోగా ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం చేయడమే ..మిగతా 2లో


మనసులో మాట

KANCHARLA

అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | పల్నాడు | కృష్ణ |
| గుంటూరు | బాపట్ల | ప్రకాశం |

బుధవారం 3 జూన్ 2026 పేజీలు 16





# గుంటూరు నగరాన్ని సందర్శించిన యూనిడో ప్రతినిధులు

**• అభివృద్ధి, పారిశుద్ధ్యం, వినూత్న కార్యక్రమాల పరిశీలన**

**గుంటూరు, జూన్ 2(మనసులో మాట) :**
గుంటూరులో పారిశుధ్య, పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలను, సుస్థిర పట్టణాభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణ, ఆధునిక పారిశుధ్య నిర్వహణలో గుంటూరు నగరపాలక సంస్థ అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలను యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (యూనిడో) ప్రతినిధులు, రాష్ట్రంలోని వివిధ నగరపాలక సంస్థలు, మునిసిపాలిటీల కమిషనర్ల బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ బృందానికి నగరంలో యూనిడో సహకారంతో అమలు చేస్తున్న పలు వినూత్న కార్యక్రమాల గురించి, ముఖ్యంగా ప్రజారోగ్య పరిరక్షణ, పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ఈఆటోల వినియోగం, వాటి ద్వారా చెత్త సేకరణ, శుభ్రత కార్యక్రమాల నిర్వహణ, పర్యావరణ హిత సాంకేతికతలకు ప్రాధాన్యత ..మిగతా 2లో




# నేడు విజ్ఞాన్స్ వర్సిటీలో "గూగుల్ ఏఐ ల్యాబ్" ప్రారంభోత్సవం

4

• ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో విద్యార్థులను ప్రపంచస్థాయి నైపుణ్యాలతో తీర్చిదిద్దే దిశగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ మరో కీలక ముందడుగు వేసింది

# ఆర్థిక భద్రతతోనే మహిళల జీవితాల్లో వెలుగులు : ప్రత్తిపాటి

• సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగిపోతేనే వేగవంతమైన అభివృద్ధి
• సామాజిక సేవా సంస్థలు, సంపన్నులు ప్రభుత్వ ఆశయంలో భాగం కావాలి.
• పేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేసిన ప్రత్తిపాటి.



2

# నేడు నగరానికి సీఎం రాక



**గుంటూరు జూన్ 2 (మనసులో మాట ):**
ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు గుంటూరు రానున్నారు.నగరంలోని తక్కెళ్ళపాడు ప్రాంతంలో లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరవుతారు. ఉదయం 10 గంటల 40 నిమిషాలకు సీఎం హెలికాప్టర్ ద్వారా తక్కెళ్ళపాడు రానున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గుంటూరు పర్యటన ఏర్పాట్లను నగర కమిషనర్ మయూర్ అశోక్ పరిశీలించారు. లలితా హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో హెలిప్యాడ్, నేషనల్ హై వే, హాస్పిటల్ ఆవరణ, సభాప్రాంగణం తదితర ప్రాంతాలను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం పివియస్ లలితా హాస్పిటల్ ప్రారంభోత్సవానికి గుంటూరు రానున్న సందర్భంగా ఏర్పాట్లు ..మిగతా 2లో

# జూన్ 7 నుంచి 20వరకు యోగా

**(మొదటి పేజీ తరువాయి)**



లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. అన్ని రంగాల్లో ఉన్నవారిని యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తామన్నారు. ఈ నెల్ల 7 నుంచి 20వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు చేపట్టి ప్రచారం చేయడం జరుగుతుందని తెలిపారు. జూన్ 21న రాష్ట్ర స్థాయి యోగా దినోత్సవ వేడుకలు అమరావతిలో జరుగుతాయన్నారు. జిల్లాలో ఉండవల్లి గుహలు, మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వంటి ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. జూన్ 7 నుంచి 9వ తేదీ వరకు గ్రామ, వార్డు స్థాయిలోనూ, జూన్ 10 నుంచి 12వ తేదీ వరకు మండల స్థాయిలోనూ, జూన్ 14 నుంచి 16వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయని వివరించారు. జూన్ 18 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయని తెలిపారు. వ్యక్తిగత విభాగం, బృంద విభాగం, జ్ఞాన ఆధారిత యోగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. వ్యక్తిగత విభాగంలో ఆసనాల ప్రదర్శన, ప్రాణాయామం., జ్ఞాన ఆధారిత పోటీలలో యోగా క్విజ్, యోగా వ్యాసరచన, యోగా నినాదాల పోటీలు ఉంటాయన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని పార్కులు, పాఠశాలలు, క్రీడా ప్రాంగణాల్లో కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

# గుంటూరు నగరాన్ని సందర్శించిన యూనిడో ప్రతినిధులు

**(మొదటి పేజీ తరువాయి)**

ఇస్త్రు రిజర్వాయర్ల వద్ద ఈఆటోలకు అవసరమైన ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేసిన విధానాన్ని వివరించారు.

అనంతరం బృందం ఐపీడీ కాలనీలో డోర్‌టుడోర్ చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించింది. ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానం, ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు, చెత్త నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న తీరును అధికారులు వివరించారు. ఎన్ఎస్‌కేఎఫ్డీసీ సహకారంతో ర్యాగ్ పికర్స్ కి అందించిన వాహనాలను పరిశీలించి, వారితో




మాట్లాడారు. తదుపరి సంగం జాగర్లమూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ పనితీరును పరిశీలించారు. నీటి వనరులపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తితో పాటు నీటి ఆవిరీభవనాన్ని తగ్గించే ప్రయోజనాలను కమిషనర్ వివరించారు.

పర్యటన అనంతరం కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ సురభి మాలిక్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణ అనుకూల కార్యక్రమాల అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజారోగ్య రంగంలో చేపడుతున్న కార్యక్రమాలు ఫలితాలను ఇస్తున్నాయని, భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం, యూనిడో సంయుక్త సహకారంతో పట్టణాభివృద్ధి, పారిశుద్ధ్యం, పునరుత్పాదక ఇంధన రంగాల్లో మరిన్ని కార్యక్రమాలను అమలు చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గుంటూరులో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను ఇతర నగరాల్లో కూడా విస్తరించేందుకు పరిశీలిస్తామని వెల్లడించారు.

# ఆర్థిక భద్రతతోనే మహిళల జీవితాల్లో వెలుగులు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట జూన్ 02 మనసులో మాట**

రెక్కల కష్టం, శక్తియుక్తులతో జీవించే పేద, మధ్య తరగతి మహిళల జీవితాలు మెరుగుపడి, ఆర్థిక భద్రత లభిస్తేనే, సమాజానికి మేలు జరుగుతుందని, ఆ దిశగా స్వచ్ఛంద సంస్థలతో పాటు.. కార్పొరేట్ సంస్థలు తమ సహాయ సహకారాలు అందించాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మంగళవారం ఆయన పట్టణ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో జి.డి.యం.సి. చైర్మన్ వర్ధణం హరిబాబుతో కలిసి పాల్గొని, 20 మంది మహిళలకు కుట్టుమిషన్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రోటరీ క్లబ్ నిర్వాహకుల సేవల్ని కొనియాడారు. రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పంలో సామాజిక, సేవా సంస్థలు భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ప్రజా సేవకు రాజకీయాలతో పనిలేదని, మంచి చేయాలనే ఆశయం, ఆలోచన ఉంటే సరిపోతుందన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగినప్పుడే రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. మారుతున్న కాలంతో పాటు.. సంపన్నులు, సామాజికంగా, ఆర్థికంగా బలంగా ఉన్నవారి ఆలోచనా విధానం మారాలని, అప్పుడే పేదరికమనే జబ్బు మాయమవుతుందన్నారు. ప్రభుత్వ ఆశయానికి ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు, ప్రజల సహకారం తోడైతేనే పీ4 విజయవంతంగా అమలవుతుందని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందిమల్ల జయమ్మ, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు, రోటరీ క్లబ్ సభ్యులు ఉప్పుటూరి ప్రసాద్, బోడే రామసుబ్బారావు, చిలుకూరి శ్రీనివాసరావు, కాంతయ్య, అడుసుమల్లి మోహన్ రావు, సాంబశివరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# నేడు నగరానికి సీఎం రాక

**(మొదటి పేజీ తరువాయి)**

పక్కాగా ఉండాలని ఆధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్, నేషనల్ హై వే, హాస్పిటల్ ఆవరణ, సభాప్రాంగణం తదితర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించి, సదరు ప్రాంతాలలో పారిశుద్ధ్యం పక్కాగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి పర్యటన జరుగు సమయంలో సమీప గ్రామాల ప్రజలు వారి పశువులు రోడ్ల పైకి వదలకుండా చర్యలు తీసుకువాలన్నారు. సి.యం గారి భద్రత పరంగా తీసుకోవాల్సిన అంశాల పై పోలీస్ శాఖ వారి సూచనల ప్రకారం చర్యలు చేపట్టాలని నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సభా ప్రాంగణం వద్ద పారిశుధ్య పనుల పై అధికారులు దృష్టి సారించాలని, సదరు ప్రాంతంలో పారిశుధ్య పరంగా ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్యాధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు కలిసి గౌరవ సియం గారి గుంటూరు పర్యటనలో ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సదరు పర్యటనలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, యం.హెచ్.ఓ డాక్టర్ సురేష్, రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా విజయవంతం

**గుంటూరు జూన్ 2 (మనసులో మాట )**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి తెలిపారు. యువతే రాష్ట్ర భవిష్యత్తు అని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) సహకారంతో, ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో మంగళవారం గుంటూరులోని హిందూ ఫార్మసీ కళాశాల, అమరావతి రోడ్‌లో మెగా జాబ్ మేళా ఘనంగా నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాకు మొత్తం 742 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరుకాగా, ప్రాథమిక ఎంపికల్లో 365 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె. సంజీవరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగా ఉద్యోగ మేళాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో ఇంకుక్స్ ఏఐ ప్రైవేట్ లిమిటెడ్, క్లౌడ్ మెల్లో టెక్నాలజీస్ ఎల్ఎల్పి, మాల్లైక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎఫ్లానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, బుక్ ఎక్స్‌పర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రైమారియా హెల్త్ కేర్, డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అపెక్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, స్కిల్లా గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యూచర్ ఐటి సొల్యూషన్స్ లిమిటెడ్ సహా 30కు పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. మొత్తం 1,100 ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంచగా, వివిధ విద్యార్హతలు కలిగిన యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారని చెప్పారు.హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇలాంటి ఉపాధి కార్యక్రమాలకు తమ కళాశాల ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ముత్తినేని శివలీల,టీడీపీ పార్లమెంట్ సెక్రటరీ గంటా మౌళిక మాట్లాడు యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లా ఉపాధి అధికారి అభినవ్ మాట్లాడుతూ... యువతకు మరింత ఉపాధి

# ఎఫ్ఎల్ఎన్ డీఆర్‌పీల ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతం

- ఉపాధ్యాయులు అంకితభావంతో నిపుణ్ భారత్ లక్ష్యాలను సాధించాలి – ఆర్జేడీ లింగేశ్వర్ రెడ్డి

**ఒంగోలు జూన్ 2 (మనసులోమాట)**



ఒంగోలు రామచంద్ర మిషన్‌లో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) డీఆర్‌పీల ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని గుంటూరు రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) లింగేశ్వర్ రెడ్డి, మార్కాపురం జిల్లా విద్యాశాఖ అధికారి సామా సుబ్బారావు సందర్శించి శిక్షణ పొందుతున్న డీఆర్‌పీలతో ముచ్చటించి విలువైన సూచనలు అందించారు.
ఈ సందర్భంగా ఆర్జేడీ లింగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నిపుణ్ భారత్ లక్ష్యాల సాధనలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను సమర్థవంతంగా అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అవసరమైన వసతులు, సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు.
మార్కాపురం డీఈఓ సామా సుబ్బారావు మాట్లాడుతూ, విద్యార్థి కేంద్రిత విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. డిజిటల్ పరికరాల వినియోగంతో బోధనను మరింత అర్థవంతంగా చేయాలని, తమ జ్ఞానం మరియు నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఎక్కువ పుస్తకాలు చదవడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ ఐదు రోజుల శిక్షణలో అనుభవజ్ఞులైన కేఆర్‌పీలు తెలుగు, ఆంగ్లం, గణితం, జాతీయ విద్యా విధానం-2020 (ఎన్ఈపీ 2020), టీఏఆర్ఎల్ , దీక్ష, మిస్ కాన్సెప్ట్స్, కరిక్యులర్ గోల్స్ అండ్ కంపిటెన్సీస్ వంటి అంశాలపై డీఆర్‌పీలకు సమగ్ర శిక్షణ అందించారు. శిక్షణా కాలంలో ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి. రేణుక, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ దాసరి అనిల్ కుమార్ హాజరై శిక్షణార్థులకు విలువైన సూచనలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏఎంఓ నాగేంద్ర నాయక్ వెల్లడించారు. ఒంగోలు మండల విద్యాశాఖ అధికారి కిషోర్ కుమార్, శిక్షణ పరిశీలకురాలు సౌజన్య, కేఆర్‌పీలు అర్రిబోయిన రాంబాబు, అంబటి బ్రహ్మయ్య, రాజేష్, వీరభద్రం, ప్రకాశం ,మార్కాపురం జిల్లాల డి ఆర్ పి లు పాల్గొన్నారు.

# వచ్చే మార్చి నాటికి రెవెన్యూ సమస్యల రహిత ప్రకాశం జిల్లా ఆవిష్కరణే లక్ష్యం

- జిల్లా కలెక్టర్ రాజబాబు

**ఒంగోలు జూన్ 2(మనసులో మాట)**



వచ్చే ఏడాది మార్చి నాటికి రెవెన్యూ సమస్యల రహిత ప్రకాశం జిల్లా ఆవిష్కరణే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. మంగళవారం ప్రకాశం భవనంలో ఒంగోలు డివిజన్ స్థాయి రెవెన్యూ సదస్సు జరిగింది. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి జిల్లాలోని రెవెన్యూ సమస్యల పరిష్కార పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సమస్యలను సకాలంలో సహేతుకంగా పరిష్కరించి ప్రభుత్వం పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెరిగేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలని రెవిన్యూ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం వస్తున్న ప్రజల పట్ల వీఆర్వోల ప్రవర్తన దురుసుగా ఉంటే సహించబోనని ఆయన హెచ్చరించారు. సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలతో వ్యవహరించే విధానం కూడా మర్యాదపూర్వకంగా ఉండాలన్నారు. భూ ఆక్రమణలపై ఉదాసీనంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూకి సంబంధించిన ' మీకోసం ' అర్జీల పట్ల వీఆర్వోలు వ్యవహరిస్తున్న తీరును తహసిల్దార్లు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని ఆయన చెప్పారు. మ్యుటేషన్లు, కుల, మరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జాప్యం లేకుండా మంజూరు చేయాలన్నారు. రీసర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో వచ్చే నెలకు గణనీయమైన పురోగతి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆర్డీవో స్థాయిలో నెలకు రెండుసార్లు, తహసిల్దార్ స్థాయిలో వారానికి ఒకసారి ఈ విధమైన రెవిన్యూ సదస్సును నిర్వహించి క్షేత్రస్థాయి సమస్యల పరిష్కార పురోగతిపై సమీక్షించాలని ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా రెవిన్యూ సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తనతో పాటు కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ఆమె చెప్పారు. డి నిషేధిత 22(ఏ) భూములు, జీరో ఖాతాలు, ఇతర రెవెన్యూ అంశాలపైనా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమీక్షించి మార్గనిర్దేశం చేశారు. ఇన్చార్జి డీ.ఆర్.వో. మాధురి, ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# మంత్రి సవిత నివాసంలో భేటీ అయిన మంత్రులు

**టంగుటూరు, జూన్ 2, (మనసులోమాట)**



తాడేపల్లిలోని మంత్రి సవిత గారి నివాసంలో మర్యాద పూర్వకంగా భేటీ అయిన మంత్రులు డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి , ఎస్. సవిత , ఎమ్మెల్సీ తిప్పేస్వామి .



# అర్హులు కౌలు రైతు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

**భట్టిప్రోలు జూన్ 2 మనసులో మాట**

అర్హత కలిగిన కవులు రైతులు సి సి ఆర్ సి కార్డులు పొందవచ్చునని వ్యవసాయ రెవెన్యూ అధికారులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన పార్టీప్రోలు గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కవులు రైతుల అవగాహన సదస్సులో అధికారులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్డులు కావలసిన కవులు రైతులు పట్టాదారు పాసుపుస్తకం, భూ యజమాని అంగీకార పత్రం,ఆధార్ కార్డులు జిరాక్స్ లు,ఫోటోలు, ఇరువురి ఫోన్ నెంబర్లు తో దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో పి కాళీకృష్ణ, వ్యవసాయ శాఖ కు చెందిన లక్ష్మీప్రసన్న, వలి తదితరులు పాల్గొన్నారు.



# ఖేత్ బచావ్ అభియాన్

**రేపల్లె జూన్2మనసులోమాట**

రైతులకు భూమి సంరక్షణ, నేల ఆరోగ్యం పరిరక్షణ మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులపై అరవపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ భూమి సారాన్ని కాపాడుకోవడానికి సేంద్రియ ఎరువుల వినియోగం, పంటల మార్పిడి విధానం, నేల పరీక్షల ప్రాముఖ్యత వంటి అంశాలనుమంగళవారం వివరించారు. అలాగే రసాయనిక ఎరువులు మరియు పురుగుమందులను అధికంగా వినియోగించడం వల్ల నేల సారం తగ్గిపోవడం, పర్యావరణ కాలుష్యం మరియు వ్యవసాయ వ్యయాలు పెరగడం వంటి నష్టాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.
అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఎరువుల పంపిణీ విధానాలపై రైతులకు వివరించి, ఎరువుల పంపిణీ ప్రక్రియలో ఉపయోగిస్తున్నఏ పి ఏ ఐ ఎం ఎస్ 2.0 యాప్ యొక్క ప్రయోజనాలు, వినియోగ విధానం మరియు పారదర్శకత గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ఏ ఇ ఓ సుమంత్, రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. రైతులు భూమి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ శాస్త్రీయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాఖ సూచించింది.



## మధ్యాహ్న భోజనం విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలి

**రేపల్లె జూన్2మనసులోమాట**

ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా తయారుచేసి అందించాలని మండల విద్యాశాఖ అధికారి కే సురేష్ అన్నారు మంగళవారం స్థానిక ఆంధ్ర రత్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారు చేసే వంటగాళ్ళు కు సహాయకులకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం Ajun మరియు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం తయారు చేసే వంటగాళ్ళు పరిశుభ్రమైన ఆహారం తయారుచేసి విలువలతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు కే రత్నాకర్ సి ఆర్పీలు పాల్గొన్నారు




## నేడు విజ్ఞాన్స్ వర్సిటీలో "గూగుల్ ఏఐ ల్యాబ్" ప్రారంభోత్సవం

**చేబ్రోలు జూన్ 2 (మనసులో మాట )::**

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, జెమిని ఎంటర్‌ప్రైజ్ ఫర్ ఎడ్యుకేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన "గూగుల్ ఏఐ ల్యాబ్" ను నేడు ప్రారంభిస్తున్నట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు.

గూగుల్ ఏఐ ల్యాబ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన వెల్లడించారు. విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలు, పరిశోధనా సామర్థ్యాలు, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి, పరిశ్రమలతో అనుసంధానం పెంపొందించడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

గూగుల్ ఏఐ ల్యాబ్‌ను ప్రారంభించేందుకు గూగుల్ క్లౌడ్ పబ్లిక్ సెక్టార్ -ఎడ్‌టెక్ అండ్ మిడ్‌మార్కెట్ కంట్రీ డైరెక్టర్ ఆశిష్ వట్టల్, గూగుల్ క్లౌడ్ ఎడ్యుకేషన్-ఎడ్‌టెక్ ఇండియా హెడ్ వైభవ్ కుమార్, గూగుల్ క్లౌడ్ ఎడ్యుకేషన్ రీజినల్ హెడ్ నవిషా ప్రభాకర్, గూగుల్ క్లౌడ్ సొల్యూషన్ ఆర్కిటెక్ట్ ప్రతిక్షా ఆనంద్, గూగుల్ భాగస్వామ్య సంస్థ హెనోటిక్ గ్రూప్ సీఈవో బి. మల్లేశు తదితరులు హాజరుకానున్నారని తెలిపారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), డేటా సైన్స్, జనరేటివ్ ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో విద్యార్థులు ప్రత్యక్ష అనుభవాన్ని పొందేందుకు ఈ ల్యాబ్ ఎంతో ఉపయోగపడనుందని తెలిపారు. గూగుల్ ఏఐ ల్యాబ్ ద్వారా విద్యార్థులు అత్యాధునిక ఏఐ టూల్స్, గూగుల్ క్లౌడ్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాలు, పరిశ్రమల్లో వినియోగిస్తున్న ఆధునిక పరిష్కారాలపై ప్రాయోగిక అవగాహన పొందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ ల్యాబ్ విద్యార్థులకు ఏఐ- డ్రివెన్ లెర్నింగ్ ద్వారా అత్యాధునిక సాంకేతిక సాధనాలను ప్రత్యక్షంగా ఉపయోగించే అవకాశాన్ని కల్పించనుంది. అలాగే రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు వాస్తవ జీవిత సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేసేలా ప్రోత్సహించనుంది. ఇండస్ట్రీ కొలాబరేషన్‌లో భాగంగా గూగుల్ క్లౌడ్ మరియు జెమిని సొల్యూషన్స్ సహకారంతో పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణ, ప్రాజెక్టులు, పరిశోధన అవకాశాలు లభించనున్నాయి. అదేవిధంగా ఫ్యూచర్ రెడీ స్కిల్స్ అభివృద్ధి ద్వారా కృత్రిమ మేధస్సు ఆధారిత భవిష్యత్ ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు సొంతం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులను భవిష్యత్ సాంకేతిక సవాళ్లకు సిద్ధం చేయడంతో పాటు, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఈ గూగుల్ ఏఐ ల్యాబ్ ఒక కీలక వేదికగా నిలుస్తుందని వైస్ చాన్స్‌లర్ పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాల సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే స్థాయికి ఎదుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్య, పరిశోధన మరియు ఆవిష్కరణ అవకాశాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని, గూగుల్ ఏఐ ల్యాబ్ ఆ దిశగా మరో మైలురాయిగా నిలుస్తుందని వైస్ చాన్స్‌లర్ తెలిపారు.



## మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు

**రాజుపాలెం, జూన్ 2 మనసులో మాట**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు ప్రతి సంవత్సరం జూన్ 1వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా మంగళవారం మలేరియా వ్యతిరేక ప్రతిజ్ఞ, మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలీ కార్యక్రమంమము రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది చే రాజుపాలెం గ్రామ వీధుల్లో దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, చేతులు పరిశుభ్రముగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రముగా ఉంచుకోవాలని స్లొగన్స్ తో ర్యాలీ నిర్వహించడం జరిగినది అని డాక్టర్ రవిపాల్ తెలియచేసినారు.జూన్ నుంచి వర్షాకాలం ప్రారంభమయ్యే ఈ సమయంలో దోమల పెరుగుదల ఎక్కువగా ఉంటాయి కనుక మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి కీటక జనిత వ్యాధుల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని డాక్టర్ రవి పాల్ తెలియచేసినారు.ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నిర్మూలన సాధ్యమని, తరచుగా జ్వరం రావడం, తలనొప్పి, ఒళు నొప్పులు, అధిక చెమటలు, బలహీనత, నీరసం మలేరియా లక్షణాలు ఉంటే వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్షలు చేసికొవాలని తెలియచేసినారు. జ్వరం వచ్చిన వెంటనే సమీపంలోని అశా కార్యకర్తనుగాని ఆరోగ్య కార్యకర్తను సంప్రదించి రక్త పరీక్ష చేయించు కోవాలన్నారు. ప్రతి శుక్రవారం విధిగా ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జీవన రావు, హెల్త్ విజిటర్ ఉషారాణి, హెల్త్ అసిస్టెంట్ షరీఫ్, ఎమ్.ఎల్.ఎచ్.పి., మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న టిడిపి విజయోత్సవ సభ--తూనుగుంట్ల సాయిబాబా

**భట్టిప్రోలు జూన్ 2 మనసులో మాట**

తెలుగుదేశం మరియు కూటమి ప్రజా ప్రభుత్వము ఏర్పడి రెండు సంవత్సరములు ప్రజా రంజక పరిపాలన పూర్తి అయిన సందర్భంగా ఈనెల 12 వ తేదీన విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి గం.630 లకు భట్టిప్రోలు శ్రీ వాసవి దేవస్థానం వద్ద " రెండు సంవత్సరాల విజయోత్సవ సభ " ఏర్పాటు చేయబడుతుందని ఆయన పేర్కొన్నారు.

కావున తెలుగుదేశం మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ తప్పక విచ్చేయ వలసిందిగా సాయిబాబా కోరారు

ఈ సమావేశ విషయాలు మన తోటి కార్యకర్తలకు కూడా తెలియచేసి,వారిని కూడా ఆహ్వానించ వలసినదిగా ఆయన తెలిపారు.



## కిల్కారి కాల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**నాదెండ్ల జూన్ 2 మనసులోమాట**

కేంద్ర ప్రభుత్వం గర్భిణీలు బాలింతలకు ప్రవేశపెట్టిన కిల్కారి కాల్ సేవలు సకరంగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆశ మోడల్ అధికారి సురేష్ అన్నారు. మండల కేంద్రమైన నాదెండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కిల్కారి కాల్ సేవలపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మాత శిశు మరణాలు తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం పెట్టింది అన్నారు. ఈ కిల్కారి కాల్ ద్వారా తల్లి మరియు బిడ్డల యొక్క ఆరోగ్య సమాచారం అందించబడుతుందన్నారు. ఈ కిల్కారి కాల్స్ గర్భిణి నాలుగవ నెల మొదలుకొని పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు వర్తిస్తాయి అన్నారు. ఈ కిల్కారి వాయిస్ కాల్స్ నెలకు ఒకసారి గర్భిణి, బాలింతల యొక్క మొబైల్స్ కి వస్తాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 911600403660 ఈ కాల్ నెంబర్ ని గర్భిణీలు మరియు



బాలింతలు వారి మొబైల్ లో సేవ్ చేసుకున్నట్లయితే కాల్ వచ్చినప్పుడు వ్యక్తి పూర్తిగా సమాచారాన్ని వెన కలుగుతారన్నారు. ఒకవేళ మరల తిరిగి ఆ సమాచారాన్ని వినాలంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు చేసి వినవచ్చు అన్నారు. ఈ సేవలను గర్భిణీలు బాలింతలు సక్రమంగా వినియోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ చంద్రశేఖర్, కిల్కారి పిఓ రాజు, సిహెచ్ఓ అమల, పీహెచ్ఎన్ ఎమ్మెల్యే హెచ్ పీ లు, ఏఎన్ఎంలు మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# లింగారావుపాలెం గ్రామంలో అంగన్ వాడీ పిలుస్తోంది కార్యక్రమం

**యడ్లపాడు జూన్ 02 మనసులో మాట**

మండల పరిధిలోని సొలస సెక్టార్ లింగారావు పాలెం గ్రామం లో సెక్టార్ సూపర్వైజర్ వి అరుణ సెక్టర్ మీటింగ్ నిర్వహించారు. సూపర్ వైజర్ అరుణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో అంగన్ వాడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించాలన్నారు. 3 +పిల్లలను అంగన్వాడీ కేంద్రం లో చేర్పించేందుకు ర్యాలీలు నిర్వహించాలని అన్నారు.అంగన్ వాడి కేంద్రాలలో ప్రైవేట్ కాన్వెంట్ లకూ ధీటుగా ఆటపాటల ద్వారం విద్యను నిర్వహిస్తూ,పోష్టికాహారం అందిస్తుమని,కావున 3 నుండి 6 సంవత్సరాలపై పిల్లలందరిని అంగన్ వాడి కేంద్ర లో చేర్పించే విధంగా అంగన్వాడి కార్యకర్తలు తన పరిధిలోని గృహాలకు వెళ్ళి తల్లిదండ్రులకు కేంద్రంలో/ లభ్యమగు వసతులు గురించి వివరించి పిల్లల హాజరు శాతం పెంచె విధం అంగన్ వాడి కార్యకర్తలు నడుము కట్టి ర్యాలీలు, తల్లిదండ్రులతో సమావేశాలు, గృహ సందర్శనము చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సొలస సెక్టార్ లోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.





**కిషోర్ వికాసం కార్యక్రమం**

అంగన్వాడి కేంద్రాల సమన్వయం తో కిశోరి వికాసం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వి అరుణ మాట్లాడుతూ కౌమార బాలికలకు సెల్ ఫోన్ సురక్షిత వినియోగం, సైబర్ భద్రత మరియు ఆన్‌లైన్ మోసాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. డిజిటల్ యుగంలో సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్ ద్వారా బాలికలు ఎదుర్కొంటున్న ప్రమాదాలు, వాటిని నివారించే పద్ధతులపై అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం.

**కిశోరులు పాటించాల్సిన ముఖ్యమైన ఆన్‌లైన్ భద్రతా సూత్రాలు:**

**1. సోషల్ మీడియా జాగ్రత్తలు:**

ప్రైవసీ సెట్టింగ్స్: ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి యాప్‌లలో ప్రైవసీని పటిష్టంగా ఉంచుకోవాలి. మీ ఫొటోలు, వ్యక్తిగత సమాచారం స్నేహితులకు మాత్రమే కనిపించేలా సెట్ చేసుకోవాలి. అపరిచిత వ్యక్తులు: తెలియని వారి నుండి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించకూడదు.

**2. వ్యక్తిగత సమాచారం**

ఫోన్ నంబర్, ఇంటి చిరునామా, ఆధార్ కార్డు లేదా బ్యాంక్ వివరాలను సోషల్ మీడియాలో ఎవరికీ చెప్పకూడదు.

వ్యక్తిగత ఫొటోలను గుర్తు తెలియని వ్యక్తులకు పంపడం, చాటింగ్ యాప్‌లలో షేర్ చేయడం అత్యంత ప్రమాదకరం.

**3. సైబర్ నేరాలు - మోసాలు:**

ఆన్‌లైన్ లో లాటరీలు, ఉద్యోగాలు, లేదా తక్కువ ధరకు వస్తువులు వస్తాయనే లింక్‌లను నమ్మి క్లిక్ చేయకూడదు.

ప్రేమ, ఆన్‌లైన్ స్నేహం పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**4. పాస్‌వర్డ్ భద్రత:**

మీ మొబైల్ ఫోన్, ఈమెయిల్, సోషల్ మీడియా అకౌంట్‌లకు ఇతరులు ఊహించలేని విధంగా బలమైన పాస్‌వర్డ్‌లు (అక్షరాలు, సంఖ్యలు, గుర్తులు కలిపి) పెట్టుకోవాలి.

ఎవరితోనూ మీ పాస్‌వర్డ్‌లను షేర్ చేయకూడదు.

**5. సమస్యలు ఎదురైతే ఏమి చేయాలి?**

ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ మోసాలు ఎదురైతే భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పెద్దలకు తెలియజేయాలి.

\ఎటువంటి ఆపద వచ్చినా వెంటనే 1930 (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్) నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో అసిస్ట్, ఐ టి సి సిబ్బంది మేఘన, ప్రకాష్, అంగన్వాడీ టీచర్లు టీ పున్నమ్మ, బి అనురాధ, గ్రామ పెద్దలు నంబూరి శివరామ కృష్ణ, తోకల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక శాస్త్ర సిలబస్ హేతుబద్ధీకరణకు విజ్ఞప్తి

**భట్టిప్రోలు జూన్ 2 మనసులో మాట**

ఆంధ్రప్రదేశ్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ప్రతినిధులు కలిసి,సాంఘిక శాస్త్ర సిలబస్ హేతుబద్ధీకరణకు సంబంధించి విద్యాశాఖ కమిషనర్ అన్సారీ కి వినతిపత్రంను మంగళవారం అందించినట్లు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ తెలిపారు.అనంతరం మురళీమోహన్ మాట్లాడుతూ,పదో తరగతి సాంఘిక శాస్త్రంలో 22 పాఠాలు ఉండగా సైన్స్‌లో కేవలం 13 పాఠాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు.చరిత్ర, భూగోళ శాస్త్రం ,ఆర్థిక శాస్త్రం,రాజకీయ శాస్త్రం వంటి నాలుగు విభిన్న విభాగాలను ఒకే ఉపాధ్యాయుడు బోధించాల్సి రావడం వల్ల అదనపు భారం పడుతోందని పేర్కొన్నారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు సాంఘిక శాస్త్రంలో పాఠాల సంఖ్య ఇతర సబ్జెక్టులతో పోలిస్తే అధికంగా ఉందని, ఇటీవల సిలబస్ మార్పుల తర్వాత 6, 7,8 తరగతుల్లో కూడా పాఠాల సంఖ్య పెరగడం ఉపాధ్యాయులు, విద్యార్థులపై మరింత ఒత్తిడిని సృష్టిస్తోందని వివరించారు. అధిక సిలబస్ కారణంగా లోతైన బోధన కంటే పాఠాలను పూర్తి చేయడానికే ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోందని, విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, పౌరస్పృహ, సామాజిక,అవగాహన పెంపొందించాలంటే పరిమితమైన, నాణ్యమైన సిలబస్ అవసరమని తెలిపారు. ఇతర సబ్జెక్టులకు అమలు చేసిన హేతుబద్ధీకరణ విధానాన్ని సాంఘిక శాస్త్రానికి కూడా వర్తింపజేసి,పాఠాల సంఖ్యను తగ్గించి ప్రధాన అంశాలను మాత్రమే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఫోరం కోరింది. ఈ సందర్భంగా కమిషనర్,ఫోరం ప్రతినిధులు వివరించిన సమస్యలను శ్రద్ధగా విని,అంశాన్ని సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు గుర్రం మురళీమోహన్ తెలిపారు. "సాంఘిక శాస్త్రానికి ప్రత్యేక ప్రాధాన్యం కాదు,ఇతర సబ్జెక్టులతో సమాన న్యాయం కావాలి. హేతుబద్ధీకరణలో సోషల్ స్టడీస్‌ను కూడా భాగస్వామ్యం చేయాలి" అని ఫోరం విజ్ఞప్తి చేసిందని గుర్రం మురళీమోహన్ తెలిపారు





# ఇంద్రకీలాద్రిపై కనకదుర్గ అమ్మ వారిని దర్శించుకున్న సినిమా దర్శకుడు హను రాఘవపూడి!

**ఇంద్రకీలాద్రి జూన్ 2 (మనసులో మాట)**

రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా, వైవిధ్యభరిత చిత్రాల దర్శకుడు హను రాఘవపూడి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ‘ఫౌజీ’

ఈ రోజు మంగళవారం మధ్యాహ్నం చిత్ర దర్శకుడు హను రాఘవపూడి విజయవాడలోని ఇంద్రకీలాద్రి కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని ఆయన దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం అందించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడుగా నిర్మిస్తున్న ఫౌజి సినిమా 80 శాతం షూటింగ్ పూర్తిఅయినా సందర్భంగా దర్శకుడు హను రాఘవపూడి మీడియాతో మాట్లాడుతూ ‘ఫౌజీ’ చిత్రానికి సంబంధించిన కీలక అప్‌డేట్‌ను పంచుకున్నారు. సినిమా షూటింగ్ ఇప్పటికే 80 శాతం పూర్తయిందని ఆయన స్పష్టం చేశారు. మిగిలిన భాగాన్ని కూడా త్వరగతిన పూర్తి చేసి, ప్రేక్షకులకు అందించడానికి చిత్ర యూనిట్ శ్రమిస్తోందని తెలిపారు.

# దూపిశెట్టి వారి నూతన వస్త్ర బహూకరణ వేడుక

**చిలకలూరిపేట జూన్ 2 మనసులో మాట**

స్థానిక పురుషోత్తమ పట్టణంలోని దూపిశెట్టి వారి గృహంలో నూతన వస్త్ర వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ శుభకార్యంలో జనసేన పార్టీ యువ నాయకులు, ప్రధాత మండలనేని చరణ్‌తేజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా వెంకట కృష్ణారావు నాగశివ పార్వతి దంపతుల కుమార్తె చిరంజీవి భోగ్యశ్రీని ఆయన చిలకలూరిపేట సమన్వయకర్త తోట రాజా రమేష్ తో కలిసి హృదయపూర్వక ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా దూపిశెట్టి కుటుంబ సభ్యులు చరణ్‌తేజకు ఘన స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సత్కరించారు. జనసేన యువ నాయకుడి రాకతో సదరు కుటుంబంలోనూ, స్థానిక పరిసర ప్రాంతాల్లోనూ పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో దూపిశెట్టి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.



# రూ 8,90,874 లు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు

**భట్టిప్రోలు జూన్ 2 మనసులో మాట**

వేమూరు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్సలు పొంది ఉన్నారు. వారి వైద్య ఖర్చులను దృష్టిలో ఉంచుకుని, బాధితుల దరఖాస్తులను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు,మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు తమ సిఫార్సు లేఖలతో ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయానికి పంపించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి)రూపంలో మొత్తం 8 మంది లబ్ధిదారులకు రూ.8,90,874 లు వైద్య సహాయాన్ని మంజూరు చేశారు. మంజూరైన వారిలో పెరవలి గ్రామనకు జొన్నకూటి వెంకటేశ్వరరావు కు రూ 2,04,560లు, ఐలవరం గ్రామం నకు చెందిన కొండ వెంకటరావు కు రూ1,60,478 లు, వెల్లబాడు గ్రామ నివాసి మిరియంపల్లి లక్ష్మీ పద్మ కు రూ 50, 417లు చావలి గ్రామానికి చెందిన రావూరి బాల కోటేశ్వరమ్మ కు రూ 2,56,608లు, యడ్లపల్లి గ్రామ నివాసి



షేక్ గౌస్ బేగం హజ్మా కు రూ 49,319లు, కొల్లూరు గ్రామ నివాసి జన్ను మాధవి కి రూ 49,492లు, కొల్లూరు గ్రామంకు చెందిన ఆలూరి పిచ్చమ్మ కు రూ 60,000లు, బలిజేపల్లి గ్రామంకు చెందిన వెలగా వెంకటేశ్వర్లు కు రూ 60,000లు ఈ సందర్భంగా మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ,పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన వారికి ఆర్థిక తోడ్పాటును అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని,ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే ఆనంద బాబు తెలిపారు. మంజూరైన మొత్తాలను మంగళవారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేసి వారికి ధైర్యం చెప్పారు.



## ఉప్పలపాటి బంగారయ్య చిత్రపటానికి నివాళులర్పించిన ప్రత్తిపాటి

**యడ్లపాడు జూన్ 2 మనసులో మాట**

యడ్లపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి శ్రీనివాస రావు తండ్రి బంగారయ్య ఇటీవల మరణించగా మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వారింటికి వెళ్లి, చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామానికి చెందిన కారుచోల శివ ప్రసాద్ ఇటీవల మరణించగా వారింటికి వెళ్లి, చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి వెంట మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబా, పోపూరి రాఘవయ్య, పోపూరి వెంకటరత్తయ్య, గోనుగుంట్ల శ్రీనివాసరావు, ఉప్పలపాటి సీతారామయ్య, పోపూరి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## వర్షా కాలంలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలి...

**నిజాంపట్నం ,జూన్ 2, (మనసులో మాట):**

వానకాలం సీజన్ మొదలవుతున్నందు వల్ల నీటి నిల్వల వల్ల దోమల అభివృద్ధి చెంది అనేక రోగాలకు గురుచేస్తాయని కూచినపూడి ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ నాగార్జున. డాక్టర్ వెంకట కిషోర్ అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా వైద్య అధికారులు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కూచినపూడి ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో మలేరియా మహోత్సవాలు జరుగుతాయని జూన్ నెలలో ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. వర్షాకాలం సీజన్ మొదలవడం వల్ల నీరు నిల్వ ఉన్న చోట దోమలు అభివృద్ధి చెంది దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా, మెదడువాపు వ్యాధులు వ్యాప్తి చెందుతాయని వైద్య అధికారులు తెలియజేశారు. వర్షాకాలం సీజన్లో జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్ష చేయించుకోవాలని ఏఎన్ఎం, సిహెచ్ఓ ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ వర్షాకాల సీజన్లో ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. అనంతరం కూచినపూడి ప్రాథమిక వైద్యశాల వైద్యులు సిబ్బందితో మలేరియా మహోత్సవ ర్యాలీ, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కూచినపూడి ప్రాథమిక వైద్యశాల సూపర్వైజర్ మురళి, కాసులు, పిహెచ్ఎన్ లక్ష్మి మరియు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కవిత వ్యాఖ్యలపై దళిత బహుజన హక్కుల పోరాట సమితి ఆగ్రహం

- **ఆంధ్రుల జోలికొస్తే సహించేది లేదు**
- **విగ్రహాలు పీకుతామనడం దుర్మార్గం**
- **డీబిహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ హెచ్చరిక**

**నరసరావుపేట జూన్ 02 (మనసులో మాట)::**

లిక్కర్ స్కాంలో జైలుకెళ్లి వచ్చిన తెలంగాణ రాష్ట్ర సమితి నాయకురాలు కవిత, ఆంధ్రప్రదేశ్ ప్రజలనుద్దేశించి అవమానకరంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి (డి బి హెచ్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ తీవ్రంగా హెచ్చరించారు. పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులోని అంబేద్కర్ నగర్లో జరిగిన ఒక ముఖ్య సమాచార సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే ఆంధ్రుల విగ్రహాలను పీకి పార్సిల్ చేస్తామంటూ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వివాదాస్పద వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఆంధ్రుల ఆగ్రహానికి గురికాక తప్పదని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో నాటి పరిస్థితులను ఈ సందర్భంగా రమేష్ కుమార్ గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రం విడిపోయినప్పుడు కీలకమైన పరిశ్రమలు, ప్రభుత్వ ప్రధాన ఆదాయ వనరులన్నీ



తెలంగాణకే దక్కాయని పేర్కొన్నారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కట్టుబట్టలతో మిగిలి, తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ, ప్రస్తుతం రాజధాని అమరావతి ప్రాంతం అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. లిక్కర్ స్కాంలో అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించి, జైలు జీవితం అనుభవించి వచ్చిన కవితకు ఆంధ్రుల గురించి కానీ ఏపీ రాజధాని నిర్మాణం గురించి కానీ మాట్లాడే ఎలాంటి నైతిక అర్హత లేదని ఆయన మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజలను తాము ఎల్లప్పుడూ తోబుట్టువుల్లా సోదర భావంతోనే చూసుకుంటున్నామని రమేష్ కుమార్ తెలిపారు. కానీ తెలంగాణలో స్థిరపడిన ఆంధ్రుల పట్ల కవిత లాంటి నాయకులు సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేలా మరోసారి ఆంధ్రులను విమర్శిస్తే సహించేది లేదని ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తే తగిన బుద్ధి చెబుతామని డాక్టర్ గోదా రమేష్ కుమార్ హెచ్చరించారు.

# పొలంలో వ్యర్థాలను తగుల పెట్టరాదు

**కొల్లూరు జూన్ 02(మనసులో మాట):**

వ్యవసాయ భూములను కాలుష్యం, భూసారక్షిత నుండి రక్షించాలని మండల వ్యవసాయ అధికారి వాగోలు బుష్ తెలిపారు. మంగళవారం అనంతవరం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఓ మాట్లాడుతూ విచక్షణా రహితంగా పురుగు మందులు, కలుపు మందులు, ఎరువులను వాడటం వల్ల భూమి సారాన్ని కోల్పోతుందని అన్నారు. పంట వ్యర్థాలను తగుల పెట్టకుండా రోటోవేటార్ తో భూమిలో కలియదున్ని సూపర్ పాస్ఫేట్ వేసుకోవటం వల్ల వ్యర్థాలు కుళ్ళి భూమిలో కలిసిపోయి భూమికి బలాన్ని ఇస్తుందని అన్నారు. అలా కాకుండా భూమిని తగుల పెట్టడం వల్ల భూమిలో ఉన్న సూక్ష్మ జీవులు వేడికి చనిపోవటం జరుగుతుందన్నారు. అలానే నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని ఫారమ్ పాండ్స్ పొలంలో తీసుకున్న నీటిలో వ్యవసాయం చేయటం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. భూసారాన్ని కాపాడు కోవడం కోసం కేంద్ర ఎరువులు, పశువుల ఎరువులు, వర్మీ కంపోస్ట్ వినియోగించాలన్నారు.



అలానే భూసార పరీక్షలు చేయించుకుని అవసరం వరకు మాత్రమే ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. పొలం ఉంటేనే పంట ఉంటుంది పంట ఉంటేనే ఆహారం ఉంటుంది కావున ప్రతి ఒక్కరు వ్యవసాయ భూములను కాపాడుకోవడంలో తమ వంతు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ వంశీ, అనంతవరం పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వర్ రెడ్డి, వీపీఏ అశోక్, రైతులు పాల్గొన్నారు.

# అగ్ని బాధిత పసుపు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర లేదు

- 8న దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ముట్టడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం



**తెనాలి జూన్02(మనసులో మాట)**

రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా గాని దుగ్గిరాల శుభమహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని బాధ్యత పసుపు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు క్వింటాల్కు 7వేల రూపాయలు పరిహారం ఇప్పించటంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా ఈనెల 8వ తేదీన దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ యార్డు ముట్టడికి మంగళవారం స్థానిక కొత్తపేట ఎన్జీవోస్ కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి అధ్యక్షత జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పసుపు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జొన్న శివశంకరరావు మాట్లాడుతూ శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ అగ్ని ప్రమాదం జరిగినప్పుడు క్వింటాల్ పసుపు ధర 13400రూపాయిలు ఉందన్నారు. కానీ మంత్రి అచ్చం నాయుడుతో జరిగిన ఒప్పందంలో క్వింటాల్కు 7వేలు ఇప్పించాలని కోరినా గాని రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం పసుపు రైతులకు సహాయం చేయడంలో అలసత్వం వహిస్తుందని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం దుగ్గిరాల తహసిల్దార్ కార్యాలయం వద్ద దీక్షలు సందర్భంగా వచ్చిన ప్రస్తుత కేంద్ర మంత్రి డాక్టర్ పెమసాని చంద్రశేఖర్ రాబోయే మూడు నెలలు ఆగండి తమ ప్రభుత్వం వస్తుంది అని పేర్కొన్నారని, రెండు సంవత్సరాల నాలుగు నెలలు గడుస్తున్నా గాని ఇంతవరకు పసుపు రైతులకు అరకొర డబ్బులు ఇవ్వటమే గాని పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వకపోవడంలో గల ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేంద్రమంత్రి కార్యాలయం నుండి 5వేలకు సంతకాలు పెట్టి భవిష్యత్తులో పసుపు రైతులు వారి వారసులు ఎటువంటి లావాదేవీలు జరపరాదని సంతకం పెట్టమని చెప్పటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చిన మోడీ ప్రభుత్వం రైతుల ఉద్యమానికి తలవంచి పార్లమెంట్ లో క్షమాపణ చెప్పి బిల్లును ఉపసంహరించుకుందని గుర్తు చేశారు. పసుపు రైతులు ఆందోళన చేయకుండా ఏ ప్రభుత్వం రైతులకు న్యాయం చేయదన్నారు.ఈనెల 8వ తేదీన దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ యార్డు ముట్టడి 15వ తేదీన వ్యవసాయ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడుతూ శుభమహేశ్వరి కోల్డ్ స్టోరేజీ యజమాని నిర్లక్ష్యం కారణంగానే పసుపు పంట బూడిదగా మారిందని ఆయన ఆవేదన చెందారు. ఇప్పటికీ ప్రభుత్వ అధికారులు యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆయన ఆక్షేపించారు. అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖను ఒక్కసారి సీఎంఓ కార్యాలయం తెరచి చూడాలని ఆయన కోరారు. అప్పటి మార్కెట్ రేట్ ప్రకారం పసుపు డబ్బు చెల్లించాలని ఇన్సూరెన్స్ ఇవ్వాలని భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆ లేఖలో ముఖ్యమంత్రి తెలిపినట్లు ప్రసాద్ వివరించారు. ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించి వెంటనే పసుపు రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాది పట్టణ పరిసరాల అభివృద్ధి సంఘం అధ్యక్షులు దరిశి శివకోటేశ్వరావు మాట్లాడుతూ పోలీసులు ప్రభుత్వ యంత్రాంగం స్పందించి పసుపు రైతులను ఆదుకోవడంలో విఫలమైందని చెప్పారు.ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని పసుపు రైతులను ఆదుకోవాలని కోరారు. శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ అందరికీ శుభం చేకూర్చే పసుపు కోల్డ్ స్టోరేజీ బాధితులకు శుభం చేకూర్చలేదని తెలిపారు. శుభం మహేశ్వరి గోల్డ్ స్టోరేజ్ యజమాని తోపాటు ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం కారణంగానే పసుపు రైతులు రోడ్డున పడాల్సి వచ్చిందని ఆవేదన చెందారు. బాధిత పసుపు రైతుల సంఘం నాయకులు గద్దె శ్రీహరి మాట్లాడుతూ ఒక చిన్నారికి 16 కోట్ల రూపాయలు వైద్య సహాయం చేసిన మంత్రి లోకేష్ పసుపు రైతులకు 10 కోట్లు ఇప్పించలేరా ఆయన ప్రశ్నించారు. రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం ఎన్జీవో కళ్యాణమండపం నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. వర్ధిల్లాలి పసుపు రైతుల ఐక్యత. కోల్డ్ స్టోరేజ్ యజమాని చట్ట ప్రకారం శిక్షించాలి అరెస్టు చేయాలి అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి గుళ్ళపలి వెంకట సుబ్బారావు షేక్ హుస్సేన్ వలి, వెంకటప్ప రెడ్డి, ఎర్రి వెంకటేశ్వరరావు, భీమవరపు చిన్నరామిరెడ్డి, కళ్లం శ్రీనివాస్ రెడ్డి,రవి కిషోర్ లంకి రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, కోడూరు ఆంజనేయులు, రావెల రాజేష్, జి. నాగేశ్వరరావు,టి.వీర రాఘవులు ,బొల్లిమంత రామారావు, జొన్నల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ నిర్వహణ అధికారి శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు.

## నేడు వెల్లటూరులో తెలుగుదేశం పార్టీ సమావేశం--రాజశేఖర్

**భట్టిప్రోలు జూన్ 2 మనసులో మాట**

భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో బుధవారం ఉదయం 10 గంటలకు పోలింగ్ బూత్ ఇన్చార్జిల సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లటూరు యూనిట్ ఇన్చార్జి కొల్లి రాజశేఖర్ మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్లటూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పోలింగ్ బూత్ ఇంచార్జి ల సమావేశం జరుగునని,కావున వెల్లటూరు యూనిట్ లోని 229,230,231,232,233 పోలింగ్ బూత్ లకు సంబంధించిన ఇంచార్జ్ లు,సహా ఇంచార్జ్ లు ఉదయం 10 గంటలకు వెల్లటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకోవాల్సిందిగ వెల్లటూరు యూనిట్ ఇంచార్జ్ కొల్లి రాజశేఖర్ తెలిపారు.





## వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు వాటర్ కూలింగ్ రిఫ్రిజిరేటర్ బహుకరణ

**వేటపాలెం జూన్ 2 మనసులో మాట**

వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు వేసవి కాలంలో చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో బాపట్ల జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు, చీరాల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దోగిపర్తి బాలకృష్ణ వాటర్ కూలింగ్ రిఫ్రిజిరేటర్‌ను బహుకరించారు.

చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేటపాలెం స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి. జనార్ధన్ రిఫ్రిజిరేటర్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాగబత్తుని పోతురాజు, వైశ్య ఫెడరేషన్ సభ్యులు కొత్త శ్రీనివాసరావు, చుండూరు సురేష్, మాజేటి వెంకట సుబ్బారావు, గట్టా రమేష్, చుండూరు నాగాంజనేయులు, శేఖర్, గ్రామ ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.

## త్రికోటేశ్వర స్వామి దర్శించుకున్న టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు టి డి జనార్దన్

**చిలకలూరిపేట జూన్ 2 మనసులో మాట**

ప్రముఖ శైవ క్షేత్రం కోటప్పకొండ లో స్వయంభూ మూర్తిగా వెలిసిన శ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు డి టి జనార్ధన్ దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి దాసరి చంద్రశేఖర రావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ప్రత్యేక అభిషేక కార్యక్రమాల పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదములు స్వీకరించారు. ఆయన వెంట పల్నాడు జిల్లా తెలుగు యువత నాయకులు నన్నపనేని టరిష్, జీడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు,దగ్గుమల్లి సాంబశివరావు, చుండి భరత్ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్ధ ప్రసాద స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మంగళవారం నుంచి హజ్ యాత్రికుల రాక ప్రారంభం

**మనసులో మాట న్యూస్ జూన్ 02 గుంటూరు**

హజ్ యాత్ర ముగించుకుని స్వదేశాలకు వచ్చిన హాజీలకు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష



విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ద్వారా పవిత్ర హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులు విజయవంతంగా యాత్రను ముగించుకుని తిరిగి స్వదేశానికి చేరుకుంటున్నట్లు రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ హసన్ భాష తెలిపారు. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక విమానాల ద్వారా హజ్ యాత్రికులు విజయవాడ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటున్నారని ఆయన గుంటూరు కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా హాజీ హసన్ భాష మాట్లాడుతూ పవిత్ర హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వస్తున్న హాజీలకు రాష్ట్ర హజ్ కమిటీ తరపున హృదయపూర్వక స్వాగతం పలికినట్లు తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి మొదటి దశలో ఏప్రిల్ 18, 19 తేదీల్లో బయలుదేరిన 333 మంది హజ్ యాత్రికులు తిరిగి మూడు ప్రత్యేక విమానాల ద్వారా స్వదేశానికి చేరుకుంటున్నారని వెల్లడించారు.

రోజుకు 111 మంది చొప్పున మంగళవారం, బుధవారం, గురువారం మూడు రోజుల వ్యవధిలో యాత్రికులు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని తెలిపారు. జూన్ 2న మధ్యాహ్నం 1.10 గంటలకు, జూన్ 3న మధ్యాహ్నం 1.00 గంటలకు, జూన్ 4న రాత్రి 11.20 గంటలకు ప్రత్యేక విమానాలు విజయవాడకు చేరుకుంటాయని పేర్కొన్నారు.

హజ్ యాత్రికుల రాక సందర్భంగా ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా విమానాశ్రయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. యాత్రికుల కుటుంబ సభ్యులు, బంధువులు విమానాల సమయాలను గమనించి స్వాగత కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఈ ఏడాది దాదాపు 2,000 మంది హజ్ యాత్రికులు పవిత్ర మక్కా, మదీనా నగరాలకు వెళ్లారని, వారందరూ సురక్షితంగా యాత్రను పూర్తి చేసుకుని తిరిగి రావడం ఆనందదాయకమని హాజీ హసన్ భాష అన్నారు. హజ్ యాత్రికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్ యాత్రకు వెళ్లి వచ్చిన ప్రతి యాత్రికుడికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వం మైనార్టీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న ప్రతి హాజీకి అభినందనలు తెలియజేస్తూ, వారి ప్రార్థనలు రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సుభిక్షం తీసుకురావాలని ఆకాంక్షించారు.

హజ్ యాత్రికుల రాక సందర్భంగా రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు, జిల్లా హజ్ కమిటీ ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, స్వచ్ఛంద సేవకులు, యాత్రికుల కుటుంబ సభ్యులు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని వారికి ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి యాత్ర విజయవంతంగా పూర్తిచేసుకుని రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హజ్ యాత్రికుల రాకతో వారి కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. పవిత్ర హజ్ యాత్ర అనంతరం స్వదేశానికి చేరుకున్న హాజీలను బంధుమిత్రులు ఆప్యాయంగా ఆహ్వానించడంతో గన్నవరం విమానాశ్రయం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

మౌలానా ముస్తాక్ అహ్మద్, మొహమ్మద్ షిబ్లి, హజ్ కమిటీ డైరక్టర్లు మౌలానా ఆబిద్ మన్సూర్ అలీ అహ్మద్ మాబు భాష, హజ్ కమిటీ సి ఈ ఓ గౌస్ పీరా పాల్గొని విజయవంతం చేశారని ఆయన చెప్పారు. ఈ హజ్ యాత్రకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో పాటు రాష్ట్ర మైనార్టీ శాఖ, న్యాయశాఖ మంత్రి ఫరూక్, శాసనమండలి మాజీ చైర్మన్ ప్రభుత్వ సలహాదారుడు షరీఫ్ ప్రోత్సాహంతో ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని హాసన్ భాష ప్రకటించారు. సాగర్ రాజు, పార్వతయ్య, కుమారి చాంద్ బి , ఆఫీసు సిబ్బంది వీరనారాయణమ్మ, లలిత, ఐఇఆర్టి కె .హరికుమార్ తదితరులు పాల్గొన్నారు

# కలకలం సృష్టించిన వేణు ఉదంతం

**నాదెండ్ల జూన్ 2 మనసులోమాట**

బిటెక్ విద్యార్థి కిడ్నాప్ కు గురయ్యాడని మండలంలోని సోమవారం రాత్రి కలకలం సృష్టించగా కిడ్నాప్ కలకలం సృష్టించిన వ్యక్తి కుటుంబ సభ్యులు ఆందోళనకు గురైన సంఘటన మండలంలోని కనపర్రు గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, కనపర్రు గ్రామానికి చెందిన వైసిపి చిలకలూరిపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుంజి శ్రీనివాస రావు తమ్ముడు రవి కుమారుడు వేణు బీటెక్ పూర్తి చేసి ఉద్యోగం వెతుక్కుంటున్నాడు. మండలంలోని సాతులూరు ఎస్సీ కాలనీకి చెందిన అమర్లపూడి సాగర్ డిగ్రీ వరకు చదివాడు, వేణు, సాగర్ గత నాలుగు సంవత్సరాల నుంచి స్నేహితులుగా కొనసాగుతున్నారు. వేణు అప్పుడప్పుడు సాగర్ వద్దకు వచ్చి వెళుతుంటాడు, సోమవారం కనపర్రు గ్రామం నుండి నరసరావుపేటలో వైసీపీ ఆధ్వర్యంలో డీఎస్సీకి వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్లి ర్యాలీ అనంతరం నరసరావుపేట నుండి సాతులూరు సాగర్ వద్దకు వచ్చాడు. రాత్రి 8 గంటల సమయంలో సాగర్, వేణు బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాగానే



ద్విచక్ర వాహనంపై నలుగురు వ్యక్తులు వచ్చి మేము పోలీసులము అని చెప్పి వేనుని బలవంతంగా ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని వెళ్లారు. వచ్చిన పోలీసులు పలానా పోలీస్ స్టేషన్ అని మేము కేసు మీద వచ్చామని చెప్పకుండా వేణుని తీసుకుని వెళ్లడంతో అందరూ కిడ్నాప్ గా భావించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వేణు ఫోను స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో కిడ్నాప్ కు కలకలం మరింత బలపడింది.కుటుంబ సభ్యులు రాత్రి 12 గంటల సమయంలో నాదెండ్ల



పోలీస్ స్టేషన్లో వేణు ని కిడ్నాప్ చేశారని ఫిర్యాదు చేశారు. ఎస్సై వెంకటేశ్వరరావు ఫిర్యాదు నమోదు చేసి మంగళవారం మధ్యాహ్నం నాదెండ్ల పోలీస్ స్టేషన్ ట్రైన్ ఐపీఎస్ జాదారపు నిరంజన్ మహేందర్ సిన్హా, ఎస్సై వెంకటేశ్వరరావు సిబ్బందితో వేణు కుటుంబ సభ్యులను వెంటబెట్టుకుని వచ్చి ఎస్సీ కాలనీలో ఉన్న సాగర్ ఇంటి వద్ద సాగర్ ను సాగర్ కుటుంబ సభ్యులను విచారించారు. అనంతరం వేణు కుటుంబ సభ్యులు ట్రైనీ ఎస్పీ వెళ్లిన తర్వాత ఎస్సై వెంకటేశ్వరరావు సిబ్బంది గ్రామంలోనే సీసీ కెమెరాలు పరిశీలిద్దామని బయలుదేరగా మియాపూర్ పోలీస్ స్టేషన్ నుండి ఎస్ఐ వెంకటేశ్వరరావుకు ఫోన్ వచ్చింది. 742/2026 క్రైమ్ నెంబర్లు వేణుని కానిస్టేబులు అదుపులోకి తీసుకొని మియాపూర్ తీసుకువచ్చినట్టు తెలిపారు. ఈ సమాచారంతో వేణు కిడ్నాప్ కాలేదని అందరూ ఊపిరి పీల్చుకున్నారు. హైదరాబాద్ షేర్ లింగంపల్లి మండలం మియాపూర్ వెంకటేశ్వర నగర్ కృష్ణారెడ్డి రెసిడెన్స్ లో ఫ్లాట్ నెంబర్ 101 లో ఏడాది మార్చి 23వ తేదీన టి రాజేష్ అనే వ్యక్తి తన బెడ్ రూమ్ లో కప్బోర్డ్ లో 20 లక్షలు పెట్టాడు. మే 14వ తేదీన కబోర్డ్ లో తెరిచి చూడగా 20 లక్షలు కనిపించలేదు, దీనిపై మియాపూర్ పోలీస్ స్టేషన్లో రాజేష్ ఫిర్యాదు చేయగా స్టేషన్ ఇన్స్పెక్టర్ గంట రమేష్ నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వేణు హైదరాబాదులో కొద్దిరోజులు మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి ఒక రూమ్ లో ఉండటంతో వారిపై అనుమానం పెంచుకొని వారిని అదుపులోకి తీసుకోగా విచారించగా వేణు పేరు చెప్పినట్లు, వేణు ఫోను సిగ్నల్స్ ఆధారంగా లొకేషన్ గుర్తించి వేనుని అదుపులోకి తీసుకొని హైదరాబాద్ కు తరలించారు. కిడ్నాప్ కాదని తెలుసుకున్న పోలీసులు కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందక ముందు నాదెండ్ల పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదయింది.



# చీరాల పేరాల ఉద్యమకర్త దుగ్గిరాల ఆశయ సాధనకు కృషి చేద్దాం

**చీరాల జూన్ 2 ( మనసులో మాట)**

చీరాల పేరాల ఉద్యమ రూపకర్త దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ దేవరాజు అన్నారు. మంగళవారం దుగ్గిరాల గోపాలకృష్ణయ్య 137వ జయంతి సందర్భంగా విడుదల చేసిన ఒక ప్రకటనలో దుగ్గిరాల సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధులు , శ్రీరామ దండు వ్యవస్థాపకులు, సహాయ నిరాకరణ ఉద్యమ స్ఫూర్తిదాత శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణ ఆశయ సాధనకు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శ్రీ వివేకానంద సేవా సమితి వ్యవస్థాపకులు సర్విశెట్టి సుబ్బరామయ్య, బిజెపి జిల్లా నాయకులు కోట్ర వెంకట రామకృష్ణ, వరపర్ల అరుణ్ తో కలిసి దుగ్గిరాల గోపాలకృష్ణ స్మారక మందిరము, గ్రంథాలయం, శ్రీ కోదండ రామాలయం నిర్మించుటకు స్థల సేకరణ కోసం ఆర్టీసీ గ్యారేజ్ దగ్గర ఉన్నటువంటి దుగ్గిరాల గోపాలకృష్ణయ్య వినియోగించినటువంటి బావి మరియు గోపాల కృష్ణయ్య కి సంబంధించిన 2 ఎకరాల స్థల నిర్ధారణ కోసం ప్రభుత్వ సర్వేరర్ తో కలిసి పరిశీలించడం జరిగినది.

అన్ని పార్టీలను కలుపుకొని దుగ్గిరాల గోపాలకృష్ణ స్మార్త మందిరం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. చీరాల పేరాల ఉద్యమం ద్వారా చారిత్రాత్మక గుర్తింపుని తెచ్చిన గోపాలకృష్ణ సేవలను చీరాల పేరాల ప్రజలు స్మరించుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**తెనాలి జూన్02(మనసులో మాట)**

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్య వేదిక సభ్యులు కోరారు.మంగళవారం స్థానిక బాలాజీ రావు పేట లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్య వేదిక కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దళిత క్రైస్తవుల కు ఎస్సీ హోదా కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కమిటీ కి ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళిత క్రైస్తవులు పడుతున్నటువంటి సాధక బాధలను వివరిస్తూ జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కు ఈ మెయిల్ ద్వారా ప్రతి ఒక్కరు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని మెయిల్ పంపించాలని ఐక్యవేదిక సభ్యులు కోరారు.ఈసమావేశం లో హైకోర్టు న్యాయవాది పెరికల డానియల్,జై భీమ్ ఫెడరేషన్ అధ్యక్షులు కట్టివరపు దేవానంద్, దళిత నాయకులు ఒంపుగాని గురవయ్య, న్యాయవాది పిల్లి ప్రేమ రాజ్,పి.రాజకుమార్, పరస రాజు,గోల సందీప్, ఫేక్ దుబాయ్ బాబు, కుర్రా యశ్వంత్ యాదవ్ పాల్గొన్నారు. ఐక్యవేదిక అధ్యక్షులు అకిదాసు కిరణ్ కుమార్ పర్యవేక్షణలో సమావేశం నిర్వహించారు.



# రోడ్డు పక్కన వ్యక్తి అనుమానాస్పద మృతి: కేసు నమోదు

**చిలకలూరిపేట రూరల్ జూన్ 2 మనసులో మాట**

చిలకలూరిపేట రూరల్: మండలం పరిధిలోని పసుమర్రు గ్రామానికి చెందిన షేక్ జాకీర్ హుస్సేన్ (46, తండ్రి: ఆలీ సాహెబ్) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పట్టణంలో టింకరింగ్ పని చేసుకునే ఆయన, ఈ నెల 1వ తేదీ ఉదయం పనికి వెళ్లి రాత్రికి ఇంటికి తిరిగి రాలేదు. కాగా, మంగళవారం (జూన్ 2) ఉదయం వేలూరు నుండి జాలాది వైపు వెళ్లే రోడ్డు పక్కన జాకీర్ హుస్సేన్ గాయాలతో శవమై కనిపించాడు. తన భర్త మరణంపై అనుమానం ఉందని మృతుడి భార్య షేక్ సఫియా ఫిర్యాదు చేయడంతో, చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# టీడీపీ "యూనిట్" సమావేశాలు విజయవంతం చేయాలి

- **ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు**

**వినుకొండ,మే 2( మనసులో మాట)**

తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని యూనిట్లలో బుధవారం తప్పనిసరిగా 'క్యాలెండర్ మీటింగ్స్' నిర్వహించాలని వినుకొండ శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఆదేశించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మొత్తం 85 యూనిట్లలో ఈ సమావేశాలు వంద శాతం జరగాలని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.



ఈ సమావేశాల నిర్వహణకు ఆయా యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, కోఇన్‌ఛార్జ్‌లు పూర్తి బాధ్యత వహించాలని జీవి ఆంజనేయులు సూచించారు. బూత్ కన్వీనర్స్, కోకన్వీనర్స్, గ్రామ పార్టీ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, నీటి సంఘాల అధ్యక్షులు, ఆలయ కమిటీల సభ్యులు మరియు సీనియర్ నాయకులందరినీ కలుపుకుని సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రగతితో పాటు ఓటర్ల జాబితాలో జరుగుతున్న మార్పులు, చేర్పులపై క్షేత్రస్థాయిలో సమీక్షించాలన్నారు. అలాగే స్థానిక కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై సవివరంగా చర్చించి, యూనిట్ పరిధిలో పరిష్కారం కాని అంశాలను ప్రతి నెల రెండవ బుధవారం జరిగే మండల స్థాయి సమావేశం దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. నాయకులందరి సమన్వయం కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకోవాలని, సమావేశ వివరాలతో పాటు ఫోటోలను తప్పనిసరిగా మై టీడీపి యాప్ లో అప్‌లోడ్ చేయాలని జీవి ఆంజనేయులు స్పష్టం చేశారు.

# మార్కాపురం రోడ్డులో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం..

**వినుకొండ, మే 2 (మనసులో మాట)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు, పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ ద్వామా పీడీ సిద్ధలింగమూర్తి సూచనలతో మున్సిపల్ కమిషనర్ కోడూరు శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ నాలుగు వారాల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా, రెండో వారం స్థానిక మార్కాపురం రోడ్డు నందు మేజర్ డ్రైన్ డీసిల్టేషన్ (కాలువల పూడికతీత) పనులను వేగవంతం చేశారు.



ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు కాలువలపై ఉన్న ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించి, ఎటువంటి అడ్డంకులు లేకుండా పారిశుధ్య కార్మికులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా తోపుడుబండ్ల వ్యాపారులు సైతం చెత్త నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వ్యర్థాలను కాలువల్లో వేయకూడదని సూచించారు. ప్రజలందరూ పారిశుధ్య నిర్వహణపై బాధ్యతగా వ్యవహరిస్తూ.. ఇళ్ల నుండి వచ్చే చెత్తను కాలువల్లో, రోడ్లపై లేదా ఖాళీ ప్రదేశాల్లో పడేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించాలని పిలుపునిచ్చారు.

అదేవిధంగా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగిల్ యూజ్ (ఏకకాల వినియోగ) ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని, దీనిపై ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ పారిశుధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్, ఏఐ ఎల్ జి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ శివ పార్వతి,శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు, పారిశుధ్య కార్మికులు స్థానిక కాలనీ ప్రజలు చురుగ్గా పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరణ

- **పోస్టర్ ను అవిష్కరిస్తున్న వైసీపీ నాయకులు**

**వినుకొండ,మే 2 (మనసులో మాట)**



పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ , బుక్‌లెట్‌ను మంగళవారం పార్టీ నాయకులు ఆవిష్కరించారు. వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానాయుడు ఆదేశాల మేరకు, జూన్ 4 నుంచి 12వ తేదీ వరకు వినుకొండ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే రెండేళ్ల కాలంలో వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ఇంటింటికీ బాండ్ల రూపంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, వాటిలో ఏ ఒక్క ముఖ్యమైన హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఆడబిడ్డ నిధి పేరుతో ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఇస్తామని చెప్పిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని పేర్కొన్నారు.అలాగే నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి అందిస్తామని ప్రకటించిన చంద్రబాబు ప్రభుత్వం, ఆ హామీని కూడా విస్మరించిందని విమర్శించారు. కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని చెప్పినా, ఇప్పటివరకు అర్హులైన వారికి కొత్త పెన్షన్లు అందలేదని అన్నారు.వాలంటీర్ వ్యవస్థను కొనసాగించి మరింత బలోపేతం చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వ్యవస్థనే నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులకు డీఏలు పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఒక్క డీఏ కూడా అమలు చేయలేదని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వినుకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారుమాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పై తాత్కాలికంగా కేసులు పెట్టి ఇబ్బంది పెట్టొచ్చు... కానీ సత్యాన్ని అణచివేయలేరు. కార్యకర్తలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు..ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


SRI KANCHERLA ATCHUTA RAO
PROUDLY PRESENTS
SSLS CREATIONS
Yadha Kumar's
- VICTORY OVER ENEMIES
COMING SOON
PRODUCER K. UPENDRA
DIRECTOR YADHA KUMAR
CO PRODUCERS K SUBBA LAKSHMI, K SUNITHA
GUNA SEKHARAN RAGHU KUNCHE SHYAM KUMAR .P PRASADULA MADHU BABU DRAGON PRAKASH LOOKS RAJSEKHAR
UTTAR KUMAR CHANDU RAMESH SURYANARAYANA TRINADH BABU K. JANARDHAN SURYA CHANDRA RAMANA PUSHYAMI SURYA PRAKASH RAO
SFX

# మాచర్లలో తట్ట మట్టి తీయలేదు కానీ.. ఆర్భాటాలకే పరిమితం



**మాచర్ల.2 జూన్ (మనసులో మాట)**

మాచర్ల పరిధిలోని జమ్మలమడక రోడ్డు చంద్రవంక వంతెన వద్ద నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. వాగు పూడికతీత పనులు ప్రారంభించి పనులు ప్రారంభించి, అధికారులతో వంద రోజులు యాక్షన్ ప్లాను పై సుదీర్ఘంగా చర్చించారు. అయితే వందరోజుల యాక్షన్ ప్లాను అంటూ ఆర్భాటంగా ప్రారంభించినప్పటికీ, క్షేత్ర స్థాయిలో కనీసం ఒక తట్టమట్టి కూడా పక్కన వెయ్యకపోవడం పై విమర్శలు వ్యక్త అవుతున్నాయి.

# ఐలవరంలో ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు





**భట్టిప్రోలు జూన్ 2 మనసులో మాట**

జ్యేష్ఠ బహుళ విదియ మూలా నక్షత్ర యుక్త పూజా కార్యక్రమాలు భజన సంకీర్తనలు హనుమాన్ చాలీసా పారాయణులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దీవి రఘునాథ చక్రవర్తి మాట్లాడుతూ ఈ రోజు ఆంజనేయ స్వామి పూజించటం వల్ల కుజ గ్రహ దోష నివారణ జరిగి శుభం కలుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు బట్టువీరాఘవయ్య కొసనం భాస్కర వెంకటరమణ మాచర్ల రంగారావు కౌతరపు సుబ్రహ్మణ్య ప్రసాద్ వామనపల్లి కోటేశ్వరరావు పణితపు నాలుగు తదితరులు పాల్గొన్నారు.

# వేలూరు రహదారిపై గాయాలతో వ్యక్తి మృతదేహం లభ్యం

**చిలకలూరిపేట రూరల్ జూన్ 2 మనసులో మాట**



చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామంలో వేలూరు గ్రామం నుండి జాలాది వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ఒక వ్యక్తి మృతదేహం పడి ఉండటాన్ని స్థానిక గ్రామస్తులు గమనించారు. రోడ్డుపై మృతదేహం ఉండటంతో భయాం దోళనకు గురైన స్థానికులు, వెంటనే చిలకలూరిపేట రూరల్ పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. మృతుడి శరీరంపై పలుచోట్ల తీవ్ర గాయాలు ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. దీంతో ఈ ఘటనను అనుమానాస్పద మృతిగా (హత్య జరిగి ఉండవచ్చనే కోణంలో) పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

# కండ్లకుంటలో ఉద్యుత్ ఉప కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

**కారంపూడి, జూన్ 2, ( పల్నాడు జిల్లా ) మనసులో మాట :-**



వెల్దుర్తి మండలం కండ్లకుంట గ్రామంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనటానికి వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణ దేవరాయలకు మండలంలో వ్యవసాయ బోరు బావులు ఎక్కువగా ఉండి ఇప్పుడు ఉన్న విద్యుత్ ఉప కేంద్రాలపై అధిక భారం పడి మండల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా తమకు ఇంకొక రెండు 33/11 కెవి ఉప కేంద్రాలు కావాలని వినతి పత్రాన్ని అందజేసిన గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య, జాస్తి గంగారావులు, చప్పిడి రవితేజ, గుండాల హేమ సుందర్.వారు విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్, ఎంపీ కృష్ణదేవరాయులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కారంపూడి మండలంలో ప్రస్తుతం ఉన్న మూడు 33/11 కెవి ఉప కేంద్రాలపై అధిక లోడుపడి తరచుగా ఎక్కువగా అంతరాయం ఏర్పడి రైతులకు, విద్యుత్ గృహ వినియోగదారులకు గంటల కొద్ది అంతరాయాలు ఏర్పడుతూ నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హెచ్ వి డి ఎస్ పథకం ద్వారా సరియైన అవగాహన లేకుండా కారంపూడి మండలంలో వందలకొద్దీ ట్రాన్స్ఫార్మర్లు పెట్టి, వేల కిలోమీటర్ల కొద్దీ ఎల్ టి లైన్లను లెవెన్ కె.వి లైన్లుగా మార్చి మూడు విద్యుత్ ఉప కేంద్రాలపై అధిక లోడు భారాన్ని వేసి సబ్ స్టేషన్లు తరచుగా మరమ్మత్తులకు లోన అయ్యేవిధంగా తయారు చేశారని వినియోగదారులు విమర్శలు చేస్తున్న తరుణంలో, మా గ్రామాలలో వ్యవసాయ బోరులు బావులు అధికంగా ఉన్నందున వేపకం పల్లి రోడ్డు వద్ద ఒక 33/11 కెవి ఉపకేంద్రం కావాలని మరియు కారంపూడి మండలంలో అన్ని గ్రామాల కంటే కూడా సన్నగండ్ల గ్రామంలో కేవలం బోరు బావులు పైన మాత్రమే వ్యవసాయం ఆధారపడి ఉండి, గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలకు మాకు 33/11 కె వి ఉప కేంద్రం కావాలని విన్నపాలు చేయగా చేయగా, గత ప్రభుత్వ హయాంలో కారంపూడి నుండి నరసరావుపేట వెళ్లే రహదారిలో గల నాగార్జునసాగర్ కుడి కాలువ వద్ద స్థల పరిశీలన కూడా చేసిన అప్పటి శాసనసభ్యులు అప్పటి ప్రభుత్వ సమయంలో ఆదిపత్య పోరులో,కొట్లాటలో భాగంగా కొంతమంది వ్యక్తులు మా సన్నిగండ్ల గ్రామానికి విద్యుత్ ఉపకేంద్రం రాకుండా చేశారని, ఇప్పటికైనా మాకు ఒక విద్యుత్ ఉప కేంద్రాన్ని నెలకొల్ప వలసినదిగా కోరుతున్నట్లు కారంపూడి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య, మాజీ ఎంపీపీ జాస్తి గంగారావు, చప్పిడి రవితేజ, గుండాల హేమ సుందర్ లు ఇచ్చిన వినతి పత్రాన్ని ఇద్దరు నాయకులు పరిశీలించి, అవసరమున్న చోట్ల విద్యుత్ ఉపకేంద్రాలు తప్పకుండా ఏర్పాటు కు చర్యలు తీసుకుంటామని తెలియజేసినట్లుగా వారు చెప్పారు.

# ఆంధ్ర గాంధీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్యకు ఘన నివాళి

**బాపట్ల జూన్ 2 మనసులో మాట:**



చీరాలపేరాల ఉద్యమం ద్వారా ఈ ప్రాంతానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య సేవలు చిరస్మరణీయమని పలువురు పేర్కొన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి “ఆంధ్ర గాంధీ”గా ఖ్యాతి గడించిన దుగ్గిరాల గోపాలకృష్ణయ్య దేశంలోనే తొలి సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా ఎంపికైన తొలి ఆంధ్రుడిగా ఆయన చరిత్రలో నిలిచారు. రామదండును స్థాపించి ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని పెంపొందించడంలో విశేష కృషి చేశారు. చీరాలపేరాల ఉద్యమంలో ప్రజలను 11 నెలలపాటు ఏకతాటిపై నడిపించి తన నాయకత్వ ప్రతిభను చాటుకున్నారు. ఆయన చేసిన త్యాగాలు, సేవలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు.

# ఫోన్‌లకు బానిసలు కావద్దు.. బాల్య వివాహాలతో జీవితాలు పాడుచేసుకోవద్దు

**నరసరావుపేట జూన్ 02 (మనసులో మాట)::**



నరసరావుపేట పట్టణంలోని శ్రీనివాసనగర్ వాటర్ ట్యాంక్ వద్ద 'కిశోరి వికాసం' కార్యక్రమంలో భాగంగా స్థానిక బాలబాలికలతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రత్యేక థీమ్‌గా "స్మార్ట్‌ఫోన్ వినియోగం" అనే అంశంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా సూపర్‌వైజర్ జోజిమ్మ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్‌లు కేవలం విద్య,ఆధ్యాత్మిక మరియు అవసరమైన సాంకేతిక విషయాలను తెలుసుకోవడానికి మాత్రమే ఉపయోగించాలని సూచించారు. మిగతా అనవసరమైన విషయాలకు, వ్యసనాలకు దూరంగా ఉంటూ స్మార్ట్‌ఫోన్‌ను పరిమితంగా, బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని పిల్లలకు స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఈశ్వరి దేవి, గోవిందమ్మ, శ్రీలక్ష్మి మరియు స్థానిక బాలబాలికలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్న వయస్సులోనే పెళ్ళిళ్ళు చేయడం వల్ల శారీరకంగా,మానసికంగా ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు పిల్లలు మానసికంగా సన్నద్ధం కావాలని, బాల్యవిభాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# నరసరావుపేటలో ఆధ్యాత్మిక వైభవం..

## నేడు పట్టణానికి 'చిన్మయ అమృత వాహిని-2026' రథయాత్ర!

- జూన్ 3 (బుధవారం) సాయంత్రం 4:00 గంటలకు నరసరావుపేటకు రాక
- భారీ బైక్ ర్యాలీ, గుర్రపు రథం, 500 మంది మహిళల కోలాటాలతో శోభాయాత్ర
- చిన్మయారణ్యం (త్రికూట) ఆశ్రమంలో పాదుకా పూజ, స్వామీజీల అనుగ్రహ భాషణం
- భక్తుల కోసం ప్రత్యేక బస్సు సౌకర్యం, మహాప్రసాద వితరణ



**నరసరావుపేట జూన్ 02 (మనసులో మాట):**

చిన్మయ మిషన్ అమృతోత్సవాలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా సాగుతున్న ప్రతిష్టాత్మక "చిన్మయ అమృత వాహిని2026" రథయాత్ర జూన్ 3 (బుధవారం) నాడు అనగా నేడు సాయంత్రం 4:00 గంటలకు నరసరావుపేట పట్టణానికి చేరుకుంటారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో 295 రోజుల పాటు విస్తృతంగా పర్యటించి, దాదాపు 35,000 కిలోమీటర్ల లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని నరసరావుపేట ప్రాంతంలోకి ప్రవేశిస్తున్న ఈ రథయాత్రకు మరియు విచ్చేస్తున్న పూజ్య గురుదేవులు చిన్మయానంద మహారాజ్ స్వామీజీలకు ఘన స్వాగతం పలికేందుకు కోటప్పకొండ చిన్మయారణ్యం (త్రికూట) ఆశ్రమ కమిటీ సర్వం సిద్ధం చేసింది. బుధవారం సాయంత్రం 4:00 గంటలకు పట్టణంలోని కోటప్పకొండ సెంటర్ (శివుని విగ్రహం వద్ద) భక్తులు రథానికి, స్వామీజీలకు ఘన స్వాగతం పలుకుతారు.అక్కడి నుండి ఏ.టి సెంటర్ (యూటీ జంక్షన్) మీదుగా భక్తులు భారీ బైక్ ర్యాలీతో కొండపైకి వెళ్లి, మేధాదక్షిణామూర్తిని దర్శించుకుంటారు. అనంతరం కోటప్పకొండ సర్కిల్ శివుని బొమ్మ దగ్గర నుండి ప్రత్యేకంగా గుర్రాలతో సిద్ధం చేసిన రథంలో స్వామీజీల ఊరేగింపు ప్రారంభమవుతుంది. దాదాపు 500 మంది మహిళల కోలాట ప్రదర్శనలు, మంగళవాయిద్యాల నడుమ ఈ శోభాయాత్ర చిన్మయారణ్యం ఆశ్రమం వరకు అత్యంత వైభవంగా సాగనుంది.

# వినుకొండ లో యువకుడి మృతదేహం కలకలం..

- ఇది హత్యే అంటున్న మృతుడి కుటుంబ సభ్యులు
- మృతదేహాన్ని పరిశీలిస్తున్న సిఐ బ్రహ్మాయ్య
- మృతుడు రాజు



**వినుకొండ,మే 2 (మనసులో మాట)**

వినుకొండ పట్టణంలో యువకుడి మృతదేహం లభ్యం కావడం స్థానికంగా కలకలం రేపింది.మంగళవారం నాడు పట్టణ సమీపంలోని చెక్కవాగు వద్ద కుళ్లిన స్థితిలో ఓ యువకుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న రూరల్ సిఐ బ్రహ్మయ్య తన సిబ్బందితో హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు, మృతుడు వినుకొండ మండలం గొనుగుంట్లవారిపాలెం గ్రామానికి చెందిన పాలడుగు రాజు(22)గా గుర్తించారు. వృత్తిరీత్యా అతను కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న రాజు ఆదివారం ఉదయం నుంచి కనిపించలేదని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు.

# మలేరియా నివారణ అవగాహన ర్యాలీ

**వేటపాలెం జూన్ 2 మనసులో మాట**



వేటపాలెం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా మంగళవారం వేటపాలెం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలంలో దోమల వ్యాప్తి పెరిగి మలేరియా, డెంగీ వంటి వ్యాధులు అధికంగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమల లార్వాలను గుర్తించి నిర్మూలించాలని, దోమతెరలు వినియోగించడంతో పాటు ఇళ్ల తలుపులు, కిటికీలకు మెష్‌లు అమర్చుకోవాలని సూచించారు. మలేరియా నివారణపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో దయామణి, సూపర్‌వైజర్లు మార్తమ్మ, సుధాకర్, సీహెచ్‌వోలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ ఇంజనీరింగ్ కాలేజ్

## విద్యార్థి నైపుణ్య ఉపాధి అవకాశలే లక్ష్యం



- సాకేత్ హెచ్‌ఆర్ సంస్థతో ఈశ్వర్ కళాశాల మధ్య ఒప్పందం
- పల్నాడు జిల్లాలోనే తొలిసారిగా సరికొత్త భాగస్వామ్యం- కళాశాల యాజమాన్యం

**నరసరావుపేట జూన్ 02 (మనసులో మాట)::**

స్థానిక కేసానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రముఖ సంస్థ సాకేత్ హెచ్‌ఆర్ సొల్యూషన్స్ తో పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు తెలిపారు. మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఈ ఒప్పంద కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సాకేత్ హెచ్‌ఆర్ సొల్యూషన్స్ డైరెక్టర్ కె.వి.సుబ్బా రెడ్డి మాట్లాడుతూ ఈ మూడేళ్ల ఒప్పందం ద్వారా విద్యార్థులకు క్యాంపస్ నియామకాలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలను అందిస్తామన్నారు.అలాగే ఆప్టిట్యూడ్ శిక్షణ,మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించి, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్ది వివిధ ప్రతిష్టాత్మక సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తమ సంస్థ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని భరోసా ఇచ్చారు.కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్ మాట్లాడుతూ ఇటువంటి అంతర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ ఒప్పందాల వల్ల విద్యార్థులు పరిశ్రమల అవసరాలపై అవగాహన పెంపొందించుకోవచ్చని సూచించారు. విద్యార్థులు తమ ఉపాధి సాధన సామర్థ్యాలను మరింత మెరుగుపరుచుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో అన్నదానం



**మాచర్ల.2 జూన్ (మనసులో మాట)**

మాచర్ల పట్టణంలో వినాయకుడి గుట్టలో వెలసిన.శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని దేవస్థానం సభ్యులు. జలగం నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రసన్నాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు: జ్యేష్ఠ బహుళ విదియ మూలా నక్షత్ర యుక్త పూజా కార్యక్రమాలు భజన సంకీర్తనలు హనుమాన్ చాలీసా పారాయణులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు హనుమంతరావు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి పూజించటం వల్ల కుజ గ్రహ దోష నివారణ జరిగి శుభం కలుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జలగం నాగేశ్వరరావు. పద్మ. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# రావూరి నరసింహ వర్మ సేవలు చిరస్మరణీయం



**బాపట్ల జూన్ 2 మనసులో మాట**

తెలుగు సాహిత్య, సాంస్కృతిక వికాసం కోసం నిస్వార్థంగా సేవలందించిన సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. భావపురి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మరియు సాహితీ భారతి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం భావపురి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన రావూరి నరసింహ వర్మ సంస్మరణ సభలో వారు మాట్లాడారు.
సభకు బాపట్ల జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. రావూరి నరసింహ వర్మ సాహితీ భారతి ద్వారా కవులు, కళాకారుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి విశిష్టతను సమాజానికి పరిచయం చేశారని భావపురి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీహరి తెలిపారు.
అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పులుగు వీర రాఘవులు, మద్రి మాల్యాద్రి రావు, దగ్గుమల్లి శామ్యూల్, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కస్తూరి శ్రీనివాసరావు, కే. కాళిదాసు, ఆదం షఫీ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పనిసరి

## : డీపీఎంఓ డాక్టర్ సుజాత

**పెదకాకాని, జూన్ 2. మనసులో మాట:**

మండల కేంద్రమైన పెదకాకాని ప్రభుత్వ వైద్యశాల నందు మంగళవారం ఉదయం ఆశా డే మీటింగ్ నాకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ పి వి వాక్సిన్ జూన్, జులై, ఆగష్టు నెలలలో 14 సంవత్సరంలు పూర్తి అయిన బాలికలకు తప్పనిసరిగా వేయించాలని,జూన్ 28వ తేదిన నిర్వహించబడుతున్న జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో



05 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు.

# ఆల్ఫా వృద్ధాశ్రమంలో అన్నదానం

**చిలకలూరిపేట రూరల్ జూన్ 2 మనసులో మాట**

చిలకలూరిపేట పసుమర్తి బైపాస్ రోడ్డు వద్ద గల ఆల్ఫా వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం జరిగింది వి కోటేశ్వరరావు మరియు వెంకటరత్నం భార్యాభర్తలు వారి అమ్మమ్మ కుంచాల ఆదెమ్మ జ్ఞాపకార్థం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం జరిపించారు వారికి ఆల్ఫా వృద్ధుల ఆశ్రమం ఫౌండర్



రాంబాబు ( కాంపౌండర్) కృతజ్ఞతలు తెలియజేశారు

# "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్ ఆవిష్కరణ

**మాచర్ల.జూన్2(మనసులో మాట):**

కూటమి ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టి గడుస్తున్న రెండేళ్లలో చేసిన అరాచకాలు, అక్రమాలు, ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చకపోవడం వంటి విషయాలకు నేటితో రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్ర వైసీపీ వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వెన్నుపోటు నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు . మాచర్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి . వైఎస్ఆర్సిపి సమన్వయకర్త . బూడిద శీను. కొత్తూరు పాపిరెడ్డి. షేక్ మస్తాను.పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# 18 నెలలుగా జీతం లేకుండా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి



- **ఉచిత సేవ చేస్తున్నాడా అనే ఆరోపణలు**

**వేటపాలెం జూన్ 2 మనసులో మాట**

వేటపాలెం మండలం లోని రామన్నపేట గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వరిచెర్ల సంపత్ కుమార్ గత 18 నెలలుగా జీతం లేకుండా పనిచేస్తున్నాడన్న సమాచారం పై ఆరా తీయగా ఆరోపణలు వాస్తవాలే అని సమాధానం జరుగుతుంది. గతంలో ఆయన యద్దనపూడి మండలంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి అక్కడి నుంచి బదిలీపై చల్లారెడ్డిపాలెం గ్రామపంచాయతీలో చేరినట్లు సమాచారం. అయితే యద్దనపూడిలో కొన్ని బకాయిలు ఉండటంతో రిలీవింగ్ ఆర్డర్ లేకుండానే చల్లారెడ్డిపాలెంలో విధులలో చేరినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.
తదనంతరం కొన్ని నెలలు క్రితం ఆయన రామన్నపేట గ్రామపంచాయతీకి బదిలీ



వరిచర్ల సంపత్ కుమార్

కాగా, గత 18 నెలలుగా వేతనం లేకుండానే విధులు నిర్వహిస్తున్నారనే అంశం వెలుగు చూడగా స్థానికంగా ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.
సాధారణంగా ఉద్యోగులకు ఒకటి రెండు నెలలు వేతనాలు ఆలస్యమైతేనే ఇబ్బందులు ఎదురవుతుంటే, ఇంత కాలం వేతనం లేకుండా ఎలా విధులు నిర్వహిస్తున్నారనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని, ఆరోపణలు నిజమని తేలితే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ప్రజలకు శుద్ధమైన నీటిని సరఫరా చేయాలి

## మున్సిపల్ కమిషనర్

**తెనాలి జూన్02(మనసులో మాట)**



బుర్రిపాలెం రోడ్డులో గల పురపాలక సంఘ ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం కంపోస్ట్ యార్డును మంగళవారం మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు,ట్రైనీ కమిషనర్లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ రామ అప్పలనాయుడు కంపోస్ట్ యార్డ్ లోని సేంద్రియ ఎరువు తయారీ,కొబ్బరి పీచు తయారీ, చెత్త తరలింపు వంటి వివిధ అంశాలపై ట్రైనీ కమీషనర్లకు వివరించారు. అనంతరం. వివిఎస్ఆర్ కళాశాల వద్ద గల హెడ్ వాటర్ వర్క్స్ కేంద్రాన్ని పరిశీలించి నీటి సరఫరా,నీటి నాణ్యతను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని,నీటి యొక్క నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు.ఈకార్యక్రమంలో ట్రైనీ కమిషనర్ల బృందం, ఇన్చార్జి అసిస్టెంట్ ఇంజనీర్ భాష, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధకుడు కాల్వ రవికి

## ప్రతిష్టాత్మక 'కళానంది' అవార్డు

- సినిమా నటులు, నిర్మాతల చేతుల మీదుగా ఘన సన్మానం



**నరసరావుపేట జూన్ 02 (మనసులో మాట)::**

సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, అంబేద్కర్ ఆశయ సాధన సమితి జాతీయ అధ్యక్షులు కాల్వ రవి కి ప్రతిష్టాత్మక 'కళానంది అవార్డు' లభించింది. హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో మే 31న మన ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ 24 క్రాఫ్ట్ సహకారంతో, 'మన కళాక్షేత్రం ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.గత 15 సంవత్సరాలకు పైగా భారత కరెన్సీ నోట్లపై రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలంటూ కాల్వ రవి దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన ప్రజల కోసం చేసిన సామాజిక సేవలను సాగించిన పోరాటాలను గుర్తిస్తూ నిర్వాహకులు ఈ అవార్డును ప్రకటించారు.ఈ ఘన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖ సినీ నటులు,చలనచిత్ర నిర్మాతలు కాల్వ రవికి 'కళానంది అవార్డు'ను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సినీ ప్రముఖులు మాట్లాడుతూ సమాజ మార్పు కోసం అంబేద్కర్ ఆశయాల కోసం కాల్వ రవి చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. తన సేవలను గుర్తించి ఈ అవార్డును అందించినందుకు కాల్వ రవి నిర్వాహకులకు మరియు సినీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, అంబేద్కర్ ఆశయ సాధన కోసం తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

# ఉపాధి హామీ లో రెండు పూటలా హాజరు విధానాన్ని రద్దు చేయాలి

- వ్యవసాయకార్మికసంఘం జిల్లా నాయకులు. బి. అగస్టీన్.

**చుండూరు జూన్ 2 మనసులో మాట**



మంగళవారం చుండూరు మండలం పెనుగుదురుపాడు లో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని అగస్టీన్ సందర్శించి కార్మికులకు పనిలో ఎదురౌతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అగస్టీన్ మాట్లాడుతూ ఉపాధి పనిరోజులు 100 నుండి 125 రోజులు కి పెంచామ ని ప్రచారం చేశారని, ప్రతి కుటుంబానికి 125 రోజులు పని గ్యారంటీ గా చూపాలని, లేదా నిరుద్యోగభృతి చెల్లించాలని డిమాండ్ చేసారు.ఉపాధిలో పేస్ యాప్ వల్ల హాజరు పడక కొంతమంది కార్మికులు పని కోల్పోతున్నారని, ఆరోపించారు.రెండు పూటలా హాజరు ఇబ్బంది గా ఉందని కార్మికులు తెలిపారని,అసలు ఉపాధి పని కొలతల పని అయినప్పుడు ఎంత పని చేస్తే అంతపని కే వారికి డబ్బులు ఇస్తున్నారని , అటువంటప్పుడు రెండో ఫొటో అవసరం ఏముందని ప్రశ్నించారు. పేస్ యాప్ రద్దు చేయాలని, లేదా పేస్ యాప్ ద్వారా హాజరు పడని వారికి బయోమెట్రిక్ ద్వారా వేలి ముద్ర ల ద్వారా హాజరు తీసుకునే వెసులుబాటు కల్పించాలని, సమ్మర్ అలవెన్స్ ను పునరుద్ధరించాలని , ఉపాధి కార్మికులందరికి పనిముట్లు ఇవ్వాలని, మేట్లు కి పారితోషకం ఇవ్వాలని, పే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేసారు.

# "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్ ఆవిష్కరణ



**గుంటూరు, జూన్ 2( మనసులో మాట):**

కూటమి ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టి గడుస్తున్న రెండేళ్లలో చేసిన అరాచకాలు, అక్రమాలు, ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చకపోవడం వంటి విషయాలకు నేటితో రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్ర వైసీపీ వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసిపి జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి రాంబాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వెన్నుపోటు నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు . గుంటూరు పట్టణం లోని బృందావన్ గార్డెన్స్ లో గల జిల్లా పార్టీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు, పొన్నూరు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీ కృష్ణ, తెనాలి సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్, గుంటూరు ఈస్ట్ సమన్వయకర్త నూరి ఫాతిమా , తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త డైమండ్ బాబు పలువురు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలా కేసులో నలుగురు అరెస్ట్

- పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కొడుకు నిందితుడు
- 18 గ్రాముల ఎండిఎంఏ స్వాధీనం

**గుంటూరు, జూన్ 2( మనసులో మాట):**

మాదకద్రవ్యాలు సేవిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కొడుకుతో సహా మరో నలుగురు యువకులను పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని వీరిపై కేసు నమోదు చేశారు.

గుంటూరు ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కొడుకు, మరో నలుగురు యువకులను పాతగుంటూరు పోలీసులు మంగళవారం అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. నందివెలుగు రోడ్డులోని రైల్వే ట్రాక్ సమీపంలో యువకులు మాదకద్రవ్యాలు సేవిస్తున్నట్లు పోలీసులకు.అందిన రహస్య సమాచారంతో, సీఐ వెంకట ప్రసాద్ నేతృత్వంలో సిబ్బంది అక్కడికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. పాలవాయి హరికృష్ణ, మిరియాల సాయితేజ, బాదినేడి నాగార్జున, కొమ్మూరి సాయిప్రకాశ్‌లు అరెస్టు చేసిన వారిలో ఉన్నారు. వీరి నుంచి సుమారు 18 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# భక్తి శ్రద్ధ లతో అంకాలమ్మ తల్లికి బోనాల సమర్పణ





**గురజాల, జూన్ 02 :(మనసులో మాట ):**

గురజాల లో గ్రామ దేవత అంకాలమ్మ తల్లికి భక్తులు భక్తి శ్రద్ధ లతో బోనాలు సమర్పించారు.ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి ని దర్శనం చేసుకొని మొక్కలు చెల్లించారు.అర్చకులు అమ్మవారి కి ప్రత్యేక అలంకరణ చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ప్రతీ సంవత్సరము వర్షాలు కోసం అమ్మవారి కి బోనాలు సమర్పించటం ఆనవాయితి.


SRI KANCHERLA ATCHUTA RAO
PROUDLY PRESENTS
SSLS CREATIONS
Yadha Kumar's
- VICTORY OVER ENEMIES
COMING SOON
PRODUCER K. UPENDRA
DIRECTOR YADHA KUMAR
CO PRODUCERS K SUBBA LAKSHMI, K SUNITHA
GUNA SEKHARAN RAGHU KUNCHE SHYAM KUMAR .P PRASADULA MADHU BABU DRAGON PRAKASH LOOKS RAJSEKHAR
UTTAR KUMAR CHANDU RAMESH SURYANARAYANA TRINADH BABU K. JANARDHAN SURYA CHANDRA RAMANA PUSHYAMI SURYA PRAKASH RAO
SFX

మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| రాజమహేంద్రవరం | కాకినాడ | కోనసీమ |
| --- | --- | --- |
| అమలాపురం తణుకు | ఏలూరు | భీమవరం |

బుధవారం 3 జూన్ 2026 పేజీలు 16


## పిల్లల బంగారు భవితకు పునాది ప్రభుత్వ పాఠశాలలే



7



## 9న పెట్రోలు, గ్యాస్ ధరల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకో

2

- గోదావరి పుష్కరాల పై రోడ్డు మ్యాప్ విడదల చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు
- నేటి నుండి 7 వరకూ విస్తృత ప్రచారం, సదస్సులు




# పుష్కరాల ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష

**వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, జేసీ**

**ఖాళీ స్థలాల గుర్తింపు, ట్రాఫిక్ ప్రణాళికలపై కలెక్టర్ ఆదేశాలు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి సచివాలయం నుంచి గోదావరి పుష్కరాలు 2027 నిర్వహణపై మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డీ నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఇతర అధికారులు బొమ్మూరు కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. జిల్లాలో చేపడుతున్న పుష్కరాల సన్నద్ధత పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు. సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి ..మిగతా 2లో

## 2027 గోదావరి పుష్కరాల కోసం కాకినాడ జిల్లాలో ముమ్మర ప్రణాళికలు




- గోదావరి పుష్కరాలు 2027 పనుల ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష...
- జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ అధికారులు హాజరు

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

రాబోయే గోదావరి పుష్కరాలు 2027 నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం అమరావతి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడ కలెక్టరేట్ ..మిగతా 2లో



6

## సురక్షిత ప్రసవాలే లక్ష్యం..

- వైద్యాధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం
- ఆరోగ్యకరమైన తల్లి,శిశువు సుభవిష్యత్తుకు వైద్యాధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలి

## 2027 గోదావరి పుష్కరాల కోసం
# కాకినాడ జిల్లాలో ముమ్మర ప్రణాళికలు

(మొదటిపేజీ తరువాయి)

వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ఇప్పటివరకు ఉన్న ఘాట్లకు మరమత్తులు చేయడం, అవసరమైన చోట ఉన్న ఘాట్లను అదనంగా పొడిగించడం కొత్త ఘాట్ల ఏర్పాటు మౌలిక సదుపాయాలు కల్పనపై ముఖ్యమంత్రి సమీక్షించారు. జిల్లా అధికారులతో కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సమీక్ష లో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కాకినాడ జిల్లా పరిధిలోని పుష్కర ఏర్పాట్లపై స్థానిక అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు.ముఖ్యంగా జిల్లా లోని తాళ్ళరేవు, కాజులూరు మండలాల పరిధిలో ఉన్న గోవలంక గోపులంక పిల్లంక పెదలంక ఘాట్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ప్రతిపాదనల పై ఆయన విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లాలోని అధికారులు ముందస్తు ప్రణాళికలతో పని చేయాలన్నారు. జిల్లా పరిధిలోని తాళ్ళరేవు కాజులూరు మండలాల్లో గల పుష్కర ఘాట్లలో భక్తులకు అవసరమైన మౌలిక వసతులు ఘాట్ల విస్తరణ పారిశుధ్ధ్యం తాగునీరు రవాణా సౌకర్యాల కల్పనకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆయా ఘాట్లకు వెళ్లే అప్రోచ్ రోడ్లు పనులు వాహనాల పార్కింగ్ స్థలం గుర్తింపు అందులోని సదుపాయాల పైన ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

# పుష్కరాల ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)



చంద్రబాబు నాయుడు గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగానికి సీఎం ఆదేశించారు. పుష్కరాల కోసం చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులు కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా గోదావరి పరీవాహక ప్రాంతానికి శాశ్వత ఆస్తులుగా నిలవాలని సూచించారు. రాజమహేంద్రవరం నగరాన్ని మెగా సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు రూపొందించాలని, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్తు, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ క్షేత్ర స్థాయి పర్యటనలో చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాజమహేంద్రవరం నగర పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలను వెంటనే గుర్తించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పుష్కరాల సమయంలో వాహనాల పార్కింగ్, తాత్కాలిక వసతి కేంద్రాలు, ఇతర సౌకర్యాల ఏర్పాటుకు ఈ స్థలాలను వినియోగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ప్రతిపాదిత 16 పుష్కర్ నగర్‌లకు సంబంధించిన లే అవుట్ ప్రణాళికలను తక్షణం సిద్ధం చేయాలని తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపు మార్గాలపై పోలీసు, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, నేషనల్ హైవే శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి రహదారుల సామర్థ్యాన్ని అంచనా వేయాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల రహదారుల బలోపేతానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. జాతీయ రహదారి 16పై వాహనాల రద్దీకి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి, పుష్కరాల సమయంలో అమలు చేయనున్న ట్రాఫిక్ డైవర్షన్ ప్రణాళికలను శాస్త్రీయంగా రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. పుష్కర్ నగర్‌ల నుంచి ఘాట్ల వరకు షటిల్ బస్సుల నిర్వహణ, ప్రవేశనిష్క్రమణ మార్గాల రూపకల్పన, భక్తుల రాకపోకలకు అనువైన రవాణా సౌకర్యాల కల్పనపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

పుష్కరాల నిర్వహణలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించి భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పుష్కర్ నగర్‌లు, తాత్కాలిక వసతి కేంద్రాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు, ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన ఏర్పాట్లను శాఖల వారీగా సమన్వయం చేస్తున్నామని తెలిపారు. పుష్కరాల నిర్వహణలో ప్రతి శాఖ నిర్దేశిత గడువుల్లో పనులు పూర్తి చేసేలా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు. జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు జిల్లాకు వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సేవల సమన్వయంపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. పుష్కర ఘాట్లు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన రహదారులు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్ల వద్ద భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఇన్‌చార్జి డీఆర్వో ఎస్ భాస్కర్ రెడ్డి, జిల్లా అధికారులు కే లక్ష్మీ నారాయణ, ఆర్ సురేష్, వీవీ గిరి, వీ శాంతామణి, పీ వీణాదేవి, ఎస్‌బీవీ రెడ్డి, మార్టిన్ లూథర్ కింగ్, ఎన్ నిర్మలా కుమారి, టౌన్ ప్లానింగ్ అధికారి మూర్తి, ఎండీ మదర్సా అలీ, వీ వినూత్న, అఖండ గోదావరి అభివృద్ధి ప్రాజెక్టు ప్రతినిధి ఎన్‌వీఎస్ మూర్తి, ఆర్‌ఎంసీ, వివిధ సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 9న పెట్రోలు, గ్యాస్ ధరల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకో

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

పెట్రోలు, డీజిల్ ధరలు పెంచుతూ కేంద్రం ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు మోపుతోందని, దీనికి వ్యతిరేకంగా ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకో నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తాటిపాక తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక సీపీఐ కార్యాలయంలో వామపక్ష నేతలతో కలిసి మధు మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష నాయకులపై కేంద్ర విచారణా సంస్థలను ప్రయోగించి అప్రజాస్వామిక విధానాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో నిరంకుశ చర్యలు, పౌర హక్కులు, ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్ ధరలను ఇప్పటికి నాలుగు సార్లు పెంచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించినట్లు తెలిపారు. మరలా ధరలను పెంచుతున్నట్లు వచ్చిన వార్తల రావడం గమనార్హం అన్నారు. దీనికి వ్యతిరేకంగా జూన్ 1 నుండి ఏడవ తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం.. కరపత్రాల పంపిణీ, సమావేశాలు, సదస్సుల రూపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కేజీ బేసిన్ గ్యాస్ సాధన కోసం పాశర్లపూడి ప్రాంతంలో వామ పక్షాలు జూన్ మొదటి వారంలో పర్యటిస్తాయని వివరించారు. కేంద్రం పెట్రోలు ధరలను రోజు వారీ లెక్కన పెంచుతోందని, దీని వల్ల రోజు వారీ ఉపాధిపై ప్రభావం పడుతోందన్నారు. రోజు వారీ కూలీలు, చిన్న ఉద్యోగులు, తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రానున్న గోదావరి పుష్కరాలపై ప్రభుత్వం రోడ్డు మ్యాప్ విడుదల చేయాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి టీ అరుణ్ మాట్లాడుతూ పెట్రోలు ధరల్లో రూ.54 లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులే ఉన్నాయని, ధరలు పెరిగిన సమయంలో పన్నులు తగ్గించుకుని ప్రజలపై భారాలు పడకుండా చూడాల్సిన ప్రభుత్వం ఆపని చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదని అన్నారు. పెరిగిన ధరలను ప్రజలపైనే రుద్దుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలపై పడుతున్న భారాలను తగ్గించేందుకు పెట్రోలు, డీజిల్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు తగ్గించాలని కోరారు. కేజీ బేసిన్ నుండి ఉత్పత్తి అయ్యే చమురు, గ్యాస్‌లో 50 శాతం రాష్ట్రానికి కేటాయించాలని కోరారు. రష్యా, ఇరాన్ నుండి అయిల్ కొనుగోలు కొనసాగించాలని, కమర్షియల్ గ్యాస్‌ను పాత ధరలకే ఇవ్వాలని డిమాండు చేశారు. ముఖ్యంగా కేజీ బేసిన్ గ్యాస్‌పై 50 శాతం ప్రభుత్వానికి హక్కు కల్పించాలని కోరారు. కొత్తగా కాజ దగ్గర బయటపడ్డ గ్యాస్, అయిల్‌ను వేదాంతకు ఇచ్చారని, దీన్ని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ప్రజలపై భారం వేసేలా అమెరికా నుండి అయిల్ కొనుగోలు చేయడం వెనుక అదానీ కుంభకోణం కేసుల మాఫీ వ్యవహారం ఉందని అన్నారు.



**విజయన్‌పై దాడి కుట్రే..**

కేరళ మాజీ సీఎం పినరయి విజయన్‌పై దాడి వెనుక కేంద్రం కుట్ర ఉందని అరుణ్ ఆరోపించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థలను జేబు సంస్థలుగా మార్చి ప్రతిపక్ష నేతలపై దాడులకు ఉసిగొల్పుతున్నారని, ప్రజలు దీన్ని చూస్తూ ఊరుకోరని తెలిపారు. కేంద్రం యువత విషయంలో వ్యవహరిస్తున్న విధానాలపై ఆగ్రహంతో వ్యంగ్యాస్త్రంగా ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోందని తెలిపారు. ప్రజల్లో అసంతృప్తి ఏ అజెండాగా ముందుకు వచ్చిందని తెలిపారు. దీన్ని సహించలేని కేంద్రం ఒక వైపు కాక్రోచ్ జనతా పార్టీ ఎక్స్ ఖాతాలను బ్లాక్ చేయించి మరో వైపు దీన్నుండి దృష్టి మళ్లించడానికే విజయన్ ఇంటిపై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతను చూసి ప్రభుత్వం ఎంత భయపడుతుందో దీన్ని బట్టే అర్థం అవుతుందన్నారు. సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కిరణ్ కుమార్ కే జోజి మాట్లాడుతూ అవినీతిపరులు బీజేపీలో చేరితే పునీతుని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షంలో ఉండగా అవినీతిపరులని ముద్రలు వేసిన బీజేపీ.. వారు పార్టీలో చేరగానే పునీతులు అన్నట్లు ముఖ్యమంత్రి పదవులు కట్టబెడుతోందని ఆయన ఆరోపించారు. ప్రస్తుత బెంగాల్, అస్సాం సిఎంలు ఇద్దరూ గతంలో అవినీతి కేసుల్లో ఉన్నారని, బీజేపీలో చేరగానే నిజాయితీ పరులంటూ సర్టిఫికెట్లు ఇచ్చేస్తున్నారని వివరించారు. మరో వైపు ప్రతిపక్ష పార్టీల నాయకులపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని వివరించారు.

## క్యూఆర్ కోడ్ ఆధారిత ఈపాస్ విధానంపై డీలర్లకు అవగాహన శిక్షణ

**కిర్లంపూడి (మనసులో మాట) జూన్ 2:**

డీలర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు క్యూఆర్ కోడ్ ఆధారిత వ్యవస్థ నూతన ఈపాస్ విధానంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీఏ ఎన్ దైవకుమార్ సూచించారు.మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో డీలర్లకు,గ్రామ సహాయకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడీఏ దైవకుమార్ మాట్లాడుతూ రైతులు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ఎరువులను ముందుగానే బుక్ చేసుకునే విధానం అమల్లోకి వస్తోందని తెలిపారు.క్యూఆర్ కోడ్ ఆధారంగా బుక్ చేసుకున్న ఎరువులను రైతులు మండలంలోని డీలర్ల వద్ద లేదా రైతు సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని వివరించారు.ఈ విధానం వల్ల రైతులు ఎరువుల కోసం క్యూలలో నిలబడాల్సిన అవసరం ఉండదని,షాపుల వద్ద వేచి ఉండే ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన అన్నారు.అంతేకాకుండా ఎరువుల పంపిణీలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఈ యాప్ ద్వారా ఎరువుల అందుబాటు ఎంత ఉందో స్పష్టమైన సమాచారం కూడా తెలుసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ భారీ ఆందోళన

**పెద్దాపురం మనసులో మాటజూన్ 2;**

కాకినాడ జిల్లా పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం వద్ద మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దాపురం ఇన్చార్జ్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో పార్టీ నేతలు కార్యకర్తలు, 11 గ్రామాల ప్రజలు భారీ ఆందోళన నిర్వహించారు. పెద్దాపురం డివిజన్ పరిధికి చెందిన రామేశ్వరం మెట్టపై 11 గ్రామాల పేద ప్రజలకు గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలను మంజూరు చేయగా, ఆ ప్రాంతాన్ని కూటమి ప్రభుత్వం పారిశ్రామిక సంస్థకు దారాదత్తం చేసిందని ఆరోపిస్తూ ఆందోళన నిర్వహించారు. పేదల కోసం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తే, కార్పొరేట్ సంస్థల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కృషి చేస్తున్నారని దొరబాబు ధ్వజమెత్తారు. రామేశ్వరం మెట్టపై ఇళ్ల పట్టాలు పొందిన పేద ప్రజలకు ప్రత్యన్మయ స్థలాలను చూపకుండానే కార్పొరేట్ సంస్థలకు ఎకరాల కొద్ది భూములను కేటాయించడం అత్యంత దుర్మార్గమని దొరబాబు ధ్వజమెత్తారు. పట్టాల రోడ్డు వేదిక తన ప్రమేయం లేకపోతే ఎమ్మెల్యే చినరాజప్ప పేదల పక్షాన పోరాటం చేయాలని దొరబాబు డిమాండ్ చేశారు. పట్టారా రద్దు పై ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన అనంతరం కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందించారు. అక్కడ పట్టాలో ఉన్న ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాన్ని అప్పగించాలని, అప్పుడు మాత్రమే కార్పొరేట్ సంస్థల వ్యవహారం చూసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందించారు. పేద ప్రజలకు మద్దతుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజా పోరాటాన్ని సాగిస్తుందని దొరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు నెక్కంటి సాయిప్రసాద్, ఆవాల లక్ష్మీ నారాయణ, జాన్ మోజేష్, షేపెని సురేష్, బొబ్బరాడ సత్తిబాబు, పాగా సురేష్ కుమార్, ఇరుసుమళ్ళ సాయి సత్యనారాయణ, తలారి దొరబాబు, లింగం శివప్రసాద్, చిట్టి మాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.







## సప్పా 'బొమ్మ గుండె ఆగింది'
# కథకు జాతీయ పురస్కారం

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

రాజమహేంద్రవరం నగరానికి నాట్య రంగంలో అంతర్జాతీయ ఖ్యాతిని అందించిన విఖ్యాత నాట్య పండితుడు, పరిశోధకుడు, సంగీతం, చిత్రలేఖనాలలో దిట్ట, బహు కళావేత్త డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్. ఇప్పటికే 30 గ్రంథాలు రచించి విఖ్యాతి గాంచారు. ఇటీవల ఆయన రచించిన గ్రంథాలకే కాక, కథలకు జాతీయ పురస్కారాలను అందుకోవడం విశేషం. గత సంవత్సరం' ప్రి వెడ్డింగ్ షూట్' కథకు జాతీయ పురస్కారం లభించింది. ఈ ఏడాది వాసా ఫౌండేషన్ నిర్వహించిన జాతీయ స్థాయి కథల పోటీలలో డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ రచించిన 'బొమ్మ గుండె ఆగింది' కథకు ప్రథమ బహుమతి లభించింది. సప్పా సామాజిక అంశాలు నేపథ్యంలో కేవలం 12 కథలు మాత్రమే రచిస్తే ఇప్పటికీ రెండు కథలు జాతీయ పురస్కారాలు అందుకోవడం రాజమహేంద్రవరం నగరానికే గర్వకారణం. హైదరాబాదు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని నందమూరి తారక రామారావు కళా వేదికపై వాసా పౌండేషన్ ఈ నెల 6తేదీ సాయంత్రం 6గంటలకు ఈ పురస్కారం అందివ్వనున్నారు. తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నిత్యానందరావు, తెలంగాణ రాష్ట్ర సలహాదారు రమణాచారి, ప్రముఖ కవి సుధామ, ముదిగొండ సుజాత రెడ్డి తదితరుల చేతుల మీదుగా డాక్టర్ సప్పా ఈ పురస్కారాన్ని అందుకుంటారు. జాతీయ ఉత్తమ కథగా ప్రథమ బహుమతి రూ.5 వేలు నగదు, జ్ఞాపిక, పట్టు శాలువాతో సప్పాను సన్మానిస్తారు. రాజమహేంద్రవరంలోని అనేక రంగాల ప్రముఖులు సప్పాకు అభినందనలు తెలిపారు.



## ఐలు ఆధ్వర్యంలో
# ఏఐబిఈ మోడల్ పరీక్ష

**కాకినాడ ( మనసులో మాట) జూన్ 2**

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్( ఐలు) రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఏఐబిఈ మోడల్ పరీక్ష స్థానిక కాకినాడ బార్ అసోసియేషన్ సమావేశ హాల్లో మంగళవారం జరిగింది. ఈనెల 7న బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించే ఏఐబిఈ పరీక్షకు సన్నద్ధమయ్యే వారు ఈ మోడల్ పరీక్షలో హాజరయ్యారు . ఈ పరీక్ష ద్వారా ఏఐబిఈ పరీక్ష కు ముందుగా వారి సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి, లోపాలను అధిగమించ డానికి చక్కని అవకాశం అని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్( ఐలు) జిల్లా అధ్యక్షుడు మేడపాటి ధర్మారెడ్డి తెలిపారు.

కాకినాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి .రామచంద్ర రాజు చేతుల మీదుగా ప్రశ్నాపత్రం ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి గుదిమెళ్ళ శ్రీ భాస్కరా చార్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె. నాగజ్యోతి ఏ. కె .ఎన్ .మల్లేశ్వరరావు, రాగాల శివ జిల్లా నాయకులు దుర్గ భవాని సుదిన శ్రీనివాస్ కె సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "వెన్నుపోటు"కు
# రెండేళ్లు..!



- -తూర్పు గోదావరి జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

చంద్రబాబు నాయుడు.. కూటమి ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి వెన్నుపోటు పొడిచారని, బాబు పొడిచిన 'వెన్నుపోటు'కు రెండేళ్లు అని తూర్పు గోదావరి జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూటమి ప్రభుత్వ వంచన పై ప్రజలకు వివరించేందుకు సన్నద్ధమైందన్నారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రూపొందించిన 'వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణను జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చెల్లుబోయిన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ల అయిందని, ఈ వెన్నుపోటుకు రెండేళ్ల అయిందని ప్రజలు చర్చించుకుంటున్నారని ఈ సందర్భంగా చెల్లుబోయిన వేణు అన్నారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిళారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, నక్కా రాజబాబు, గిరిజాల బాబు, అద్దంకి ముక్తేశ్వర రావు, తోట రామకృష్ణ, అంగాడ సత్యప్రియ, మార్తి లక్ష్మి, సయ్యద్ రుఖియా, చాప రాజా, ఓడూరి రామకృష్ణ, ముద్దాల అను, బొప్పన సుబ్బారావు, వాసంశెట్టి శ్రీను, మేడిశెట్టి కిరణ్, కల్లూరి చైతన్య, డాక్టర్ చొల్లంగి సత్యగిరి, దాసరి ధర్మ, ముత్యాల జాన్, మేరప రమేష్, కొల్లి వెంకటరత్నం, కోటిపల్లి రవి, పెంకే సురేష్, మార్తి నాగేశ్వరరావు, హమీద్ బాషా, షేక్ మస్తాన్, పేట రామకృష్ణ, దొడ్డి సతీష్, పాలిక అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈలి గోపాలాన్ని పరామర్శించిన
# చెల్లుబోయిన వేణు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

రాజమహేంద్రవరం రూరల్కడియం మండలం సీనియర్ నాయకుడు, వ్యవసాయ సంఘం మాజీ డైరెక్టర్ ఈలి గోపాలరావును తూర్పు గోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ పరామర్శించారు. కొంత కాలంగా వెన్నుపూస సమస్యతో బాధపడుతున్న గోపాలాన్ని పరామర్శించారు. పార్టీలో చురుకుగా ఉండే మీలాంటి నాయకులు ఇలా ఆరోగ్య సమస్యతో ఇంటికి పరిమితం కావడం చాలా బాధాకరమన్నారు. గోపాలం త్వరగా కోలుకుని తిరిగి పార్టీ కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని కోరుకుంటున్నానని చెల్లుబోయిన ఆకాంక్షించారు.



# అనుమతి లేని చర్చిని తొలగించాలి

- **హిందూ సంఘాల డిమాండు**

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

హిందువులు అధికంగా ఉండే నివాసాల మధ్య ఎటువంటి అనుమతులు లేని చర్చిని ఏర్పాటు చేసి వివాదాల సృష్టిస్తున్నారని అందువల్ల ఆ అనుమతి లేని చర్చిని తొలగించి ప్రశాంత వాతావరణము కాపాడాలని వివిధ హిందూ సంఘాలకు చెందిన నాయకులు మంగళవారం డిమాండ్ చేశారు. కాకినాడ లోని రమణయ్యపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఈశ్వర్ నగర్లో ఇంటి నిర్మాణం పేరుతో అనధికార చర్చిని ఏర్పాటు చేసి కోర్టు వివాదంలో ఉన్నా దానిని తెరవడానికి ప్రయత్నిస్తున్నారని అందువల్ల వారిపై చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాల నాయకులు రిమాండ్ చేశారు. స్థానిక ఈశ్వర నగర్ సత్తమ్మ గుడి ఆలయంలో ఈ వివాదంకు సంబంధించి విలేకరులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా హిందూ ధర్మా రక్ష సమితి రాష్ట్ర అధ్యక్షుడు చేదులూరి గవరయ్య బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, అక్కడ స్థానిక సీనియర్ న్యాయవాది పి నాగేశ్వరరావులు ఈ వివాదాన్ని వివరించారు. అనుమతులు తీసుకొని చర్చి కొనసాగిస్తున్నారన్నారు. అక్కడే స్థానిక అనుమతులు లేకుండా చర్చి ఏర్పాటు నిబంధనలకు విరుద్ధమని వారు చెప్పారు. పంచాయతీ పరిధిలో ఎటువంటి గ్రామసభ నిర్వహించకుండా జరిగినట్టుగా నివేదికలు రాసి ప్రభుత్వానికి పంపడం వల్ల ఈ సమస్య అధికమైందని వారు చెప్పారు.



జిల్లా కలెక్టర్లు మారినప్పుడల్లా ఏదో ఒక వినతిపత్రం ఇచ్చి, తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందంటూ చర్చి నిర్వహిస్తు న్నారన్నారు. చర్చిని హిందువుల ఇళ్ల మధ్యలో ఏర్పాటు చేయకూడదని అక్కడ ఎటువంటి సభలు సమావేశంలు జరుపకూడదని నిబంధనలు ఉన్నా వాటిని ఆ చర్చి నిర్వాహకులు పాటించట్లేదని చెప్పారు. చర్చి నిర్వాహకులు ఒకసారి చర్చని మరోసారి ఇల్లు అంటూ ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. ఆ చర్చి తొలగించే వరకు న్యాయపోరాటం చేస్తామని గవరయ్య, విశ్వేశ్వరరావు, నాగేశ్వరరావులు తెలిపారు. ఈ సమావేశంలో విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డి వెంకటేశ్వరరావు నాయకులు ముత్తా నవీన్ అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ బాలికకు అబార్షన్ చేసిన కేసు విచారణ

**అమలాపురం(మనసులో మాట) జూన్ 2:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఒక మైనర్ బాలికకు అబార్షన్ చేశారనే ఆరోపణపై మంగళవారం విచారణ కమిటీ ఆసుపత్రిలో డాక్టర్ లంకె శిరీష ఆసుపత్రిలో పని చేసిన నర్సు ఆయాలను విచారించారు. గత నెల 25వ తేదీన ఆసుపత్రిలో మామిడికుదురు మండలం నగరం గ్రామానికి చెందిన ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఒక మైనర్ బాలికను అదే సామాజిక వర్గానికి చెందిన యువకుడుతో ప్రేమ పేరుతో అక్రమ సంబంధం ఏర్పరుచుకుని ఆ మైనర్ బాలికను గర్భవతిని చేసి బాలికకు అబార్షన్ చేయించడానికి ఆస్పత్రికి తీసుకువచ్చి అబార్షన్ చేయించాడనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈకేసుకు సంబంధించి జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఇన్చార్జి ఆర్డీవో మమ్మీ డిఎంహెచ్వో దుర్గారావు దొర డి సి హెచ్ ఎస్ కార్తీక్ అదనపు డి ఎంహెచ్వో భరత్ లక్ష్మి చిల్డ్రన్ హోమ్ కేర్ కమిషన్ మెంబర్ నాగ మానసలను విచారణ కమిటీగా జిల్లా కలెక్టర్ నియమించారు. ఈ కమిటీ సభ్యులు మంగళవారం ఆస్పత్రిలో రికార్డులు పరిశీలించి డాక్టర్ శిరీష సిబ్బందిని విచారించామని ఆర్డిఓ మమ్మీ విలేఖర్లకు తెలిపారు. శిరీష పి గన్నవరం మండలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో డాక్టర్ గా పనిచేస్తున్నారని అక్కడ కూడా విచారించవలసిఉందని ఆమె తెలిపారు. ఈ విచారణ పూర్తయిన తర్వాత పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని ఆర్డీవో మమ్మీ తెలిపారు.

## జోగ సూరిబాబుకు పీహెచ్డీ అవార్డు



**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ నుండి జోగ సూరిబాబు పీహెచ్డీ పూర్తి చేశారు. పీహెచ్డీ అవార్డును వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ పరిశోధన విద్యార్థి జోగ సూరిబాబుకు ప్రదానం చేసి వివరాలు తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ నుండి సూరిబాబు పీహెచ్డీ పూర్తి చేశారని అన్నారు. "గ్రీన్ అప్రోచ్ సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ మెటల్ ఆక్సైడ్ డెకరేటెడ్ కార్బన్ డాట్ నానో కాంపోజిట్స్ ఫర్ ఫొటో కాటలిటిక్ డీగ్రేడేషన్ ఆఫ్ ఆర్గానిక్ పొల్యూటెంట్స్ అండ్ బయోలాజికల్ అప్లికేషన్స్" అనే అంశంపై తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు మార్గదర్శకులుగా వ్యవహరించిన రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కే దీప్తి అభినందనలు తెలిపారు. పరిశోధన ఫలితాలు పర్యావరణ పరిరక్షణకు, అలాగే బయోమెడికల్ అనువర్తనాలకు కూడా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా జోగ సూరిబాబుకు గైడ్, ఇతర అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరులు అభినందనలు తెలిపారు.

# పంచాయతీ కార్మికుల వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- **ఈవో సి.ఐ.టి.యు వినతి**

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్మికుల జీతాలు ఆన్లైన్ చేయడం కోసం స్వర్ణ గ్రామ పంచాయతీ ఆన్లైన్ సైట్ ను ఏర్పాటు చేశారు. దానిలో భాగంగా కార్మికులకు అమలయ్యే పిఎఫ్ ఈఎస్ఐ కోసం ప్రత్యేక ఆప్షను ఇవ్వక పోవడం వల్ల కార్మికుల జీతాలు మూడు నెలలుగా (మార్చి, ఏప్రిల్, మే) బకాయి ఉన్నాయి. బకాయి జీతాలను వెంటనే విడుదల చేయాలని పి.ఎఫ్ ఈ.ఎస్ఐ అమలు చేయాలని కోరుతూ వలసపాకల ఈవో సత్యనారాయణకు పంచాయతీ కార్మికులు సిఐటియు నాయకత్వం వినతి పత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ రూరల్ మండల కార్యదర్శి తొట్టిపూడి రాజా పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రూరల్ కార్యదర్శి చింతపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల గ్రామ స్థాయిలో పంచాయతీ కార్మికులు మూడు నెలల జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంచాయతీ కార్మికులు జీతాలే తక్కువైతే మరీ మూడు నెలలుగా ఇవ్వకపోవడం దారుణం అన్నారు. పంచాయతీ కార్మికులు ఏళ్ల తరబడి పనిచేసిన ప్రతి సంవత్సరం టెండర్ విధానం అమలు చేయడం వల్ల కార్మికుల జీతాలు పెరగడం లేదన్నారు. జీవిత కాలం పనిచేసిన కార్మికులు పర్మనెంట్ అవ్వడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే పంచాయతీ కార్మికు లందరికీ ప్రతి నెల ఒకటో తేదీన జీతం వేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికు లందరికీ పి.ఎఫ్ ఈ.ఎస్ఐ కచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్వర్ణ గ్రామపంచాయతీ ఆన్లైన్ సైట్ ను మార్పులు చేసి కార్మికులు జీతాలు ఇచ్చే విధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో వలసపాకల పంచాయతీ వర్కర్స్ గంగరాజు గణపతి గణేష్ శ్రీను బుల్లి రాజు వీరబాబు దుర్గ నాగేశ్వరరావు సుబ్రహ్మణ్యం సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



# సీపీఎం..'ఉన్నంతలో సాయం'



**కాకినాడ, (మనసులో మాట) జూన్ 2 :**

సిపిఎం కాకినాడ నగర కమిటీ సారద్యం లో మంగళవారం ఉదయం దుమ్ములుపేట లో "ఉన్నంతలో సాయం" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కాకినాడ నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కార్మిక హక్కుల రక్షణ కొరకు సిపిఎం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తున్న విషయం అందరికి తెలిసిందే అన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పీడిత ప్రజల ప్రియతమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఆయన వర్ధంతి సందర్భంగా గత 3 సంవత్సరాలు గా ఉన్నంతలో సాయం ఉన్నంత వరకు చేద్దాం అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కాకినాడ నగరం లో కొంతమంది మానవతావాదులు ఉపాధ్యాయులు తమ ఇండ్లలో అవసరం లేని ఉపయోగించని బట్టలు సామాగ్రి పుస్తకాలు సిపిఎం కార్యాలయానికి అందచేయడం జరుగుతుందన్నారు. వాటిని అవసరమైన వారికి అందించే ఏర్పాటు సిపిఎం కార్యకర్తలుగా తాము చేస్తామన్నారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమం దుమ్ములుపేట పెద్దమ్మ కాలనీ శ్రీరామ సెంటర్ లలో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మానవతా వాదులు ఉపాధ్యాయులు బోటు క్లబ్ వాకర్స్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మలక వెంకటరమణ మేడిశెట్టి వెంకటరమణ నాగలక్ష్మి వేణు సత్యానందం తదితరులు పాల్గొన్నారు,



# 12 నుండి.. 'మన వార్డు - మన ఆదిరెడ్డి'

- -ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా..
- -వార్డుల వారీ కార్యాచరణకు శ్రీకారం
- -మీడియా సమావేశంలో టీడీపీ నేతలు మజ్జి రాంబాబు, వర్రే శ్రీనివాసరావు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**



నగర చరిత్రలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రత్యేక నాయకుడని, నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవంలో ఇలాంటి నాయకుడిని చూడలేదని టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, గౌతమీ జీవ కారుణ్య సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 12నుంచి నగరంలో ప్రారంభం కానున్న 'మన వార్డు మన ఆదిరెడ్డి' కార్యక్రమం వివరాలు తెలిపేందుకు స్థానిక గోరక్షణ పేటలోని శ్రీకారం ఫంక్షన్ హాల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మజ్జి రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలు, నాయకులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని తెలిపారు. ప్రతి వార్డులో కార్యకర్తలను, నాయకులను కలసి వారి వ్యక్తిగత, కుటుంబ, రాజకీయ సమస్యలను తెలుసుకుని పరిష్కరించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటికే దేవదాయ శాఖ కమిటీలలో సుమారు 140 మందికి బాధ్యతలు అప్పగించినట్లు వివరించారు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు, డైరెక్టర్ పదవులు, రాష్ట్ర, జిల్లా కమిటీలలో కూడా కార్యకర్తలకు ప్రాతినిధ్యం కల్పించినట్లు చెప్పారు. జనసేన, బీజేపీ, టీడీపీల నాయకులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి కమిటీలో కూటమి భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. చిన్న సమస్య అయినా, పెద్ద సమస్య అయినా కార్యకర్తలు నేరుగా ఎమ్మెల్యేకు తెలియజేసేలా వ్యవస్థను రూపొందించామని చెప్పారు. సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 12 నుంచి ప్రారంభమయ్యే 'మన వార్డు మన ఆదిరెడ్డి' కార్యక్రమానికి సంబంధించిన నెల రోజుల షెడ్యూల్‌ను విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

**మొదటి విడతలో ..**

మొదటి వారంలో 1, 2 వార్డులు ఒకసారి, 21, 22, 23 వార్డులు ఒకసారి. రెండవ వారంలో 38, 40 వార్డులు ఒకసారి, 45, 46...వార్డులు ఒకసారి. మూడవ వారంలో 47, 44 వార్డులు ఒకసారి, 14, 15 వార్డులు ఒకసారి. నాల్గవ వారం..48, 49 వార్డులు ఒకసారి 24, 25 వార్డులు ఒకసారి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల ప్రాంతాలలోని సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజల్లో ఉన్న భయాందోళనలను తొలగిస్తూ వారికి అండగా నిలుస్తామన్నారు. సారా నిర్మూలన, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని వివరించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాల నేపథ్యంలో ప్రధాన రహదారుల సమస్యలను అధికారులు అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. మరో ఘటన జరిగే వరకు వేచి చూడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వర్రే శ్రీనివాసరావు మాట్లాడుతూ నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ కార్యకర్తల సంక్షేమం లక్ష్యంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చేపట్టిన "మన వార్డు మన ఆదిరెడ్డి" కార్యక్రమానికి ప్రజలు, పార్టీ శ్రేణులు సంపూర్ణ సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 1987లో తాను కౌన్సిలర్‌గా ఎన్నికైనప్పటి నుంచి అనేక మంది రాజకీయ నాయకులను, వివిధ పార్టీల నాయకత్వ శైలులను దగ్గరగా పరిశీలించే అవకాశం తనకు లభించిందన్నారు. దాదాపు నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక మంది నాయకులను చూసినప్పటికీ, ప్రజలతో మమేకమయ్యే విధానం, అందరినీ కలుపుకుని ముందుకు సాగే తీరు, వినయంతో వ్యవహరించే స్వభావం ఆదిరెడ్డి శ్రీనివాస్‌లో ప్రత్యేకంగా కనిపిస్తోందన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే లక్ష్యంతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి చేపట్టిన "మన వార్డు మన ఆదిరెడ్డి" కార్యక్రమం ఆదర్శవంతమైందని కొనియాడారు. అలాంటి ప్రజానాయకుడికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆదిరెడ్డి వాసు, ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వీరరాఘవులు, ఆదిరెడ్డి భవాని రాజకీయ ప్రస్థానాన్ని తాను సమీపంగా గమనించానని చెప్పారు. ఆ కుటుంబం ప్రజాసేవే ప్రధాన ధ్యేయంగా తీసుకుని పనిచేస్తోందన్నారు.

ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఆదిరెడ్డి వాసు ఎంతో వినయంగా వ్యవహరిస్తారని, పెద్దలను గౌరవించే సంస్కారం ఆయనలో స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. తాము గౌరవంతో నమస్కరిస్తే, వెంటనే ఆప్యాయంగా భుజంపై చేయి వేసి పలకరించే నాయకత్వ లక్షణం ఆయన సొంతమని చెప్పారు. యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఆదిరెడ్డి వాసు భవిష్యత్తులో మరింత ఉన్నత రాజకీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ పనిచేస్తున్నారన్నారు. "మీ భద్రత నా బాధ్యత" కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించారన్నారు. దీని వల్ల నగరంలో క్రైమ్ రేట్ తగ్గుముఖం పట్టిందన్నారు. నగరంలోని ప్రతి ప్రాంతంలో పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నారని చెప్పారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు కొత్త క్రీడలను పరిచయం చేస్తూ, క్రీడా మైదానాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి వార్డులో పర్యటిస్తూ అక్కడి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, అన్ని శాఖల అధికారులతో పాటు కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రతి రోజు ఉదయం నుంచే శానిటేషన్, తాగునీటి సమస్యలపై దృష్టి సారిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అవసరాలను తెలుసుకుని వాటికి అనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తున్నారని చెప్పారు. కాగా "మన వార్డు మన ఆదిరెడ్డి" కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువై, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముందుకు సాగుతున్నారని సమావేశంలో నేతలు స్పష్టం చేశారు. అనంతరం 'మన వార్డు మన ఆదిరెడ్డి' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు ద్వారా పార్వతి సుందరి, కోరుమిల్లి విజయశేఖర్, కడలి రామకృష్ణ, తంగెళ్ల బాబి, కోసూరి చండి ప్రియ, కప్పల వెలుగు కుమారి తదితరులు పాల్గొన్నారు.



# అపరిశుభ్రత ఆరోగ్యానికి హానికరం

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

అపరిశుభ్రత ఆరోగ్యానికి హానికర మైనందున ఇంట్లో గదులతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఫార్మాసిస్టు శ్రీవాణి అన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహిళల అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మంగళవారం అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా సీజనల్ వ్యాధుల నుంచి బయట పడవచ్చు అని అన్నారు. ఎండల తీవ్రత ఇంకా ఉన్నందున నూనె పదార్థాలు వేపుళ్ళు కారం మసాలా వంటివి సాధ్యమైనంత వరకు తగ్గించి తీసుకోవాలన్నారు. తప్పని సరిగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు తీసుకు వెళ్లాలని కాటన్ దుస్తులు ధరించాలని శ్రీవాణి తెలిపారు. అనంతరం బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షుడు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్ సూర్యనారాయణ చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మహంతీర్ కు ఇండియన్ ఐకాన్ అవార్డు ప్రదానం

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) జూన్ 2 :**

తాడేపల్లిగూడెంకు చెందిన వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చిరివెళ్ల సాయి మహంతీర్ ఇండియన్ ఐకాన్ అవార్డును అందుకున్నారు. హైదరాబాదులోని విశ్వేశ్వరయ్య భవన్లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేసినట్లు మహంతీర్ మంగళవారం తెలిపారు. సామాజిక సేవ, యువజన సాధికారిత, నాయకత్వ రంగాల్లో తాను అందించిన సేవలను గుర్తించి ఈ అవార్డు అందజేసినట్లు వివరించారు. తన ఈ విషయంలో తల్లిదండ్రులు చిరివెళ్ల సుభాష్ చంద్రబోస్ నాగమణితో పాటు అసోసియేషన్ చైర్మన్ ఇంద్రనీయులు శివ వరప్రసాద్, వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులు సహకారం ఉందన్నారు.

యువతలో సేవా భావం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. విద్యార్థులు, యువత, సమాజ హితానికి కట్టుబడి పనిచేస్తూ అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన సాయి మహంతీర్‌కు ఈ




అవార్డు రావడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం ద్వారా ఆయన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల అసోసియేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# సురక్షిత ప్రసవాలే లక్ష్యం.. వైద్యాధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

- ఆరోగ్యకరమైన తల్లి,శిశువు సుభవిష్యత్తుకు వైద్యాధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలి

**ఏలూరు, జూన్ 02(మనసులో మాట)**



జిల్లాలో తల్లి,శిశు మరణాలను పూర్తిగా నివారించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న "ప్రాజెక్టు మాతృ జీరో ఐఎంఆర్, ఎంఎంఆర్ పైలట్ ప్రాజెక్టు" అమలుపై జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు,వైద్యాధికారులుతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడంతో పాటు శిశువులు ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తల్లి ,శిశు మరణాలను పూర్తిగా నివారించేందుకు వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అధికప్రమాద (హైరిస్క్) గర్భిణులను గుర్తించి నిరంతర పర్యవేక్షణ చెయ్యడం, ప్రసవాలకు ముందు మరియు తరువాత అవసరమైన వైద్యసేవలు అందించడం, సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహించడం, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలుపై జిల్లా కలెక్టరు అధికారులకు దిశానిర్దేశం చేశారు. హైరిస్క్ గర్భిణులను ప్రసవానికి ముందు ఒక నెలపాటు రోజువారీగా ఆరోగ్యపరంగా పర్యవేక్షించాలని, ప్రతి హైరిస్క్ గర్భిణీస్త్రీలను పర్యవేక్షణ కోసం ఒక అడాప్షన్ అధికారిని నియమించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు జిల్లాలో వినూత్న కార్యక్రమంగా నూజివీడు క్లస్టర్ పరిధిలో ఈ ప్రాజెక్టును పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామని అన్నారు. నూజివీడు క్లస్టర్ పరిధిలోని 11 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో మొత్తం 1,635 మంది గర్భిణులను గుర్తించగా, వారిలో 790 మందిని హైరిస్క్ గర్భిణులుగా గుర్తించినట్లు వెల్లడించారు. జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల్లో ప్రసవాలకు సిద్ధంగా ఉన్న 624



మంది గర్భిణుల్లో 315 మంది హైరిస్క్ గర్భిణులుగా గుర్తించ బద్దారని, వీరందరికీ సురక్షిత ప్రసవాలు జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు అమలులో సాధించవలసిన పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వాటిపరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలుపై అధికారులతో చర్చించారు. జిల్లాలో తల్లి, శిశు ఆరోగ్య సూచికలను మెరుగు పరచడంలో ప్రతిశాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గర్భిణీస్త్రీలు ఆరోగ్యపరిరక్షణలో భాగంగా యోగాను, ఎక్సర్సైజులు తో పాటు కొద్ది సమయం నడకను తప్పక పాటించేలా చూడాలని అన్నారు. డెలివరీ అయిన తర్వాత 40 రోజులు పాటు మాతాశిశు గృహాలకు తప్పనిసరిగా వెళ్ళి వైద్య సేవలు, సూచనలు సలహాలు అందిస్తూ, పౌష్టికాహారం తీసుకోవలసిన జాగ్రత్తలుపై తెలియ చెప్పాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు.

# 'ఆపరేషన్ దండాయన' ప్రారంభించిన ఎస్పీ బిందు మాధవ్

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలు బాలికల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ మహిళలపై జరుగుతున్న నేరాలలో నేరస్తులకు త్వరితగతిన శిక్షలు పడేలా ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో మహిళ శిశు భద్రత విభాగం ఐజీపీ బి.రాజకుమారి పర్యవేక్షణలో 'స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ విధానాన్ని ఏపీ పోలీస్ శాఖ పకడ్బందీగా అమలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు మహిళా శిశు భద్రతా విభాగం ఐజీపీ బి.రాజకుమారి పర్యవేక్షణలో "ఆపరేషన్ దండాయన" ను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో కాకినాడ జిల్లా ఎస్పి జి. బిందు మాధవ్ పోలీసు అధికారుల సమక్షంలో ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళల పై జరుగుతున్న అత్యాచారాలు గృహ హింస పోక్సో కేసుల్లో తదితర నేరస్తులపై నిఘాకు నేరాల నియంత్రణకు శక్తి కార్యక్రమాలలో భాగంగా "ఆపరేషన్ దండాయన" ను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు.మహళలపై జరిగే నేరాలపై జీరో టోలరెన్స్ పాలసీ సత్వర విచారణ నేరస్తులకు కఠిన శిక్షలు విధించడం నేరస్తుల కదలికలపై నిఘా పెట్టడం ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యం. మహిళలపై నేరాలకు సంబంధించిన ప్రతి కేసులో 60 రోజుల్లోగా చార్జిషీట్ దాఖలు చేసి, సంచలన కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేసి శిక్షలు పడేలా చూడడం, బాధిత మహిళలకు ఎన్జీవోల సహకారంతో కౌన్సెలింగ్ న్యాయ సహాయం అందించడం తో పాటు పునరా వృత నేరస్తులు అనుమానితుల పై సాస్ సెక్సువల్ అఫెండర్ షీట్లు తెరవబడును. సాస్ షీట్ హోల్డర్స్ పై నిరంతరం నిఘా కొనసాగును. ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ "మహిళలపై నేరాల విషయంలో మా వైఖరి (జీరో తోలేరాన్స్ పాలసీ ) కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ నినాదంతో నిందితులు ఎంతటి ప్రభావశీలురైనా కఠినంగా శిక్షిస్తాం. ప్రతి బాధితురాలికి న్యాయం జరిగే వరకు "ఆపరేషన్ దండాయన" నిరంతరం కొనసాగుతుంది అని భరోసా కల్పించి స్పష్టం గా వివరించారు . మహిళా భద్రత కోసం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఎలాంటి నేరాన్ని ఉపేక్షించవద్దని ఏపీ డీజీపీ పోలీస్ శాఖకు ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమం లో కాకినాడ (ఏ ఆర్) అడిషనల్ ఎస్పి ఎస్. శ్రీనివాసరావు కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పాటిల్ దేవ్ రాజ్ మనీష ఎస్పి డిఎస్పి కెవివి సత్యనారాయణ కాకినాడ ఏఆర్ డిఎస్పి వి జి శ్రీహరి రావు డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ వి శ్రీనివాసరావు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి దుర్గాప్రసాద్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎమ్ నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



**ఆపరేషన్ దండాయన గురించి వివరణ**

**'ఆపరేషన్ దండాయన' ప్రారంభం**

ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో మహిళా శిశు భద్రత విభాగం ఐజీపీ బి. రాజకుమారి పర్యవేక్షణలో ప్రారంభం. స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ మహిళలపై నేరాల్లో నేరస్తులకు త్వరితగతిన శిక్షలు పడేలా పకడ్బందీగా అమలు చేసి 60 రోజుల గడువు లోగా మహిళలపై నేరాలకు సంబంధించిన ప్రతి కేసులో చార్జిషీట్ దాఖలు తప్పనిసరి చేస్తాం అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు సంచలన కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేసి త్వరితగతిన శిక్షలు పడేలా కృషి చేయడం నేరస్తులపై నిఘా పునరావృత నేరస్తులు అనుమానితులపై సాస్ సెక్సువల్ అఫెండర్ షీట్లు తెరవడం వారిపై నిరంతర నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. సాంకేతిక నిఘా జియో ట్యాగింగ్ నైబర్ హుడ్ వాచ్ ద్వారా ప్రజల భాగస్వామ్యంతో భద్రత ముఖ్యం అన్నారు. బాధితులకు సహాయం ఎన్జీవోల సహకారంతో కౌన్సెలింగ్ న్యాయ సహాయం అందించడం డీజీపీ హెచ్చరిక మహిళల పై నేరాల విషయంలో జీరో టాలరెన్స్ పాలసీఅమలు చేస్తామని తెలిపారు. నిందితులు ఎంతటి ప్రభావశీలులైనా కఠినంగా శిక్షిస్తామన్నారు. ప్రతి బాధితురాలికి న్యాయం జరిగే వరకు ఆపరేషన్ దండాయన కొనసాగింపు జరుతుందని ఎస్పి బిందు మాధవ్ స్పష్టంగా చేసారు.



# బాస్కెట్ బాల్ కోర్టులు నిర్మిస్తాం

- రావులపాలెం, కొత్తపేటలో..
- విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమే

**కొత్తపేట (మనసులో మాట )జూన్ 2**

కొత్తపేట బాయ్స్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన బాస్కెట్బాల్ ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపులో ఎమ్మెల్యే బండారు కొత్తపేట బాయ్స్ హైస్కూల్లో బాస్కెట్బాల్ కోచింగ్ వేసవి ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందించదగ్గ విషయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రశంసించారు. శిక్షణ ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సోమవారం ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 120 మంది చిన్నారులు ఈ బాస్కెట్బాల్ శిక్షణ ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారందరినీ అభినందిస్తున్నట్లు తెలిపారు.కొత్తపేటకు బాస్కెట్ బాల్ కు ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. కొత్తపేటలో బాస్కెట్ బాల్ పోటీలు అధికంగా జరిగేవని, ప్రేక్షకులు తరలివచ్చి వీక్షించేవారని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.విద్యార్థి దశలో క్రీడలు, చదువు రెండింటికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు, వ్యాయామం పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడతాయన్నారు. విద్యార్థులు ఒక్కొక్కరిలో ఒక్కొక్క నైపుణ్యం ఉంటుందని వాటిని బయటికి తీసి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు.క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించడం వల్ల దేశస్థాయిలో రాణించవచ్చన్నారు. దానికి ఉదాహరణ అమలాపురానికి చెందిన రంకిరెడ్డి సాయి సాత్విక్ అన్నారు..బాస్కెట్ బాల్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించిన గనిరాజు, గాంధీ, కోచ్ లను అభినందించారు. కొత్తపేట, రావులపాలెం లలో రెండు బాస్కెట్ బాల్ కొత్త కోర్టుల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.

# డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం

**జగ్గంపేట (మనసులో మాట) జూన్ 2:**

జగ్గంపేటలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సేవా స్ఫూర్తితో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి భోజనం అందజేశారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ స్వయంగా భోజనం వడ్డించి ప్రజలతో మమేకమయ్యారు.ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, గాది నాగరాజు, పులి ప్రసాద్, టాటా శ్రీను, డ్రిల్ మాస్టారు, కొలమూరు బుజ్జి, గోకేడ పండు జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# గ్రామీణ అభివృద్ధికి
## కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- **కొత్తపేట కమ్మిరెడ్డి పాలెం వాడపాలెం రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన వీధి దీపాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు**

**కొత్తపేట (మనసులో మాట )జూన్ 2**

గ్రామాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. పల్లెల్లో రహదారుల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు ఇలా గ్రామాలకు అవసరమైన ప్రతీ సౌకర్యాన్ని ప్రభుత్వం కలిపిస్తుందన్నారు. ఇటీవలే రూ.3కోట్లతో నూతనంగా నిర్మించిన కమ్మిరెడ్డి పాలెం వాడపాలెం రహదారిపై కొత్తగా ఏర్పాటు చేసిన వీధి దీపాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.

# విశ్రాంత జీవితం సుఖ సంతోషాలతో గడపాలి

- **కాకినాడ జిల్లా ఎస్.పి. జి.బిందు మాధవ్**

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

పోలీస్ శాఖ లో పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు అధికారులను మంగళవారం జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ లో సుదీర్ఘ కాలం పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు అధికారుల జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ వారు చేసిన సేవలను గూర్చి మాట్లాడుతూ వారి జీవితం ప్రజా సేవకు అంకితం చేసారని కొనియాడారు . జిల్లా పోలీస్ కార్యాలయం లో జరిగిన వారి పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .

పదవీ విరమణ పొందిన వారిలో కాకినాడ III టౌన్ ఎస్సై కె. విజయ్ కుమార్ కాకినాడ I టౌన్ ఎస్సై సి. హెచ్. కుమార్ కాకినాడ పోర్ట్ ఎస్సై ఎ. సూర్య ప్రకాష్, ట్రాఫిక్ -వన్ ఎస్సై కె . అప్పారావు ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ కె. నారాయణరావులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ జి బిందు మాధవ్ ఆయా అధికారులను దుశ్శాలువాలు జ్ఞాపికలతో సత్కరించి వారి సుదీర్ఘ సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో వారు చూపిన నిబద్ధతను అభినందిస్తూ వారి తదుపరి విశ్రాంత జీవనం సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ ఎం. నరసింహమూర్తి కె. వెంకటరావు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.వి.వి. సత్యనారాయణ మూర్తి ఎస్బీ సీసీ ఎస్. రాంబాబు జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.





# ఇద్దరు మహిళల సజీవ దహనం కేసు..

- **అన్ని కోణాల్లో దర్యాప్తు : ఏఎస్పీ సుష్మిత**

**రంపచోడవరం ( మనసులో మాట) జూన్2.**

పోలవరం జిల్లా వేలేరుపాడు మండలంలో సోమవారం అర్ధరాత్రి ఇద్దరు మహిళల సజీవ దహనం విషయంలో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి నిజానిజాలు వెల్లడిస్తామని ఏఎస్పి సుస్మిత పేర్కొన్నారు. జరిగిన సంఘటనను అధికారుల ద్వారా సమాచారం అందుకున్న ఏ.ఎస్.పి హుటాహుటిన వేలేరుపాడు లోని సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం మృతుల కుటుంబీకులతో మాట్లాడి వారి అభ్యర్థన మేరకు అన్ని రకాల దర్యాప్తులను కొనసాగిస్తామని ఇందుకుగాను విజయవాడ నుంచి క్లూస్ టీం ను రంగంలోకి దింపడం జరుగుతుందన్నారు. పోస్టుమార్టం నిర్వహించినందున ఆ విధంగా సైతం వీరు ప్రమాదంలో మృతి చెందార, లేక ఎవరైనా బలవంతంగా హత్య చేశారా? అన్న విషయాలు వెలుగు చూస్తాయన్నారు. ఏది ఏమైనా ఈ దుర్ఘటన చాలా బాధాకరమని ఇటువంటివి పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజలపై ఎంతైనా ఉందన్నారు. పోస్టుమార్టం అనంతరం పోలీసులు రెండు శవాలను వారి కుటుంబీకులకు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ వెంట సిఐ రమేష్ బాబు,ఇన్చార్జి ఎస్ఐ రాజారెడ్డి సిబ్బంది ఉన్నారు.





# పిల్లల బంగారు భవితకు పునాది ప్రభుత్వ పాఠశాలలే

**రాజోలు జూన్ 2, మనసులోమాట:**

పిల్లల బంగారం భవితకు పునాది ప్రభుత్వ పాఠశాలలేనని సిఎంఓ బొరుసు సుబ్రహ్మణ్యం అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు గ్రామం చెల్లింగివారి గూడెంలో మండల విద్యాశాఖాధికారి గుబ్బల నరసింహామూర్తి ఆధ్వర్యంలో బడి పిలుస్తుంది.. రా ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ ఎన్రోల్మెంట్ డ్రైవ్ కి ముఖ్య అతిధిగా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బొరుసు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎంఓ ఇంటింట ప్రచారం చేసి 5 సంవత్సరముల వయస్సు నిండిన పిల్లలను 1 వ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల బంగారు భవితకు పునాది ప్రభుత్వ పాఠశాలలే అని ప్రభుత్వ పాఠశాలలలో కల్పిస్తున్న తల్లికివందనం, మన బడి మన భవిష్యత్తు, అత్యాధునిక తరగతి గదులు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంతో విద్యార్థులకు మంచి పౌష్టికాహారం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్టు ద్వారా పిల్లలకు ఉచిత యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, షూస్, సాక్స్ వంటి సౌకర్యాలుతో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయిని కె. సరస్వతీ, మండల విద్యాశాఖాధికారి ప్రసాదరావు, కాంప్లెక్స్ సెక్రటరీ డి. సత్యనారాయణ, ఉపాధ్యాయులు కె. రాజబాబు, డి. విజయశ్రీ, ఉండవల్లి హేమ కుమారి, ఉండవల్లి శ్రీనివాస్, కె.ఫణీంద్ర కుమార్, మద్దుల మురళి, బి.ఎన్. కె.ఎస్ మూర్తి, బి. నాగేశ్వరావు, అడబాల కాశీ, కె. గణపతి, అంగన్వాడీ కార్యకర్తలు, సిఆర్ఎంటి కె. రూపవతి, అప్పారి దేవి తదితరులు పాల్గొన్నారు.



# కమ్మరి రాణి దాతృత్వం

- **పుట్టినరోజున అన్నా క్యాంటీన్ లో అన్నదానం**

**జగ్గంపేట, (మనసులో మాట) జూన్ 2:**

ఆమె ఒక రికార్డ్ అసిస్టెంట్, పుట్టినరోజున అన్నా క్యాంటీన్ లో అన్నదానం నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలిచింది.ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కమ్మరి రాణి జన్మదినోత్సవం సందర్భంగా వందనా యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు పులి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ,పుట్టినరోజున పేదలకు అన్నదానం చేయాలనే సంకల్పంతో 500 మందికి ఇక్కడ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని అందరి దీవెనలు నాపై ఉండాలని ఈ సందర్భంగా ఆమె కోరడం జరిగింది.వందనా యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు పులి ప్రసాద్, రాణి భర్త కమ్మరి చంటిబాబు కేక్ కట్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.అన్నదానం స్వీకరించిన పేదలు జన్మదినోత్సవం జరుపుకొంటున్న రాణి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని,మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మనసారా దీవించడం జరిగింది.



# టెన్త్ లో మెరిట్ విద్యార్థికి విద్యా ప్రోత్సాహం

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) జూన్ 2 :**

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పెంటపాడు ప్రభుత్వ పోస్ట్ బేసిక్ ఉన్నత పాఠశాలకు చెందిన దూడల చరణ్ శ్రీ సాయి పాఠశాల స్థాయిలో ప్రథమం, పెంటపాడు మండల స్థాయిలో తృతీయ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో మంగళవారం విద్యార్థి దూడల చరణ్ శ్రీ సాయిని అభినందించారు. అనంతరం విద్యార్థి సాయి విద్యాభ్యాసం నిమిత్తం తల్లి సత్యవతికి రూ.10వేలను అందజేశారు. తమ కుమారునికి ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



# పుష్కర ఘాట్లు, రహదారులు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

- **గోదావరి పుష్కరాలకు రెవెన్యూ,పోలీస్,చాయితీరాజ్ అధికారులు సమన్వయంతో విజయవంతంచేయాలి : కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం( మనసులోమాట) జూన్ 2:**

గోదావరి మహా పుష్కరాలు విజయవంతానికి రెవెన్యూ, పోలీస్, జల వనరులు పంచా యితీరాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులు ఒక బృందంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మం గళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు శాఖాధిపతులతో రాష్ట్ర సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పుష్కరాలు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లకు జాయింట్ కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు . ఈ సందర్భంగా వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ స్థానిక అధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ గోదావరి మహా పుష్కరాలు 2027 ను ప్రతి ష్టాత్మకంగా నిర్వ హించాలని సూచించారు. భక్తులకు నూతన అనుభూతిని పంచేలా కోనసీమలో పక్కా ప్రణాళికలతో ఏర్పాట్లు చేయాలన్నారు.రాబోయే 2027 గోదావరి మహా పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చాలని సూచించారు ఈ సందర్భంగా జిల్లాలో పుష్కర ఏర్పాట్లు ప్రాథమిక ప్రణాళికలపై ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ వివరించారు.ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో ఘాట్ల నిర్మాణం చేపట్టాల న్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కోనసీమ జిల్లాలో పుష్కరాల ఏర్పాట్లు జిల్లా వ్యాప్తంగా ఉన్న గోదావరి తీర ప్రాంతాల్లో భక్తుల రద్దీని అంచనా వేస్తూ పాత ఘాట్ల ఆధునీకరణతో పాటు ము ఖ్యంగా అవసరమైన చోట సరికొత్త పుష్కర ఘాట్లను నిర్మించ బోతున్నామన్నారు.

నదీ తీర ప్రాంతాల్లో భద్రతా చర్యలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు .మౌలిక వసతుల కల్పన రవాణా సౌకర్యాలు కల్పన తో పాటుగా పుష్కర ఘాట్ల కు వచ్చే రహదారుల విస్తరణ, మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల వాహ నాల కోసం విశాలమైన పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాల న్నారు.పుష్కరాల సమయంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత కీలకమన్నారు ఘాట్ల వద్ద నిరంతర తాగునీటి సరఫరా, తాత్కాలిక శౌచాలయాల నిర్మాణం, ఘాట్ల ను ఎప్పటి కప్పుడు శుభ్రం చేయడానికి ప్రత్యేక సిబ్బందిని నియ మించడం జరుగుతుంద న్నారు.ప్రతి ప్రధాన ఘాట్ వద్ద వైద్య శిబిరాలు, 24 గంటలూ అందుబాటులో ఉండేలా అం బులెన్స్ సేవలను సిద్ధం చేయాల్సి ఉంటుందన్నారు.కోనసీమ సంస్కృతి ఉట్టిపడేలా కోనసీమ అంటేనే ఆతిథ్యానికి, సంస్కృతికి మారు పేరని ఇక్కడికి వచ్చే కోట్లాది మంది భక్తులకు ఆధ్యాత్మి కతతో పాటుగా హోమ్ స్టే వంటి ఆహ్లా దకరమైన అనుభూతిని పంచేలా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. లైటింగ్, ఘాట్ల అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు .సమ న్వయంతో ముందుకు సాగుతూ పుష్కరాల విజ యవంతానికి అందరూ సమి ష్టిగా కృషి చేయాలన్నారు ముఖ్యమంత్రి వారి దార్శని కథకు అనుగుణంగా, గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, భక్తుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జీరో ఎర్రర్ తో 2027 మహా పుష్కరాలను అద్భుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిధియాదేవి వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సురక్షితంగా మహిళను స్వదేశానికి రప్పించిన కలెక్టర్

**అమలాపురం( మనసులోమాట) జూన్ 2**



డాక్టర్ బిఆర్అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం ఆనాతవరం గ్రామానికి చెందిన ఎం. వెంకట లక్ష్మి కువైట్ దేశంలో ఉపాధి నిమిత్తం వెళ్లి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ చొరవతో ఆమెను సురక్షితంగా భారతదేశానికి రప్పించడం జరిగింది. వెంకటలక్ష్మి కుటుంబ పోషణ కోసం రాంబాబు అనే ఏజెంట్ ద్వారా కువైట్‌కు వెళ్లారు. ఆమె ఉద్యోగ ఒప్పందం ప్రకారం రెండేళ్ల కాలపరిమితి డిసెంబరు 2025 నాటికి పూర్తయినప్పటికీ, యజమానులు ఆమెను స్వదేశానికి పంపకుండా నిర్బంధించారు. అంతేకాకుండా, ఆమె పనిచేసే ఇంటి నుండి మరో ఇంటికి మార్చి ఉంచడం, జీతభత్యాలు సక్రమంగా చెల్లించకపోవడం, శారీరకంగా మానసికంగా వేధించడం వంటి పరిస్థితులను ఎదుర్కొనా నన్నారు. ఈ విషయాన్ని వెంకట లక్ష్మి కుటుంబ సభ్యులు సంబంధిత ఏజెంట్‌ను సంప్రదించగా, తనకు ఎలాంటి సంబంధం లేదని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. దీంతో ఆమె తల్లి అమలాపురం కలెక్టరేట్‌లోని కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌ను ఆశ్రయించారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులు సంబంధిత ఏజెంట్‌తో పాటు ఇతర వర్గాలతో సమన్వయం చేసి, కుటుంబ సభ్యుల సహకారంతో వెంకట లక్ష్మిని సురక్షితంగా భారతదేశానికి తీసుకురావడంలో విజయవంతమయ్యారు. ఈ సందర్భంగా కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి వి. సుబ్బారావు మాట్లాడుతూ, విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వలస కార్మికులు లేదా వారి కుటుంబ సభ్యులు వెంటనే సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. సమన్వయకర్త గోళ్ళ రమేష్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో వలస కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడియాల సత్తిబాబు, షేక్ బీబి సఫియా పాల్గొన్నారు.

## అక్రమ మద్యం రవాణాలో పట్టుబడిన వాహనం బహిరంగ వేలం

- **ఎక్సైజ్ శాఖ సి ఐ మణికంఠరెడ్డి**

**తణుకు (మనసులో మాట), జూన్ 2:**



పశ్చిమ గోదావరి జిల్లా తణుకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం రవాణా కేసులో పట్టుబడిన విలాసవంతమైన కారును బహిరంగ వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు, జిల్లా ఎక్సైజ్ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ వేలం ప్రక్రియ జరుగనుంది. వాహనం వివరాలు: 57,583 కిలోమీటర్లు రీడింగ్ కలిగిన 2020 మోడల్ వోక్స్‌వ్యాగన్ పోలో టీఎస్ఐ ఎమ్ టీ, బ్లూ మెటాలిక్ రంగు పెట్రోల్ (కారు) వాహనం,బహిరంగ వేలం వేయబడునని తెలిపారు.ఈ బహిరంగ వేలం 2026 (సోమవారం)జూన్ 8 వ తేదీ ఉదయం గం. 11:00 లకు తణుకులోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో ప్రారంభమవుతుంది. ప్రభుత్వం ఈ వాహనానికి కనీస ధర రూ. 3,00,000 లు గా నిర్ణయించింది. దీనికంటే ఎక్కువ మొత్తానికి పాట పాడిన వారికి కారును స్వాధీనం చేయనున్నట్లు తెలిపారు. వేలం దక్కించుకున్న విజేత, పాట పాడుకున్న మొత్తంతో పాటు అదనంగా 18 శాతం జీఎస్టీని అక్కడికక్కడే ప్రభుత్వానికి చెల్లించవలసి ఉంటుంది. వాహనాన్ని పరిశీలించాలన్నా లేదా ఇతర వివరాలు తెలుసుకోవాలన్నా ఆసక్తి గల అభ్యర్థులు తణుకు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌ను 9490874538 నంబర్‌లో సంప్రదించవచ్చని అధికారులు సూచించారు.

## విద్యుదాఘాతానికి గడ్డి వాము దగ్ధం

- **కిర్లంపూడి మండలం వేలంకలో ఘటన**

**కిర్లంపూడి (మనసులో మాట) జూన్ 2:**

కిర్లంపూడి మండలం వేలంక గ్రామానికి చెందిన దోమాల కృష్ణజడ్జికి చెందిన గడ్డి వాము విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంగళవారం అగ్నికి ఆహుతైంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గడ్డి వాము పూర్తిగా దగ్ధమైంది.సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడం జరిగింది.అయితే అప్పటికే గడ్డి వాము పూర్తిగా కాలిపోయి భారీ నష్టం జరిగినట్లు తెలుస్తోంది.స్థానికులు కూడా మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది.ఈ ఘటనలో రైతుకు ఆర్థికంగా చాలా నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతుకు తగిన పరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## గంటిలో ఉపాధి కూలీ మృతి

**కొత్తపేట (మనసులో మాట) జూన్ 2**

కొత్తపేట మండలం గంటి గ్రామానికి చెందిన ఉపాధి కూలీ చామకూర హనుమంతరావు గుండెపోటుతో మృతి . స్థానికుల కథనం ప్రకారం ఉపాధి హామీ పథకంలో మంగళవారం ఉదయం పనికి ఫోటో తీసుకునే సమయంలో గుండెపోటు వచ్చి ఒక్కసారిగా కుప్పకూలి మృతి. టిడిపి యువ నాయకుడు సందీప్ మృతుని కుటుంబ సభ్యులు పరామర్శించి, విషయాన్ని ఎమ్మెల్యే సత్యానంద రావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని చెప్పారు. ఎండ వేడి గాల్పులు బారిన పడకుండా వైద్య అధికారుల సూచనలకు అనుగుణంగా ఉపాధి కూలీలంతా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు, కొత్తపేట మండల పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్,బూసి భాస్కర రావు,ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు, గంటి గ్రామ పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



# రేషన్ .. గ్యాస్ పంపిణీలో అక్రమాలకు తావులేదు

**అమలాపురం(మనసులోమాట) జూన్ 2:**

రేషన్ సరుకులు, వంటగ్యాస్ పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదని ప్రతి డీలర్, ఏజెన్సీ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ తెలిపారు . మంగళవారం ద్రాక్షారామ పరిసర ప్రాంతాలలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతా యన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిత్యావసర వస్తువుల పంపిణీ, గ్యాస్ సిలిండర్ల సరఫరా సక్రమంగా జరు గుతున్నాయా లేదా అనే అంశాలపై ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలన చేశామన్నారు. ఈ తనిఖీ ల్లో భాగంగా ఆయన ముఖ్యంగా మూడు చోట్ల రికార్డులను, స్టాక్‌ను తనిఖీ చేశారు.మండల స్థాయి నిత్యావసరాల స్టాక్ పాయింట్ పరిశీలన చేశారు.ద్రాక్షారామంలోని మండల స్థాయి నిత్యావసర వస్తువుల నిల్వ కేంద్రాన్ని (స్టాక్ పాయింట్) డీఎస్‌ఓ సందర్శించారు. అక్కడ నిల్వ ఉంచిన బియ్యం ఇతర నిత్యావసర వస్తువుల నాణ్యతను పరిశీలించారు. రికార్డులలో ఉన్న నిల్వలకు, గిడ్డంగిలో ఉన్న అసలు స్టాక్‌కు సరిపోయిందా లేదా అని లెక్కలు సరిచూశారు. రేషన్ దుకాణాలకు సరుకుల రవాణాలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని సిబ్బందిని ఆదేశించారు. రవీంద్ర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ తనిఖీ అనంతరం ద్రాక్షారామంలోని రవీంద్ర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీని డీఎస్‌ఓ తనిఖీ చేశారు. గ్యాస్ సిలిండర్ల స్టాక్ రిజిస్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. వినియోగదారులకు గ్యాస్ డెలివరీ చేయడంలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే సిలిండర్లను సరఫరా చేయాలని ఏజెన్సీ నిర్వాహకులను హెచ్చరించారు. బరువులో తేడాలు రాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు.అన్నయ్య పేటలోని చౌక ధరల దుకాణం నంబర్ 49ను డీఎస్‌ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈపోస్ యంత్రాల పనితీరును, దుకాణంలోని స్టాక్‌ను పరిశీలించారు. కార్డుదారులకు సరుకులు పంపిణీ చేసేటప్పుడు వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, తూకాల్లో ఎటువంటి వ్యత్యాసాలు ఉండకూడదని డీలర్‌ను ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







# దోమలు వ్యాప్తి చెందకుండా పరిశుభ్రత పాటించాలి

• ఎమ్మెల్యే దేవా

**రాజోలు జూన్ 2, మనసులోమాట:**

రానున్న వర్షాకాలం సీజనులో దోమల వ్యాప్తి చెందకుండా ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఏర్పాటు చేసిన 'మలేరియా వ్యతిరేక మాసోత్సవాల' ర్యాలీ కార్యక్రమం మంగళవారం జరిగింది. మలేరియా నివారణపై సిబ్బంది ప్లకార్డులతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సఖినేటిపల్లి ప్రధాన రహదారిపై నిర్వహించిన ర్యాలీలో రాజోలు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సఖినేటిపల్లి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సి. దుర్గా కావ్య మాట్లాడుతూ మలేరియా అనేది ఎనాఫిలిస్ ఆడదోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని, జ్వరం, చలి, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. మలేరియా నివారణకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు గుండెబోగుల పెదకాపు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వి.మల్లికార్జునరావు, రాజోలు సబ్ యూనిట్ అధికారి వై. ఆదినారాయణ, పి.హెచ్.ఎన్. సి. లలిత, హెల్త్ సూపర్‌వైజర్ పి.ఎల్.ఎన్. స్వామి, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పంట కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

**కొత్తపేట (మనసులో మాట) జూన్ 2**

ఆలమూరు మండల పరిధిలోని చొప్పెల్ల 216(ఎ)నెంబర్ గల జాతీయ రహదారి చెంతన ఉన్న కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఆలమూరు ఎస్సై నరేష్ తెలిపిన వివరాలు, సుమారు 45 ఏళ్లలోపు వయసున్న వ్యక్తి గులాబి రంగు టీషర్ట్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని, మృతదేహాన్ని పరిశీలిస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# గర్భస్థ పిండ ఆరోగ్యపరివేక్షణకు లింగ నిర్ధారణ చేస్తే చట్టరీత్యా నేరం

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయం లో ఆర్.డీ.వో ఎస్. మల్లిబాబు ఆదేశాలు మేరకు వైద్య ఆరోగ్యశాఖ రెవెన్యూ లీగల్ స్త్రీ శిశు సంక్షేమం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సబ్ డిస్ట్రిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియెట్ అథారిటీ డివిజన్ స్థాయి పీసీ పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం డి.ఐ.ఒ డా. కె.వి. సుబ్బ రాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్ల పై నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించకోవడం చట్ట రీత్యా నేరమని డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. స్కాన్ సెంటర్స్ నిర్వహిస్తున్న డాక్టర్స్ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తెలిస్తే పీసీపీఎన్‌డీటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్కాన్ సెంటర్ ను సీజ్ చేయడం జరుగు తుందన్నారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన 118 స్కానింగ్ సెంటర్ల పై డెకాయ్ ఆపరేషన్లు ఆకస్మిక తనిఖీలు సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్, మే నెలలో 2 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 54 ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. శ్రీ ఆద్య గైనిక్ క్లినిక్ శ్రీ సాయి శ్రీ కృష్ణ క్లినిక్ న్యూ రిజిస్ట్రేషన్ 2 శ్రీ సాయి రాఘవేంద్ర ఆసుపత్రి క్రిస్ట్యన్ మెడికల్ సెంటర్ స్వజన ఆసుపత్రి శ్రీ దివ్య ఆసుపత్రి గౌతమ ఆసుపత్రి గొల్లప్రోలు శ్రీ లలిత ఆసుపత్రి విజయ ఎకో సెంటర్ పోలి క్లినిక్ కాకినాడ రెన్యువల్ నిమిత్తం 8 సెంటర్ల వారు స్వాతి డయాగ్నొస్టిక్ సెంటర్ బాదం బాల కృష్ణ క్లినిక్ ల్యాబ్ ఇనోదయ ఆసుపత్రి యాడింగ్ ఆఫ్ ఎంప్లాయ్ 3 అపోలో ఆసుపత్రి కాకినాడ, రమణ క్లినికల్ ల్యాబ్ కాకినాడ యాడింగ్ ఆఫ్ మిషన్ 2 బాలాజీ మెడికల్ కేర్ సెంటర్ పావని కృష్ణ స్కాన్ సెంటర్ కాకినాడ డా.ఎన్ వెంకట కుమార్ కాకినాడ స్కాన్ సెంటర్ 3 క్లోజర్, థర్డ్ ఐ ఇమేజింగ్ స్కానింగ్ సెంటర్ రిమూవల్ ఆఫ్ ఎంప్లాయ్ 1 కొరకు నమోదు చెయ్యడం జరిగినది. విటన్నిటిని ఈ సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటి ఆమోదించి జిల్లా స్థాయి కమిటీకి పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. పిండ లింగ నిర్ధారణ చట్టం పై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం స్త్రీ శిశు సంక్షేమ స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



# 6న జాబ్ మేళా మోడల్ కెరీర్ సెంటర్‌లో..

• జిల్లా ఉపాధి అధికారి సీహెచ్ శిరీష

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 6వ తేదీ (శనివారం) ఉదయం 10 గంటలకు రాజమహేంద్రవరం తాడితోట, మోడల్ కెరీర్ సెంటర్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సీహెచ్ శిరీష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిరకల్ సాఫ్ట్‌వేర్, ఠాగూర్ సంస్థలలోని పలు ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, పీజీ అర్హత కలిగి, 19 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు పాల్గొనవచ్చన్నారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎంప్లాయిమెంట్. ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని, రెజ్యూమ్, ఆధార్ కార్డు, విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 95332 21189 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.



# శానిటేషన్ పై ప్రత్యేక కార్యాచరణ

- కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ సమీక్ష



**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

కాకినాడ నగర పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగు పరచడం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ అధ్యక్షతన శానిటేషన్ అధికారులు సూపర్వైజర్లు శానిటేషన్ సెక్రటరీలు నోడల్ అధికారులతో మంగళవారం కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశం హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్, ప్రతి వీధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నగరంలో గుర్తించిన ప్రధాన చెత్త సేకరణ ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ చెత్త తొలగింపు చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అందుబాటు లో ఉన్న వాహనాలు సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించి పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహించాలని సూచించారు. ప్రాంతాల వారీగా రూట్ మ్యాప్ రూపొందించి కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పనులను అమలు చేయడంతో పాటు నిరంతర మానిటరింగ్ చేపట్టాలని ఆయన తెలిపారు. సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సేకరణలో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలని ఇంచార్జి కమిషనర్ సత్యనారాయణ ఆదేశించారు. ప్రజలకు అందిస్తున్న సేవలపై సానుకూల స్పందన పొందేందుకు శానిటేషన్ సిబ్బంది సెక్రటరీలు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ప్రతి సెక్రటరీ తమ పరిధిలోని ప్రజలతో నేరుగా మమేకమై ఫీడ్‌బ్యాక్ నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం వేళల్లోనే అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశుభ్రత పనులను పర్యవేక్షించాలని వీధులు మురికి కాలువలు బహిరంగ ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. శానిటేషన్ నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం కనిపించినా సంబంధిత అధికారులపై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాకినాడ నగరాన్ని పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రతి అధికారి ఉద్యోగి సమన్వయం తో పనిచేయాలని సమావేశంలో పిలుపు నిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమ లక్ష్యాలకు అనుగుణంగా కాకినాడను ఆదర్శ నగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ తో ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, నిటేషన్ సూపర్వైజర్లు శానిటేషన్ ఇన్స్పెక్టర్లు సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.



## అనపర్తి పోలీస్ స్టేషన్‌లో అదనపు కార్యాలయ గదులు నిర్మాణం

- ప్రారంభించిన డి.ఎస్.పి నరసింహ కిషోర్

**అనపర్తి (మనసులో మాట) జూన్ 2 :**

అనపర్తి పోలీస్ స్టేషన్ను అందంగా తీర్చిదిద్ది నూతన గదులు ఏర్పాటు కు శ్రమించిన ఎస్సై ఎల్. శీను నాయక్ ను అభినందించిన ఎస్పీ డి నరసింహ కిషోర్ ఐపీఎస్. ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడంతో పాటు, పోలీసు సిబ్బందికి మెరుగైన కార్యాలయ వసతులు కల్పించే లక్ష్యంతో అనపర్తి పోలీస్ స్టేషన్‌లో, నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు కార్యాలయ గదులను తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిశోర్, ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లలో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా పోలీసు సిబ్బంది పనితీరు మరింత మెరుగుపడి, ప్రజలకు వేగవంతమైన మరియు నాణ్యమైన సేవలు అందించడానికి దోహదపడుతుందని తెలిపారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఈ అదనపు కార్యాలయ గదులు సిబ్బందికి అనుకూలమైన పని వాతావరణాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ల ఆధునీకరణ, సౌకర్యాల విస్తరణ ద్వారా స్మార్ట్ పోలీసింగ్ లక్ష్యాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిఎస్పీ బి. విద్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.ఎల్.వి.కె.సుమంత్ , ఎస్సైలు శ్రీ ఎల్. శ్రీను నాయక్, బి. దుర్గ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు..



# భవిష్యత్తు నిర్మాణానికి విద్యార్థులే పునాదిరాళ్లు

- ముగిసిన ఐదు రోజుల జ్ఞాన ప్రకాష్ డీఆర్‌పీల శిక్షణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

భావి భారత భవిష్యత్తు నిర్మాణానికి పునాదిరాళ్లుగా ఉన్న విద్యార్థి..అభ్యాసనానికి బలమైన పునాది అవసరమని సమగ్ర శిక్షా ఏపీసీ ఎస్ సుభాషిణి అన్నారు. రాజానగరం మండలం దివాన్ చెరువు శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్ లో గత నెల 29 నుంచి నిర్వహించిన జ్ఞాన ప్రకాష్ ఐదు రోజుల డీఆర్‌పీల శిక్షణ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశానికి తూర్పు గోదావరి జిల్లా సమగ్ర శిక్షా ఏఎంఒ వై లక్ష్మణకుమార్ అధ్యక్షతన వహించారు.

సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏపీసీ సుభాషిణి మాట్లాడుతూ సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (సాల్ట్)లో భాగంగా ఎన్‌జీఓ సంస్థ ప్రథమ్ భాగస్వామ్యంతో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పూర్వ ప్రాథమిక, ప్రాథమిక పాఠశాలల్లో అమలుకు పాఠశాల విద్యా శాఖ చర్యలు ప్రారంభించిందన్నారు. నూతన విద్యా విధానం-2020లో భాగంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్యా సంస్కరణలు క్షేత్ర స్థాయికి తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత కేఆర్‌పీలు, డీఆర్‌పీలపై ఉందన్నారు. నిపుణ్ భారత్ లక్ష్యాలను సాధించే క్రమంలో భాగంగానే ప్రీ ప్రైమరీ, ప్రైమరీ తరగతుల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యా బోధన అమలు చేస్తున్నామన్నారు. ఎస్‌సీఈఆర్‌టీ రాష్ట్ర పరిశీలకురాలు కోటిపల్లి సరిత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి జిల్లా ఏఎంఒలు పీ రాంబాబు, వై లక్ష్మణకుమార్‌లు మాట్లాడుతూ ఈ నెల 4వ తేది నుంచి జిల్లా స్థాయిలో ఒకటవ తరగతి బోధన చేసే ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్‌ను విజయవంతం చేయాలని డీఆర్‌పీలకు పిలుపునిచ్చారు. సమావేశంలో డైట్ లెక్చరర్ సాయి రామకృష్ణారావు, దీక్ష జిల్లా కోఆర్డినేటర్లు మంగరాణి, బలరామకృష్ణ, చింతా బాబులు తదితరులు మాట్లాడారు. అనంతరం డీఆర్‌పీలకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన కేఆర్‌పీలను దుశ్శాలువా, పూలమాలలు, జ్ఞాపికలతో డీఆర్‌పీలు సత్కరించారు. కార్యక్రమంలో తూర్పు, పశ్చిమ గోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పోలవరం జిల్లాలకు చెందిన 276 మంది డీఆర్‌పీలు, 24 మంది కేఆర్‌పీలు పాల్గొన్నారు.



## గ్రంథాలయానికి కుర్చీల బహుకరణ..

**పిఠాపురం, (మనసులో మాట) జూన్ 2:**

పిఠాపురం శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం లో చదువుకుని, 2025 మెగా డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించిన 12 మంది విజేతలు తమ ఉదారతను చాటుకున్నారు. తాము చదువుకున్న గ్రంథాలయానికి సహాయం చేయాలనే ఉద్దేశంతో వారంతా కలిసి రూ. 15 వేల విలువైన 20 కుర్చీలను గ్రంథాలయ కార్యదర్శి కొండేపూడి శంకరరావుకు బహుకరించారు.ఈ సందర్భంగా కార్యదర్శి శంకరరావు మాట్లాడుతూ, విజ్ఞానాన్ని అందించిన గ్రంథాలయాన్ని మరిచిపోకుండా ఇతర విద్యార్థుల సౌకర్యార్థం కుర్చీలు అందజేసిన కొత్త ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సభ్యులు అల్లవరపు నగేష్, కాగిత నాగేశ్వరరావు, దాసరి కృష్ణ, పెయింటర్ ఆనంద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధి కూలి మృతి

**కాజులూరు, మనసులో మాట జూన్ 2**



గుండెపోటుతో ఉపాధి కూలి మేడిశెట్టి రాఘవ (70) మృతి చెందింది. స్థానిక ఉపాధి కూలీలు ఏపీవో వెంకటలక్ష్మి , తిప్పరాజుపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ వరలక్ష్మి చెప్పిన ప్రకారం తిప్పరాజుపాలెం గ్రామానికి చెందిన మేడిశెట్టి రాఘవ , భర్తతో కలిసి ఉపాధి పనులకు ఉపక్రమించింది ఈ క్రమంలో గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయిందని సహచర ఉపాధి కూలీలు పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మేడిశెట్టి రాఘవకు భర్త, ఇద్దరు కుమార్తెలు ,కుమారుడు ఉన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ముంపు ప్రాంతాల పరిశీలించిన...



- కాకినాడ మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

కాకినాడ నగరంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ముంపు ప్రాంతాలు ప్రధాన డ్రైనేజీలు నేలకొరిగిన వృక్షాల పరిస్థితిని కాకినాడ మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్య నారాయణ మంగళవారం సాయంత్రం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నగరంలో వర్షపు నీటి పారుదల పారిశుద్ధ్య నిర్వహణ అత్యవసర చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

కమిషనర్ తో పాటు సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. వెంకట్రావు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీ చరణ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కనకారావు లచ్చారావు తదితరులు పర్యటనలో పాల్గొన్నారు. మొదట నగరంలోని ఎన్ ఎఫ్ సి ఎల్ రోడ్ లో ఉన్న ప్రధాన డ్రైనేజీని పరిశీలించిన కమిషనర్ వర్షపు నీటి ప్రవాహం సజావుగా సాగుతున్న తీరును గమనించారు. డ్రైనేజీలలో ఎక్కడైనా అవరోధాలు ఉంటే వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం వెంకట్నగర్ ప్రాంతంలో భారీ వృక్షం నేలకొరిగి రహదారిపై పడిపోవడాన్ని గమనించిన కమిషనర్ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే సిబ్బందితో ఆ వృక్షాన్ని తొలగింపజేశారు. అలాగే మదర్ థెరిసా విగ్రహం సమీపంలోని కాలువలను పరిశీలించి, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ నగరంలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో ప్రధాన డ్రైనేజీలు, కాలువల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో నేలకొరిగిన వృక్షాలను గుర్తించి యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నామని రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు కొనసాగు తున్నాయని చెప్పారు . అలాగే నగరంలోని అన్ని డ్రైనేజీల్లో సిల్ట్ తొలగింపు కార్యక్రమం కొనసాగుతుందని పారిశుద్ధ్య సిబ్బంది, ఇంజినీరింగ్ విభాగం సమన్వయంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితులు ఎదురైతే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలని కమిషనర్ సూచించారు. నగరంలో వర్షాల కారణంగా తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు మున్సిపల్ యంత్రాంగం పూర్తిస్థాయి లో సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు

# జిల్లా శిశు సంక్షేమ శాఖలో కృత్రిమ మేధస్సు పెంచే విధంగా శిక్షణ

- జిల్లా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కే ఉమా.

**రంపచోడవరం (మనసులో మాట).- జూన్, 2 :**

పోలవరం జిల్లాలోని 12 మండలాల్లో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో కృత్రిమ మేధస్సు (ఎ ఐ) పెంచే విధంగా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేయడం జరిగిందని పోలవరం జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.ఉమా పేర్కొన్నారు.మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో డి యం అండ్ హెచ్ ఓ తో, పోలవరం జిల్లాలోని అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టులకు సంబంధించిన సిడిపిఓలతో,ఐసిడిఎస్ సూపర్వైజర్లతో, అంగన్వాడి టీచర్లతో కృత్రిమ మేధస్సు పెంచే విధంగా జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. ఉమా సమావేశం,శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లా



శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.ఉమా మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో బాల బాలికలకు కృత్రిమ మేధస్సు (ఎ ఐ) ఆధారిత స్క్రీనింగ్ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర శిశు అభివృద్ధి సేవల విభాగం ద్వారా కృత్రిమ మేధస్సు (ఎ ఐ)ఆధారిత స్క్రీనింగ్ విధానాలపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.పోలవరం జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య స్థితి, ఎదుగుదల,పోషకాహార ఎ ఐ ఆధారిత స్క్రీనింగ్ విధానం ద్వారా పిల్లల ఆరోగ్య పరిస్థితులను వేగంగా గుర్తించి, అవసరమైన చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. పోలవరం జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్ వారి ఆధ్వర్యంలో అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో అంగన్వాడి కేంద్రాలలోని 0 టు 6 సంవత్సరాల బాలబాలికల ఆరోగ్య సూచికల విశ్లేషణ,నివేదికల తయారీ అంశాలపై నిపుణులు ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందనీ ఆమె అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయడంలో ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని పీడీ తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది ఈ శిక్షణ ద్వారా పొందిన క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా వినియోగించాలని ఆమె అన్నారు. ప్రతి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో జూన్ ఐదో తారీకు నుండి పదో తారీకు వరకు మండల స్థాయిలో అంగన్వాడీ కార్యకర్తలకు కృత్రిమ మేధస్సు పెంచే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో డి అండ్ ఎంహెచ్ఓ పి సరిత, సిడిపిఓలు సుచరిత, మల్లిక,జయలక్ష్మి, అరుణ,క్రాంతి కుమారి అంగన్వాడి సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాతేరు చెరువును కాపాడండి

- బీజేపీ జిల్లా కార్యదర్శి స్వామి సూర్యకిరణ్

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**



రాజమహేంద్రవరం రూరల్ కాతేరు గ్రామంలో ఉన్న స్థానిక చెరువును కాపాడటానికి, పర్యావరణాన్ని సంరక్షించడానికి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి స్వామి సూర్యకిరణ్ జిల్లా అధికారులను కోరారు. గత రెండు దశాబ్దాలుగా ఈ చెరువులో పూడిక తీయకపోవడం వల్ల చెరువు పూర్తిగా పాడైపోయింది, గ్రామంలోని డ్రెయినేజీ మురుగు నీరు అంతా ఈ చెరువులో కలవటం వల్ల నీరు కలుషితమై భూగర్భ జలాలు కూడా అడుగంటిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారంలో భాగంగా చెరువులోకి మురుగు నీరు కలవకుండా తక్షణమే ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే చెరువులో పేరుకుపోయిన పూడికను తీయటం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని, ఇది వర్షపు నీరు భూమిలోకి ఇంకడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. చెరువు లోపలి భాగంలో శాస్త్రీయంగా ఇంకుడు గుంతలు లేదా రీఛార్జ్ షాఫ్ట్‌లను ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాల మట్టాన్ని పెంచవచ్చని, దీని వల్ల చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ బావులు, బోర్‌వెల్స్‌లో నీటి కొరత తప్పుతుందని వివరించారు. చెరువులోకి వచ్చే వర్షపు నీరు స్వచ్ఛంగా మారేందుకు వీలుగా లోపలికి వచ్చే మార్గాల్లో రాళ్లు, ఇసుకతో కూడిన బయోఫెన్సింగ్ లేదా సహజ వడపోత వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. దీనితో పాటు చెరువు గట్లను మట్టి, రాళ్లతో బలోపేతం చేయాలని, గట్టు ఒరిపిడి కాకుండా ఉండేందుకు రావి, మర్రి, వేప వంటి మొక్కలతో అదపుల పెంపకం చేపట్టి చెరువును సుందరీకరించాలని కోరారు. తమ అభ్యర్థనకు అధికారులు సానుకూలంగా స్పందించి, త్వరలోనే క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని స్వామి సూర్యకిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు యేసు, రాజమండ్రి రూరల్ ప్రధాన కార్యదర్శి కండెల్లి సురేష్, పోలింగ్ బూత్ అధ్యక్షుడు గడ్డం నరేష్ పాల్గొన్నారు.

# పోలమూరు లో కిశోరి వికాసం వేసవి కాలం శిక్షణ కార్యక్రమం

**అనపర్తి ( మనసులో మాట), జూన్ 2:**

అనపర్తి మండలం పోలమూరు గ్రామం మూలవీధి లో కిశోరి వికాసం వేసవి కాలం శిక్షణా కార్యక్రమం లో భాగంగా, కిశోరి బాలుర బాలికల (సఖి) "స్మార్ట్ ఫోన్ వినియోగం" అను అంశం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగం గా కిశోరి బాలురు, కిశోరి బాలికలకు స్మార్ట్ ఫోన్ వినియోగం వలన ఎన్నో లాభాలు ఉన్నప్పటికీ అవగాహన లేమి, అత్యుత్సాహం కారణంగా వ్యక్తిగత భద్రత మరియు ఆర్థిక భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు కిశోరి బాలికలు, కిశోరి బాలురు,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్ది చిత్ర నిర్మాత నివాసంలో ఘనంగా దత్తహోమం

- హైదరాబాద్‌లో పూజలు నిర్వహించిన పిఠాపురం దత్త ఉపాసకుడు

**పిఠాపురం (మనసులో మాట) జూన్ 2:**

రామ్ చరణ్ తేజ్, సానా బుచ్చిబాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'. ఈ చిత్ర నిర్మాత, వృద్ధి సినిమాస్ అధినేత కిలారు వెంకట సతీష్ నివాసంలో మంగళవారం దత్తాత్రేయ స్వామివారి ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో పిఠాపురం క్షేత్రానికి చెందిన దత్త ఉపాసకులు లక్ష్మీనారాయణ దత్త స్వామి ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. నిర్మాత కిలారు వెంకట సతీష్ చేతుల మీదుగా దత్తాత్రేయ స్వామివారికి పవిత్ర అభిషేకము, విశేష దత్త హోమం మహా పూర్ణాహుతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దత్త ఉపాసకుడు లక్ష్మీ నారాయణ దత్త స్వామి చిత్ర నిర్మాతకు పిఠాపురం క్షేత్ర మహత్యాన్ని వివరించారు. ఈ పూజా కార్యక్రమాలలో చలనచిత్ర రంగానికి చెందిన పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు ఎన్రోల్మెంటు నూరు శాతం ఉండాలి

- **కలెక్టర్ దినేష్ కుమార్**

**రంపచోడవరం (మనసులో మాట),జూన్ 2:-**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును ఎన్రోల్మెంట్ 100 శాతం పెంచడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో జిల్లాలోని ఏటిడబ్ల్యూఓతో, ప్రధానోపాధ్యాయులతో,మండల విద్యాశాఖ అధికారులతో,జిల్లా విద్యాశాఖ అధికారితో,గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తో,ఏజెన్సీ విద్యాశాఖ అధికారితో బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలలో జాయిన్ చేసే విధంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ**

ప్రభుత్వ పాఠశాలల్లో నూటికి నూరు శాతం విద్యార్థుల నమోదును సాధించాలనీ ఆయన తెలిపారు.

ప్రధానోపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాలనీ ఆయన అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును ఎన్రోల్మెంట్ పెంచడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన అన్నారు.బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు.

ఇంటింటి సర్వే ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది గ్రామాల్లో, వార్డుల్లో ఇంటింటికీ తిరిగి సర్వే చేపట్టాలనీ బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలనీ ఆయన అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్‌లు, మధ్యాహ్న భోజన పథకం మరియు ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ విద్యా విధానం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అదేవిదంగా హెచ్ఎంలు,ఏటి డబ్ల్యూ ఓ,ఉపాధ్యాయులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రతీ పాఠశాలలో వందకి వంద శాతం ఎన్రోల్మెంట్ చెయ్యాలని ఆయన అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందనీ ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి,ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లు పెంచాలనీ ఆయన అన్నారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవనీ కలెక్టర్ అన్నారు.ప్రైవేట్ పాఠశాలలలో చదువుచున్న విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించేలా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.పోలవరం జిల్లాలోని ఒక్కొక్క స్కూలుకు సంబంధించిన ఎన్రోల్మెంట్ కమిటీ, మండల కమిటీ,జిల్లా స్థాయి కమిటీలు వచ్చే జూన్ 12 నాటికి టార్గెట్ ప్రకారం బడి బయట ఉన్న పిల్లలకు ఒకటో తరగతి పిల్లలను స్కూల్లో జాయిన్ చేయడం అదే విధంగా ఒకటవ తరగతి నుండి పదో తరగతి వరకు ట్రాన్సిషన్ తప్పకుండా పక్కాగా నిర్వహించి ఆయా వివరాలు ఎప్పటికప్పుడు నివేదికల సమర్పించాలని ఆయన అన్నారు. జూన్ 5వ తారీఖున గ్రీన్ ఛానల్ ప్రోగ్రాం ప్రారంభించడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి పాఠశాలలో పర్యావరణాన్ని పెంచే విధంగా మొక్కలు పెంచే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి ఆశ్రమ పాఠశాలలో పొడి చెత్త తడి చెత్త వేరువేరు ఏర్పాటుచేసి అక్కడ తయారైన ఎరువులను అదేవిధంగా ఆరో ప్లాంట్ ద్వారా వచ్చిన నీటిని ఆశ్రమ పాఠశాలల ప్రాంగణాలలో కూరగాయలు వివిధ రకాలైన మొక్కలు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. బడి పిలుస్తుంది ప్రోగ్రాంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలలోని ఐదు సంవత్సరాల పైబడిన బాలబాలికలను దగ్గర్లో ఉన్న పాఠశాలలలో జాయినింగ్ చేయాలని ఆయన అన్నారు.ప్రతి ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో పచ్చదనంతో నింపడం విద్యార్థులలో పర్యావరణంపై అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ గ్రీన్ ఛానల్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. విద్యార్థి దశ నుండి ప్రకృతిని ప్రేమించడం, మొక్కలను నాటడం అలవాటు చేసుకునే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయులందరికీ స్కూల్ వివరాలు ఎప్పటికప్పుడు పొందుపరిచే విధంగా ఒక గ్రూపును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శ్రీరామమూర్తి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య,సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం. సత్యనారాయణమూర్తి, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు,సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు జల్లి శంభుడు, కృష్ణమోహన్, సూపర్డెంట్ బి.కిషోర్ మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న ఎండలు రీత్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **ప్రభుత్వ వైద్యాధికారి మహేష్ రెడ్డి**

**రంపచోడవరం (మనసులో మాట ) జూన్ 2 పోలవరం జిల్లా**



ఏజెన్సీ ప్రాంతాల్లో పెరుగుతున్న ఎండలు రీత్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అడ్డతీగల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మహేష్ రెడ్డి పలు సూచనలు చేశారు.

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు,తీవ్రమైన ఎండల దృష్ట్యా ఏజెన్సీ ప్రాంత ప్రజలు తీవ్ర అప్రమత్తంగా ఉండాలని, ఎండ తీవ్రతకు తోడు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు పెరుగుతున్నాయని అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఎండల తీవ్రత నుండి రోగులకు, వారి సహాయకులకు ఉపశమనం కలిగించేందుకు ప్రత్యేకంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతీ ఒక్కరికీ చల్లని మజ్జిగను పంపిణీ చేస్తూ, ఎండ దెబ్బ (వడదెబ్బ) తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కౌన్సిలర్ నారే వాసు అవగాహన కల్పించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు మద్యం సేవించడం వల్ల శరీరం త్వరగా డీహైడ్రేషన్‌కు గురవుతుంది అని దీనికి తోడు ఏజెన్సీ రోడ్లపై మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని డాక్టర్ ప్రసన్న దేవి అన్నారు. కాబట్టి ప్రయాణాల్లో మద్యం సేవించడాన్ని పూర్తిగా నివారించాలి అని ఎండ తీవ్రతకు జాగ్రత్తలు పాటించాలి అని, ముఖ్యం గా మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప వృద్ధులు, గర్భిణీలు, పిల్లలు బయటకు రాకూడదు అని,బయటకు వెళ్లేటప్పుడు తలకు టోపీ లేదా గుడ్డను ధరించాలి అని ,గొడుగు తప్పనిసరిగా వాడాలి. ఓఆర్ఎస్ (ORS) లవణాల నీరు, మజ్జిగ, కొబ్బరిబొండాలు, నిమ్మరసం వంటి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి అని డాక్టర్ మహేష్ రెడ్డి అన్నారు.ఎవరికైనా విపరీతమైన జ్వరం, స్పృహతప్పడం, వాంతులు వంటి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే సమీపంలోని అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తే వైద్య సహాయం సకాలంలో అందుతుంది అని వైద్యాధికారులు కోరారు.ఈ కార్యక్రమం లో పోలీసులు అందిస్తున్న సూచనలు, తుచ తప్పక పాటించాలి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ స్టాఫ్ ఇతరులు పాల్గొన్నారు.

# కాకినాడ నగర పాలక సంస్థకు ఐ ఎస్ ఓ అవార్డు

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**



నాణ్యమైన పరిపాలన ప్రజా సేవలు పర్యావరణ పరిరక్షణలో ప్రతిభ కనబరిచిన కాకినాడ నగర పాలక సంస్థ (కేఎంసీ)కి ప్రతిష్ఠాత్మకమైన ఐ ఎస్ ఓ ధృవీకరణ పత్రాలు లభించాయి. హెచ్.వై.ఎమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ గుర్తింపును అందించింది. ఈ నేపథ్యంలో మంగళవారం ఐ.ఎస్.ఓ ప్రతినిధి కాకినాడ నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ధృవీకరణ పత్రాలను స్వీకరించారు. పౌర సేవల అందజేత పట్టణ ప్రణాళిక ప్రజారోగ్య నిర్వహణ స్థానిక నిబంధనల అమలు అలాగే పర్యావరణ హిత విధానాలు అమలులో కాకినాడ నగరపాలక సంస్థ చేస్తున్న కృషికి ఈ గుర్తింపు లభించిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ అధికారులు సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

ఈ ధృవీకరణలు 2026 జూన్ 2 నుంచి 2027 జూన్ 2 వరకు చెల్లుబాటులో ఉంటుందని కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ తెలిపారు. ఈ విజయానికి అధికారులు ఉద్యోగులు పారిశుధ్య కార్మికులు ఇంజనీర్లు ఆరోగ్య శాఖ సిబ్బంది సమిష్టి కృషే కారణమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు కాకినాడ నగరపాలక సంస్థ పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనప కమిషనర్ కె.టీ సుధాకర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటరావు, ఎంహెచ్వో డా. పృధ్వి చరణ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వేలేరుపాడు అగ్నిప్రమాదంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దిగ్భ్రాంతి



- **అగ్నిప్రమాద ఘటనపై అనుమానాలు**

**ఏలూరు, జూన్ 02(మనసులో మాట)**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం వేలేరుపాడులో మంగళవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి చెందడం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పూరిల్లు దగ్ధం అయిన ఘటనలో వలగాని సావిత్రి, సిగ పూలమ్మ అనే ఇద్దరు మహిళలు సజీవదహనమై మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. అగ్నిప్రమాదంలో వలగాని సావిత్రి ఇల్లుతో పాటు పక్కనే ఉన్న మరో ఇల్లు పూర్తిగా దగ్ధమవడం దురదృష్టకరమన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున తక్షణ సహాయం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు.

ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారుల ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేసిన ఎంపీ, ప్రమాద స్థలానికి వెళ్లిన కుక్కునూరు సీఐ రమేష్ తో ఫోన్ లో మాట్లాడారు. అగ్నిప్రమాద ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తూ కొంతమంది స్థానికులు తనకు ఫోన్ చేసిన విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ ప్రమాద కారణాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే క్లూస్ టీమ్ ను రప్పిస్తున్నట్లు, ఏదైనా కుట్ర కోణం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు ఎంపీకి వివరించారు.

## లక్ష్మీ నరసాపురంలో ఉచిత వైద్య శిబిరం



**అనపర్తి( మనసులో మాట), జూన్ 2:**

అనపర్తి మండలం లక్ష్మీ నరసాపురం గ్రామం లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో, ఉచిత వైద్య శిబిరాన్ని రమాదేవి హాస్పిటల్ అధినేత, డాక్టర్ రమాదేవి ఏర్పాటు చేసిన తమ హాస్పిటల్ సిబ్బందితో పాటు పాల్గొని, ఉచిత పరీక్షల తో పాటు మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా విచ్చేసిన తూర్పుగోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర అనపర్తి మండల కూటమి నాయకులు,లక్ష్మీ నరసాపురం గ్రామ కూటమి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో అడ్డూ అదుపూలేని మట్టి తవ్వకాలు

- **సీపీఐ ఆగ్రహం**
- **అధికారులు స్పందించకుంటే పోరాటానికి సిద్ధమని హెచ్చరిక**



**పిఠాపురం,(మనసులో మాట) జూన్ 2:**

పిఠాపురం నియోజకవర్గంలో మట్టి, గ్రావెల్ తవ్వకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని, దీనిపై నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు పొంతన లేని సమాధానాలు ఇస్తూ తప్పించుకుంటున్నారని సీపీఐ, దళిత ప్రజాసంఘాల నాయకులు మంగళవారం పత్రికా సమావేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాపర్తి చెరువులో ఇప్పటికే మూడు దఫాలుగా పరిమితికి మించి నిబంధనలకు విరుద్ధంగా అధిక లోతు తవ్వకాలు జరిపారని విమర్శించారు.మట్టిని ఇంత భారీగా తవ్వడం వల్ల చుట్టుపక్కల పంట పొలాలకు సాగునీరు అందే అవకాశం దెబ్బతింటుందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులో నిబంధనల కంటే ఎక్కువ లోతుగా తవ్వడం వల్ల పశువులు, గ్రామ ప్రజలు పొరపాటున పడితే ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు.ఇంత విచ్చలవిడిగా మట్టి మాఫియా సాగుతున్నా.. ఫిర్యాదులు చేసినా అధికారులు తమ పరిధి కాదంటూ పెడచెవిన పెడుతున్నారని, దీనివల్ల అక్రమార్కులు మరింత యథేచ్ఛగా రెచ్చిపోతున్నారని మండిపడ్డారు.

**పవన్ కళ్యాణ్ మాటలను కూడా లెక్క చేయడం లేదు**

మట్టి తవ్వకాలను పూర్తిగా నిలిపివేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టంగా చెబుతున్నప్పటికీ, అక్రమార్కులు ఆయన మాటలను కూడా లెక్క చేయకుండా రాత్రిబవళ్లు మట్టిని తరలిస్తున్నారని నాయకులు ఆరోపించారు. రాపర్తి చెరువులో తవ్వకాలకు అసలు ఎంత లోతు వరకు పర్మిషన్ ఇచ్చారో అధికారులు బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. ఈ మట్టి అక్రమ రవాణా ద్వారా వచ్చే కోట్లాది రూపాయల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు వెళ్తుందా లేక స్థానిక నాయకుల జేబుల్లోకి వెళ్తుందా అని నిలదీశారు.తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి రాపర్తి చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ మట్టి తోలకాలను నిలిపివేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజాపోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఖండవల్లి సుబ్బారావు, రజాల నాగేశ్వరరావు, మోర్తా నాగేశ్వరరావు ఇతర ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సేవలు





- **బాల్య దశ అభివృద్ధి పై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం**
- **మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి సిహెచ్ లక్ష్మి**

**కాకినాడ (మనసులో మాట) జూన్ 2**

జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఐసీడీఎస్ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని సేవలలో వినియోగించే దిశగా "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎనేబుల్డ్ అండ్ ఎర్లీ చైల్డ్ హుడ్" అంశంపై ఒక రోజు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లోని వివేకానంద హాలులో నిర్వహించడమైనదని జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్. లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టుల సీడీపీఓలు, సూపర్వైజర్లు లైన్ డిపార్ట్మెంట్ అయినటువంటి వైద్య ఆరోగ్య శాఖ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏ ఐ సాంకేతికతను వివిధ రంగాలలో విస్తృతంగా వినియోగిస్తున్న నేపథ్యంలో చిన్నారుల సమగ్ర అభివృద్ధి, పోషకాహార స్థితి పర్యవేక్షణ, ముందస్తు గుర్తింపు సేవలు, డేటా విశ్లేషణ, సేవల పర్యవేక్షణ ఫలితాల మెరుగుదలలో ఏ ఐ వినియోగంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.అదేవిధంగా చిన్నారుల మేధో, శారీరక, సామాజిక మరియు భావోద్వేగ వికాసానికి సంబంధించిన ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ డెవలప్మెంట్ అంశాలపై నిపుణులు శిక్షణ అందించారు

# జూన్ 6న పిఠాపురంలో మెగా జాబ్ మేళా



**పిఠాపురం, (మనసులో మాట) జూన్ 2:**

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూన్ 6వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు పిఠాపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పాడా పీడీ శివరామ్ ప్రసాద్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ మేళాలో సుమారు 30 ప్రముఖ ప్రైవేట్ సంస్థలు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. పదవ తరగతి (ఐటీఐ) నుండి ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, బీటెక్ మరియు పీజీ పూర్తి చేసిన 18 నుండి 35 ఏళ్ల లోపు నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు పోస్టర్ లోని క్యూఆర్ కోడ్ ద్వారా "నైపుణ్యం" పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 8500885866, 9440756250 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని అధికారులు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**తాడేపల్లిగూడెం (మనసులో మాట) జూన్ 2 :**

తాడేపల్లిగూడెం మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన మందాల గోవింద రాజు ఇటీవల ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోవిందరాజుకు ఉన్నత వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంజూరైన రూ.2,04,452 లు LOC చెక్కును మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మిక బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ పరిధిలో లేని వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నేరుగా రోగులకు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ పరిమి రవికుమార్, టీడీపీ నాయకుడు శనగన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో భారీ వర్షం!



- **రహదారులు జలమయం**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), జూన్ 2:**

కేరళలో ప్రారంభమైన రుతుపవనాల ఎఫెక్ట్ తూర్పు గోదావరి జిల్లాలో స్పష్టంగా కనిపించింది. మంగళవారం రాత్రి ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. భారీ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం. తొలుత చిన్నపాటి జల్లులు మాదిరిగా ప్రారంభమై మెల్ల మెల్లగా ఎక్కువై కుంభ వృష్టిగా మారింది. మంగళవారం సాయంత్రం వరకూ భారీ వడగాల్పులు, తారెత్తిన ఎండతో ప్రజలు అల్లల్లాడిపోయారు. రాత్రి ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని చల్లని గాలి వీచడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కొద్ది సేపటికే ఎడతెరిపిలేని వర్షం కురవడంతో ఉపశమనం పొందారు. అయితే నగరంలోని పలు ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. ఒకవైపు రహదారుల నిర్మాణ పనులు కారణంగా ఎక్కడికక్కడ బారికేడ్స్ ఏర్పాటు చేయటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడాల్సి వచ్చింది. స్థానిక తాడితోట జంక్షన్ నుండి తూర్పు రైల్వే స్టేషను మీదుగా హుకుంపేట వెళ్ళే వారు..మోరంపూడి హైవే మీదుగా తిరిగి వెళ్ళాల్సిన పరిస్థితి. దీంతో వర్షంలో తడిసి ముద్దవుతూనే తమ వాహనాలపై ప్రయాణం కొనసాగించారు. మొత్తంపై మంగళవారం రాత్రి పది గంటల సమయంలో కురిసిన వర్షాన్ని జిల్లా వాసులు ఆస్వాదించారు.

## గోదావరి పుష్కరాల కొరకు రాష్ట్ర ఉన్నత అధికారులు మంజూరు చేస్తున్న పనుల వివరాలను సమర్పించండి



**ఏలూరు, జూన్, 2(మనసులో మాట)**

రానున్న గోదావరి పుష్కరాలకు జిల్లాలోని వివిధ శాఖలు చేపట్టే పనులకు సంబందించి సంబంధిత శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులు మంజూరు చేసిన పనుల వివరాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాల సందర్భంగా ఏలూరు జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాలలో చేపట్టే పనుల ప్రతిపాదనలపై మంగళవారం అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలకు జిల్లాలో గోదావరి పరివాహక ప్రాంతంలోని స్నాన ఘట్టాలు, నది గట్లు పటిష్టం వంటి పనులతో పాటు విద్యుత్, రోడ్లు, పర్యాటకం, దేవాదాయ, ప్రజా రవాణా వ్యవస్థ, తదితర శాఖలకు సంబంధిత ఆయా శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులకు సమర్పించిన ప్రతిపాదనలలో ఆయా శాఖలు మంజూరు చేసిన పనులు, నిధులకు సంబందించిన సమాచారాన్ని వెంటనే సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## కంబాల సహకారంతో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ





**గోకవరం (మనసులో మాట), జూన ె2 :**

విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ1 కంబాల శ్రీనివాసరావు సహకారంతో గోకవరం, వీర్లంకపల్లి, ఫజుల్లాబాద్ వెళ్లే రహదారిలోని ఉపాధి కూలీలకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది మంగళవారం మజ్జిగ పంపిణీ చేశారు. ప్రస్తుత ఎండలు విపరీతంగా మండుతున్న తరుణంలో ఉపాధి కూలీలకు దాహార్తి తీర్చడానికి కంబాల శ్రీనివాసరావు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయన అదుబాటులో లేక పోవడంతో ఆయన తరుపున రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వర రావు, తుమ్మల బుజ్జి, పదిలం చక్రా రావు, రాజు, నెల్లి శ్రీను, గౌతమ్, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కంబాల సీఎండీ కార్యాలయం వద్ద దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జయంతి వేడుకలు



**గోకవరం (మనసులో మాట), జూన ె2 :**

మండల కేంద్రం గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ1 కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు చీరాల పేరలా ఉద్యమం ద్వారా ఆంగ్లేయులను గడగడలాడించిన ఆంధ్రరత్న శ్రీ దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జయంతి వేడుకలను రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, బత్తిన వీరాంజనేయులు, ఆనం చెల్లారావు, గౌతమ్, ఆదం మణికంఠ, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రంపయర్రంపాలెంలో పారిశుధ్యం అస్తవ్యస్తం

- **తక్షణమే చర్యలు చేపట్టాలని జనసేన లీడర్ డిమాండ్**

**గోకవరం (మనసులో మాట), జూన ె2 :**

గోకవరం మండలంలో పారిశుధ్య పనులు పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గత రెండు వారాలుగా చెత్త సేకరణ జరగక వీధులన్నీ చెత్తకుప్పలుగా మారాయ్యని జనసేన లీడర్ నవ నాసి విష్ణు ఆరోపించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. గ్రామంలో ప్రత్యేకంగా శుభ్రత పాటించాలని పంచాయతీ సిబ్బందికి ఎప్పుడు సూచనలు ఇస్తూనే ఉంటారని, అలాంటిది పంచాయతీ వ్యవస్థ దారుణంగా తయారయిందన్నారు. మండలంలోని రంపయర్రంపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో సిబ్బంది కొరత, వాహనాల రిపేర్ సాకుతో ఇంటింటికీ చెత్త సేకరణ నిలిచిపోయిందన్నారు. దీంతో దుర్వాసనతో పాటు ఈగలు, దోమల బెడద పెరిగిందని ప్రజలు అనారోగ్యాల పాలై ఆసుపత్రులకు వెళ్తున్నారన్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించాలని, పారిశుధ్య పనులు గాలికి వదిలేస్తే అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. 48 గంటల్లో చెత్త తొలగించాలని జనసేన లీడర్ నవ నాసి విష్ణు అధికారులను డిమాండ్ చేశారు. దీనిపై మండల అధికారులు. స్పందించి తక్షణమే పరిశుధ్య పనులు చేపట్టాలని ఆయన కోరారు


SRI KANCHERLA ATCHUTA RAO
PROUDLY PRESENTS
SSLS CREATIONS
Coming soon
Yadha Kumar's
- VICTORY OVER ENEMIES
PRODUCER K. UPENDRA
DIRECTOR YADHA KUMAR
CO PRODUCERS K SUBBA LAKSHMI, K SUNITHA
GUNA SEKHARAN RAGHU KUNCHE SHYAM KUMAR .P PRASADULA MADHU BABU DRAGON PRAKASH LOOKS RAJSEKHAR
UTTAR KUMAR CHANDU RAMESH SURYANARAYANA TRINADH BABU K. JANARDHAN SURYA CHANDRA RAMANA PUSHYAMI SURYA PRAKASH RAO
SFX

KANCHARLA

# మనసులో మాట

## రాయలసీమ

చిత్తూరు | అన్నమయ్య | అనంతపురం
కర్నూలు | కడప | నెల్లూరు

బుధవారం 3 జూన్ 2026 పేజీలు 16


# జిల్లాలో 31 మామిడి గుజ్జు పరిశ్రమలు ఉన్నాయి



## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు, జూన్ 02, (మనసులో మాట) : -**

జిల్లాలో 31 మామిడి గుజ్జు పరిశ్రమలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు.మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 31 మామిడి గుజ్జు పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. ఈ మామిడి సీజన్ లో రైతుల నుండి గుజ్జు పరిశ్రమల వారు ..మిగతా 2లో




# రైల్వే, హైవే ప్రాజెక్టులపై వేగం పెంచాలి

- రెవెన్యూ పీ.జీ.ఆర్.ఎస్, రిసర్వే, 22A నిషేధిత జాబితా కేసులను మొదటి ప్రాధాన్యత తో పరిష్కారం చూపాలి
- జిల్లా కలెక్టర్ డా,, ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)జూన్ 02:**

రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను,భూ సమస్యలు, రెవెన్యూ పీ.జీ.ఆర్.ఎస్, రిసర్వే, 22A నిషేధిత జాబితా కేసుల పరిష్కారం, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలీకరణ, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, త్వరితగతిన పూర్తి చేయాలని,రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ 2, ఎల్ జి ఫేస్2, కొల్లాడం, ఇరుగుళం, ..మిగతా 6లో



# రాప్తాడు, ధర్మవరం అభివృద్ధి పనులపై సీఎంకు వినతి

- ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిసిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- పేరూరు ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి
- హంద్రీనీవా పీఏబీఆర్ కాలువల అనుసంధానంపై మరోసారి సీఎం దృష్టికి

**ధర్మవరం 02 (మనసులో మాట):**

రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని కీలక అభివృద్ధి పనులు, సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. ఉదయం ఎస్ఐఆర్ పై సీఎం చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో వీరు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రితో సచివాలయంలో వారు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇందులో ప్రధానంగా జీడిపల్లి పేరూరు రిజర్వాయర్ కాలువ కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం గురించి ప్రస్తావించారు. పరిటాల రవీంద్ర సాగునీటి పథకానికి 2018 లోనే భూసేకరణ చేశారని అయితే ..మిగతా2లో



# కార్యకర్తల బలోపేతానికి విస్తృత చర్చ...

2

- నేదురుమల్లితో తిరుపతి ఎంపీ భేటీ

# హనుమంత వాహనంపై కల్యాణ వేంకటేశ్వరుని అభయహస్తం



- భక్తి, శక్తి, శరణాగతికి ప్రతీకగా దివ్యమంగళ విహారం
- చెక్కభజనలు, కోలాటాలతో మారుమోగిన నారాయణవనం
- గోవింద నామస్మరణతో పరవశించిన భక్తజనం

10

# గిరిజన కాలనీలో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు



**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) జూన్ 02:**
ఉమ్మడి నెల్లూరు జిల్లా వాకాడు,చిట్టమూరు మండలాల్లోని గిరిజన కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న గర్భిణీ స్త్రీలకు మంగళవారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. కోట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వాకాడు మండలం కొండూరు పంచాయతీ పరిధిలో ఉన్న బూడిదల వాగు గిరిజన కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు నిర్వహించి గర్భవతులకు సారె చీర గాజులు పసుపు కుంకుమ పూలు పండ్లు స్వీటు హిందూ సాంప్రదాయ బద్ధంగా సామూహిక శ్రీమంతం నిర్వహించారు. అదేవిధంగా కిశోర బాలికలకు పౌష్టికాహారాన్ని అందజేసి, వేసవి వడగాలిపులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్త చరిగా హోమియో మందులను పంపిణీ చేశారు. బూడిదల వాగు గిరిజన కాలనీలో కిశోర బాలికలకు పౌష్టికాహారాన్ని అందజేయడమే కాక వేసవి కాలులకు వడదెబ్బకు గురి కాకుండా హోమియో మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి అంగన్వాడీ సిబ్బంది విజయమ్మ అరుణమ్మ గర్భవతులు కిశోర బాలికలు అంగనవాడి పరిధిలోని చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీపై వైసీపీది రాజకీయ కుట్ర: టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి ధ్వజం

**రైల్వే కోడూరు జూన్ 2 మనసులో మాట:**
రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా జరిగిన మెగా డీఎస్సీ ప్రక్రియపై వైకాపా నాయకులు బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని, డీఎస్సీ మీద ఆ పార్టీ నేతలు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య (టీఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బి. జగదీశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల తగ్లక్ పాలనలో ఒక్కటంటే ఒక్క మెగా డీఎస్సీ ఇవ్వకుండా, జాబ్ క్యాలెండర్ అంటూ అబద్ధపు ప్రచారాలతో నిరుద్యోగ యువతను నట్టేట ముంచిన వైకాపా నాయకులకు ఈరోజు డీఎస్సీ నియామకాల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీపైనే మొదటి సంతకం చేశారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది నిరుద్యోగులకు కేవలం 148 రోజుల్లోనే రికార్డు స్థాయిలో నియామకాలు పూర్తి చేసినట్లు వెల్లడించారు. అభ్యర్థులంతా ఎంపికై,



నియామక పత్రాలు అందుకుని, ప్రస్తుతం ఆనందంగా పాఠశాలల్లో ఉద్యోగాలు చేసుకుంటుంటే.. కడపలో వైసీపీ నేతలు రవీంద్రనాథ్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ఆదిత్య రెడ్డి దొంగ ధర్నాలు, రాజకీయ డ్రామాలకు తెరలేపడం దుర్మార్గమన్నారు. ఈ మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి జగన్ రెడ్డి అండ్ కో సానుభూతిపరులతో ఏకంగా 241 కోర్టు కేసులు వేయించినా, కూటమి ప్రభుత్వం ఎక్కడా చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా పూర్తి చట్టబద్ధంగా, పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేసిందని స్పష్టం చేశారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సంస్థ టీసీఎస్ అయాన్ ద్వారా కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సిబిటి) విధానంలో, కట్టుదిట్టమైన నిఘా మధ్య ఈ పరీక్షలు జరిగాయి కాబట్టే న్యాయస్థానాలు కూడా ఎక్కడా నియామకాలను అడ్డుకోలేదని వివరించారు. మెరిట్ లిస్టులు, ర్యాంకులు, క్యాస్ట్ కేటగిరీలతో సహా పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచి, ఎస్సీ వర్గీకరణ, మహిళా, దివ్యాంగుల రిజర్వేషన్లను పక్కాగా అమలు చేస్తుంటే.. తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి నిరుద్యోగ యువత పేరుతో మళ్లీ తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఇప్పటికైనా నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకోవడం, ఉపాధ్యాయులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని హితవు పలికారు. జగన్ రెడ్డి డైరెక్ట్ చేసిన ఈ దొంగ ధర్నాల వెనుక ఉన్న కుట్రలను యువత గమనిస్తూనే ఉన్నారని, గత అక్రమాలను, అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే ఈ ద్రావిడ ప్రాణాయామాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇందులో నిరుద్యోగులపై ఉన్న ప్రేమ సున్నా అని, వైసీపీ ఆడుతున్న రాజకీయ వేషాలకు బద్వేల్ నియోజకవర్గ యువతతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులంతా కలిసి రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని జగదీశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సాయి షణ్ముఖ సత్తా

- **జేఈఈ- అడ్వాన్స్డ్ పరీక్షలలో ఉత్తమ ర్యాంకు సాధించిన మదర్ తెరిసా జూనియర్ కళాశాల విద్యార్థి సాయి షణ్ముఖ**



**పలమనేరు జూన్ 2 (మనసులో మాట) :**
గత మే నెలలో జరిగిన జేఈఈ అడ్వాన్స్ పరీక్షలలో పలమనేరులోని మదర్ తెరిసా జూనియర్ కళాశాల విద్యార్థి ఎంపీసీ గ్రూపుకు చెందిన కె.ఆర్ సాయి షణ్ముఖ జాతీయస్థాయిలో అనగా ఆల్ ఇండియా ర్యాంక్ 6139 సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. ఉత్తమ ర్యాంకును సాధించిన ఈ విద్యార్థిని వీరి తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి, అధ్యాపక బృందానికి కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు తో పాటు చైర్మన్ ఎం ఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి, ఇతర అధ్యాపకులు అభినందించారు.

# డాక్టర్ రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన నాగార్జున రెడ్డి

**బద్వేలు, మనసులో మాట, జూన్ 2:**
నియోజకవర్గంలోని పోరుమామిళ్ల మండలం పోరుమామిళ్ల గ్రామంలోని ప్రముఖ డాక్టర్ గంటా రాజశేఖర్ తండ్రి గంటా రామయ్య నిన్నటి రోజు తిరుపతి ఆసుపత్రిలో చనిపోవడం జరిగింది. మంగళవారం పోరుమామిళ్లలోని వారి ఇంటికి తీసుకొచ్చిన విషయం తెలిసిన వెంటనే మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి వారి ఇంటికి వెళ్లి రామయ్య పార్థిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఆ తర్వాత డాక్టర్ రాజశేఖర్ వారి కుటుంబ సభ్యులను



పరామర్శించడం జరిగింది వారి వెంట వైసీపీ నాయకులు రాళ్లపల్లి నరసింహులు. జె.కె. ఇతరులు ఉన్నారు.

# గంగన్నపాలెంలో గ్రామసభ.. అధికారుల తీరుపై రైతుల నిరసన!

**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) జూన్ 02:**
79 ఏళ్ల స్వతంత్ర భారతంలో కూడా సామాన్యుడి గొంతుకకు విలువ లేదా? అంటే, మంగళవారం వాకాడు మండలం గంగన్నపాలెం గ్రామంలో జరిగిన గ్రామసభ దృశ్యాలు చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. గత ఏడాది జరిగిన రీసర్వేలో చోటుచేసుకున్న తప్పిదాలను సరిదిద్దుతామంటూ 'గ్రామసభ' పేరుతో పిలుపునిచ్చిన రెవెన్యూ అధికారుల తీరు, ఇప్పుడు గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**తెలియని సమాచారం.. కూలి పనుల్లో రైతులు**

గ్రామసభ నిర్వహణపై అధికారులు ప్రదర్శించిన అత్యుత్సాహం, రైతుల పాలిట శాపంగా మారింది. ఉదయం 7 గంటలకు సభ ఉంటుందని హడావిడిగా సమాచారం అందించడం వల్ల, నిత్యం జీవనోపాధి కోసం పనులకు వెళ్లే పేద రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. "సమాచారం ముందుగా అంది ఉంటే మా పనులు మానుకుని వచ్చేవారమే కదా! మా కడుపు నింపుకోవడానికి నారు మళ్ళకు, కూలి పనులకు వెళ్ళిపోయాము. ఇలా ఆఖరి నిమిషంలో చెబితే మేమేం చేయాలి?" అంటూ పలువురు రైతులు ఫోన్ల ద్వారా తమ ఆవేదనను





వ్యక్తం చేశారు.

**10 గంటల సభ.. 11 దాటినా రాని అధికారులు!**

సభ ఉంటుందని నమ్మి, తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశతో ఉదయం 10 గంటల నుంచే పాడి రైతులు అక్కడ వేచి చూశారు. గంటలు గడుస్తున్నా అధికారుల జాడ లేదు. ఎండలో నిలబడి, "మా సమస్యలు మా బతుకులు ఇంతేనా? అధికారుల కోసం మేమెంత కాలం నిరీక్షించాలి?" అని ప్రశ్నిస్తున్న తీరు, వారి నిస్సహాయతను కళ్లకు కట్టింది.

**దళితులకు ఆమడ దూరంలో.. అధికారుల వివక్ష?**

గంగన్నపాలెం గ్రామంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నది పేద రైతులు మరియు దళితులే. వీరిలో చాలా మందికి ఉన్నది ఎకరా, రెండు ఎకరాల భూమి మాత్రమే. సభను వారికే ప్రాధాన్యత ఇచ్చేలా దళితవాడలోనో లేదా గ్రామ పాఠశాల వద్దనో నిర్వహించాల్సింది పోయి, దళితులకు ఏమాత్రం అందుబాటులో లేని చోట, ప్రతిసారి కేవలం పెద్ద రైతుల ఇళ్ల చుట్టూ నిర్వహించడం వెనుక ఆంతర్యం ఏమిటి? అని గ్రామస్తులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. స్వతంత్రం వచ్చి 79 ఏళ్లు దాటినా, నేటికీ సామాజిక వివక్ష గ్రామసభల్లో కూడా కొనసాగుతుండటం దారుణమని వారు మండిపడుతున్నారు.

**అధికారుల తీరుపై ఆవేదనతో నిరసన:**

గ్రామస్తుల సమస్యలను తెలుసుకోవాల్సిన అధికారులే, ప్రజలను ఇబ్బందులకు గురిచేయడంపై ఉన్నతాధికారులు స్పందించాలని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని గంగన్నపాలెం రైతులు కోరుతున్నారు. ప్రజల సమయాన్ని, సమస్యలను గౌరవించని ఇటువంటి 'గ్రామ సభలు' ఎవరి కోసం అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

# కడప జిల్లా ఖాకీ వ్యవస్థలోనే గంజాయి కలకలం

- హోంగార్డు సహా ఇద్దరి అరెస్ట్
- 2 కిలోల గంజాయి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన కడప అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ప్రకాష్ బాబు




**కడప జూన్ 2 (మనసులో మాట):**

గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతున్న తరుణంలోనే పోలీసు విభాగానికి చెందిన ఓ హోంగార్డు గంజాయి కేసులో పట్టుబడటం జిల్లాలో సంచలనంగా మారింది. చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి సుమారు రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ప్రకాష్‌బాబు వివరాలు వెల్లడించారు. కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, కడప ఇన్‌చార్జి డీఎస్పీ బి. బాలస్వామిరెడ్డి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ చేపట్టారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. . అరెస్టయిన వారిలో ప్రకాష్‌నగర్‌కు చెందిన కటిగండ్ల రమేష్‌బాబు (46), సీకే దిన్నె మండలం ఇందిరానగర్‌కు చెందిన చిలకల చాన్‌బాష (37) ఉన్నారు. వీరిలో రమేష్‌బాబు కడప కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చిన్నచౌక్ సీఐ బి. రామకృష్ణారెడ్డి, ఎస్ఐ టి. హరిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రకాష్‌నగర్ ప్రాంతంలో నిఘా ఉంచి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

**ఒడిశా నుంచి సరఫరా.. కడపలో విక్రయాలు:**

పోలీసుల విచారణలో కటిగండ్ల రమేష్‌బాబు ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని ఏనుగ గూడ గ్రామానికి చెందిన నగేష్ అనే వ్యక్తి వద్ద నుంచి తక్కువ ధరకే గంజాయి కొనుగోలు చేసి కడపకు తీసుకొచ్చినట్లు వెల్లడైంది. అనంతరం స్థానికంగా చిలకల చాన్‌బాష, అతని భార్య సుబ్బమ్మ అలియాస్ ప్యారి, కొర్రపాటి రమేష్ అలియాస్ రమేష్‌తో పాటు మరికొందరికి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో మరెవరి ప్రమేయం ఉందనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. గంజాయి విక్రయాలు, కొనుగోళ్లు, అక్రమ రవాణాపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాల వ్యాపారంలో పాల్గొనే వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేసి నగర బహిష్కరణ వంటి చర్యలు కూడా చేపడతామని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కేసును ఛేదించి గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన చిన్నచౌక్ సీఐ బి. రామకృష్ణారెడ్డి, ఎస్ఐ టి. హరిప్రసాద్, ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి, పోలీసు సిబ్బంది వేణు, శివకుమార్, ప్రదీప్‌కుమార్, సుధాకర్ యాదవ్, మాధవరెడ్డి, నాగరాజు, నార్కోటిక్ బృంద సభ్యులు బాషా, ఇస్మాయిల్ తదితరులను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అభినందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్. సుధాకర్, కడప ఇన్‌చార్జి డీఎస్పీ బాలస్వామిరెడ్డి, కడప చిన్నచౌక్ సీఐ బి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు

# సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో




**పలమనేరు జూన్ 2( మనసులో మాట) :**

గంగవరం మండల పరిధిలోని కల్లుపల్లి గ్రామంలో ఉన్న సచివాలయమును అకస్మికంగా గంగవరం ఎంపీడీవో సురేష్ బాబు విజిట్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పంచాయతీ పరిధిలోని సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా దళిత నాయకుడు సామాజిక సేవ కార్యకర్త కే. చిన్న మాట్లాడుతూ... ఎస్సీ గ్రామంలో గత సుమారు 15 రోజుల నుండి నీటి సమస్య ఉందని తెలియజేయడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన అధికారి రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మణ్ కుమార్, సచివాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**పలమనేరు జూన్ 2 ( మనసులో మాట):**

పలమనేరు పాతపేటలో వెలసియుండు శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానం నందు అధికమాసం సందర్భంగా వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు ముత్తైదువులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహికంగా 33 స్తోత్రాలతో 33 పుష్పాలతో స్వామివారిని పూజించి స్వామి వారి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతులను ఇచ్చారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# భక్తుల ఆరోగ్య భద్రతే టీటీడీ ప్రధాన లక్ష్యం- టీటీడీ అదనపు ఈవో

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**



భక్తుల ఆరోగ్యం, ఆహార భద్రతకు టీటీడీ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని ఎస్వీ మ్యూజియం ఆడిటోరియంలో మంగళవారం, టీటీడీ ఆరోగ్య శాఖ, FSSAI, నెస్లే ఇండియా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆహార భద్రత, పరిశుభ్రతలపై మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ తిరుమలకు ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు విచ్చేస్తున్న నేపథ్యంలో వారికి నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించడం టీటీడీ బాధ్యత అని అన్నారు. ఆహార తయారీ, నిల్వ, పంపిణీ ప్రక్రియల్లో పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇప్పటికే తిరుమలలో ఆహార భద్రత, పరిశుభ్రతపై పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించినప్పటికీ, వాటిని నిరంతరం కొనసాగించేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో అవసరమని చెప్పారు. టీటీడీ అన్నప్రసాదంలో నాణ్యమైన ఆహార ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తోందన్నారు. అదే రీతిలో తిరుమలలోని వివిధ హోటల్స్ కూడా ఉన్నత ఆహార ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. తిరుమలలో ప్రస్తుతం సుమారు 325 దుకాణాల్లో(street vendors) ఆహార విక్రయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, వాటిలో దాదాపు 1,300 మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. సంస్థల యజమానులు తమ సిబ్బందికి పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాలపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.నెస్లే ఇండియా సంస్థ ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న వారికి గ్లోవ్స్, ఆప్రాన్, సబ్బులు, టోపీలు తదితర వస్తువులు ఉండే కిట్లను ఉచితంగా అందజేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ఆహార విక్రయ కేంద్రాల్లో మరింత పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడి భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ శిక్షణలో ఆహార భద్రతా ప్రమాణాలు, చట్టబద్ధ నిబంధనలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార నిర్వహణ విధానాలపై అవగాహన కల్పించి ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన తిరుమలలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచడం, భక్తులకు సురక్షితమైన ఆహారం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అదనపు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీ సోమన్నారాయణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధారాణి, క్వాలిటీ మేనేజర్ శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, FSSAI ప్రతినిధులు, నెస్లే ఇండియా మేనేజర్ వసీమ్ అహ్మద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో భారీ చోరీ.. బంగారం, వెండి, నగదు అపహరణ

**శ్రీకాళహస్తి జూన్ 02 (మనసులో మాట)**



శ్రీకాళహస్తి పట్టణంలోని బంగారమ్మ కాలనీలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. స్థానికుల వివరాల మేరకు, బంగారమ్మ కాలనీ 1వ వీధిలో నివాసం ఉంటున్న జ్యోతి అనే మహిళ తన కుమారుడు నరేష్ కుమార్ వద్దకు ఢిల్లీ వెళ్లారు. దీంతో ఇల్లు కొద్ది రోజులుగా ఖాళీగా ఉంది.ప్రతిరోజూ ఇంటిని శుభ్రం చేసేందుకు వచ్చే ఆమె కుమార్తె మంగళవారం ఉదయం ఇంటికి రాగా, ప్రధాన తలుపులు పగులగొట్టి ఉండటాన్ని గమనించింది. వెంటనే లోపలికి వెళ్లి చూడగా ఇంట్లోని వస్తువులు చిందరవందరగా ఉండటంతో పాటు బీరువా కూడా పగులగొట్టబడినట్లు గుర్తించింది. దుండగులు ఇంట్లోని మూడున్నర సవర్ల బంగారం, రెండు కిలోల వెండి వస్తువులు, రూ.48 వేల నగదును అపహరించినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. చోరీపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గంగమ్మ జాతర్లకు వెంకన్న సారె సమర్పణ



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**

తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీ హరిపురం కాలనీ, చెంచువారి కాలనీలలో జరుగుతున్న గంగమ్మ జాతర్లకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి సారెను సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు, చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయ కర్త చెవిరెడ్డిమోహిత్‌రెడ్డి పట్టువస్త్రాలు అందజేశారు. ముందుగా హరిపురం కాలనీలోని నడివీధి గంగమ్మకు సారెను అందజేసి పూజలు చేశారు. అనంతరం చెంచువారి కాలనీలో అమ్మవారికి సారెను అందించారు. వెంకన్న ఆలయం నుంచి వచ్చిన సారెకు గ్రామపెద్దలు, జాతర నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రత్నమ్మ, పేరూరు మాజీ సర్పంచ్ దామినేటి కేశవులుతో పాటు స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలు వున్నారు.

# చెన్నూరు లోమలేరియా వ్యతిరేక ర్యాలీ



**చెన్నూరు, మనసులో మాట, జూన్ 02:**

జూన్ 1 తేదీ నుండి జూన్ 30 తేదీ వరకు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా మంగళవారం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చెన్నూరు పురవిధులగుండార్యాలీనిర్వంచారు.ఆశ దే మీటింగ్ సందర్భంగా వినయకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మలేరియా వ్యతిరేక ర్యాలీ నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమంలో రాజశేఖర్ మండల మలేరియా అధికారి మురళీధర్ మాట్లాడుతూ దోమ లుపెరగడనికి సీజన్ ప్రారంభం అవుతున్నదనితెలిపారు. వర్షకాలం ప్రారంభం అవతున్నందున దోమలు పెరుగుతాయిఅన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ ఇ . లక్ష్మీ దేవి హెచ్ ఎస్. సుబ్బరామయ్య హెల్త్ అసిస్టెంట్ .ఎన్ఎంలు .ఆశ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగినది.

# మత్తుకు దూరంగా ఉండండి భవిష్యత్తును కాపాడుకోండి







- **గంజాయి నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీసుల ప్రత్యేక కార్యాచరణ.**
- **జిల్లా వ్యాప్తంగా "మెగా గంజాయి టెస్టింగ్" కార్యక్రమాల నిర్వహణ.**
- **గంజాయి వినియోగదారులను గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా మార్పుకు చర్యలు**
- **యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తున్న పోలీసులు**
- **డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా" లక్ష్యంతో నిరంతర చర్యలు.**

**తిరుపతి ప్రతినిధి మనసులో మాట) జూన్ 2:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు,పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం, సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలోని ప్రతి సబ్ డివిజన్‌లో సంబంధిత డీఎస్పీల ఆధ్వర్యంలో "మెగా గంజాయి టెస్టింగ్" కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. అనుమానిత ప్రాంతాలు, పరిశ్రమలు, కార్మికుల సమూహాలు మరియు ఇతర గుర్తించిన ప్రదేశాలలో గంజాయి పరీక్షలు నిర్వహిస్తూ, మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.గంజాయి పరీక్షల్లో పాజిటివ్‌గా గుర్తించిన వ్యక్తులకు కేవలం చట్టపరమైన చర్యలకే పరిమితం కాకుండా, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక మరియు సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ వారిని సన్మార్గంలోకి తీసుకురావడానికి పోలీసులు కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో నేడు శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో, డీఎస్పీ గారి పర్యవేక్షణలో, తొట్టంబేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కజారియా ఫ్యాక్టరీ మరియు విఫార్మ్ పరిశ్రమల కార్మికులకు మెగా గంజాయి టెస్టింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సమక్షంలో కార్మికులకు పరీక్షలు నిర్వహించారు.మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు, యువత, విద్యాసంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు మరియు తల్లిదండ్రులు పోలీస్ శాఖకు సహకరించాలని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు. "మత్తుకు దూరంగా ఉండండి - భవిష్యత్తును కాపాడుకోండి" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబ వ్యవస్థను, సమాజ శాంతి భద్రతలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి మరియు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలి. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉంది. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1972 (ఈగల్) లేదా 112 పోలీసులకు తెలియజేసి ప్రజలు సహకరించాలి. ప్రజల భాగస్వామ్యంతోనే 'డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా' లక్ష్యాన్ని విజయవంతంగా సాధించగలమని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., పేర్కొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళాలు

**ధర్మవరం జూన్ 02 (మనసులో మాట):**



పట్టణంలోని ఎల్పీకే పురంలో నూతనంగా నిర్మిస్తున్న ధన్వంతవరి వైద్య నారాయణ శ్రీ త్యాగరాజ స్వామి ఆలయానికి పట్టణ చేనేత ప్రముఖుడు, టిడిపి నాయకుడు అయిన సంధ్యా రాఘవ తనవంతుగా 50వేల రూపాయల విరాళాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన వంతుగా ఆలయానికి విరాళం ఇవ్వడం జరిగిందని తెలుపుతూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తదుపరి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సంధ రాఘవా కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలియో చుక్కలపై అవగాహన



**బద్వేలు, మనసులో మాట, జూన్ 2:** పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల పిల్లాడి వరకు పోలియో చుక్కలు వేయించాలని సబ్ యూనిట్ ఇన్లాసుబ్బరాయుడు పేర్కొన్నారు.మంగళవారం ఒంటిమిట్టప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ భావన డాక్టర్ అరుణ్ జ్యోతి మరియు సిద్ధవటం సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు వీరి ఆధ్వర్యంలో1 ఆశాడే మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఈనెల 28 వ తేదీన పల్స్ పోలియో ప్రోగ్రాం లో వైద్య సిబ్బంది అందరూ పాల్గొని 0 నుండి 5 ఇయర్స్ పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని తెలియపరచడం జరిగింది.అలాగే జూన్ 1 నుండి 30 వరకు మలేరియా వ్యతిరేక మాసోస్తవాలు నిర్వహించాలని మరియు మలేరియా రహిత సమాజంగా తీర్చిదిద్దాలని వైద్య సిబ్బందికి తెలియజేయడం జరిగింది.ప్రతి గ్రామ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉండే ప్రజలను మలేరియా పై అవగాహన కల్పిస్తూ ఉండాలని తెలియపరిచారు.ఇంటి పరిసరాల ప్రాంతాలలో చుట్టుపక్కల నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలి జ్వరం వచ్చిన వెంటనే వైదధికారి సమక్షంలో రక్త పూత పరీక్షలు నిర్వహించాలని తెలియపరిచారు.మరియు వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే మండల సూపర్వైజర్ మగ ఆరోగ్య కార్యకర్త ద్వారా ఉచితంగా వ్యాధిగ్రస్తులకు ఇంటి దగ్గరే వైద్య చికిత్సలు చేయాలని వైద్య సిబ్బందికి తెలియజేయడం జరిగింది.ప్రతి కుటుంబం దోమలు కుట్టకుండా దోమతెరలలో నిద్రించాలని, నిండు వస్త్రాలు ధరించాలని వేపాకు పొగ వేసుకోవాలని ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే పాటించాలని తెలియపరిచారు.మరియు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియపరిచారు.ఈ కార్యక్రమములో పీహెచ్ఎన్ వెంకటసుబ్బమ్మ సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి మరియు సుజాత హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య సిహెచ్ వోలు ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తిరుచానూరు వసూంధరా నగర్ లో గ్యాస్ సిలిండర్ పేలి ప్రమాదం



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**

గ్యాస్ సిలిండర్ పేలి తీవ్ర అస్తీ నష్టం జరిగిన ఘటన తిరుచానూరు పంచాయతీలో గల వసూంధరా నగర్ లో చోటుచేసుకుంది. గ్యాస్ సిలిండర్ పేలి అగ్ని ప్రమాదం జరిగింది ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదు. సొలార్ ప్యానల్ లో మేనేజర్ గా పనిచేస్తున్న శరత్ వేసవి సెలవులు అని నెల రోజులు ఇంట్లో లేరు. షార్ట్ సర్క్యూట్ వల్ల ఫ్రీజ్, గ్యాస్ ఒక్కేసారి పేలడంతో తీవ్ర తీవ్రమైన అగ్నిప్రమాదం వాటిల్లింది ప్రాణనష్టమేమీ లేకపోయినా అస్తీ నష్టం బాగా ఎక్కువగా జరిగింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశారు. చూట్టప్రక్కల వారు భయాందోళనకు గురియ్యారు. విద్యుత్ డిపార్ట్మెంట్ వారు వారి సిబ్బంది ఫిజు క్యారేజీలు తీసిశారు. మంటలు అదుపు కావడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు భయాందోళన నుండి ప్రశాంతంగా ఊపిరి పీల్చుకున్నారు

# తిరుపతి ఈఎస్ఐలో డాక్టర్ పద్మావతి సేవలు అభినందనీయం






- తిరుపతి ఈ. ఎస్. ఐ లో విజయవంతమైన మహిళ డాక్టర్. కె.పద్మావతి
- -మెడికల్ సూపరింటెండెంట్. డాక్టర్. శ్యాంబాబు
- స్పెషలిస్ట్ డాక్టర్. పద్మావతి ని ఘనంగా సన్మానించిన ఈ. ఎస్. ఐ. డాక్టర్లు, వైద్య సిబ్బంది

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**

వందలాది మంది మహిళకు పురుడు పోసి వేలాది మంది మహిళలకు వైద్య సేవలు అందించిన డాక్టర్. కె. పద్మావతి తిరుపతి ఈ. ఎస్. ఐ. ఆసుపత్రికి తల్లిలాంటి వారని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం. శ్యాంబాబు, పలువురు డాక్టర్స్, సిబ్బంది కొనియాడారు. బీమా వైద్య శాఖ లో 26ఏళ్ల పాటు పనిచేసి తిరుపతి ఈ. ఎస్. ఐ. ఆసుపత్రి గైనకాలజీ విభాగపు సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ గా పదవీ విరమణ చేసిన డాక్టర్. కె. పద్మావతిని మంగళవారం స్థానిక ఆర్. సి. రోడ్ లోని ఈ ఎస్. ఐ.ఆసుపత్రి ఆవరణలో సన్మాన సభను ఏర్పాటు చేసి డాక్టర్స్, వైద్య సిబ్బంది పెద్ద ఎత్తున శాలువా లు, పుష్ప గుచ్చాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్. శ్యాంబాబు, ఇతర డాక్టర్స్, సిబ్బంది మాట్లాడుతూ డాక్టర్ పద్మావతి ఎటువంటి అలుపు లేకుండా ఎటువంటి తార తమ్యం లేకుండా అందరితో కలుపుగోలుగా ఎన్నో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు, డెలివరీలు చేసి కొంత కాలం మెడికల్ సూపరింటెండెంట్ గాను పనిచేసి, ఆటు కుటుంబంలోను ఉన్నతంగా వుంటూ పలు అవార్డు లు పొంది,తిరుపతి ఆసుపత్రి లో విజయవంతమైన మహిళగా నిలిచారని పలువురు డాక్టర్స్, సిబ్బంది కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఇంచార్జి ఆర్. ఎం. ఓ. డాక్టర్. జి. శివ మహేశ్వర, స్పెషలిస్ట్ డాక్టర్. యు. వెంకయ్య,పూర్వ మెడికల్ సూపరింటెండెంట్ లు కె. బాల శంకర్ రెడ్డి, కె. శ్రీధర్, లే సెక్రటరీ అధికారిణి ఓ. రాధమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజా రత్న, మెటర్నిటీ ఆసుపత్రి డాక్టర్. నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధికి దోహదపడుతున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**



రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్), తిరుపతి ప్రధాన కార్యనిర్వాహక అధికారి విజయవంత్ మాథుర్ మరియు ఆయన బృందం మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు, సాధించిన పురోగతి మరియు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను వివరించారు.ఈ సందర్భంగా ఆర్టీఐహెచ్ ప్రతినిధులు మాట్లాడుతూ, సంస్థ ప్రారంభమై ఏడాది కాలం పూర్తి కాకముందే వివిధ కార్యక్రమాల ద్వారా 118 నూతన సంస్థలను (స్టార్టప్‌లు) అనుసంధానం చేసినట్లు తెలిపారు. వీటిలో 28 నూతన సంస్థలు అధికారిక ఇంక్యుబేషన్ ఒప్పందాల దిశగా ముందుకు సాగుతున్నాయని వెల్లడించారు. ఆవిష్కరణల విస్తరణ కార్యక్రమాల ద్వారా 855 మందికి పైగా పారిశ్రామికవేత్తలు, 264 సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), 728 స్వయం సహాయక సంఘాలను అనుసంధానం చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ఇన్నోవైట్ నెట్‌వర్క్ ద్వారా 98 విద్యాసంస్థలు భాగస్వామ్యం కావడానికి ఆసక్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఐదుగురు యువ ఆవిష్కర్తలకు తొలి విడత ఆర్థిక సహాయాన్ని అందించి, వారి ఆవిష్కరణల నమూనా రూపకల్పనకు తోడ్పాటు అందించినట్లు తెలిపారు. ఆలోచనల పోటీలు, నాయకత్వ శిక్షణలు, మేధోసంపత్తి హక్కులపై అవగాహన కార్యక్రమాలు, ఆవిష్కరణల ప్రోత్సాహక సమావేశాలు నిర్వహిస్తూ యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఆధునిక కేంద్రం ద్వారా ఇంక్యుబేషన్ సౌకర్యాలు, నమూనా అభివృద్ధి ప్రయోగశాల, శిక్షణా గదులు, స్టూడియో, సహకార కార్యాలయాలు మరియు డిజిటల్ సదుపాయాలతో సేవలు అందిస్తున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆవిష్కరణలు, స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించే లక్ష్యంతో కుప్పం మండలంలోని వెండుగంపల్లెలో ఆర్టీఐహెచ్ రూరల్ అవుట్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో వేగంగా అభివృద్ధి చెందే నూతన సంస్థలకు మరింత మద్దతు అందించడం, ఆర్థిక వనరుల సమీకరణకు అనుసంధానం చేయడం, కేంద్ర వినియోగాన్ని మరింత విస్తరించడం, అలాగే ఎలక్ట్రానిక్స్, విద్యుత్ వాహనాలు, వ్యవసాయ మరియు ఆహార ఉత్పత్తులు, వైద్య సాంకేతిక రంగాలలో కనీసం రెండు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ, నూతన సంస్థల అభివృద్ధి, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, పరిశ్రమల భాగస్వామ్యం మరియు ఆవిష్కరణల విస్తరణలో ఆర్టీఐహెచ్ తిరుపతి కీలక పాత్ర పోషిస్తోందని అభినందించారు. యువతలో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడంలో సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు.

# సూర్యనారాయణ రెడ్డికి కీలక బాధ్యతలు

- -టీడీపీ బూత్ లెవెల్ ఏజెంట్ల నియామక బాధ్యతలు.
- -బద్వేలు నియోజకవర్గ బీఎల్ఏల నియామకానికి లభించిన అధికారిక అనుమతి.
- -ఏపీ ఎన్నికల ప్రధాన అధికారిని ప్రస్తావిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం లేఖ.
- -కార్యకర్తల అభిప్రాయాల మేరకే బూత్ ఏజెంట్ల ఎంపిక ఉంటుందని ప్రకటన.
- -నియోజకవర్గ పరిధిలోని ప్రతి పంచాయతీ, వార్డులో త్వరలో ప్రత్యేక సమావేశాలు
- -పార్టీ బలోపేతానికి విలువైన సూచనలు ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపు.



బద్వేలు , మనసులో మాట, జూన్ 2: కడప జిల్లా బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఆ పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించే పూర్తి అధికారాలను పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డికి అప్పగిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, కడప జిల్లా ఎలక్షన్ ఆఫీసర్, బద్వేలు నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను ప్రస్తావిస్తూ పార్టీ అధిష్ఠానం ఒక అధికారిక లేఖను విడుదల చేసింది. ఈ కీలక బాధ్యతలు దక్కడంపై మంచూరు సూర్యనారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్షేత్రస్థాయిలో పనిచేస్తానని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి బూత్ పరిధిలో సమర్థులైన వారిని ఏజెంట్లుగా నియమించడానికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లనున్నట్లు ఆయన వెల్లడించారు.

కార్యకర్తల అభీష్టం మేరకే నిర్ణయాలు

ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలోని అన్ని బూత్‌లలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను త్వరలోనే స్వయంగా సంప్రదించనున్నట్లు తెలిపారు. అందరితో విస్తృతంగా చర్చించి, కార్యకర్తల పూర్తి అభిప్రాయాల మేరకే అందుకు తగిన, సమర్థులైన వారిని బూత్ లెవెల్ ఏజెంట్‌గా నియమించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎక్కడా ఏకపక్ష నిర్ణయాలు ఉండవని, కేవలం క్షేత్రస్థాయి శ్రేణుల అభీష్టానికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని వివరించారు.

**ప్రతి వార్డు, పంచాయతీలో సమావేశాలు**

ఈ నియామక ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసేందుకు వీలుగా బద్వేలు నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీతో పాటు, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులోనూ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. స్థానిక కార్యకర్తలతో ముఖాముఖి భేటీలు జరిపి, ఆయా బూత్‌లలో పార్టీ గెలుపునకు అహర్నిశలు శ్రమించే వారికే బాధ్యతలు అప్పగిస్తారు. ఈ సమావేశాల ద్వారా స్థానిక సమస్యలతో పాటు ఎన్నికల వ్యూహాలపై కూడా క్షేత్రస్థాయిలో ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

**కార్యకర్తల సూచనలకు సముచిత గౌరవం**

బద్వేలు నియోజకవర్గంలో ఉన్న ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కూడా బూత్ ఏజెంట్ల ఎంపికపై తన అమూల్యమైన అభిప్రాయాన్ని, సలహాలను ధైర్యంగా తెలియజేయాలని సూర్యనారాయణ రెడ్డి కోరారు. పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు ఇచ్చే ఎలాంటి సూచనలైనా తాను ఎల్లప్పుడూ గౌరవిస్తానని నర్మగర్భంగా తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీని విజయపథంలో నడిపించడంలో ప్రతి ఒక్కరి పాత్ర అత్యంత కీలకమని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

**క్షేత్రస్థాయి శ్రేణులకు గట్టి భరోసా**

త్వరలోనే తాను స్వయంగా నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తను వ్యక్తిగతంగా కలుస్తానని, పార్టీ పరంగా గానీ, వ్యక్తిగతంగా గానీ ఏ అవసరం వచ్చినా ఎప్పుడైనా తనను నేరుగా కలవచ్చని కార్యకర్తలకు గట్టి భరోసా ఇచ్చారు. నిరంతరం అందుబాటులో ఉంటూ అందరినీ సమన్వయం చేసుకుంటానని చెప్పారు. రాబోయే ఎన్నికల సవాల్‌ను ఎదుర్కొనేందుకు బూత్ స్థాయి నుంచే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో కార్యకర్తలంతా చురుగ్గా పాల్గొని తగిన సూచనలు చేయాలని పిలుపునిచ్చారు.

# షార్ డైరెక్టర్ గా ముత్తు చెలియన్

**సూళ్లూరుపేట ( మనసులో మాట ) జూన్ 02:**




ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోటలో ఉన్న సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) డైరెక్టర్‌గా ముత్తు చెలియన్ నియమితులయ్యారు. చెన్నై సమీపంలోని ఆరణి ప్రాంతానికి చెందిన ఆయన 1991లో ఇంజినీర్‌గా తన సేవలను ప్రారంభించి, క్రమంగా వివిధ కీలక బాధ్యతలను నిర్వహిస్తూ ఉన్నత స్థాయికి చేరుకున్నారు. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా అంతరిక్ష రంగంలో విశిష్ట సేవలు అందించిన ఆయనకు ఈ పదవి లభించడం గర్వకారణంగా నిలిచింది. షార్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో షార్ మరిన్ని విజయాలను సాధించాలని వారు ఆకాంక్షించారు.

# వైసీపీకి డీఎస్సీ గురించి మాట్లాడే నైతిక హక్కే లేదు

- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఘాటు విమర్శలు

**శ్రీకాళహస్తి జూన్ 02 (మనసులో మాట) :**



మెగా డీఎస్సీ నియామకాలపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ఆరోపణలు, దుష్ప్రచారాలను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క మెగా డీఎస్సీ కూడా నిర్వహించకుండా, "జాబ్ క్యాలెండర్" పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన నాయకులు నేడు డీఎస్సీపై మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే చేశారని గుర్తుచేశారు. కేవలం 148 రోజుల్లోనే 15,941 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.మెగా డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు జగన్ రెడ్డి అండ్ కో ప్రోత్సాహంతో 241 వరకు కోర్టు కేసులు వేయించినప్పటికీ, ప్రభుత్వం ఎక్కడా వెనక్కి తగ్గకుండా పూర్తి పారదర్శకంగా, చట్టబద్ధంగా నియామకాలను పూర్తి చేసిందన్నారు. దేశంలోనే అత్యంత విశ్వసనీయమైన సంస్థ TCS iON ఆధ్వర్యంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (CBT) విధానంలో అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడంతో కోర్టులు సైతం నియామకాలపై ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని చెప్పారు. అభ్యర్థుల మెరిట్ జాబితాలు, ర్యాంకులు, రిజర్వేషన్ల అమలు, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన అన్ని వివరాలను బహిరంగంగా వెబ్‌సైట్‌లో ఉంచి పూర్తి పారదర్శకత పాటించామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, మహిళలు, దివ్యాంగుల రిజర్వేషన్ల అమలులో కూడా ప్రభుత్వం అత్యంత నిబద్ధతతో వ్యవహరించిందన్నారు. అయితే ప్రస్తుతం కడప జిల్లాలో వైసీపీ నేతలు రవీంద్రనాథ్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ఆదిత్య రెడ్డి తదితరులు డీఎస్సీ పేరుతో దొంగ ధర్నాలు, రాజకీయ డ్రామాలకు తెరలేపడం వారి నిరాశకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. తమ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం నిరుద్యోగ యువత పేరును వాడుకుంటూ మరోసారి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.గతంలో ఉద్యోగాలు ఇవ్వలేకపోయిన వైసీపీ నాయకులు ఇప్పుడు ఉద్యోగాలు పొందిన యువత తరపున మాట్లాడుతున్నట్లు నటించడం ప్రజలను మోసం చేసే మరో నాటకమని అన్నారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం, ఉపాధ్యాయులను రెచ్చగొట్టడం, అసత్య ప్రచారాలతో గందరగోళం సృష్టించడం వెంటనే మానుకోవాలని హెచ్చరించారు

# ధ్వజారెడ్డి 'సొంత' పింఛన్ల పంపిణీకి ప్రజల జేజేలు:

- వెంకటయ్యకు ఆర్థిక భరోసా

**రైల్వేకోడూరు, జూన్ 2 (మనసులో మాట):**



నిరుపేదలకు, వృద్ధులకు అండగా నిలుస్తూ సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) రామిరెడ్డి ధ్వజారెడ్డి అందిస్తున్న సొంత పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం కూడా నిరంతరాయంగా కొనసాగింది. స్థానిక అరుంధతివాడకు చెందిన కోదూరు వెంకటయ్యకు ఈ రోజు ధ్వజారెడ్డి పింఛన్ సొమ్మును అందజేశారు. సమాజంలో అణగారిన వర్గాలకు తోడుగా నిలవాలనే ఉన్నత ఆశయంతో ధ్వజారెడ్డి గత కొన్ని నెలలుగా తన సొంత నిధుల నుంచి ప్రతి నెలా రూ. 4,000 ఆర్థిక సాయాన్ని పింఛన్ రూపంలో అందజేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలతో నిమిత్తం లేకుండా, ఒక బాధ్యతగల ప్రజాప్రతినిధిగా క్షేత్రస్థాయిలో ధ్వజారెడ్డి చేపడుతున్న ఇటువంటి సేవా కార్యక్రమాల పట్ల స్థానిక ప్రజల నుండి పెద్ద ఎత్తున ప్రశంసల వెల్లువ కురుస్తోంది. పదవుల్లో ఉన్నా లేకపోయినా ప్రజల కష్టాలను గుర్తించి, తన సొంత సంపాదనను పేదల కోసం ఖర్చు చేయడం ధ్వజారెడ్డికే చెల్లిందని పలువురు కొనియాడారు. కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న ధ్వజారెడ్డి సేవా దృక్పథం నేటి రాజకీయాల్లో అందరికీ ఆదర్శనీయమని స్థానికులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

# జేఈఈ అడ్వాన్స్ లో సత్తా చాటిన ధర్మవరం విద్యార్థి

- ఆల్ ఇండియాలో 2653 ర్యాంకు సాధించిన విజయ్ సాహుల్



**ధర్మవరం జూన్ 02 (మనసులో మాట)**

ఇటీవల ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలలో ధర్మవరం పట్టణానికి చెందిన విజయ్ సాహుల్ ఆల్ ఇండియాలో 2653వ ర్యాంకు సాధించి సత్తా చాటారు. ధర్మవరం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కు చెందిన సన్ కంప్యూటర్ వ్యవస్థాపకులు సూర్యనారాయణ, సునీతల కుమారుడు విజయ్ సాహుల్ విజయవాడలోని నారాయణ కాలేజీలో ప్రత్యేక శిక్షణ పొందినట్లు తల్లిదండ్రులు తెలిపారు. దీంతో జేఈఈ మెయిన్స్ కోసం ప్రత్యేక శిక్షణతో పాటు ప్రతిరోజు 8 గంటల పాటు జేఈఈ మెయిన్స్ కోసం కష్ట పడడం జరిగిందని విద్యార్థి విజయ్ సాహుల్ తెలిపారు. దీంతో విద్యార్థి విజయ సాహుల్ ను తల్లిదండ్రులతోపాటు, పలువురు శ్రేయోభిలాషులు స్నేహితులు ప్రత్యేకంగా అభినందించారు.

# భక్తుల సహాయ సహకారములతోనే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం

- శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ

**ధర్మవరం జూన్ 02 (మనసులో మాట)**



భక్తుల సహాయ సహకారములతోనే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు వచ్చే భక్తాదులు తమ వంతుగా 100 రూపాయల నుంచి ఆపై వరకు ఇచ్చిన నగదుకు తాము రసీదులను కూడా ఇస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు నూరు మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. మరికొన్ని సేవా కార్యక్రమాలను కూడా త్వరలో చేపడతామని తెలిపారు. ప్రతి శనివారం వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలతో పాటు ఆలయ ఆవరణములో పల్లకి సేవను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు ఆగుతున్నారని తెలిపారు. ప్రతి విరాళానికి రసీదు తప్పనిసరిగా ఆలయ కమిటీ ద్వారా ఇస్తున్నామని వారు స్పష్టం చేశారు.

## శ్రీకాళహస్తి దేవస్థానం గోశాలలో బయోగ్యాస్ ఏర్పాట్లపై అధ్యయనం



**శ్రీకాళహస్తి జూన్ 02 (మనసులో మాట)**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం గోశాలలో బయోగ్యాస్ యూనిట్ ఏర్పాట్ల సాధ్యాసాధ్యాలపై సీఎస్ఐఆర్ ప్రతినిధులు డాక్టర్ చంద్రశేఖర్, పి. రాజేష్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ హెచ్ఆర్డీ కన్సల్టెంట్లు మహేష్, రాజా మంగళవారం పరిశీలించారు.గోశాలలో ఉత్పత్తి అయ్యే పేడ, ఇతర వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన పొదుపు లక్ష్యాలను సాధించే అవకాశాలను అధ్యయనం చేయనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసరాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి, ఏఈఈ శోభారాణి, హార్టికల్చరిస్ట్ శివకుమార్, గోశాల సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమంత వాహనంపై కల్యాణ వేంకటేశ్వరుని అభయహస్తం





- భక్తి, శక్తి, శరణాగతికి ప్రతీకగా దివ్యమంగళ విహారం
- చెక్కభజనలు, కోలాటాలతో మారుమోగిన నారాయణవనం
- గోవింద నామస్మరణతో పరవశించిన భక్తజనం

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**

నారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన మంగళవారం ఉదయం హనుమంత వాహనసేవ అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం 7.30 గంటలకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు హనుమంత వాహనంపై దివ్యమంగళ స్వరూపంతో భక్తులకు దర్శనమిచ్చి అభయప్రదానం చేశారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ భక్తిరసపూరితంగా సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పిస్తూ గోవింద నామస్మరణలతో స్వామివారిని దర్శించుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

హనుమత్సేవా మహిమను చాటిన స్వామివారు

త్రేతాయుగంలో శ్రీరామచంద్రునికి పరమభక్తుడిగా నిలిచిన ఆంజనేయ స్వామి భక్తి, శక్తి, ధైర్యం, శరణాగతికి ప్రతీకగా పురాణాల్లో వర్ణించబడ్డాడు. బుద్ధి, బలం, ఆరోగ్యం, నిర్భయత్వం, వాక్పటిమ హనుమత్స్మరణ ద్వారా సిద్ధిస్తాయని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో హనుమంత వాహనంపై విహరించిన స్వామివారు భక్తులకు శరణాగతి మహిమను చాటిచెప్పారు.

**వైభవంగా స్నపన తిరుమంజనం**

అనంతరం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ స్వామివారికి స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకాలు నిర్వహించి విశేష పూజలు సమర్పించారు.

**సాయంత్రం వసంతోత్సవం – రాత్రి గజవాహన సేవ**

మధ్యాహ్నం 4 గంటలకు వసంతోత్సవం నిర్వహించనున్నారు. అనంతరం స్వామివారు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీ నాగరాజు, శ్రీ చెంగల్‌రాయులు, ఆలయ అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బైండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి 50 వేల జరిమానా

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు: సీఐ రెడ్డప్ప

**ధర్మవరం, జూన్ 02 (మనసులో మాట)**



బైండ్ ఓవర్ షరతులను ఉల్లంఘించిన వ్యక్తిపై మండల కార్యనిర్వాహక మేజిస్ట్రేట్, తహసీల్దార్ చర్యలు తీసుకుంటూ రూ.50 వేల జరిమానా విధించినట్లు ధర్మవరం టూ టౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు.జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై చట్టపరమైన పర్యవేక్షణ కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో పసల మనోజ్ కుమార్ (తండ్రి: పి. వెంకటేష్) గతంలో శాంతియుత ప్రవర్తన కొనసాగించాలని ఒక సంవత్సరం కాలపరిమితితో రూ.1 లక్ష విలువైన బాండ్‌ను 2025 నవంబర్ 7న అమలు చేసినట్లు తెలిపారు.అయితే బాండ్ అమలులో ఉన్న సమయంలోనే ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 218/2025 కేసులో అతని ప్రమేయం ఉన్నట్లు పోలీసుల నివేదికలో తేలిందన్నారు. దీంతో భారతీయ నాగరిక భద్రతా సంహిత (బీఎన్ఎస్ఎస్)2023 సెక్షన్ 122(1)(బి) ప్రకారం నోటీసులు జారీ చేసి వివరణ కోరినట్లు వెల్లడించారు.విచారణ సందర్భంగా తన కుటుంబ పోషణకు రోజువారీ కూలీపై ఆధారపడుతున్నానని, భవిష్యత్తులో ఎలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడనని హామీ ఇస్తూ జరిమానా మొత్తాన్ని తగ్గించాలని మనోజ్ కుమార్ అభ్యర్థించాడు. దీనిపై మండల కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ సానుకూలంగా స్పందించి, తొలుత నిర్ణయించిన రూ.1 లక్ష జరిమానాను రూ.50 వేలకు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.అనంతరం పసల మనోజ్ కుమార్ 2026 మే 30న చలాన్ నంబర్ 11076843432026 ద్వారా రూ.50 వేల జరిమానాను ప్రభుత్వ ఖజానాలో జమ చేసినట్లు అధికారులు తెలిపారు. ఇకపై మరో ఏడాది పాటు సత్ప్రవర్తన పాటిస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా ఉండేలా అతని నుంచి తాజా బాండ్‌ను అమలు చేయాలని ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులకు మండల కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేశారు.బైండ్ ఓవర్‌లో ఉన్న వ్యక్తులు గొడవలు, అసాంఘిక కార్యకలాపాలు లేదా ఇతర నేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని సీఐ రెడ్డప్ప హెచ్చరించారు. బైండ్ ఓవర్ నిబంధనలను నిర్లక్ష్యం చేసే వారికి ఈ చర్య గుణపాఠంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రతి ఓటు కీలకమే – కిలివేటి సంజీవయ్య



- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR)పై బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన సదస్సు

**సూళ్లూరుపేట, జూన్ 2 (మనసులో మాట)**

నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్లకు (BLA) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి , తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమానికి ముందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి కి, MP గురుమూర్తి కి పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ అత్యంత కీలకమైందని, ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను ధృవీకరించుకుని ఓటును భద్రపరచుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన ఉండాలి. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా తొలగించబడకుండా కాపాడుకోవాలి. ఓటర్ల జాబితాలో అక్రమాలు, అవకతవకలకు అవకాశం ఇవ్వకూడదు. ప్రతి కార్యకర్త తన పరిధిలోని ఓటర్ల వివరాలను పరిశీలించాలి. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కు అని ,పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి ఓటర్ల హక్కులను కాపాడాలన్నారు. కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి. అర్హత కలిగిన మన ఓటర్లందరికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చూడాలి. గ్రామ, వార్డు స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఓటర్ల నమోదు ప్రక్రియను పర్యవేక్షిస్తాం. ఓటు తొలగింపులు, మార్పులు లేదా ఇతర సమస్యలు ఎదురైతే వెంటనే పార్టీ నాయకుల దృష్టికి తీసుకురావాలి. కార్యకర్తలు వచ్చే నెల రోజుల పాటు అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటును కాపాడే బాధ్యత తీసుకోవాలి. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ఓటర్ల జాబితాను పరిరక్షించాలి.ప్రజల హక్కులను కాపాడడంలో వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ ముందుంటుం,ప్రతి ఓటు కీలకమైనదే,ఒక్క ఓటును కూడా నిర్లక్ష్యం చేయవద్దు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం.ప్రతి ఓటరు తమ ఓటు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.SIR ప్రక్రియలో ప్రతి కుటుంబాన్ని కలిసి అవగాహన కల్పించాలి, అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా తొలగించకుండా జాగ్రత్త పడాలి. బూత్ లెవల్ ఏజెంట్లు పార్టీకి వెన్నెముకలా పనిచేయాలి. కార్యకర్తల కృషితోనే ఓటర్ల జాబితా పరిరక్షణ సాధ్యమవుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల అధ్యక్షులు, రెండు మున్సిపాలిటీ అధ్యక్షులు, వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి



**మనసులోమాట (రాపూరు) జూన్ 02 :**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం నాలుగుసార్లు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రైతుకూలీ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం పట్టణంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు, ముందుగా స్థానిక బజారు వీధిలో కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సునీత మాట్లాడుతూ కేంద్రంలోని పాలకులు అమెరికాలొంగుబాటు విధానాలను అనుసరిస్తుండడం వల్లే దేశ ప్రజలపై ఆర్థిక భారం పడుతోందన్నారు. మనకు చౌకగా చమురు సరఫరా చేసే ఇరాన్, రష్యా దేశాల నుండి దిగుమతులు చేసుకోకూడదని అమెరికా ఆంక్షలు విధిస్తే, కేంద్ర ప్రభుత్వం దానికి తలొగ్గిందని, ఫలితంగా అమెరికా నుండి మనం అధిక ధరలకు చమురును కొనుగోలు చేయాల్సి వస్తోందని తెలిపారు. పెరిగిన ఆయిల్, నిత్యావసర సరుకుల ధరలకు వ్యతిరేకంగా ప్రజలందరూ సంఘటితంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు.

# టీటీడీ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు పటిష్ట చర్యలు

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**



విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే సంకల్పంతో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 33 విద్యాసంస్థల్లో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని టీటీడీ జేఈవో (వైద్యం, విద్య) డాక్టర్ ఎ.శరత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అలిపిరిలోని ఎస్వీబీసీ కార్యాలయం నుండి టీటీడీ డీఈవో శ్రీ వెంకటసునీల్‌తో కలిసి కళాశాలల ప్రిన్సిపల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యా వికాసమే సమాజ వికాసానికి పునాది ఈ సందర్భంగా జేఈవో డాక్టర్ ఎ.శరత్ మాట్లాడుతూ, ఆలయాల నిర్వహణతో పాటు విద్యా రంగానికి సమాన ప్రాధాన్యత నిస్తూ టీటీడీ ఏడు దశాబ్దాలుగా విశిష్ఠ సేవలు అందిస్తోందన్నారు. తిరుపతితో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యాసంస్థలను విజయవంతంగా నిర్వహిస్తూ వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతోందని పేర్కొన్నారు. విద్య ద్వారా యువతలో ఉపాధి అవకాశాలతో పాటు సామాజిక బాధ్యత, నైతిక విలువలు, ఉత్తమ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతాయని వివరించారు.

**విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం**

టీటీడీ విద్యాసంస్థల్లో ప్రవేశాల ప్రక్రియను మెరిట్, పారదర్శకత, జవాబుదారీతనం అనే మూడు ప్రధాన సూత్రాల ఆధారంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని జేఈవో తెలిపారు.

ప్రతి విద్యాసంస్థల్లో అడ్మిషన్ కమిటీ - హెల్ప్‌డెస్క్‌లు

అడ్మిషన్ల నిర్వహణ కోసం ప్రతి విద్యాసంస్థలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రవేశాల ప్రక్రియ పూర్తిగా మెరిట్ ఆధారంగా, పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు.

**ఆన్‌లైన్ ఫీజులు – స్పాట్ అడ్మిషన్లకు ప్రాధాన్యం**

కోర్సుల వారీగా సీట్ల లభ్యత, ఖాళీల భర్తీ, స్పాట్ అడ్మిషన్ల నిర్వహణ వంటి అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. అడ్మిషన్ ఫీజులను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే స్వీకరించాలని, విద్యార్థుల సౌకర్యార్థం అవసరమైన సూచిక బోర్డులు, సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**ప్రత్యేక విద్యాసంస్థలకు విస్తృత ప్రచారం**

శ్రీ వేంకటేశ్వర శిల్పకళాశాల, బాలమందిరం, బధిరుల పాఠశాల తదితర ప్రత్యేక విద్యాసంస్థల అడ్మిషన్లకు సంబంధించిన సమాచారాన్ని ప్రకటనలు, ఫ్లెక్సీలు, డిజిటల్ మరియు సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి ప్రతి విద్యార్థికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో టీటీడీ డీఈవో శ్రీ వెంకటసునీల్ పాల్గొనగా, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# నక్కల కాలువ వంతెన దుస్థితిపై కాంగ్రెస్ ఆందోళన



- తక్షణ మరమ్మతులకు డిమాండ్

**శ్రీకాళహస్తి జూన్ 02 (మనసులో మాట) :**

శ్రీకాళహస్తి పట్టణంలోని 29వ వార్డులో ఉన్న నక్కల కాలువ వంతెన దెబ్బతిన్న పరిస్థితిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నిర్మించిన మురుగు కాలువ కారణంగా వర్షాకాలంలో మట్టి కోతకు గురై, నవంబర్ నెలలో వంతెనకు సంబంధించిన రిటర్నింగ్ వాల్ పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ప్రస్తుతం వంతెన కూడా కూలిపోయే స్థితికి చేరుకుందని పేర్కొన్నారు. ఈ సమస్యపై పలు ప్రభుత్వ శాఖలకు పలుమార్లు విన్నవించినప్పటికీ స్పందన లేకపోయిందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. అనంతరం పురపాలక శాఖ కమిషనర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి దెబ్బతిన్న వంతెన వద్ద త్వరలోనే నివారణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ మార్గం ద్వారా ప్రతిరోజూ వేలాది మంది భక్తులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దర్శనానికి వెళ్తున్నందున ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే మరమ్మతులు చేపట్టి వంతెనకు మరింత నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తలపా దామోదరం రెడ్డి, సురేంద్ర రెడ్డి, రాహుల్ రాయల్, ఆంటోనీ, మురళి రెడ్డి, జోసెఫ్, కృష్ణసాయి, నాగరాజు, మహేష్, మాస్ తదితరులు పాల్గొన్నారు.

## కంపోస్ట్ యార్డ్ అభివృద్ధి పనుల పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్



**శ్రీకాళహస్తి జూన్ 02 (మనసులో మాట) :**

శ్రీకాళహస్తి పురపాలక సంఘ కమిషనర్ భవాని ప్రసాద్, డీఈ, ఏఈలతో కలిసి కంపోస్ట్ యార్డ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ గది నిర్మాణం మరియు ఆర్చి ఏర్పాటు పనుల పురోగతిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పనుల నాణ్యత, నిర్మాణ పురోగతిపై అధికారులు సమీక్ష నిర్వహించి, మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచనలు చేశారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టి, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే అవసరమైన మెరుగుదలలపై పలు సూచనలు చేశారు.

## చంద్రబాబు వెన్నుపోటు పాలనపై పోరు బాట పోస్టర్ ఆవిష్కరణ



**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) జూన్ 2**

తిరుపతిలో రెండేళ్ల చంద్రబాబు వెన్నుపోటు పాలనపై "పోరు బాట" పోస్టర్‌ను ఉమ్మడి తిరుపతి-చిత్తూరు జిల్లాల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి గారు, తిరుపతి వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్ భూమన అభినయ్ రెడ్డి గారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి గారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో 149 మోసపూరిత హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రెండేళ్లు గడిచినా వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.ఈ నెల 4వ తేదీ నుండి 12వ తేదీ వరకు చంద్రబాబు ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తూ వైఎస్సార్సీపీ



ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, మాజీ మేయర్ డాక్టర్ శిరీష, వైఎస్సార్సీపీ టౌన్ అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంధన పొదుపు ఒక బూటకం - పాలకులు ఆడుతున్న నాటకం

- మోడీ లొంగుబాటు విధానాలతోనే ఆకాశాన్నంటుతున్న ధరలు!



**వెంకటగిరి జూన్ 2 (మనసులో మాట):**

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా జరిగింది. పాత బస్టాండ్ సెంటర్లో రైతు కూలీ సంఘం కార్యకర్తలు, ఆటో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగారైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమణయ్య మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వచ్చిన ఒక నెల రోజుల్లోనే నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్, సీఎన్జీ, కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచారని దీంతో అన్ని నిత్యావసర ధరలు, రసాయనిక ఎరువుల ధరలు ఆకాశాన్నంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. మనం 85 శాతం ముడిచమురును ఇప్పటివరకు ఇరాన్, రష్యా నుంచి తక్కువ రేట్లకు దిగుమతి చేసుకుంటుండగా అమెరికా ఆంక్షలు విధించిందన్నారు. భారత పాలకులు అమెరికా ఆంక్షలకు తలొగ్గి ఇరాన్, రష్యాలనుంచి కొనకుండా ఆపేశారన్నారు. నేడు అమెరికా నుంచి అధిక ధరకు కొనుగోలు చేయడం వల్లనే ఆయిల్ ధరలు పెంచారన్నారు. దీంతో మోడీ మనదేశంలో కూడా పెట్రోల్, డీజిల్ పై పది రూపాయలు వరకు పెంచారన్నారు.ఇండ్లలో వాడే గ్యాస్ బండ ధరను 60 రూపాయల చొప్పున పెంచారు. ఒక కమర్షియల్ సిలిండర్ పైన 1300 రూపాయలు పెంచడంతో 3251కి చేరిందన్నారు. దీంతో హోటల్ రేట్లు అన్ని పెంచాల్సి వచ్చింది అన్నారు. ఆయిల్ ధర పెరుగుదలతో రసాయనకు ఎరువులు ధరలు పెరగడంతో ఒక ఎకరాకి 6 నుంచి 7వేల రూపాయలు అదనంగా పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. మన కృష్ణాగోదావరి బేసిన్ లో ఉన్న ముడిచమురు రిలయన్స్ కంపెనీకి కట్టబెట్టడంతో గుజరాత్ లో శుద్ధి చేసి ఎక్కువ ధరలకు విదేశాలకు అమ్ముకొని లాభపడుతుందన్నారు. దేశంలో కార్పొరేట్లను, అమెరికా కంపెనీలను లాభపరచడానికే మోడీ అనుసరిస్తున్న విధానాలు తోడ్పడుతున్నాయన్నారు. స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర కమిటీ సభ్యులు కె.అజిత మాట్లాడుతూ భారత పాలకులు పెంచిన ఆయిల్ ధరల వల్ల నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోయి సామాన్యులపై భారం పడిందని తెలుపుతూ మోడీ లొంగుబాటు విధానాలను దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి జి.కృష్ణారెడ్డి, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం నాయకులు డి. భాస్కర్, ఆటో కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఆహార విక్రేతలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)జూన్ 2**

తిరుమలలో ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలపై ఆహార విక్రేతలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జూన్ 2 నుండి 4వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం తొలి రోజు మంగళవారం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి టీటీడీ అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే డిప్యూటీ ఈవో (హెల్త్) శ్రీ సోమ నారాయణ, ఫుడ్ ల్యాబొరేటరీ క్వాలిటీ మేనేజర్ శ్రీ లక్ష్మీనారాయణ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధారాణి, డిజిగ్నేటెడ్ ఆఫీసర్ శ్రీ జి. వెంకటేశ్వరరావు, తిరుమల ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీ ఆర్. జగదీష్, ఎఫ్ఎస్ఎస్ఏఐ సిబ్బంది శ్రీ ఎన్. మద్దులేటి తదితరులు పాల్గొన్నారు. నెస్లే ఇండియా తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) కార్యక్రమంలో భాగంగా, టీటీడీ పరిపాలన, నాస్వీ (NASVI), ఎఫ్ఎస్ఎస్ఏఐ శాఖల సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, తిరుమలకు వచ్చే లక్షలాది



మంది భక్తులకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడంలో ఆహార విక్రేతల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలను పాటించడం ద్వారా భక్తుల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని చెప్పారు. పరిశుభ్రత, ఆహార భద్రత నియమాలను నిరంతరం అమలు చేయడానికి శిక్షణతో పాటు నిరంతర పర్యవేక్షణ కూడా అవసరమని సూచించారు. అందరూ కలిసి పనిచేస్తే సురక్షిత ఆహారాన్ని అందించడంలో తిరుమలను దేశానికి ఆదర్శంగా నిలపవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సహకరించిన నెస్లే ఇండియా కార్పొరేట్ అఫైర్స్ విభాగాధిపతి శ్రీ నారాయణ రామమూర్తి, కార్పొరేట్ అఫైర్స్ మేనేజర్ శ్రీ వసీమ్‌తో పాటు ఎఫ్ఎస్ఎస్ఏఐ బృందానికి టీటీడీ పరిపాలన కృతజ్ఞతలు తెలిపింది. అలాగే జూన్ 4వ తేదీ వరకు కొనసాగనున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తిరుమలలోని అన్ని ఆహార విక్రేతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. ఈ కార్యక్రమంలో మొత్తం 120 మంది ఆహార విక్రేతలు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనం విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలి

**రేపల్లె జూన్2మనసులోమాట**

ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా తయారుచేసి అందించాలని మండల విద్యాశాఖ అధికారి కే సురేష్ అన్నారు మంగళవారం స్థానిక ఆంధ్ర రత్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారు చేసే వంటగాళ్ళు కు సహాయకులకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం Ajun మరియు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం తయారు చేసే వంటగాళ్ళు పరిశుభ్రమైన ఆహారం తయారుచేసి విలువలతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు కే రత్నాకర్ సి ఆర్పీలు పాల్గొన్నారు



# మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు

**రాజుపాలెం, జూన్ 2 మనసులో మాట**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు ప్రతి సంవత్సరం జూన్ 1వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా మంగళవారం మలేరియా వ్యతిరేక ప్రతిజ్ఞ, మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలీ కార్యక్రమంమము రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది చే రాజుపాలెం గ్రామ వీధుల్లో దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, చేతులు పరిశుభ్రముగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రముగా ఉంచుకోవాలని స్లొగన్స్ తో ర్యాలీ నిర్వహించడం జరిగినది అని డాక్టర్ రవిపాల్ తెలియచేసినారు.జూన్ నుంచి వర్షాకాలం ప్రారంభమయ్యే ఈ సమయంలో దోమల పెరుగుదల ఎక్కువగా ఉంటాయి కనుక మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి కీటక జనిత వ్యాధుల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని డాక్టర్ రవి పాల్ తెలియచేసినారు.ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నిర్మూలన సాధ్యమని, తరచుగా జ్వరం రావడం, తలనొప్పి, ఒళు నొప్పులు, అధిక చెమటలు, బలహీనత, నీరసం మలేరియా లక్షణాలు ఉంటే వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్షలు చేసికొవాలని తెలియచేసినారు. జ్వరం వచ్చిన వెంటనే సమీపంలోని అశా కార్యకర్తనుగాని ఆరోగ్య కార్యకర్తను సంప్రదించి రక్త పరీక్ష చేయించు కోవాలన్నారు. ప్రతి శుక్రవారం విధిగా ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జీవన రావు, హెల్త్ విజిటర్ ఉషారాణి, హెల్త్ అసిస్టెంట్ షరీఫ్, ఎమ్.ఎల్.ఎచ్.పి., మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# నేడు విజ్ఞాన్స్ వర్సిటీలో "గూగుల్ ఏఐ ల్యాబ్" ప్రారంభోత్సవం

**చేబ్రోలు జూన్ 2 (మనసులో మాట )::**

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, జెమిని ఎంటర్‌ప్రైజ్ ఫర్ ఎడ్యుకేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన "గూగుల్ ఏఐ ల్యాబ్" ను నేడు ప్రారంభిస్తున్నట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు.

గూగుల్ ఏఐ ల్యాబ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన వెల్లడించారు. విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలు, పరిశోధనా సామర్థ్యాలు, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి, పరిశ్రమలతో అనుసంధానం పెంపొందించడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

గూగుల్ ఏఐ ల్యాబ్‌ను ప్రారంభించేందుకు గూగుల్ క్లౌడ్ పబ్లిక్ సెక్టార్ - ఎడ్‌టెక్ అండ్ మిడ్‌మార్కెట్ కంట్రీ డైరెక్టర్ ఆశిష్ వట్టల్, గూగుల్ క్లౌడ్ ఎడ్యుకేషన్-ఎడ్‌టెక్ ఇండియా హెడ్ వైభవ్ కుమార్, గూగుల్ క్లౌడ్ ఎడ్యుకేషన్ రీజినల్ హెడ్ నవిషా ప్రభాకర్, గూగుల్ క్లౌడ్ సొల్యూషన్ ఆర్కిటెక్ట్ ప్రతిక్షా ఆనంద్, గూగుల్ భాగస్వామ్య సంస్థ హెనోటిక్ గ్రూప్ సీఈవో బి. మల్లేశు తదితరులు హాజరుకానున్నారని తెలిపారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), డేటా సైన్స్, జనరేటివ్ ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో విద్యార్థులు ప్రత్యక్ష అనుభవాన్ని పొందేందుకు ఈ ల్యాబ్ ఎంతో ఉపయోగపడనుందని తెలిపారు. గూగుల్ ఏఐ ల్యాబ్ ద్వారా విద్యార్థులు అత్యాధునిక ఏఐ టూల్స్, గూగుల్ క్లౌడ్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాలు, పరిశ్రమల్లో వినియోగిస్తున్న ఆధునిక పరిష్కారాలపై ప్రాయోగిక అవగాహన పొందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ ల్యాబ్ విద్యార్థులకు ఏఐ- డ్రివెన్ లెర్నింగ్ ద్వారా అత్యాధునిక సాంకేతిక సాధనాలను ప్రత్యక్షంగా ఉపయోగించే అవకాశాన్ని కల్పించనుంది. అలాగే రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు వాస్తవ జీవిత సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేసేలా ప్రోత్సహించనుంది. ఇండస్ట్రీ కొలాబరేషన్‌లో భాగంగా గూగుల్ క్లౌడ్ మరియు జెమిని సొల్యూషన్స్ సహకారంతో పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణ, ప్రాజెక్టులు, పరిశోధన అవకాశాలు లభించనున్నాయి. అదేవిధంగా ఫ్యూచర్ రెడీ స్కిల్స్ అభివృద్ధి ద్వారా కృత్రిమ మేధస్సు ఆధారిత భవిష్యత్ ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు సొంతం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులను భవిష్యత్ సాంకేతిక సవాళ్లకు సిద్ధం చేయడంతో పాటు, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఈ గూగుల్ ఏఐ ల్యాబ్ ఒక కీలక వేదికగా నిలుస్తుందని వైస్ చాన్స్‌లర్ పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాల సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే స్థాయికి ఎదుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్య, పరిశోధన మరియు ఆవిష్కరణ అవకాశాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని, గూగుల్ ఏఐ ల్యాబ్ ఆ దిశగా మరో మైలురాయిగా నిలుస్తుందని వైస్ చాన్స్‌లర్ తెలిపారు.

# ఈనెల 12న టిడిపి విజయోత్సవ సభ--తూనుగుంట్ల సాయిబాబా

**భట్టిప్రోలు జూన్ 2 మనసులో మాట**

తెలుగుదేశం మరియు కూటమి ప్రజా ప్రభుత్వము ఏర్పడి రెండు సంవత్సరములు ప్రజా రంజక పరిపాలన పూర్తి అయిన సందర్భంగా ఈనెల 12 వ తేదీన విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి గం.630 లకు భట్టిప్రోలు శ్రీ వాసవి దేవస్థానం వద్ద " రెండు సంవత్సరాల విజయోత్సవ సభ " ఏర్పాటు చేయబడుతుందని ఆయన పేర్కొన్నారు.

కావున తెలుగుదేశం మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ తప్పక విచ్చేయ వలసిందిగా సాయిబాబా కోరారు

ఈ సమావేశ విషయాలు మన తోటి కార్యకర్తలకు కూడా తెలియచేసి,వారిని కూడా ఆహ్వానించ వలసినదిగా ఆయన తెలిపారు.



# కిల్కారి కాల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**నాదెండ్ల జూన్ 2 మనసులోమాట**

కేంద్ర ప్రభుత్వం గర్భిణీలు బాలింతలకు ప్రవేశపెట్టిన కిల్కారి కాల్ సేవలు సకరంగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆశ మోడల్ అధికారి సురేష్ అన్నారు. మండల కేంద్రమైన నాదెండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కిల్కారి కాల్ సేవలపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మాత శిశు మరణాలు తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం పెట్టింది అన్నారు. ఈ కిల్కారి కాల్ ద్వారా తల్లి మరియు బిడ్డల యొక్క ఆరోగ్య సమాచారం అందించబడుతుందన్నారు. ఈ కిల్కారి కాల్స్ గర్భిణి నాలుగవ నెల మొదలుకొని పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు వర్తిస్తాయి అన్నారు. ఈ కిల్కారి వాయిస్ కాల్స్ నెలకు ఒకసారి గర్భిణి, బాలింతల యొక్క మొబైల్స్ కి వస్తాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 911600403660 ఈ కాల్ నెంబర్ ని గర్భిణీలు మరియు బాలింతలు వారి మొబైల్ లో సేవ్ చేసుకున్నట్లయితే కాల్ వచ్చినప్పుడు వ్యక్తి పూర్తిగా సమాచారాన్ని వెనకలుగుతారన్నారు. ఒకవేళ మరల తిరిగి ఆ సమాచారాన్ని వినాలంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు చేసి వినవచ్చు అన్నారు. ఈ సేవలను గర్భిణీలు బాలింతలు సక్రమంగా వినియోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ చంద్రశేఖర్, కిల్కారి పిఓ రాజు, సిహెచ్ఓ అమల, పీహెచ్ఎన్ ఎమ్మెల్యే హెచ్ పీ లు, ఏఎన్ఎంలు మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# అగ్ని బాదిత పసుపు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర లేదు

- 8న దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ముట్టడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం



**తెనాలి జూన్02(మనసులో మాట)**

రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా గాని దుగ్గిరాల శుభమహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని బాధ్యత పసుపు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు క్వింటాల్కు 7వేల రూపాయలు పరిహారం ఇప్పించటంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా ఈనెల 8వ తేదీన దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ యార్డు ముట్టడికి మంగళవారం స్థానిక కొత్తపేట ఎన్జీవోస్ కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి అధ్యక్షత జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పసుపు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జొన్న శివశంకరరావు మాట్లాడుతూ శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ అగ్ని ప్రమాదం జరిగినప్పుడు క్వింటాల్ పసుపు ధర 13400రూపాయిలు ఉందన్నారు. కానీ మంత్రి అచ్చం నాయుడుతో జరిగిన ఒప్పందంలో క్వింటాల్కు 7వేలు ఇప్పించాలని కోరినా గాని రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం పసుపు రైతులకు సహాయం చేయడంలో అలసత్వం వహిస్తుందని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం దుగ్గిరాల తహసిల్దార్ కార్యాలయం వద్ద దీక్షలు సందర్భంగా వచ్చిన ప్రస్తుత కేంద్ర మంత్రి డాక్టర్ పెమసాని చంద్రశేఖర్ రాబోయే మూడు నెలలు ఆగండి తమ ప్రభుత్వం వస్తుంది అని పేర్కొన్నారని, రెండు సంవత్సరాల నాలుగు నెలలు గడుస్తున్నా గాని ఇంతవరకు పసుపు రైతులకు అరకొర డబ్బులు ఇవ్వటమే గాని పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వకపోవడంలో గల ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేంద్రమంత్రి కార్యాలయం నుండి 5వేలకు సంతకాలు పెట్టి భవిష్యత్తులో పసుపు రైతులు వారి వారసులు ఎటువంటి లావాదేవీలు జరపరాదని సంతకం పెట్టమని చెప్పటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చిన మోడీ ప్రభుత్వం రైతుల ఉద్యమానికి తలవంచి పార్లమెంట్ లో క్షమాపణ చెప్పి బిల్లును ఉపసంహరించుకుందని గుర్తు చేశారు. పసుపు రైతులు ఆందోళన చేయకుండా ఏ ప్రభుత్వం రైతులకు న్యాయం చేయదన్నారు.ఈనెల 8వ తేదీన దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ యార్డు ముట్టడి 15వ తేదీన వ్యవసాయ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడుతూ శుభమహేశ్వరి కోల్డ్ స్టోరేజీ యజమాని నిర్లక్ష్యం కారణంగానే పసుపు పంట బూడిదగా మారిందని ఆయన ఆవేదన చెందారు. ఇప్పటికీ ప్రభుత్వ అధికారులు యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆయన ఆక్షేపించారు. అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖను ఒక్కసారి సీఎంఓ కార్యాలయం తెరచి చూడాలని ఆయన కోరారు. అప్పటి మార్కెట్ రేట్ ప్రకారం పసుపు డబ్బు చెల్లించాలని ఇన్సూరెన్స్ ఇవ్వాలని భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆ లేఖలో ముఖ్యమంత్రి తెలిపినట్లు ప్రసాద్ వివరించారు. ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించి వెంటనే పసుపు రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాది పట్టణ పరిసరాల అభివృద్ధి సంఘం అధ్యక్షులు దరిశి శివకోటేశ్వరావు మాట్లాడుతూ పోలీసులు ప్రభుత్వ యంత్రాంగం స్పందించి పసుపు రైతులను ఆదుకోవడంలో విఫలమైందని చెప్పారు.ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని పసుపు రైతులను ఆదుకోవాలని కోరారు. శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ అందరికీ శుభం చేకూర్చే పసుపు కోల్డ్ స్టోరేజీ బాధితులకు శుభం చేకూర్చలేదని తెలిపారు. శుభం మహేశ్వరి గోల్డ్ స్టోరేజ్ యజమాని తోపాటు ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం కారణంగానే పసుపు రైతులు రోడ్డున పడాల్సి వచ్చిందని ఆవేదన చెందారు. బాదిత పసుపు రైతుల సంఘం నాయకులు గద్దె శ్రీహరి మాట్లాడుతూ ఒక చిన్నారికి 16 కోట్ల రూపాయలు వైద్య సహాయం చేసిన మంత్రి లోకేష్ పసుపు రైతులకు 10 కోట్లు ఇప్పించలేరా ఆయన ప్రశ్నించారు. రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం ఎన్జీవో కళ్యాణమండపం నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. వర్ధిల్లాలి పసుపు రైతుల ఐక్యత. కోల్డ్ స్టోరేజ్ యజమాని చట్ట ప్రకారం శిక్షించాలి అరెస్టు చేయాలి అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి గుళ్ళపలి వెంకట సుబ్బారావు షేక్ హుస్సేన్ వలి, వెంకటప్ప రెడ్డి, ఎర్రి వెంకటేశ్వర రావు, భీమవరపు చిన్నరామిరెడ్డి, కళ్లం శ్రీనివాస్ రెడ్డి,రవి కిషోర్ లంకి రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, కోడూరు ఆంజనేయులు, రావెల రాజేష్, జి. నాగేశ్వరరావు,టి.వీర రాఘవులు ,బొల్లిమంత రామారావు, జొన్నల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ నిర్వహణ అధికారి శ్రీధర్ కు వినతి

## నేడు వెల్లటూరులో తెలుగుదేశం పార్టీ సమావేశం--రాజశేఖర్

**భట్టిప్రోలు జూన్ 2 మనసులో మాట**

భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో బుధవారం ఉదయం 10 గంటలకు పోలింగ్ బూత్ ఇన్చార్జిల సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లటూరు యూనిట్ ఇన్చార్జి కొల్లి రాజశేఖర్ మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్లటూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పోలింగ్ బూత్ ఇంచార్జి ల సమావేశం జరుగునని,కావున వెల్లటూరు యూనిట్ లోని 229,230,231,232,233 పోలింగ్ బూత్ లకు సంబంధించిన ఇంచార్జ్ లు,సహా ఇంచార్జ్ లు ఉదయం 10 గంటలకు వెల్లటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకోవాల్సిందిగ





## త్రికోటేశ్వర స్వామి దర్శించుకున్న టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు టి డి జనార్దన్

**చిలకలూరిపేట జూన్ 2 మనసులో మాట**

ప్రముఖ శైవ క్షేత్రం కోటప్పకొండ లో స్వయంభూ మూర్తిగా వెలిసిన శ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు డి టి జనార్ధన్ దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి దాసరి చంద్రశేఖర రావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ప్రత్యేక అభిషేక కార్యక్రమాల పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఆయన వెంట పల్నాడు జిల్లా తెలుగు యువత నాయకులు నన్నపనేని టరిష్, జీడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు,దగ్గుమల్లి సాంబశివరావు, చుండి భరత్ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాద స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు వాటర్ కూలింగ్ రిఫ్రిజిరేటర్ బహుకరణ

**వేటపాలెం జూన్ 2 మనసులో మాట**

వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు వేసవి కాలంలో చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో బాపట్ల జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు, చీరాల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దోగిపర్తి బాలకృష్ణ వాటర్ కూలింగ్ రిఫ్రిజిరేటర్‌ను బహుకరించారు.

చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేటపాలెం స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి. జనార్ధన్ రిఫ్రిజిరేటర్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాగబత్తుని పోతురాజు, వైశ్య ఫెడరేషన్ సభ్యులు కొత్త శ్రీనివాసరావు, చుండూరు సురేష్, మాజేటి వెంకట సుబ్బారావు, గట్టా రమేష్, చుండూరు నాగాంజనేయులు, శేఖర్, గ్రామ ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.


SRI KANCHERLA ATCHUTA RAO
PROUDLY PRESENTS
SSLS CREATIONS
Yadha Kumar's
- VICTORY OVER ENEMIES
Coming Soon..!!
PRODUCER K. UPENDRA
DIRECTOR YADHA KUMAR
CO PRODUCERS K SUBBA LAKSHMI, K SUNITHA
GUNA SEKHARAN RAGHU KUNCHE SHYAM KUMAR .P PRASADULA MADHU BABU DRAGON PRAKASH LOOKS RAJSEKHAR
UTTAR KUMAR CHANDU RAMESH SURYANARAYANA TRINADH BABU K. JANARDHAN SURYA CHANDRA RAMANA PUSHYAMI SURYA PRAKASH RAO
SFX

# మనసులో మాట

KANCHARLA

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ : హైదరాబాద్ - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 272 - బుధవారం - 3 జూన్ 2026 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 8+16 - వెల రూ. 7/-

ఉమ్మడి రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ


## తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

- కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హోర్ముజ్' జలసంధిని పూర్తిగా మూసివేత!



4

## భారత్‌లో ఎబోలా టెన్షన్

- ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి
- అప్రమత్తమైన భారత ప్రభుత్వం




4

## మరో రికార్డు దిశగా మోడీ

- 7 రోజుల్లో నెహ్రూ రికార్డుకు బ్రేక్
- అత్యధిక కాలం ప్రధానిగా కొత్త చరిత్ర
- 10న ఎన్డీఏ ముఖ్యమంత్రుల సమావేశం
- చంద్రబాబు ప్రవేశపెట్టనున్న తీర్మానం
- 9 వేల రోజుల పాలనా నాయకత్వానికి చేరువైన మోడీ

4



# నిరుద్యోగులకు గుడ్ న్యూస్

**ఈ నెలలోనే విద్యా, అటవీ, పోలీస్ శాఖల్లో నోటిఫికేషన్లు**

## ఇప్పటికే 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

## అద్దె ఇళ్ల బాధల నుంచి పేదలకు విముక్తి చేస్తాం





### విజన్-2047 లక్ష్యం దిశగా ముందడుగు

ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు

- తొలి ఏడాదే రైతుల ఖాతాల్లో రూ. 22 వేల కోట్లు జమ
- మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు
- రాచరికాన్ని సహించం.. తెలంగాణలో పెత్తందారీ వ్యవస్థకు చోటు లేదు
- పరేడ్ గ్రౌండ్స్ అవతరణ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు తీపి కబురు అందించారు. ఈ నెలలోనే విద్యా, అటవీ, పోలీసు శాఖల్లో భారీగా ఉద్యోగ ప్రకటనలు విడుదల చేస్తామని ప్రకటించారు. పదేళ్ల రాచరిక పాలనకు చరమగీతం పాడి, ప్రజాకాంక్షల ప్రభుత్వంగా ఏర్పడిన తమ పాలనలో సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో మంగళవారం అత్యంత వైభవంగా జరిగిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. రైతులకు రుణ విముక్తి, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళల సాధికారత లక్ష్యంగా అడుగులు వేస్తూ.. విజన్-2047 దిశగా రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన ఉద్ఘాటించారు.

వివరాలు 2లో..



3

## సంక్షేమం నుంచి సంక్షోభంలోకి..

పుష్కర తెలంగాణ కాస్తా ముష్కర తెలంగాణ

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత కేటీఆర్



## 91 మంది ఖైదీలకు ప్రభుత్వం క్షమాభిక్ష

వారి ఉపాధికి తోడ్పాటు అందిస్తామన్న జైళ్లశాఖ డీజీ

3

### SENSEX - సెన్‌సెక్స్

సెన్‌సెక్స్: 74,267 - నిఫ్టీ 50: 23,382



## పోరాట స్ఫూర్తికి తెలంగాణ ప్రతీక!

రాష్ట్ర ప్రజలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు

ఎక్స్ వేదికగా ప్రత్యేక సందేశం

2



## కాంగ్రెస్ కు తిరుగు లేదు!



2

వచ్చే ఎన్నికల్లో మాకు ప్రత్యర్థులే లేరు

- ధాన్యం కొనుగోళ్ల వైఫల్యం బీజేపీదే
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# తెలంగాణ ఎవరి జాగీరు కాదు!



- రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే నేను వ్యతిరేకించా
- కబ్జా చేసినట్లు తేలితే నా ఫామ్ హౌస్ ప్రభుత్వానికే రాసిస్తా
- స్థానిక నేతలపై విరుచుకుపడ్డ ఏపీ డిప్యూటీ సీఎం పవన్
- సభకు అనుమతి నిరాకరించిన హైకోర్టు.. ఇంట్లోనే ప్రెస్ మీట్

3

తెలంగాణలో జనసేన కచ్చితంగా పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుండబద్దలు కొట్టారు. నవ నిర్మాణ సభకు హైకోర్టు అనుమతి నిరాకరించడంతో.. జూబ్లీహిల్స్ లోని తన నివాసంలోనే ఆయన విలేకరులతో మాట్లాడారు. బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని, ఆంధ్రా వారిని తిడుతూ ఇంకెన్నాళ్లు కాలక్షేపం చేస్తారని ఘాటుగా ప్రశ్నించారు. అంతకుముందు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఇది ప్రజల జాగీరు.. మీ అయ్యది కాదు

- ఏపీ ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై భగ్గుమన్న మంత్రి పొన్నం ప్రభాకర్
- ముందుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్

3

## భలే మాట!




కొడుకు: నువ్వు ఎన్నికల్లో ఓడిపోతా లెండి.. నేను పరీక్షల్లో ఫెయిల్ అయితే అంత రాద్ధాంతం చేయాలా డాడీ?!

# పోరాట స్ఫూర్తికి తెలంగాణ ప్రతీక!

## రాష్ట్ర ప్రజలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు

### ఎక్స్ వేదికగా ప్రత్యేక సందేశం పంచుకున్న ప్రధానమంత్రి

**న్యూఢిల్లీ, జూన్ 2 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర పన్నెండవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వికసిత భారత్ సంకల్పాన్ని సాకారం చేయడంలో భాగంగా.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానానికి, ప్రగతి పథానికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పూర్తి మద్దతునిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ఒక ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు తమ సృజనాత్మకతకు, వ్యాపార దృక్పథానికి ప్రసిద్ధులని కొనియాడారు. ఈ రాష్ట్రం ధైర్యానికి, సంకల్పానికి, పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన గొప్ప చరిత్ర, వైభవోపేతమైన సంస్కృతిని కలిగి ఉందని ఉద్ఘాటించారు. వికసిత భారత్ అనే మన స్వప్నాన్ని సాకారం చేసే దిశగా తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించడానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలు, విజయాలు కలగాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.



### దేశ కీర్తిని పెంచాలి..

కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విశిష్టమైన సంస్కృతి, అద్భుతమైన పారిశ్రామిక నైపుణ్యంతో దేశ గమనంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. తెలంగాణ ప్రజల ఉత్సాహభరితమైన సంస్కృతి, వారి అద్భుతమైన పారిశ్రామిక స్ఫూర్తితో రాష్ట్రం రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన ప్రగతి శిఖరాలను, సంపదను సాధించి దేశ కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ రాష్ట్రం మరిన్ని ప్రగతి శిఖరాలను అధిరోహిస్తూ, భారతదేశ కీర్తి ప్రతిష్టలను మరింత గొప్పస్థాయికి తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని, జై తెలంగాణ అంటూ తన సందేశాన్ని ముగించారు. కాగా, రెండు వేల పద్నాలుగు జూన్ రెండున ఆంధ్రప్రదేశ్ వాయువ్య ప్రాంతం నుండి విడిపోయి, సుదీర్ఘ ప్రజాస్వామ్య పోరాటాల ఫలితంగా భారతదేశంలో సరికొత్త రాష్ట్రంగా తెలంగాణ అవతరించిన సంగతిని ఈ సందర్భంగా జాతీయ మీడియా గుర్తుచేసింది.

# రాష్ట్రాలు రెండైనా.. జాతి ఒక్కటే!

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చంద్రబాబు శుభాకాంక్షలు

**అమరావతి, జూన్ 2 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రాంతాలుగా రెండు రాష్ట్రాలు ఏర్పడినా తెలుగుజాతి అంతా ఎప్పటికీ ఒక్కటే అని సీఎం అన్నారు. మూడున్నర కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలతో, యువత బలిదానాలతో సిద్ధించిన రాష్ట్రం తెలంగాణ అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఏర్పడి నేటికి పన్నెండేళ్లని, ప్రాంతాలుగా రెండు రాష్ట్రాలు ఏర్పడినా తెలుగు జాతి అంతా ఎప్పటికీ ఒక్కటేనని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పోటీ పడి దూసుకుపోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎంతో చరిత్ర, సాంస్కృతిక నేపథ్యం ఉన్న తెలుగు గడ్డ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని, తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఏపీ రాజధాని అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా వెలగాలని కోరారు. ప్రతి తెలుగు కుటుంబానికి అభివృద్ధి ఫలాలు దక్కాలని, అత్యుత్తమ జీవన ప్రమాణాలు పొందాలని అన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంలో మన రెండు రాష్ట్రాలు కలిసి పని చేసి, కీలక భూమిక పోషించి తెలుగు వైభవాన్ని, ప్రభావాన్ని చాటాలి అంటూ సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు.



# తెలంగాణ ప్రజలకు జగన్ శుభాకాంక్షలు!

## ఇక్కడి ప్రజలతో ఎప్పటికీ సోదరభావమేనని వెల్లడి

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంపై వైఎస్ జగన్ పోస్ట్

**అమరావతి, జూన్ 2 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సోదర సోదరీమణులందరికీ తన హృదయపూర్వక ఆకాంక్షలు తెలుపుతున్నట్లు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయన ఒక పోస్ట్ పెట్టారు.



### సోదరభావంతోనే..

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో, ఆ తర్వాత రాష్ట్రం విడిపోయిన క్రమంలో కూడా వైఎస్ జగన్ తెలంగాణ ప్రజలతో, ఇక్కడి ప్రభుత్వాలతో ఎప్పుడూ సోదరభావంతోనే వ్యవహరిస్తూ వచ్చారు. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో తెలంగాణ ప్రజలకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిరుద్యోగులకు 'గుడ్ న్యూస్'

- ఈ నెలలోనే విద్యా, అటవీ, పోలీస్ శాఖల్లో నోటిఫికేషన్లు
- ఇప్పటికే 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- అద్దె ఇళ్ల బాధల నుంచి పేదలకు విముక్తి చేస్తాం
- విజన్-2047 లక్ష్యం దిశగా ముందడుగు
- రాచరికాన్ని సహించం.. తెలంగాణలో పెత్తందారీ వ్యవస్థకు చోటు లేదు
- పరేడ్ గ్రౌండ్స్ అవతరణ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 02 (మనసులో మాట):** తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిఫికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకల్లో భాగంగా విధులు అత్యుత్తమంగా నిర్వహించిన పలువురు పోలీసు అధికారులకు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్ట సేవా పురస్కారాలను ప్రదానం చేశారు.

### ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రభుత్వం..

"పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వం అని అన్నారు. గత ఆరు నెలల తమ పాలనలో ప్రజా సంకల్పాన్ని నిజం చేయడంలో విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని, రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు.

### ఈ నెలలోనే ఉద్యోగ ప్రకటనలు..

ఈ సందర్భంగా నిరుద్యోగులకు ముఖ్యమంత్రి శుభవార్త అందించారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజనీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్ ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. విద్యా రంగంలో భాగంగా ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ క్లాసులు ప్రారంభించామన్నారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉదయం బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని, త్వరలోనే జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. అద్దె ఇళ్ల బాధలు, కష్టాల నుండి పేదలకు విముక్తి కలిగించేందుకు గత ఐదు నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించగా, ఇందుకోసం రూ. 22 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఈసారి క్యూఆర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. కొత్త రేషన్ కార్డులను కూడా పంపిణీ చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు.

### లక్ష కోట్లు నీళ్లపాలు..

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని ఆరోపించారు. ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఒకేసారి రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామన్నారు. తొలి ఏడాదే రైతుల ఖాతాల్లో రూ. 22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ. 11,300 కోట్లు జమ చేశామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మహిళా సంఘాలకు రూ. 60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ. 10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు.

### అంగరంగ వైభవంగా వేడుకలు..

తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఖమ్మంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, హనుమకొండలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకల్లో పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో హైదరాబాద్ లోని సచివాలయం, అసెంబ్లీ భవనాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

# కాంగ్రెస్ కు తిరుగు లేదు!

- వచ్చే ఎన్నికల్లో మాకు ప్రత్యర్థులే లేరు
- రాష్ట్ర అభివృద్ధికి కేబినెట్ అంతా ఒక్క జట్టుగా పనిచేస్తోంది
- ధాన్యం కొనుగోళ్ల వైఫల్యం బీజేపీదే
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం, జూన్ 2 (మనసులో మాట):** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులే లేరని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. తెలంగాణ అవతరణ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రస్తుత మంత్రివర్గం ఒక జట్టులా అద్భుతంగా పనిచేస్తోందని తెలిపారు. అందరి లక్ష్యం రాష్ట్ర అభివృద్ధి మాత్రమేనని, క్షేత్రస్థాయిలో పని చేసే పార్టీలకు ఎలాంటి ఆర్భాటపు ప్రచారాలు అవసరం లేదన్నారు. అసెంబ్లీ, లోక్ సభ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన సత్తా చాటుకుందని గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వారికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించే అంశంపై సానుకూలంగా ఉన్నామన్నారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా అధికారులు పనిచేస్తున్నారని, దీనిపై ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తోందని ఆయన పేర్కొన్నారు.

### ఆరోగ్యశ్రీకి నెలకు రూ. 150 కోట్లు..

రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అత్యంత అద్భుతంగా నడుస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజలందరూ ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పథకం సజావుగా సాగడం కోసం ప్రభుత్వం ప్రతి నెలా రూ. 150 కోట్ల నిధులను కేటాయిస్తోందని వెల్లడించారు. ఈ పథకం ద్వారా పేదలకు రూ. 10 లక్షల వరకు వైద్య బీమా కవరేజీ లభిస్తుందన్నారు. వైద్య సేవలను మరింత బలోపేతం చేయడానికి వీలుగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో కొత్తగా పది వేల పడకలను పెంచుతున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకం కూడా లబ్ధిదారులకు ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని భరోసా ఇచ్చారు.

### ధాన్యం కొనుగోళ్ల వైఫల్యం బీజేపీదే..

ధాన్యం కొనుగోళ్లపై కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం తప్పుబట్టారు. బీజేపి నాయకులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై ఆయన విరుచుకుపడ్డారు. కేంద్రంలో ఉన్న బీజేపి ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వమని ధ్వజమెత్తారు. దేశంలో మొదటి నుండి గోదాముల్లో స్టాక్ ఉంచడం నేరమైనప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం అదానీ, అంబానీ లాంటి పెద్ద కార్పొరేట్ సంస్థలకు గోదాములు పెట్టుకునేలా లబ్ధి చేకూర్చిందని ఆరోపించారు. ఇక్కడి బీజేపి నేతలు రాజకీయాలు మాట్లాడటం మానేసి, కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరిగేలా చూడాలని డిప్యూటీ సీఎం గట్టిగా హితవు పలికారు.

### ఓటర్ల జాబితాపై దృష్టి పెట్టాలి..



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఎస్ ఆర్) పై మీడియా దృష్టి పెట్టాలని భట్టి విక్రమార్క సూచించారు. ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఓటర్ల మ్యాపింగ్, అన్ మ్యాపింగ్ ప్రక్రియలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రైతుల మోటార్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ కరెంటు మీటర్లు పెట్టబోమని, ఉచిత విద్యుత్ అందించి తీరుతామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపై ప్రతిపక్షాలు నోరు మెదపకపోవడమే భవిష్యత్తులో తమ విజయానికి నిదర్శనమన్నారు. ఇదే ఊపుతో రాబోయే జిల్లా పరిషత్ ఎన్నికలపై కూడా ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని, 2028లో జరిగే తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ప్రత్యర్థులే ఎవరూ లేరని ధీమా వ్యక్తం చేశారు.

# ఆర్ అండ్ బీలో 222 ఇంజనీర్ పోస్టులు

- నోటిఫికేషన్ విడుదల చేసిన టీజీపీఎస్సీ
- జూన్ 18 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తుల స్వీకరణ
- ఆగస్టు 10 నుంచి రాత పరీక్షలు

**హైదరాబాద్, జూన్ 2 (మనసులో మాట):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిరుద్యోగులకు మరో కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్హత కలిగిన అభ్యర్థులకు ఇది మంచి అవకాశంగా మారనుంది. రోడ్లు, భవనాల శాఖలో మొత్తం 222 ఖాళీల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నోటిఫికేషన్ లో భాగంగా 49 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు, 19 ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి జూన్ 18 నుంచి ఆన్ లైన్ దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏఈఈ పోస్టులకు జూలై 13 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా.. ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పోస్టులకు జూలై 15 వరకు గడువు కల్పించారు. అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్ లో పేర్కొన్న అర్హతలు, వయోపరిమితి, ఇతర నిబంధనలను పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. నియామక ప్రక్రియలో భాగంగా రాత పరీక్షలను ఆగస్టు 10 నుంచి 17 వరకు నిర్వహించనున్నారు. పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన అభ్యర్థులను తుది ఎంపికకు పరిగణనలోకి తీసుకుంటారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు కమిషన్ అధికారిక నోటిఫికేషన్ ను పరిశీలించాలని సూచిస్తున్నారు.



# తెలంగాణ ఎవరి జాగీరు కాదు!

- ఆంధ్రా వాళ్లను తిడుతూ ఇంకెన్నాళ్లు కాలక్షేపం చేస్తారు?
- రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే నేను వ్యతిరేకించా
- కబ్జా చేసినట్లు తేలితే నా ఫామ్ హౌస్ ప్రభుత్వానికే రాసిస్తా
- స్థానిక నేతలపై విరుచుకుపడ్డ ఏపీ డిప్యూటీ సీఎం పవన్
- సభకు అనుమతి నిరాకరించిన హైకోర్టు.. ఇంట్లోనే ప్రెస్ మీట్



**హైదరాబాద్, జూన్ 2 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు హైదరాబాద్ లో జనసేన తలపెట్టిన నవ నిర్మాణ సభకు హైకోర్టు అనుమతి నిరాకరించడంతో జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇంట్లోనే మీడియాతో మాట్లాడిన పవన్ కల్యాణ్.. తెలంగాణలో జనసేన కచ్చితంగా పోటీ చేస్తుందని ప్రకటించారు. తనను ఎవరైనా బెదిరించాలని చూస్తే భయపడేది లేదని ఘాటుగా హెచ్చరించారు.

### నవ నిర్మాణ సభకు హైకోర్టు బ్రేక్..

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో నవ నిర్మాణ సభ పేరుతో బహిరంగ సభ నిర్వహించాలని జనసేన భావించింది. భద్రత, ట్రాఫిక్ కారణాల దృష్ట్యా పోలీసులు అనుమతి నిరాకరించడంతో జనసేన నేతలు హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ వేశారు. సమయాభావం వల్ల ఇంత అకస్మాత్తుగా అత్యవసర విచారణ జరపలేమని న్యాయస్థానం ఆ పిటిషన్ ను కొట్టివేసింది. దీంతో సభకు బ్రేక్ పడింది. మరోవైపు పవన్ ఇంటి వద్దకు అభిమానులు, కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

### ఎక్స్ లో శుభాకాంక్షలు..

అంతకుముందు పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని దాశరథి కృష్ణమాచార్య పలికిన అక్షర సత్యం స్వేచ్ఛా గీతమై మోగిన రోజు ఇదని గుర్తుచేశారు. సకల జనుల సంకల్పం, అమరుల త్యాగాల రూపమే తెలంగాణ అని కొనియాడారు. జనసేన ఊపిరి పోసుకున్నది ఈ గడ్డపైనే అని, అణగారిన వర్గాల కోసం గళం వినిపించే తెగువ తెలంగాణ నేలకే ఉందని స్పష్టం చేశారు. ఐటీ, ఫార్మా, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ఆ అభివృద్ధి ఫలాలు అట్టడుగు వర్గాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు.

### బెదిరిస్తే భయపడేది లేదు..

తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణలో జనసేన ఉంటుందని, ఇక్కడ కచ్చితంగా పోటీ చేస్తామని కుండబద్దలు కొట్టారు. తెలంగాణ ఎవరి జాగీరు కాదని, తాటాకు చప్పుళ్లకు తాను భయపడనని తేల్చి చెప్పారు. భయపడేవాడినే అయితే పార్టీ ఎందుకు పెడతానని ప్రశ్నించారు. తనకు తెలంగాణపై ఉన్న ప్రేమ రాజకీయాలకు అతీతమన్నారు. ఆంధ్రా వాళ్లను ఇంకెంత కాలం తిడుతూ కాలక్షేపం చేస్తారని స్థానిక నేతలను నిలదీశారు. తన ఫామ్ హౌస్ ను కబ్జా చేసి కట్టానని నిరూపిస్తే.. దాన్ని రాష్ట్ర ప్రభుత్వానికే రాసిస్తానని సవాల్ విసిరారు.

### విభజన తీరుకే వ్యతిరేకం..

తెలంగాణ ఏర్పాటుకు తాను ఎన్నడూ వ్యతిరేకం కాదని, పార్లమెంటు తలుపులు మూసి రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే నాడు వ్యతిరేకించానని పవన్ కల్యాణ్ వివరించారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే ఇప్పుడు రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా ఉన్నారని విమర్శించారు. తెలంగాణకు ద్రోహం జరిగితే తొలి గళం వినిపించేది జనసేన పార్టీనే అని స్పష్టం చేశారు. ప్రజాకవి గద్దర్ తో తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందని, ఆయన బతికున్నప్పుడు ఇప్పుడు మాట్లాడుతున్న నేతలంతా ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై తనకు పూర్తి గౌరవం ఉందన్నారు. ఒక రాజకీయ విశ్లేషకుడు తన గురించి తప్పుగా మాట్లాడటం వల్లే ఈ వివాదమంతా మొదలైందని ఆయన స్పష్టం చేశారు.

# ఇది ప్రజల జాగీరు.. మీ అయ్యది కాదు

- ఏపీ ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై భగ్గుమన్న మంత్రి పొన్నం ప్రభాకర్
- ముందుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్



**హైదరాబాద్, జూన్ 2 (మనసులో మాట):** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. "తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల జాగీరు.. మీ అయ్య జాగీరు కాదు" అంటూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్ లో జనసేనాని పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై గాంధీభవన్ వేదికగా మంత్రి స్పందించారు. పవన్ కల్యాణ్ తెలంగాణకు వచ్చి ఏం పీకుతాడని ఆయన ప్రశ్నించారు.

### పవన్ పెయిడ్ ఆర్టిస్ట్..

పవన్ కల్యాణ్ ఓ పెయిడ్ ఆర్టిస్ట్ అని మంత్రి పొన్నం అభివర్ణించారు. తన దగ్గర డబ్బులు ఉంటే తాను కూడా పవన్ తో ఒక క్యారెక్టర్ చేయిస్తానన్నారు. తెలంగాణపై పవన్ కల్యాణ్ మరోసారి అక్కసు వెళ్లగక్కారంటూ మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తి పవన్ అని తెలిపారు. గద్దర్ కు కారు కొనిచ్చానని చెప్పినందుకు ముందుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వారి గురించి మాట్లాడాల్సిన అవసరం ఏముందని ఆయన సూటిగా ప్రశ్నించారు.

### అవన్నీ అబద్ధాలే..

తమకు ఆంధ్రప్రదేశ్ లోనే దిక్కులేదని పవన్ చెప్పుకున్నాడని మంత్రి ఎద్దేవా చేశారు. ఉద్యమ సమయంలో కూడా ఆంధ్రా వాళ్లను తాము ఏమీ అనలేదని, కానీ తాము ఆంధ్రా వాళ్లను ఏమో అన్నట్లు పవన్ కల్యాణ్ అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటులో ఏ బిల్లు చేసినా తలుపులు మూసే పాస్ చేస్తారని మంత్రి వివరించారు. కొండగట్టుకు ఇచ్చిన పైసలు పవన్ అయ్య జాగీరా అని సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు మీటింగ్ పెట్టడం రెచ్చగొట్టడం కాదా అంటూ అసహనం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ తిరిగితే జనాలు వస్తారు కానీ ఓట్లు వేయరని ఎద్దేవా చేశారు. ఆయన వచ్చినా, పోయినా తమకేం సంబంధం లేదన్నారు. తెలంగాణ ఎప్పుడైనా ఏపీ ప్రజలను స్వాగతిస్తూనే ఉంటుందని చెప్పారు. సినిమా నటుడిగా పవన్ ఎక్కడ తిరిగినా తమకేం ఇబ్బంది లేదన్నారు.

### అది జనసేన కాదు.. భజన సేన

పవన్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామా రామమోహన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పవన్ కల్యాణ్ ద్వంద్వ వైఖరికి ఈ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయని విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో పవన్ కల్యాణ్ ది జనసేన పార్టీ అని.. తెలంగాణలో బీజేపీకి భజన సేన అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణలో నిరుద్యోగంపై కొట్లాడుతానని అన్న పవన్ కల్యాణ్ కు.. కేంద్ర ప్రభుత్వం కారణంగా పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, పేపర్ లీక్ ఘటనలు కనిపించడం లేదా అని నిలదీశారు. ఒకవేళ కనిపించినా నిలబడి కొట్లాడటానికి కాళ్లు లేవా అంటూ ఘాటుగా స్పందించారు. "ఇది తెలంగాణ జాతి.. అమ్మలా ఆదరించడం తెలుసు.. తెలంగాణలో కుట్రలు చేస్తే అమ్మోరులా దహించడం కూడా తెలుసు" అంటూ పవన్ కు వార్నింగ్ ఇస్తూ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

# అమరుల త్యాగఫలమే తెలంగాణ

- దశాబ్దాల పోరాటాలకు ప్రతీక మన రాష్ట్రం
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా
- ఐటీ, ఫార్మా రంగాల్లో మనకు అంతర్జాతీయ గుర్తింపు
- లోక్ భవన్ లో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్, జూన్ 2 (మనసులో మాట):** అమరవీరుల త్యాగాలకు, దశాబ్దాల ప్రజాస్వామ్య పోరాటాలకు ప్రతీక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం లోక్ భవన్ లో గవర్నర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఆయన ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ, ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికీ గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు.

### స్వర్గం కంటే గొప్పది..

ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు. ఆధునిక తెలంగాణ నిర్మాణానికి పునాదులు వేసిన ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' అనే సూక్తిని ప్రస్తావిస్తూ.. జన్మభూమి స్వర్గం కంటే గొప్పదని పేర్కొన్నారు. తెలంగాణ శతాబ్దాల నాటి సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ వ్యవసాయ వారసత్వం రాష్ట్ర అసలైన జీవనాడిగా నిలిచాయని అన్నారు.

### అంతర్జాతీయ గుర్తింపు..

కాకతీయుల కాలం నాటి గొలుసుకట్టు చెరువుల నుంచి నేటి ఆధునిక సాగునీటి ప్రాజెక్టుల వరకు రైతాంగం చేసిన కృషి తెలంగాణను సస్యశ్యామలం చేసిందని గవర్నర్ కొనియాడారు. వ్యవసాయ రంగంతో పాటు ఐటీ, ఫార్మా, స్టార్టప్ తదితర రంగాల్లో తెలంగాణ అంతర్జాతీయ గుర్తింపు సాధించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు, 'సర్వే భవంతు సుఖినః' అనే ఆదర్శ స్ఫూర్తితో గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం, నగరాల ఆధునికీకరణ సమపాళ్లలో సాగుతూ సుసంపన్న తెలంగాణ నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు.

### దేశ ప్రగతిలో కీలక పాత్ర..

తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించి దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషించాలని గవర్నర్ ఆకాంక్షించారు. వేడుకల్లో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషోర్, సంయుక్త కార్యదర్శి శశికిరణా చారి, లోక్ భవన్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# 91 మంది ఖైదీలకు ప్రభుత్వం క్షమాభిక్ష

## వారి ఉపాధికి తోడ్పాటు అందిస్తామన్న జైళ్లశాఖ డీజీ

**హైదరాబాద్, జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం 91 మంది ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేసింది. దీంతో ప్రకటించిన ఖైదీలు జైళ్ల నుంచి విడుదల కానున్నారు. ఈ విషయాన్ని తెలంగాణ జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా వెల్లడించారు. విడుదలవుతున్న ఖైదీలు సమాజంలో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని, మళ్లీ జైలు బాట పట్టకుండా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆమె సూచించారు. విడుదల అవుతున్న వారిలో 85 మంది పురుషులు, ఆరుగురు మహిళలు ఉన్నారు. వీరిలో 38 మంది జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకుల్లో పనిచేయడానికి ఆసక్తి చూపినట్లు డీజీ తెలిపారు. వారికి వెంటనే నియామక పత్రాలు అందజేయనున్నట్లు చెప్పారు. మిగిలిన 53 మంది వ్యవసాయం, స్వయం ఉపాధి రంగాల్లో స్థిరపడాలని నిర్ణయించుకున్నారని, వారికి కూడా అవసరమైన సహకారం అందిస్తామని వెల్లడించారు. అలాగే విడుదల అవుతున్న మహిళా ఖైదీల్లో నలుగురికి కుట్టు మిషన్లు అందజేసి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. విడుదల అవుతున్న వారు బాధ్యతాయుతంగా జీవించి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకుంటే.. జైళ్ల శాఖ చేసిన కృషి ఫలించినట్లవుతుందని సౌమ్యా మిశ్రా పేర్కొన్నారు. గత ఏడాది కొత్త ప్రభుత్వం 213 మంది ఖైదీల విడుదలకు అనుమతి ఇవ్వగా, ఈసారి మరో 91 మందికి క్షమాభిక్ష మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ప్రత్యేక జీవో జారీ చేసిన ప్రభుత్వం, అర్హులైన ఖైదీలకు ఏడాదిలో మూడు సార్లు క్షమాభిక్ష ఆధారంగా విడుదల అవకాశాలు కల్పించే విధానాన్ని అమలు చేస్తోందని వెల్లడించారు.

# సంక్షేమం నుంచి సంక్షోభంలోకి తెలంగాణ

## పుష్కర తెలంగాణ కాస్తా ముష్కర తెలంగాణ

## తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత కేటీఆర్

**హైదరాబాద్, జూన్ 2:** తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు తెలంగాణ కళాకారులకు కేటీఆర్ సన్మానం చేశారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు అభివృద్ధి, సంక్షేమానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలోకి నెట్టబడిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నో పాటలు రాశారని కేటీఆర్ గుర్తు చేశారు. ఉద్యమ ప్రస్థానంలో కేసీఆర్ అనేక పాత్రలు పోషించారని, తెలంగాణ సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అనే నినాదంతో ముందుకు సాగి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కేసీఆర్ జీవిత గాథపై సినిమా తీయాలని ఒక దర్శకుడు తనను కలిసిన సందర్భాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆలోచిద్దామని కేసీఆర్ చెప్పారని, తెలంగాణ ఆవిర్భావం అనేది అన్ని ప్రతికూల పరిస్థితులను ఛేదించి సాధించిన చారిత్రక విజయమని ఆ దర్శకుడు అభిప్రాయపడ్డారని తెలిపారు. కేసీఆర్ అనే మూడు అక్షరాల ముందు 'ముఖ్యమంత్రి' అనే పదవి చాలా చిన్నదిగా కనిపిస్తుందని ఆయన వ్యాఖ్యానించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన కేటీఆర్.. 'పుష్కర తెలంగాణ ఇప్పుడు ముష్కరుల తెలంగాణగా మారిపోయింది. నిష్ఫల తెలంగాణగా మారిపోయింది' అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం పదవిని మాత్రమే కాదు.. అవసరమైతే ప్రాణత్యాగానికీ సిద్ధపడ్డ నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడిన ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించి వేలాది కుటుంబాల కష్టాలను తీర్చిన నాయకుడు కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొందరు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ పరిస్థితులపై స్పందిస్తూ.. 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే విజయం సాధించిందని, 2023 ఎన్నికల్లో కూడా ఒంటరిగానే పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని ఆరోపిస్తూ, ప్రస్తుతం రాష్ట్రాన్ని వెనక్కి నెట్టే విధంగా పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తూ.. గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలను దెబ్బతీస్తోందని ఆరోపించారు. 'వడ్డించిన విస్తరి లాంటి తెలంగాణను కుక్కలు చింపిన విస్తరిగా మార్చుతున్నారు' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంక్షేమం, అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ అన్నారు. అయితే ఈ పరిస్థితులు శాశ్వతం కాదని, 2028 డిసెంబర్‌లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

- పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు
- కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హార్ముజ్' జలసంధిని పూర్తిగా మూసివేత!



**న్యూఢిల్లీ, జూన్ 2:** పశ్చిమ ఆసియా (మిడిల్ ఈస్ట్)లో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లెబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని నిరసిస్తూ.. అమెరికాతో మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న దౌత్యపరమైన చర్చలను ఇరాన్ సోమవారం రద్దు చేసుకుంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'తస్నీమ్' ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు పూర్తిగా స్తంభించిపోవడంతో ఇరాన్ చర్చల బృందం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సదరు వార్తా సంస్థ పేర్కొంది. ఈ చర్చల నిలిపివేతపై ఇరాన్ ప్రతినిధులు స్పందిస్తూ.. "లెబనాన్‌లో ఇజ్రాయెల్ నిరంతరం సాగిస్తున్న అకృత్యాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. కాల్పుల విరమణ ఒప్పందానికి లెబనాన్ అంశం ఒక ముఖ్యమైన ముందస్తు షరతు. కానీ ఇప్పుడు లెబనాన్‌తో సహా అన్ని రంగాలలోనూ ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించింది. అందుకే మధ్యవర్తుల ద్వారా అమెరికాతో జరుపుతున్న చర్చలను, పత్రాల మార్పిడిని ఇరాన్ బృందం తాత్కాలికంగా నిలిపివేస్తోంది" అని తస్నీమ్ నివేదించింది. ఆక్రమిత ప్రాంతాల నుండి ఇజ్రాయెల్ దళాలు పూర్తిగా వెనక్కి వెళ్లాలని, అలాగే గాజా, లెబనాన్‌లలో సైనిక చర్యలను పూర్తిగా నిలిపివేయాలనే తమ డిమాండ్లు నెరవేరే వరకు అమెరికాతో దౌత్యపరమైన చర్చలను తిరిగి ప్రారంభించే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ నిర్ణయానికి కొద్దిసేపటి ముందే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ సోషల్ మీడియా వేదికగా అమెరికా, ఇజ్రాయెల్‌లను హెచ్చరించారు. లెబనాన్‌లో ఉద్రిక్తతలు పెంచడం అంటే.. అమెరికాతో కుదిరిన విస్తృత కాల్పుల విరమణ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని ఆయన స్పష్టం చేశారు. "ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనేది నిస్సందేహంగా లెబనాన్‌తో సహా అన్ని రంగాలకు వర్తిస్తుంది. ఏదైనా ఒక రంగంలో దీనిని ఉల్లంఘిస్తే, అది అన్ని వైపులా ఉల్లంఘించినట్లే అవుతుంది. దీనివల్ల వచ్చే పరిణామాలకు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది." అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ పేర్కొన్నారు. అమెరికాతో దౌత్య సంబంధాలు తెంచుకోవడంతో పాటు, ఇరాన్ తన కూటమి దేశాలతో కలిసి అంతర్జాతీయంగా అత్యంత కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్'ను పూర్తిగా స్తంభించిపోయేలా చేయడానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు ప్రకటించింది. దీనితో పాటు ఎర్రసముద్రంలోని 'బాబ్ ఎల్ మండేబ్'జలసంధి లోనూ ఇతర వ్యూహాత్మక పంథాలను అస్త్రాలుగా మార్చి, ఇజ్రాయెల్ మరియు దానికి మద్దతు ఇస్తున్న దేశాలను ఆర్థికంగా, సైనికంగా 'శిక్షించాలని' ఇరాన్ కూటమి నిర్ణయించింది. గాజా, లెబనాన్‌లలో ఇజ్రాయెల్ క్రూరమైన ఆర్మీ ఆపరేషన్లను తక్షణమే ఆపాలని, లేదంటే ఈ ప్రతిఘటన మరింత తీవ్రంగా ఉంటుందని ఇరాన్ పట్టుబడుతోంది. ఈ పరిణామాల వల్ల అంతర్జాతీయ చమురు సరఫరాకు మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# చమురు మంటల్లో సామాన్యుడు

## పెట్రో రేషనింగే ఏకైక మార్గమా?

చమురు మంటలు చల్లారేలా లేవు. ఇప్పటికే వరుసగా నాలుగుసార్లు పెట్రో ధరలను పెంచేశారు. వాణిజ్య సిలిండర్ ధరలు అమాంతంగా పైకి ఎగబాకాయి. పెట్రో సంక్షోభం ఇంకెన్నాళ్లో తెలియదు. అంతర్జాతీయం గా ముడి చమురు ధరలు పెరగడంతో భారత్ లాంటి దేశాలకు గుదిబండగా మారింది. ధరల దాడి ఇప్పట్లో ఆగేలా లేదు. పొదుపు మంత్రం పాటించిన ప్రధాని మోడీ అన్నింటా విఫలం అవుతోంది. పొదుపు ప్రభుత్వంలో కానరావడం లేదు. ధరలను అదుపు చేసే చిత్తశుద్ది కనిపించడం లేదు. పెట్రో ధరలతో అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఉప్పులు, పప్పులు మొదలుకుని అన్నీ పెరుగుతున్నాయి. వంటనూనెల ధరలు సలసల కాగుతున్నాయి. వీటిపై సమీక్షించాల్సిన కేంద్రం మిన్నకుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినా, వాటి డిమాండ్ తగ్గడం లేదు. ఎందుకంటే ప్రతి ఒక్కరికీ పెట్రో, డీజిల్, గ్యాస్ అనివార్యం అయ్యింది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగడంతో వినియోగదారులు వేరే సరుకుల కొనుగోలు తగ్గించి పెట్రో ఉత్పత్తులను కొనుగోలు చేస్తారు. అందుచేత పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడు వాటి డిమాండ్ తగ్గకపోగా ఇతర సరుకుల డిమాండ్ పడిపోతుంది. దాని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యం దిశగా అడుగులు వేస్తుంది. చమురు ఉత్పత్తుల సరఫరా ఎంతగా తగ్గితే అంతగా వాటి ధరలు పెరుగుతాయి. తగ్గిపోయిన సరఫరాకు తగ్గట్టు వాటి డిమాండ్ తగ్గిపోవాలంటే అంత ఎక్కువగా వాటి ధరలు పెరగాలి. అప్పుడు ఆర్థిక వ్యవస్థ అంత తీవ్రంగా మాంద్యంలో కూరుకుపోతుంది. దీనిపై ఆర్‌బిఐ గానీ, కేంద్రం కానీ సమీక్షించి చర్యలకు ఉపక్రమించడం లేదు. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధంతో ప్రపంచ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కు దాటేసింది. ప్రజలపైకి పెరిగిన చమురు భారాలను నెట్టడం అనివార్యంగా అనుసరిస్తున్నారు. ధరలు పెంయడం మినహా మిగతా చర్యలపై కేంద్రంలోని ఏ పాలకులు ఆలోచన చేయడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ గురించి వారి అవగాహన రాహిత్యం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవాలి. చమురు ధరలు పెరగడం అనేది దాని సరఫరా తగ్గినందువలన సంభవించేది కాదు. నిజానికి ఇప్పుడు ఒకవైపు యుద్ధం కొనసాగుతున్నా, చమురు నిల్వలు సరఫరాను కొనసాగించగల స్థాయిలోనే ఉన్నాయి. చమురు నిల్వలకు కొరత ఏర్పడబోతుందన్న అంచనాలతో ధరలు పెంచేస్తున్నారు. సరఫరా తగ్గడం, అంతర్ఆజతీయంగా బ్యారెల్ ధరలు పెరగడంతో ఆ భారం ప్రజలపై నెట్టేస్తున్నారు. వాస్తవానికి ఆర్థిక మాంద్యం వల్లే చమురు సరఫరాకు, డిమాండ్‌కు మధ్య సమతూకం ఏర్పడుతుంది. పెట్రో కొరత ఏర్పడినప్పుడు విచ్చలవిడి వినయోగాన్ని అదుపు చేయాలి. ప్రధానంగా సంపన్న వర్గాల వినియోగాన్ని నియంత్రించాలి. చమురు దిగుమతులు తగ్గినప్పుడు ఆ ప్రభావం వలన వినిమయం కూడా తగ్గిపోయి, ప్రత్యామ్నాయాల వైపు దృష్టి మళ్ళి దేశీయ ఉత్పత్తుల కోసం డిమాండ్ పెరుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ మీద ఈ విధానం ప్రభావం చూపుతుంది. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగినప్పుడు దేశీయంగా పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచకపోతే ఆ పెట్రో ఉత్పత్తులను దేశీయంగా ఉత్పత్తి చేసేవారు. పంపిణీ చేసేవారు నష్టపోతారు. ఆ నష్టాన్ని ప్రభుత్వం సబ్సిడీ ద్వారా భరించవచ్చు. అప్పుడు చమురు దిగుమతులకు మనం డాలర్ల రూపంలో చెల్లించవలసినది 8 శాతం పెరుగుతుంది. పెట్రో ఉత్పత్తుల రేషనింగ్ ద్వారా సంపన్నుల వినిమయాన్ని అదుపు చేస్తే అప్పుడు వారి వినిమయం వేరే ఉత్పత్తులవైపు మరలుతుంది. ఉపాధి కూడా పెరగవచ్చు. అంతే కాదు, శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి, జీవన ప్రమాణాలు పడిపోకుండా నిలబడతాయి. కేవలం సంపన్నుల వినిమయాన్ని మాత్రమే రేషనింగ్ ద్వారా అదుపు చేస్తే దానివల్లే పెట్రో వినిమయం అవసరమైన మోతాదు మేరకు తగ్గిపోతుందని కూడా చెప్పలేము. ఇది అందరికీ వర్తించాలి. ఇక్కడ మోడీ ప్రకటించిన పొదుపును అందరూ పాటించేలా తప్పనిసరి చేయాలి. పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచడం గాని, తద్వారా కోట్లాదిమంది ప్రజల మీద భారాలను మోపడం కాని, దేశ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం పెరగడానికి దోహదపడుతుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడంతో, తక్కిన ఉత్పత్తుల వినియోగం బాగా తగ్గిపోయింది. పైగా వినియోగదారులే పెట్రో ధరల పెంపు భారాన్ని కూడా భరించవలసి వచ్చింది. దాంతో సర్వత్రా ద్రవ్యోల్బణ పరిస్థితులు నెలకొన్నాయి. ఢిల్లీలో కాలుష్యాన్ని కంట్రోల్ చేయడానికి వాహనాలపై ఆంక్షలు విధించారు. ఇప్పుడు పెట్రోల్ కోసం కూడా ఇలా అంక్షలు విధించి ప్రజలను భాగస్వాములను చేయాలి. తగిన పద్ధతిలో కట్టుదిట్టంగా దానిని అమలు చేయడం సాధ్యమే. ఇలా చయడంతో పాటు, కాలర్ల అమ్మకాలనపైనా ఆంక్షలు విధించాలి. దీంతో పెట్రో ఆదాతో పాటు, కాలుష్యం కూడా తగ్గగలదు. ఎన్నో ప్రత్యమ్నాయ పద్దతులను అధ్యయనం చేయాల్సి ఉంది. అప్పుడే ధరల భారాన్ని ప్రజలపై పడకుండా చూడవచ్చు. నిల్వలు కరిగిపోకుండా చేయవచ్చు.



**డాక్టర్ కంచర్ల అచ్యుత రావు**
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# భారత్‌లో ఎబోలా టెన్షన్

## ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి
## అప్రమత్తమైన భారత ప్రభుత్వం




**న్యూఢిల్లీ, జూన్ 2:** కొంగో, ఉగాండా తదితర ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాధి వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలాలోని అత్యంత ప్రమాదకరమైన 'బుండిబుగ్యో' స్ట్రెయిన్ వేగంగా వ్యాపిస్తుండటంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా గైడ్‌లైన్స్ జారీ చేసింది. ముఖ్యంగా డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని భారతీయులను కోరినట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక ప్రకటన ద్వారా చెప్పింది. తాజా పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. మే 17, 2026న ఈ ఎబోలా వ్యాప్తిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్' గా ప్రకటించింది. అలాగే ఆఫ్రికా సీడీసీ సైతం దీనిని ఖండాంతర భద్రతా ముప్పుగా పరిగణించిందని 'ద హిందూ' పత్రిక తన నివేదికలో తెలిపింది. ఈ ప్రమాదకర పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మే చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, విమానాశ్రయాల్లో పటిష్టమైన స్క్రీనింగ్, నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఇప్పటివరకు ఎబోలా (బుండిబుగ్యో స్ట్రెయిన్) కేసులు ఏవీ నమోదు కాలేదనీ, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ముందస్తు జాగ్రత్తగా అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్ తప్పనిసరి చేశారు. గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి నేరుగా వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించి వచ్చిన వారు కచ్చితంగా స్వీయ నిర్బంధంలో ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ గట్టిగా సూచించింది. ఒకవేళ ఆ ప్రయాణికులలో అకస్మాత్తుగా జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరేచనాలు, లేదా శరీరంలో ఎక్కడినుంచైనా అకారణంగా రక్తస్రావం కావడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే స్థానిక ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలి. సాయం కోసం వెంటనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ '1075' కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేసింది. సకాలంలో వైద్య సహాయం పొందడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, ఇతరులకు వ్యాధి సోకకుండా నిరోధించవచ్చని ది హిందూ రిపోర్ట్ చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పంపింది. ఆసుపత్రులలో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, పరీక్షల కోసం ల్యాబొరేటరీలను ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. విమానాశ్రయంలో ఎవరైనా అనుమానిత రోగులు గుర్తిస్తే వెంటనే వారిని ప్రత్యేక అంబులెన్సుల ద్వారా ఐసోలేషన్ సెంటర్లకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

# మరో రికార్డు దిశగా మోడీ

- 7 రోజుల్లో నెహ్రూ రికార్డుకు బ్రేక్
- వరుసగా అత్యధిక కాలం ప్రధానిగా కొత్త చరిత్ర
- జూన్ 10న ఎన్డీఏ ముఖ్యమంత్రుల సమావేశం
- చంద్రబాబు ప్రవేశపెట్టనున్న ప్రత్యేక తీర్మానం
- 9 వేల రోజుల పాలనా నాయకత్వానికి చేరువైన మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 2:** ప్రధాని నరేంద్ర మోడీ మరో చారిత్రాత్మక మైలురాయికి చేరువయ్యారు. మరో ఏడు రోజుల్లో భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న వరుసగా అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన రికార్డును అధిగమించనున్నారు. జూన్ 9 నాటికి మోడీ వరుసగా 4,398 రోజులు ప్రధానిగా కొనసాగి కొత్త రికార్డును నమోదు చేయనున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ 1952 మే 13న తొలి లోక్‌సభ ఎన్నికల అనంతరం ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత 1964 మే 27 వరకు వరుసగా 4,397 రోజుల పాటు ప్రధానిగా కొనసాగారు. ఇప్పుడు అదే రికార్డును మోడీ అధిగమించబోతున్నారు. 2014 మే 26న ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోడీ, 2019లో రెండోసారి, 2024లో మూడోసారి వరుస విజయాలు సాధించి పదవిలో కొనసాగుతున్నారు. ఈ చారిత్రాత్మక సందర్భంగా జూన్ 10న ఎన్డీఏ ముఖ్యమంత్రులు, మిత్రపక్షాల నేతల సమావేశం నిర్వహించేందుకు కూటమి సిద్ధమవుతోంది. మోడీ నాయకత్వంలో దేశం సాధించిన పురోగతి, కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన కీలక కార్యక్రమాలను ప్రశంసిస్తూ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించనున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానిగా మోడీ ఇప్పటికే అనేక రికార్డులను సొంతం చేసుకున్నారు. అత్యధిక కాలం పదవిలో కొనసాగిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా చరిత్ర సృష్టించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ పేరిట ఉన్న 2,272 రోజుల రికార్డును కూడా గతంలోనే అధిగమించారు. అలాగే వరుసగా మూడు సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా నిలిచారు. మోడీ రాజకీయ జీవితంలో మరో విశేషం కూడా ఉంది. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, 2014 మే వరకు ఆ పదవిలో కొనసాగారు. అనంతరం ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికైన ప్రభుత్వాలకు నిరంతరాయంగా నాయకత్వం వహిస్తూ సుమారు 9 వేల రోజుల పాలనా అనుభవాన్ని నమోదు చేశారు. దేశ రాజకీయ చరిత్రలో ఎన్నికైన ప్రభుత్వాలకు ఇంత సుదీర్ఘ కాలం నిరంతరాయంగా నాయకత్వం వహించిన నేతగా మోడీ కొత్త అధ్యాయాన్ని లిఖించబోతున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# సీబీఎస్ఈ అన్ స్క్రీన్ మార్కింగ్ వివాదం

**న్యూఢిల్లీ, జూన్ 2:** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆన్-స్క్రీన్ మార్కింగ్ కు సంబంధించిన వివాదం మరింత ముదురుతోంది. కోఎంప్ట్ ఎడ్యుటెక్ సంస్థకు కాంట్రాక్ట్ కేటాయించిన విధానంపై సీబీఎస్ఈ నుంచి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పూర్తి నివేదిక కోరింది. ఈ వ్యవహారంలో అవకతవకలు జరిగాయని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరించింది. కోఎంప్ట్ కు కాంట్రాక్టును కేటాయించేటప్పుడు అనుసరించిన విధానాలు, నిర్ణయం తీసుకునే పక్రియలో పాల్గొన్న అధికారులతో సహా, టెండర్ పక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని సీబీఎస్ఈని మంత్రిత్వ శాఖ కోరింది. తొలిసారిగా అమలు చేసిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ విధానంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వేల ఫిర్యాదులు వచ్చాయి. కొన్ని సమాధాన పత్రాలు సరిగా స్కాన్ కాకపోవడం, పేజీలు కనిపించకపోవడం, మార్కుల లెక్కల్లో పొరపాట్లు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కొన్ని వేల జవాబు పత్రాలను తిరిగి మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాల్సి వచ్చింది . వివాదం రాజకీయ రంగు కూడా పులుముకుంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు (అఃూఇ బిినిటిస ఇనీనిబిసనీలిసబా). ఓఎస్ఎమ్ టెండర్ పక్రియలో మార్పులు చేసి కోఎంప్ట్‌కు అనుకూలంగా నిబంధనలను సడలించారని ఆరోపించారు. టెండర్ నిబంధనల్లో పలు మార్పులు జరిగాయని, దీంతో సంస్థకు అర్హత లభించిందని ఆయన పేర్కొన్నారు.



# తెలుగు ప్రజల హృదయేశ్వరి 'మల్లీశ్వరి'

తెలుగు చలనచిత్ర చరిత్రలో స్వర్ణ యుగానికి చెందిన గొప్ప చిత్రంగా మల్లీశ్వరి ఖ్యాతి గాంచింది. ఆ సినిమా భారతదేశం లోనే కాక ఇతర దేశాలలో కూడా చాలా రోజుల పాటు ప్రదర్శింప బడింది. రాచరికపు ఆడంబరాలను, ఆచారాలను చిత్రించినా ఆ సినిమా కమ్యూనిస్టు దేశమైన చైనా లోనే వంద రోజులకు పైగా ఆడింది. ఆ సినిమాకు మాటలు, పాటలు, కళ, నటన, సంగీతం, ఛాయా గ్రహణం, ఎడిటింగులతో సహా అంతా తానై బి.ఎన్.రెడ్డి నడిపించినవే. అందుకే కృష్ణశాస్త్రి "మల్లీశ్వరి సృష్టిలో మేమంతా నిమిత్త మాత్రులం. బి.ఎన్.రెడ్డి దీనికి సర్వస్వం." అన్నారు. శ్రీకృష్ణదేవ రాయలంటే ఆరాధనాభావమున్న, ఆంధ్రాంగ్ల సాహిత్యాలను విస్తృతంగా అధ్యయనం చేసిన బి.ఎన్.రెడ్డి రాయలవారి మీద ఒక సినిమా తీయాలని సంకల్పించారు. బి.ఎన్. తమ తొలి సినిమా 'వందేమాతరం' షూటింగు కోసం హంపి ప్రాంతానికి వెళ్ళినప్పటి నుండి అందుకు తగిన కథ కోసం వెదుకుతూనే ఉన్నారు. ఇల్లస్ట్రేటెడ్ వీక్లీలో వచ్చిన ఒక కథ, బుచ్చిబాబు వ్రాసిన "రాయల కరుణ కృత్యం" నాటిక కలిపి దేవులపల్లి కృష్ణశాస్త్రి చేత "మల్లీశ్వరి" స్క్రిప్టుగా అభివృద్ధి చేశారు. అయితే బుచ్చిబాబు పేరు కథా రచయితగా సినిమాలో స్థానం కల్పించ లేదు. 1951 డిసెంబర్ 20న విడుదలైన చిత్రం వాహినీ వారి మల్లీశ్వరి. ఇది దేవులపల్లి వారి తొలి సినిమా. అయన పాటలు – మాటలు, ర'సాలూరు' రాజేశ్వర రావు కమ్మని బాణీలు, ఎన్.టి.ఆర్., భానుమతిల అద్భుత నటన, ఘంటసాల – భానుమతి గార్ల విలక్షణమైన గాన పటిమ అన్నీ కలబోసిన రాగేశ్వరి మల్లీశ్వరి. శ్రీ కృష్ణ దేవరాయలు పాలించే విజయ నగరానికి సమీపాన నివసించే పల్లెటూరి యువ ప్రేమికులు మల్లి, నాగరాజు. తెలియక వెటకారానికి, మారువేషంలో వున్న రాయలు, పెద్దనలతో రాణివాసం పల్లకి కోరి, తద్వారా ప్రేమికులు విడిపోయి, విరహ వేదన అనుభవిస్తారు. అలనాడు మహాకవి కాళిదాసు ప్రేమికుల సంకేతాలను 'మేఘ సందేశం' గా రచించగా, ఈ చిత్రంలో నాయికా నాయకుల నడుమ తొణికిసలాడే ప్రణయ స్పందనా తరంగాలను 'ఆకాశ వీధిలో హాయిగా' తేలియాడే మబ్బు తునకతో పంపారు కృష్ణ శాస్త్రి. అంతేకాదు ఈ మల్లీశ్వరి మేఘమాల నిజంగానే దేశదేశాలు తిరిగింది, చైనాతో సహా. సాలూరికి ఇష్టమైన చక్కని ఈ పాటను రాగ మాలిక గా భీంపలాస్, కీరవాణి, హంసానంది రాగాలలో కూర్చి ఘంటసాల, భానుమతి గార్లతో అందాల ఓ మేఘమాల పాట పాడించారు సాలూరు వారు.

నందమూరి తారక రామారావు, భానుమతి, సురభి కమలాబాయి, బేబీ మల్లిక, మాస్టర్ వెంకటరమణ, న్యాపతి రాఘవరావు, ఋష్యేంద్ర మణి, శ్రీవాత్సవ, కుమారి, వంగర, కమలాదేవి తదితరులు తమ పాత్రలలో ఒదిగి పోయారు. చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు పరిపాలన నేపథ్యంలో ఈ చిత్ర కథ నడుస్తుంది. అప్పటి రాజవిధానం ప్రకారం రాజాంతఃపురంలో పని చేయడానికి ఇష్టపడిన యువతులను వారింటికి పల్లకీ పంపి, వారి కుటుంబానికి ధన కనక బహుమానాలు ఇచ్చి, రాజాస్థానా నికి పిలిపించే వారు. కాని ఒకసారి అంతఃపురంలో చేరిన యువతు లకు బయటి మగవారితో సంబంధాలు నిషిద్ధం. ఈ నియమాన్ని అతిక్రమించిన వారికి ఉరిశిక్ష వేసేవారు. చిత్రంలో పాటలు అన్నీ విశేషంగా జనాదరణ పొందాయి. లంబోదర లకుమికరా – పురందర దాసు కీర్తన; కోతీ బావకు పెళ్ళంట, కోవెల తోట విడిదంట; పిలచిన బిగువటరా ఔరౌరా; ఔనా! నిజమేనా! మరతునన్నా మరువలేను; ఉషా పరిణయం యక్షగానం– కమలాదేవి, భానుమతి, పరుగులు తీయాలి, గిత్తలు ఉరకలు వేయాలి; మనసున మల్లెల మాలలూగెనే; ఆకాశ వీధిలో హాయిగా ఎగిరేవు ; ఎన్నినాళ్ళకీ బతుకు పండెనో, ఎంత హాయి ఈ రేయి నిండెనో; ఝుం ఝుం ఝుం తుమ్మెదా తుమ్మెదా తదితర పాటలు చిరస్థాయిగా నిలిచిపోయాయి. ఒక సంప్రదాయ గానం, మరొక పురందరదాసు కీర్తన (గణేశ ప్రార్థన) తప్పించి మిగిలినవన్నీ దేవులపల్లి కృష్ణశాస్త్రి రచనలే. స్త్రీలను ఆకర్షించేందుకు భక్తి పాటలను ఏదో విధంగా చొప్పించే రోజుల్లో ఈ సినిమాలో టైటిల్స్ శ్రీగణనాథం అనే గీతం తప్ప మిగతా పాటలన్నీ సినిమాకు ముఖ్య కథాంశమైన అనురాగం, ప్రణయం, రెండవ థీం అయిన విజయనగర వైభవం చుట్టూ ఉండేలా రూపొందించారు. మొత్తం పాటల స్వరకల్పనకు ఆరు నెలల కాలం పట్టింది సినిమాలో మల్లీశ్వరి నాగరాజు ముందు ప్రదర్శించిన నృత్య గానాలను మారువేషంలో చూసిన అల్లసాని పెద్దన ఆశువుగా ఆమెను మెచ్చుకుంటూ ఓ పద్యం చెప్పే సన్నివేశం ఉంది. అల్లసాని పెద్దన రాసినట్లుగా అల్లిక జిగిబిగితో రావాలన్న జాగ్రత్త వల్ల కృష్ణశాస్త్రితో 108 పద్యాలు రాయించుకుని అందులో ఒక్కటి ఎంపిక చేసుకున్నారు బి.ఎన్.రెడ్డి. మల్లీశ్వరి చలనచిత్రం ద్వారా చిత్రరంగానికి ప్రముఖ కవి, భావకవితోద్యమంలో ముఖ్యుడైన దేవులపల్లి కృష్ణశాస్త్రిని పరిచయం చేశారు. ఈ చిత్రాన్ని సర్వేపల్లి రాధాకృష్ణ చూశారు. ఆయన గమనించిన విషయం – చిత్రంలో మల్లి, నాగరాజులు, మారువేషంలో ఉన్న రాయలవారిని కలిసింది పెద్దవర్షం వచ్చిన కారణంగా. ఐతే రాయలవారు వీరితో మాట్లాడి తిరిగి వెళ్ళిపోయే సమయంలో గుర్రాల స్వారీ వల్ల ధూళి రేగుతుంది. ఇది ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# సైకిల్ సామాన్యుని రవాణా సాధనం

## నేడు ప్రపంచ సైకిల్ దినోత్సవం



సైకిల్ మానవ జీవితంతో మమేకమైన ముఖ్యమైన వాహనం. మామూలుగా మనిషి పరుగెత్తే వేగం కంటే ఆరు రెట్ల వేగంతో ఇది ప్రయాణం చేయగలదు. దాని బరువు కంటే డజను రెట్ల బరువును మోసుకెళ్ళ గలదు. శబ్దం చేయకుండా ఇది ప్రయాణం చేయగలదు. ప్రధానంగా రోడ్డు ఉన్నా లేకున్నా, అన్ని రకాల రోడ్లపై వెళ్ళటం, ఎక్కడైనా సరే ఆపడానికి వీలుండటం కారణాలుగా అనేక దేశాల్లో సామాన్య మానవునికి అందుబాటులో ఉండే సాధారణ, రవాణా సాధనంగా సైకిలు పరిగణించ బడుతోంది. ఇది బహుళ ప్రయోజనకారి. ప్రయాణానికి, వ్యాయమానికి, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగ పడుతుంది. ఒకప్పుడు పనులను వేగవంతం, సులభ తరం చేయడంలో దీని పాత్ర ఎంతో ముఖ్యంగా ఉండేది. సైకిల్ సరళమైన, సరసమైన, పర్యావరణ అనుకూల రవాణా సాధనం. వైద్య, ఆరోగ్య పరంగా, క్రీడలు నిర్వహించేందుకు కూడా ఉపయోగిస్తుంటారు. ప్రస్తుతం మారుతున్న ఆధునిక కాలంలో సైకిల్ వాడకం గణనీయంగా తగ్గి పోయింది. ఎన్నెన్నో సౌకర్యాలు వచ్చి సైకిల్ వాడకం మరుగున పడిపోయింది. ప్రపంచ సైకిల్ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 3న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించ బడుతుంది. సైకిల్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం నిర్వహణ కోసం 2016వ సంవత్సరం నుంచి ప్రపంచ సైక్లింగ్ అలయెన్స్ (డబ్ల్యూసీఏ), ఐరోపా సైక్లిస్టు సమాఖ్య (ఈసీఎఫ్)లు ఐక్యరాజ్య సమితిని విజ్ఞప్తి చేశాయి. 2018, ఏప్రిల్ లో 193 దేశాలు పాల్గొన్న ఐక్యరాజ్య సమితి 72వ సాధారణ సదస్సులో ఈ తీర్మానాన్ని ఆమోదించ బడింది.

సైకిలు ఒక సాధారణమైన రవాణా సాధనము. ఇది మానవ శక్తితో నడపబడే రెండు చక్రాల వాహనము. దీనిని 19వ శతాబ్దంలో ఐరోపాలో మొదటి సారిగా ఉపయోగించారు. ప్రపంచంలో ప్రస్తుతం చైనాలో సైకిలు ఉపయోగం ఎక్కువగా ఉంది. విశ్వవ్యాప్తంగా ఇంచుమించు ఒక బిలియను సైకిళ్ళు ఉపయోగంలో ఉన్నట్లు అంచనా ఇవి మనుషులకు బొమ్మలు, వ్యాయామంలో, మిలటరీ, పోలీస్, సమాచార సరఫరా మొదలైన వివిధ రకాలుగా ఉపయోగ పడుతున్నాయి. సైక్లింగ్ ఒక రకమైన క్రీడ. రిక్షా ఒకరకమైన మూడు చక్రాల సైకిలు. సైకిలును మరింత చిన్నగానూ, వేగంగా పోయే లాగానూ చేయటంలో లాసన్ అనే ఇంగ్లండు దేశీయుడు కృతకృత్యుడయ్యాడు. రెండు చక్రాల నడుమ క్రాంక్ నీ, ఫెడల్ నీ తొలిసారిగా అమర్చింది ఇతడే. ఫెడల్ ని తొక్కినప్పుడు తొక్కేవాడి కాళ్ళ శక్తిని ఫెడల్ లకు అమర్చిన గేర్ చక్రం నుంచి వెనక ఇరుసు వద్ద ఉన్న చిన్న గేర్ చక్రానికి అందించటం కోసం స్వీడన్ కి చెందిన హాన్స్ రెనాల్డ్ ఒక గొలుసును వాడాడు. క్రమంగా చక్రాలకు స్పోక్ లు, బాల్ బేరింగులు, గేర్ లు, కూర్చోవడానికి స్ప్రింగ్ సీటు కనుక్కోబడ్డాయి. 1890 లో పెద్ద ఎత్తున సైకిళ్ళను తయారు చేయటంమొదలయ్యే సరికి అవి ఇంచుమించు ప్రస్తుతం వాడుతున్న నమూనా ప్రకారమే ఉండేవి. అయితే వాటికి అప్పట్లో టైర్లు మాత్రం లేవు. ప్రముఖ చిత్రకారుడు లియొనార్డో డావిన్సీ సైకిలును పోలిన రఫ్ స్కెచ్ లు కొన్ని గీశాడు. 1690 లో ఫ్రాన్సు జాతీయుడు దిసీవ్రాక్ సైకిలులాంటి వాహనాన్ని తొలిసారిగా రూపొందించాడు. దాన్ని "హాబీ హార్స్" అని పిల్చేవారు. దానికి పెడల్స్ లేవు. 1840 లో స్కాట్లాండు జాతీయుడైన కిర్క్ పాట్రిక్ మాక్మిలన్ పెడల్స్ ను జతచేసి నిజమైన సైకిలు రూపును కల్పించాడు. తర్వాత కొన్ని మార్పులకు గురిఅయి 1900 సంవత్సరంలో ఆధునికమైన సైకిలు తయారైంది. ఇది ఇప్పటి సైకిలు మాదిరే ఉండేది. రహదారి భద్రతను మెరుగుపరచడానికి, పాదచారులు భద్రతను కాపాడటానికి సైకిల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోంది. శారీరక శ్రమను బలోపేతం సామాజిక దూరాలను సులభతరం చేయడానికి ఉపయోగ పడుతుంది. సైక్లింగ్ కావల్సిన ఉత్తమ పద్ధతులను, సరైన మార్గాలను అవలంబించేలా సభ్య దేశాలను ప్రోత్సహిస్తోంది. డయాబెటిస్ ఉన్నవారికి ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించడానికి ప్రపంచ సైకిల్ దినోత్సవం కృషిచేస్తోంది.

ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ స్వచ్ఛంద సంస్థలు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ సైకిల్ వాడకంపై, సైక్లింగ్ చేయడంవల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కలిగిస్తాయి. సమాజంలో సైక్లింగ్ సంస్కృతి తెర మరుగు కాకుండా చేయడానికి, ప్రోత్సహించడానికి కావాల్సిన ఉత్తమ పద్ధతులను సరైన మార్గాలను అవలంబించేలా సభ్య దేశాలను ప్రోత్సహిస్తుంది. రహదారి భద్రతను మెరుగు పర్చడానికి సభ్య దేశాలను ప్రోత్సహించడమే కాకుండా పాదచారుల భద్రతను కాపాడడానికి సైకిల్ వాడకాన్ని ఎంతో ప్రోత్సహిస్తుంది. పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజు పెరుగుతున్న నేపథ్యంలో సైకిళ్ల కొనేందుకు, సైకిళ్లపై వెళ్లేందుకు ఇప్పటికి కొందరు ఆసక్తి చూపిస్తున్నారు. తాము వాడుకున్న సైకిళ్లను అపురూపమైన వస్తువులుగా నేటికీ భద్రంగా దాచి ఉంచిన వారూ ఉన్నారు. తాత, తండ్రుల నుంచి సైకిల్ రిపేరు జీవనోపాధిగా, కుటుంబ పోషణ చేస్తున్న వారెందరో ఇప్పటికీ ఉ న్నారు. సైకిల్ తొక్కడం వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి. శారీరక వ్యాయమానికి సైకిల్ తొక్కడం ఎంతో మంచిది. బీపీ, మధుమోహం లాంటి వ్యాధులు దరిచేరకుండా ఉంటాయి. రోజుకు ఐదారు కిలోమీటర్లు సైకిల్ తొక్కినట్లయితే ఆరోగ్యానికి ఎంతో మంచిదని నిపుణులు సూచిస్తుంటారు. అంతేకాదు సైకిల్ తొక్కడం వల్ల శరీరం హుషారుగా పని చేస్తుంది. మానసిక ఉల్లాసం కలుగుతుంది. ఆరోగ్యం పది కాలాల పాటు పదిలంగా ఉంటుందని చెబుతుంటారు పెద్దలు. సైకిలు బొమ్మను ఒక ఎన్నికల గుర్తుగా భారతదేశంలో ఎన్నికల సంఘం వాడుతున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సమాజ్ వాది పార్టీ లకు ఎన్నికల గుర్తుగా సైకిలు బొమ్మ ఇవ్వబడింది.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# ఆధునిక శరీర ధర్మశాస్త్ర పితామహుడు విలియం హార్వే

## నేడు విలియం హార్వే వర్థంతి

శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతి గురించి చాలా కాలం క్రితమే పరిశోధించి, భావి వైద్యులకు అపూర్వ విజ్ఞానాన్ని అందించిన గొప్ప శాస్త్రవేత్త విలియం హార్వే. మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెలతో పోల్చి చూసి శాస్త్ర బద్ధంగా అందజేసిన ఘనత విల్లియం హార్వేకు దక్కుతుంది. శరీరం ద్వారా రక్త ప్రసరణను కనుగొన్న మొదటి పరిశోధకుడు. శరీరంలో రక్త ప్రసరణను సరిగ్గా వివరించి, విలియం హార్వే, ధమనులు మరియు సిరలు పూర్తి సర్క్యూట్ ను ఏర్పరుస్తాయని చూపించాడు. సర్క్యూట్ గుండె వద్ద మొదలై గుండెకు తిరిగి వెళుతుందని అపూర్వ పరిశోధనల ఫలితాలను రుజువు పరిచాడు. మానవ శరీరంపై ఆసక్తి పెంచుకున్న హార్వే అనేక జంతువుల శరీర అంతర్భాగాలను క్షుణ్ణంగా పరిశీలించి గుండెకు, రక్త ప్రసరణ వ్యవస్థ కు సంబంధించి లోతుగా అధ్యయనం చేసిన క్రమంలో గుండె పనితీరు, రక్త ప్రసరణ విధానాలను గమనించాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టు కుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్పగలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు.

విలియం హార్వే (ఏప్రిల్ 1, 1578 – జూన్ 3, 1657) ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వైద్యశాస్త్రవేత్త. గుండె పనిచేసే తీరును, శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతిని చాలా క్రితమే వివరించి నేటి వైద్యులకు మార్గదర్శకుడయ్యాడు. నేడు హృదయం గురించి అందరికీ తెలుసు. రక్త ప్రసరణ వ్యవస్థ మొత్తం ఎలా నడుస్తుందో చెప్పగలుగుతున్నారు. అదే 16 వ శతాబ్దం వరకు గుండె గురించి దేవునికి తప్ప మానవ మాత్రులకు ఏమీ తెలియదు అని భావించే వారు. విలియం హార్వే ఇంగ్లండులోని ఫోక్‌స్టోన్‌లో 1578 ఏప్రిల్ 1న సంపన్నుడైన పట్టణ మేయరుకు పదిమంది సంతానంలో ఒకడిగా పుట్టాడు. పదిహేనవ యేట కేంబ్రిడ్జిలోని సైన్స్ కాలేజీలో చేరాడు. పట్టభద్రుడయ్యాడు. ఆపై వైద్య విద్య కోసం ఇటలీలోని పాడువా వైద్య విద్యాలయంలో చేరాడు. అక్కడ హారోనిమస్ ఫాబ్రీసియస్ అనే ప్రముఖ వైద్య శాస్త్రజ్ఞుని వద్ద శిష్యరికం చేశాడు. 1602 లో వైద్య శాస్త్రంలో పట్టా పుచ్చు కొనటమే కాకుండా ప్రత్యేకమైన యోగ్యతా పత్రాన్ని పొంద గలిగాడు. అక్కడి నుంచి లండన్ తిరిగి వచ్చాక ఇంగ్లండ్ రాజు మొదటి ఛార్లెస్ కొలువులో ఆస్థాన వైద్యుడిగా నియమితు డయ్యాడు. అంతటి హోదాలో ఉన్న సంపన్నులు ఎవరైనా విలాసంగా జీవితం గడిపేస్తారేమో కానీ, విలియం హార్వే మాత్రం కొత్త విషయాలు తెలుసుకోడానికి పరిశోధకుడిగా మారాడు. గుండెకు సంబంధించిన సందేహాలు మాత్రం ఆయనను వదలలేదు. గుండె నుండి బయలు దేరిన రక్తం రక్త నాళాలలో అటూ ఇటూ ప్రవహించి చివరికి హరించుకు పోతుందే తప్ప మళ్లీ గుండెను చేరదు అనే వాదంలో నిజం ఉన్నట్లు హార్వేకు తోచలేదు. పెద్ద పెద్ద సిరలలో కవాటాలు ఎందుకు ఉంటాయనే తపన కూడా ఆయనలో బయలు దేరింది. 1615 లో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ లో ఆయన లెక్చరర్ గా నియమింప బడ్డాడు. చేపలు, కప్పలు, కోళ్ళ పిండాలను జాగ్రత్తగా పరిశీలిస్తూ వాటి రక్త ప్రసరణ గురించి ఎంతో క్షుణ్ణంగా అధ్యయనం చేయ సాగాడు. గుండె ముడుచు కోవటం వల్ల రక్తం ధమనుల ద్వారా రక్త నాళాలకు వెళుతుందని తెలుసు కున్నాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. గుండెలో నాలుగు గదులు ఉంటాయని, ధమనుల ద్వారా గుండె లోని రక్తం బయటికి పంప్ చేయ బడుతుందని, సిరల ద్వారా కవాటాలు రక్తాన్ని గుండె వైపుకి వెళ్ళనిస్తాయే కాని గుండె లోంచి రక్తాన్ని వెలుపలికి రానివ్వవని తెలుసు కున్నాడు. ఒక అర గంటలో శరీరంలో ఉన్న మొత్తం రక్తం గుండె నుండి వెలువడే రక్తమే ఎక్కువగా ఉంటుందని నాడీ వేగం, గుండె స్పందించే రేటు ఆధారంగా నిర్ధారించుకో గలిగాడు. చనిపోయిన ఖైదీల శరీరాలను అడుగడుగునా పరిశీలించడం ద్వారా గుండె ఒక పంపులాగా పనిచేస్తుందని, శరీరంలో సిరలు, ధమనుల ద్వారా రక్తం వలయా కారంలో ప్రవహిస్తుందని తెలుసు కున్నాడు. రక్తం ప్రవహించే మార్గంలో వాల్వులు ఎలా పనిచేస్తాయో కనిపెట్టాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్ప గలిగాడు. తన పరిశీలనలతో రెండు



అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు.

1628 లో, 50 సంవత్సరాల వయస్సులో, హార్వే తన పరిశోధనా ఫలితాలను ప్రచురించాడు – సాధారణంగా దీనిని డి మోటో కార్డిస్ – ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అని పిలుస్తారు. ఆంగ్లంలో అనాటమికల్ స్టడీస్ ఆన్ ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అండ్ బ్లడ్ ఇన్ యానిమల్స్ అంటారు. ఈ ప్రచురణ వైద్య శాస్త్ర చరిత్రలో అపూర్వమైనది. పరిశోధనల ద్వారా వచ్చిన ఫలితాలను మళ్ళీ పరిశోధనల ద్వారానే రూఢి పరచాలనే శాస్త్రవాది హార్వే. ఈ పుస్తకం ప్రచురించిన మూడు సంవత్సరాల తరువాత హార్వే మొదటి చార్లెస్ మహారాజుకు రాజ వైద్యునిగా నియమించ బడ్డాడు. కానీ రాజకీయ విపరిణామాల కారణంగా హార్వే లండన్ విడిచి పెట్టవలసి వచ్చింది. అప్పుడే కొంతమంది దుండగులు హార్వే ఇంటిలో లేని సమయం చూచి ఆయన నాలుగు దశాబ్దాలుగా సేకరించిన దాచుకున్న అమూల్యమైన విజ్ఞాన సంపద నంతా నాశనం చేశారు. అయినా హార్వే బాధ పడలేదు. నిరాశతో క్రుంగిపోలేదు. ప్రత్యుత్పత్తి, పిండాభివృద్ధి అంశాల మీద జీవితమంతా పరిశోధించాడు. 1651 లో "ఎక్సర్ సైజస్ ఆన్ ది జనరేషన్ ఆఫ్ ఆనిమల్స్" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ఈ పుస్తకం ప్రతులు అతి త్వరిత గతిలో అమ్ముడైపోయి కొత్త చరిత్రను సృష్టించాయి. హార్వే 1657 సంవత్సరం జూన్ 3 న మరణించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494



# బంగారం ధరలు స్థిరం

**వెండి రేట్లలోనూ మార్పులేదు**

**హైదరాబాద్, జూన్ 2 :** పసిడి కొనుగోలు చేయాలనుకునే వారికి ఊరటనిచ్చే పరిస్థితులు కొనసాగుతున్నాయి. గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు మంగళవారం స్థిరంగా నమోదయ్యాయి. సోమవారం భారీగా తగ్గిన ధరలు ఈ రోజు ఎలాంట మార్పు లేకుండా కొనసాగడం కొనుగోలుదారులకు సానుకూల సంకేతంగా భావిస్తున్నారు. సోమవారం 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధరపై రూ.820 తగ్గగా, 22 క్యారెట్ల బంగారంపై రూ.750, 18 క్యారెట్ల బంగారంపై రూ.610 తగ్గుదల నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో ధరల కదలికలు, డాలర్ మారకపు విలువల్లో మార్పులు, పెట్టుబడిదారుల కొనుగోలు ధోరణులు బంగారం ధరలపై ప్రభావం చూపుతున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మంగళవారం ఉదయం 10 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,56,220 వద్ద కొనసాగుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,43,200గా ఉండగా, 18 క్యారెట్ల బంగారం ధర రూ.1,17,170 వద్ద స్థిరంగా ఉంది రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో కూడా బంగారం ధరలు ఇదే స్థాయిలో కొనసాగుతున్నాయి. విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, వరంగల్, ఖమ్మం, కడప, అనంతపురం వంటి ప్రాంతాల్లోనూ ధరల్లో ఎలాంటి మార్పు కనిపించలేదు. దీంతో ఇటీవల ధరలు మరింత పెరుగుతాయేమోనని ఎదురుచూస్తున్న వినియోగదారులు ప్రస్తుతం కొనుగోళ్లపై దృష్టి సారిస్తున్నారు. ఇక వెండి ధరల విషయానికి వస్తే, మంగళవారం వెండి రేట్లు కూడా స్థిరంగానే కొనసాగాయి. హైదరాబాద్ మార్కెట్‌లో 100 గ్రాముల వెండి ధర రూ.29 వేల వద్ద ఉండగా, కిలో వెండి ధర రూ.2.90 లక్షలుగా నమోదైంది. గత కొన్ని రోజులుగా వెండి ధరల్లో కూడా పెద్దగా హెచ్చుతగ్గులు కనిపించకపోవడం గమనార్హం. వచ్చే రోజుల్లో అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, అమెరికా వడ్డీ రేట్ల నిర్ణయాలు, డాలర్ బలహీనత లేదా బలపాటు, భౌగోళిక రాజకీయ పరిణామాలు బంగారం, వెండి ధరల దిశను నిర్ణయించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ధరలు స్థిరంగా ఉండటంతో ఆభరణాల కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న వినియోగదారులకు ఇది అనుకూల సమయంగా భావిస్తున్నారు.

# వాణిజ్య గ్యాస్ ధరల మోత.. సామాన్యులకు మాత్రం ఊరట

**న్యూఢిల్లీ, జూన్ 2 :** దేశవ్యాప్తంగా వాణిజ్య అవసరాల కోసం వినియోగించే ద్రవీభవన పెట్రోలియం వాయువు సిలిండర్ల ధరలను చమురు మార్కెటింగ్ సంస్థలు మరోసారి పెంచాయి. అయితే గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పులు చేయకపోవడంతో సాధారణ వినియోగదారులకు కొంత ఉపశమనం లభించింది. కొత్త ధరలు జూన్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి. తాజా సవరణల ప్రకారం రాజధాని ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరపై రూ.42 పెంపు జరిగింది. దీంతో ఒక్కో సిలిండర్ ధర రూ.3,113.50కు చేరుకుంది. కోల్‌కతాలో రూ.53.50 పెరగడంతో అక్కడి ధర రూ.3,255.50కు చేరింది. ముంబై, చెన్నై, హైదరాబాద్‌తో పాటు దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో కూడా ధరలను పెంచారు. అలాగే ఐదు కిలోల స్వేచ్ఛా వాణిజ్య సిలిండర్ ధరను రూ.11 పెంచడంతో ఢిల్లీలో అది రూ.821.50కు చేరింది. అయితే గృహ వినియోగదారులకు ఉపయోగపడే సబ్సిడీ, సాధారణ వంటగ్యాస్ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. దీంతో కుటుంబాల నెలవారీ ఖర్చులపై అదనపు భారం పడకుండా ప్రభుత్వం, చమురు సంస్థలు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అంతర్జాతీయ విమానయాన రంగానికి ఊరటనిస్తూ విమాన టర్బైన్ ఇంధనం ధరలను సుమారు 2.7 శాతం మేర తగ్గించారు. ఈ తగ్గింపు ప్రధానంగా విదేశీ విమాన సర్వీసులకు వర్తించనుంది. అయితే దేశీయ విమానయాన సంస్థలకు వర్తించే ఇంధన ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ ఇంధన సరఫరా వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో ఇంధన నిల్వలను బలోపేతం చేసేందుకు ఈ ధరల సవరణలు చేపట్టినట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ప్రపంచ మార్కెట్‌లో ముడి చమురు ధరల హెచ్చుతగ్గులు, సరఫరా భద్రత వంటి అంశాలు కూడా ఈ నిర్ణయాలపై ప్రభావం చూపినట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరల పెంపు ప్రభావం ముఖ్యంగా హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, క్యాటరింగ్ సంస్థలు మరియు చిన్న ఆహార వ్యాపారాలపై పడే అవకాశం ఉంది. వారి నిర్వహణ వ్యయాలు పెరగడంతో కొన్ని ప్రాంతాల్లో ఆహార పదార్థాల ధరలపై కూడా ప్రభావం కనిపించే అవకాశముందని వ్యాపార వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే గృహ వినియోగ సిలిండర్ల ధరలు యథాతథంగా ఉండటం వల్ల సామాన్య కుటుంబాలకు మాత్రం తక్షణ భారం తప్పిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# మారుతీకి రికార్డు అమ్మకాలు

**న్యూఢిల్లీ, జూన్ 2 :** దేశీయ ఆటోమొబైల్ రంగంలో అగ్రగామిగా కొనసాగుతున్న మారుతీ సుజుకీ ఇండియా మరో అరుదైన మైలురాయిని అధిగమించింది. గత మే నెలలో సంస్థ చరిత్రలోనే అత్యధిక నెలవారీ వాహన విక్రయాలను నమోదు చేసి కొత్త రికార్డు సృష్టించింది. అన్ని విభాగాల వాహనాలను కలిపి మొత్తం 2 లక్షల 42 వేల 688 యూనిట్ల విక్రయాలు సాధించడం ద్వారా భారతీయ వాహన రంగంలో తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించింది. భారతదేశంలో ప్రస్తుతం తీవ్రమైన పోటీ నెలకొన్నప్పటికీ, వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మారుతీ సుజుకీ ఈ స్థాయి అమ్మకాలు సాధించడం విశేషంగా మారింది. ముఖ్యంగా కుటుంబ అవసరాలకు అనుగుణంగా ఉండే ప్రయాణికుల కార్లు, క్రీడోపయోగ వాహనాలు, బహుళ ప్రయోజన వాహనాలకు మార్కెట్లో పెరుగుతున్న డిమాండ్ ఈ విజయానికి ప్రధాన కారణంగా నిలిచింది. విక్రయాల గణాంకాలను పరిశీలిస్తే, చిన్న కార్లు మరియు సెడాన్ విభాగంలో మారుతీకి చెందిన ప్రముఖ నమూనాలు అత్యధిక ఆదరణ పొందాయి. బాలెనో, స్విఫ్ట్, డిజైర్, వాగన్ ఆర్ వంటి ప్రజాదరణ పొందిన కార్లు కలిపి 1 లక్ష 90 వేల 337 యూనిట్ల విక్రయాలను నమోదు చేశాయి. మధ్యతరగతి కుటుంబాలకు అనువైన ధరలు, అధిక ఇంధన సామర్థ్యం, తక్కువ నిర్వహణ ఖర్చు, విశ్వసనీయ పనితీరు వంటి అంశాలు ఈ కార్లకు భారీ డిమాండ్ తీసుకువచ్చాయి. ఇక క్రీడోపయోగ వాహనాల విభాగంలో కూడా సంస్థ దూసుకుపోయింది. బ్రెజా, గ్రాండ్ విటారా, ఎర్టిగా, ఎక్స్‌ఎల్-6, జిమ్నీ వంటి వాహనాలు వినియోగదారులను ఆకట్టుకున్నాయి. ఈ విభాగంలో మొత్తం 79 వేల 267 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. ఆధునిక సాంకేతికత, ఆకర్షణీయమైన రూపకల్పన, మెరుగైన భద్రతా సదుపాయాలు, కుటుంబ ప్రయాణాలకు అనువైన విశాలమైన అంతర్గత స్థలం ఈ వాహనాల విజయానికి బలంగా నిలిచాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి మహానగరాల వరకు విస్తరించిన విక్రయ కేంద్రాలు, సేవా కేంద్రాల వ్యవస్థ కూడా సంస్థ విజయానికి ముఖ్య కారణంగా నిలుస్తోంది. వాహనం కొనుగోలు చేసిన తర్వాత కూడా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా మారుతీ మార్కెట్లో విశ్వాసాన్ని పెంచుకుంది. విడిభాగాల సులభ లభ్యత, తక్కువ నిర్వహణ వ్యయం, అధిక పునర్విక్రయ విలువ వంటి అంశాలు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. దేశీయ వాహన పరిశ్రమలో వినియోగదారుల అభిరుచులు మారుతున్నప్పటికీ, వాటికి అనుగుణంగా కొత్త నమూనాలను ప్రవేశపెడుతూ మారుతీ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. సాంకేతికత, నాణ్యత, వినియోగదారుల అవసరాల మధ్య సమతుల్యతను పాటించడం సంస్థ విజయ రహస్యంగా పరిశ్రమ నిపుణులు పేర్కొంటున్నారు. మే నెలలో నమోదైన ఈ చారిత్రక విక్రయాలు సంస్థ భవిష్యత్ వృద్ధికి మరింత బలాన్ని చేకూర్చనున్నాయి. పండుగల సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో, కొత్త వాహనాల కొనుగోళ్లపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతుండటంతో రాబోయే నెలల్లో కూడా మారుతీ సుజుకీ మరిన్ని రికార్డులు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# యూపీఐతో పీఎఫ్ డబ్బులు క్షణాల్లోనే ఖాతాలోకి!




**న్యూఢిల్లీ, జూన్ 2 :** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కలిగించే శుభవార్త అందించింది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది పీఎఫ్ ఖాతాదారులు ఇకపై తమ భవిష్య నిధి ఖాతాల్లోని అర్హత ఉన్న మొత్తాన్ని యూపీఐ ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసుకునే అవకాశం పొందనున్నారు. ఈ కొత్త వ్యవస్థకు సంబంధించిన సాంకేతిక పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయని, త్వరలోనే సేవలను ప్రారంభించనున్నట్లు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా వెల్లడించారు. ప్రస్తుతం పీఎఫ్ ఖాతా నుంచి నగదు ఉపసంహరించుకోవాలంటే దరఖాస్తు ప్రక్రియ, పరిశీలన, ఆమోదం వంటి దశల కారణంగా పలుమార్లు రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ముఖ్యంగా పెద్ద మొత్తాల ఉపసంహరణకు అదనపు ధ్రువీకరణ అవసరమవుతుండటంతో జాప్యాలు ఎదురవుతున్నాయి. కొత్త విధానం అమల్లోకి వచ్చిన తర్వాత ఈ సమస్యలకు ముగింపు పలకాలని అధికారులు భావిస్తున్నారు. పూర్తిగా డిజిటల్ విధానంలో సభ్యులు తమ ఖాతాలోని అర్హత ఉన్న మొత్తాన్ని కేవలం కొన్ని నిమిషాల్లోనే పొందగలుగుతారు. ఈ కొత్త సేవను భవిష్య నిధి సంస్థ మూడో దశ డిజిటల్ సంస్కరణల్లో భాగంగా అమలు చేయనుంది. సభ్యులు తమ మొబైల్‌లో ఉన్న ప్రభుత్వ సేవల వేదిక ద్వారా ఖాతాలో అందుబాటులో ఉన్న అర్హత మొత్తాన్ని పరిశీలించగలరు. అనంతరం యూపీఐ ఆధారిత ధ్రువీకరణ పూర్తి చేసి, ఆ మొత్తాన్ని తమ బ్యాంకు ఖాతాకు తక్షణమే బదిలీ చేసుకోవచ్చు. డబ్బు జమ అయిన వెంటనే యూపీఐ లావాదేవీలు, నగదు ఉపసంహరణలు లేదా ఇతర అవసరాల కోసం వినియోగించుకోవచ్చు. అనారోగ్యం, పిల్లల విద్య, వివాహం, గృహ నిర్మాణం వంటి అత్యవసర అవసరాల కోసం సభ్యులు వెంటనే నిధులు పొందగలగడం ఈ విధానం ప్రధాన ప్రయోజనంగా భావిస్తున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో డబ్బు కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సిన అవసరం లేకపోవడం ఉద్యోగులకు పెద్ద ఉపశమనం కలిగించనుంది. అయితే ఈ సదుపాయాన్ని పొందాలంటే కొన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. సభ్యుడికి చెల్లుబాటు అయ్యే యూనివర్సల్ అకౌంట్ నంబర్ ఉండాలి. ఆ ఖాతాకు ఆధార్, పాన్ కార్డులు అనుసంధానమై ధ్రువీకరణ పూర్తై ఉండాలి. అలాగే భవిష్య నిధి రికార్డుల్లో ఉన్న పేరు, పుట్టిన తేదీ వంటి వివరాలు ఆధార్‌లోని వివరాలతో పూర్తిగా సరిపోవాలి. వివరాల్లో తేడాలు ఉంటే సేవలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. భవిష్య నిధి ఖాతాలోని మొత్తం సొమ్మును ఒకేసారి ఉపసంహరించుకునే అవకాశం మాత్రం ఉండదు. ఉద్యోగి భవిష్యత్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఖాతాలోని కొంత మొత్తం శాశ్వతంగా భద్రపరుస్తారు. మిగిలిన అర్హత ఉన్న భాగాన్ని మాత్రమే సభ్యులు యూపీఐ ద్వారా పొందగలరు. సభ్యుల సేవలను మరింత సులభతరం చేయడానికి భవిష్య నిధి సంస్థ త్వరలో వాట్సాప్ ఆధారిత సమాచార సేవను కూడా అందుబాటులోకి తీసుకురానుంది. దీని ద్వారా సభ్యులు తమ ఖాతా నిల్వ, ఉపసంహరణ అర్హత, దరఖాస్తుల స్థితి వంటి వివరాలను కేవలం ఒక సందేశంతో తెలుసుకునే అవకాశం కల్పించనున్నారు. ఈ చర్యలతో భవిష్య నిధి వ్యవస్థను పూర్తిగా డిజిటల్, పారదర్శక మరియు వేగవంతమైన సేవా వేదికగా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

# మార్కెట్లు జోష్‌లో ముగింపు

**ముంబై, జూన్ 2 :** భారతీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాలతో ముగిశాయి. సమాచార సాంకేతిక, లోహాలు, వినియోగ వస్తువుల రంగాలకు చెందిన షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో ప్రధాన సూచీలు సానుకూలంగా కదిలాయి. అయితే భారత్-అమెరికా మధ్య జరుగుతున్న కీలక వాణిజ్య చర్చల నేపథ్యంలో పెట్టుబడిదారులు జాగ్రత్త ధోరణిని కొనసాగించారు. రోజంతా లాభనష్టాల మధ్య సాగిన ట్రేడింగ్ అనంతరం ముంబై స్టాక్ మార్కెట్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 382.50 పాయింట్లు పెరిగి 74,649.84 వద్ద ముగిసింది. జాతీయ స్టాక్ మార్కెట్ సూచీ నిఫ్టీ 100.95 పాయింట్లు లాభపడి 23,483.55 వద్ద స్థిరపడింది. ప్రధానంగా సమాచార సాంకేతిక రంగానికి చెందిన కంపెనీల షేర్లు మార్కెట్‌ను ముందుకు నడిపించాయి. సెన్సెక్స్‌లో సమాచార సాంకేతిక రంగ దిగ్గజాలు, పోర్టు సేవల సంస్థలు, సాంకేతిక సేవల కంపెనీల షేర్లు మంచి లాభాలను నమోదు చేశాయి. మరోవైపు విద్యుత్, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగాలకు చెందిన కొన్ని షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అయినప్పటికీ మొత్తం మార్కెట్‌పై సానుకూల ప్రభావం కొనసాగింది. పెద్ద కంపెనీలతో పాటు మధ్యతరహా, చిన్నతరహా కంపెనీల షేర్లలో కూడా కొనుగోళ్లు కనిపించాయి. మధ్యతరహా కంపెనీల సూచీ స్వల్ప లాభాలతో ముగియగా, చిన్నతరహా కంపెనీల సూచీ మరింత మెరుగైన ప్రదర్శన కనబరిచింది. ఇది మార్కెట్‌లో పెట్టుబడిదారుల విశ్వాసం కొనసాగుతోందనే సంకేతంగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. రంగాల వారీగా పరిశీలిస్తే సమాచార సాంకేతిక రంగం అత్యధిక లాభాలను నమోదు చేసింది. ప్రపంచ మార్కెట్లలో సానుకూల సంకేతాలు, కృత్రిమ మేధ, డిజిటల్ సేవలకు పెరుగుతున్న డిమాండ్ కారణంగా ఈ రంగంలోని షేర్లకు మద్దతు లభించింది. మరోవైపు ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగాల షేర్లు మాత్రం స్వల్ప ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, నిఫ్టీ ప్రస్తుతం కీలక నిరోధ స్థాయికి సమీపంలో ఉంది. సమీప భవిష్యత్తులో ఈ స్థాయిని అధిగమిస్తే మరింత ఎగబాకే అవకాశాలు ఉన్నాయని వారు చెబుతున్నారు. అదే సమయంలో దిగువ స్థాయిలు కీలక మద్దతు ప్రాంతాలుగా పనిచేసే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. ఇక దేశీయ మార్కెట్ల దృష్టి ప్రస్తుతం భారత్-అమెరికా మధ్య జరుగుతున్న ద్వైపాక్షిక వాణిజ్య చర్చలపైనే ఉంది. ఈ చర్చల ఫలితాలు ఎగుమతులు, దిగుమతులు, పెట్టుబడుల ప్రవాహంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అదనంగా రుతుపవనాల పురోగతి, ద్రవ్యోల్బణ గణాంకాలు, భారతీయ రిజర్వు బ్యాంకు వడ్డీ రేట్ల నిర్ణయాలు, అంతర్జాతీయ ముడి చమురు ధరల కదలికలు రానున్న రోజుల్లో మార్కెట్ దిశను నిర్ణయించే కీలక అంశాలుగా నిలవనున్నాయి. మొత్తంగా చూస్తే, దేశీయ మార్కెట్లు ప్రస్తుతం సానుకూల ధోరణిని కొనసాగిస్తున్నప్పటికీ అంతర్జాతీయ పరిణామాలు, ఆర్థిక విధానాలపై పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు మంగళవారం ట్రేడింగ్ స్పష్టంచేసింది.



# ఐదు టైటిళ్ల ఘనత సాధించిన కృనాల్




**బెంగళూరు, జూన్ 2 :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యంత విజయవంతమైన ఆటగాళ్ల జాబితాలో ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండోసారి ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలవడంతో కృనాల్ తన కెరీర్‌లో ఐదో ఐపీఎల్ టైటిల్‌ను అందుకున్నాడు. దీంతో ఐదు లేదా అంతకంటే ఎక్కువ ఐపీఎల్ ట్రోఫీలు గెలిచిన అత్యంత అరుదైన ఆటగాళ్ల సరసన నిలిచాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అత్యధిక టైటిళ్లు గెలిచిన ఆటగాళ్లలో రోహిత్ శర్మ, అంబటి రాయుడు చెరో ఆరు ట్రోఫీలతో అగ్రస్థానంలో ఉన్నారు. వారి తర్వాత ఐదు టైటిళ్లతో మహేంద్ర సింగ్ ధోనీ, హార్దిక్ పాండ్యా, కీరన్ పొలార్డ్, జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. ఇప్పుడు ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో కృనాల్ పాండ్యా కూడా చేరి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. ముంబై ఇండియన్స్ తరఫున 2017, 2019, 2020 సీజన్లలో మూడు టైటిళ్లు గెలిచిన కృనాల్, ఆ తర్వాత బెంగళూరు జట్టులో చేరి 2025, 2026 సీజన్లలో మరో రెండు ట్రోఫీలు అందుకున్నాడు. 2025లో బెంగళూరు జట్టులో చేరిన తర్వాత కృనాల్ ప్రదర్శన జట్టుకు ఎంతో ఉపయోగపడింది. గత సీజన్ ఫైనల్లో అత్యుత్తమ ఆటగాడిగా నిలిచిన అతడు, ఈ సీజన్‌లో కూడా ఆల్‌రౌండ్ ప్రతిభతో ఆకట్టుకున్నాడు. బ్యాటింగ్‌లో 226 పరుగులు చేయడంతో పాటు బౌలింగ్‌లో 14 వికెట్లు పడగొట్టి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టుపై ఒత్తిడి పెంచి విజయంలో తన వంతు పాత్రను సమర్థంగా నిర్వర్తించాడు. ఈ విజయంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ చరిత్రలో వరుసగా రెండుసార్లు టైటిల్ గెలిచిన మూడో జట్టుగా నిలిచింది. ఇంతకుముందు ఈ ఘనతను ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మాత్రమే సాధించాయి. బెంగళూరు జట్టు ఇప్పుడు ఆ రెండు దిగ్గజ జట్ల సరసన చోటు సంపాదించుకుంది. మ్యాచ్ అనంతరం స్పందించిన కృనాల్ పాండ్యా తన ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నాడు. ప్రతి ఐపీఎల్ ట్రోఫీ తనకు ఎంతో ప్రత్యేకమని, వాటిలో ఏదీ మరొకదానికంటే ఎక్కువ కాదని పేర్కొన్నాడు. పదకొండు సంవత్సరాల కెరీర్‌లో ఐదు టైటిళ్లు గెలవడం తన జీవితంలో మరపురాని ఘట్టమని తెలిపాడు. కష్టకాలాల్లోనూ జట్టుకు అండగా నిలిచిన అభిమానులకే ఈ విజయాన్ని అంకితం చేస్తున్నట్లు భావోద్వేగంగా వెల్లడించాడు. కృషి, పట్టుదల, జట్టుపై అంకితభావం ఉంటే ఎలాంటి విజయాలైనా సాధించవచ్చని కృనాల్ మరోసారి నిరూపించాడు. ఐదు ఐపీఎల్ టైటిళ్లతో అతడు ఇప్పుడు లీగ్ చరిత్రలో అత్యంత విజయవంతమైన ఆల్‌రౌండర్లలో ఒకడిగా నిలిచిపోయాడు.

# ఒక్క పరుగుతో ఐర్లాండ్ సంచలనం



**డబ్లిన్, జూన్ 2 :** మహిళల అంతర్జాతీయ ట్వంటీ-20 క్రికెట్‌లో ఐర్లాండ్ జట్టు చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ముక్కోణపు సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో డక్‌వర్త్-లూయిస్-స్టెర్న్ విధానం ప్రకారం ఒక్క పరుగుతో విజయం సాధించింది. మహిళల ట్వంటీ-20ల్లో వెస్టిండీస్‌పై ఐర్లాండ్‌కు ఇదే తొలి విజయం కావడం విశేషం. ఈ గెలుపుతో ఫైనల్ అవకాశాలను కూడా ఐర్లాండ్ సజీవంగా ఉంచుకుంది. టాస్ గెలిచిన వెస్టిండీస్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. జట్టు కెప్టెన్ హేలీ మాథ్యూస్ ఒక పరుగు మాత్రమే చేసి నిరాశపరిచింది. టేలర్, డాటిన్ వంటి అనుభవజ్ఞులూ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. 43 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును షెమైన్ క్యాంప్‌బెల్ ఆదుకుంది. ఆమె కీలక ఇన్నింగ్స్ ఆడగా, చివర్లో గ్లాస్కో వేగంగా పరుగులు సాధించి జట్టుకు పోటీ స్కోరు అందించింది. 142 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ ఆరంభంలోనే వికెట్లు కోల్పోయినా కెప్టెన్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్ అసాధారణ పోరాటం చేసింది. ఆమె దూకుడైన బ్యాటింగ్‌తో జట్టును విజయపథంలో నడిపించింది. 14.1 ఓవర్లకు ఐర్లాండ్ 95 పరుగులకు ఐదు వికెట్లు కోల్పోయిన దశలో వర్షం ఆటకు అంతరాయం కలిగించింది. ఆ సమయంలో డక్‌వర్త్-లూయిస్-స్టెర్న్ లెక్కల ప్రకారం ఐర్లాండ్ లక్ష్యానికి మూడు పరుగులు వెనుకబడి ఉంది. వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోయే పరిస్థితి రావడంతో ఐర్లాండ్ బ్యాటర్లు కనీసం ఒక బంతి అయినా ఆడాలని పట్టుబట్టారు. అనంతరం జరిగిన కీలక బంతిని లూయిస్ లిటిల్ బౌండరీకి తరలించాడు. అదే మ్యాచ్ మలుపు తిప్పింది. వెంటనే వర్షం మళ్లీ తీవ్రంగా కురవడంతో అంపైర్లు ఆటను నిలిపివేశారు. ఆ సమయానికి డక్‌వర్త్-లూయిస్-స్టెర్న్ విధానం ప్రకారం ఐర్లాండ్ ఒక పరుగు ఆధిక్యంలో ఉండటంతో విజేతగా ప్రకటించారు. ఐర్లాండ్ కెప్టెన్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్ 46 బంతుల్లో 71 పరుగులతో అజేయంగా నిలిచి జట్టు విజయానికి ప్రధాన కారణమైంది. బౌలింగ్‌లోనూ కీలక పాత్ర పోషించి సర్వతోముఖ ప్రతిభను కనబరిచింది. ఆమె ప్రదర్శన మ్యాచ్ గెలుపులో నిర్ణాయకంగా మారింది. ఈ ముక్కోణపు సిరీస్‌లో ఐర్లాండ్, వెస్టిండీస్, పాకిస్థాన్ మహిళల జట్లు పాల్గొంటున్నాయి. ప్రస్తుతం ఐర్లాండ్, వెస్టిండీస్ జట్లకు సమానంగా నాలుగు పాయింట్లు ఉన్నప్పటికీ మెరుగైన నెట్ రన్‌రేట్ కారణంగా వెస్టిండీస్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన పాకిస్థాన్ జట్టు పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది. ఇంకా మిగిలిన మ్యాచ్‌లు ఉండటంతో ఫైనల్‌కు చేరే పోరు మరింత ఆసక్తికరంగా మారింది.




# డోపింగ్ ఉచ్చులో దీక్ష..

## కామన్‌వెల్త్ ఆశలకు ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, జూన్ 2 :** భారత అథ్లెటిక్స్‌కు మరోసారి డోపింగ్ వివాదం షాక్ ఇచ్చింది. దేశానికి చెందిన ప్రముఖ మధ్యదూర పరుగుల క్రీడాకారిణి కేఎం దీక్ష డోపింగ్ పరీక్షలో చిక్కుకున్నట్లు వెలువడుతున్న వార్తలు క్రీడా వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. 1500 మీటర్ల విభాగంలో జాతీయ రికార్డు హోల్డర్‌గా గుర్తింపు పొందిన దీక్ష శాంపిల్‌లో నిషేధిత ఉత్ప్రేరకం ఆనవాళ్లు లభించినట్లు సమాచారం. దీంతో వచ్చే కామన్‌వెల్త్ క్రీడల్లో ఆమె పాల్గొనే అవకాశాలపై అనిశ్చితి నెలకొంది. క్రీడా వర్గాల సమాచారం ప్రకారం, దీక్ష శాంపిల్‌లో స్టానోజోలోల్ అనే నిషేధిత పదార్థం ఉన్నట్లు ప్రాథమిక పరీక్షల్లో గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ నిషేధిత జాబితాలో ఉన్న ఈ పదార్థం శారీరక సామర్థ్యాన్ని కృత్రిమంగా పెంచే అనబాలిక్ ఏజెంట్‌గా పరిగణించబడుతుంది. ఈ నేపథ్యంలో మే నెల చివరి వారంలో దీక్షకు సంబంధిత అధికారులు నోటీసు పంపినట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు ఆమెపై అధికారిక సస్పెన్షన్ విధించలేదు. అయినప్పటికీ, డోపింగ్ ఆరోపణలు నిజమని తేలితే దీక్షపై నాలుగేళ్ల వరకు నిషేధం విధించే అవకాశం ఉందని క్రీడా నిపుణులు చెబుతున్నారు. అలా జరిగితే ఆమె కెరీర్‌కు మాత్రమే కాకుండా భారత అథ్లెటిక్స్‌కు కూడా పెద్ద దెబ్బగా మారనుంది. ముఖ్యంగా కామన్‌వెల్త్ క్రీడలకు ముందు ఈ వివాదం తలెత్తడం భారత బృందానికి ఆందోళన కలిగిస్తోంది. దీక్ష గత ఏడాది అమెరికాలో జరిగిన అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీలో అద్భుత ప్రదర్శన కనబరిచి కొత్త జాతీయ రికార్డు నెలకొల్పింది. 1500 మీటర్ల రేసును 4 నిమిషాల 4.78 సెకన్లలో పూర్తి చేసి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ఆ ప్రదర్శనతో అంతర్జాతీయ స్థాయిలోనూ ఆమె పేరు మార్మోగింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో జైపూర్‌లో జరిగిన భారత అథ్లెటిక్స్ సిరీస్‌లో స్వర్ణ పతకం సాధించిన తర్వాత ఆమె ఎలాంటి పోటీల్లోనూ పాల్గొనలేదు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ అథ్లెటిక్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్న దీక్ష ఇటీవల అక్కడి నుంచి తప్పుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం డోపింగ్ ఆరోపణలపై ఆమె నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అలాగే ఆమె కోచ్ కూడా ఈ వ్యవహారంపై వ్యాఖ్యానించేందుకు నిరాకరించారు. డోపింగ్ కేసులు భారత క్రీడారంగాన్ని తరచూ ఇబ్బందులకు గురిచేస్తున్న తరుణంలో దీక్ష వ్యవహారం మరోసారి క్రీడాకారులపై పర్యవేక్షణ, అవగాహన కార్యక్రమాల అవసరాన్ని గుర్తుచేస్తోంది. విచారణ పూర్తయ్యే వరకు అధికారిక నిర్ణయం వెలువడకపోయినా, ఈ వ్యవహారం భారత అథ్లెటిక్స్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.




# ఢిల్లీలో ఆఫ్ఘన్ 'హోమ్' సిరీస్

**న్యూఢిల్లీ, జూన్ 2 :** క్రికెట్ చరిత్రలో అరుదైన ఘట్టానికి రంగం సిద్ధమవుతోంది. ఆఫ్ఘనిస్థాన్ జట్టు తొలిసారిగా భారత జట్టుకు ఆతిథ్యం ఇవ్వనుంది. అయితే ఈ 'హోమ్' సిరీస్‌కు వేదిక కూడా భారతదేశమే కావడం విశేషం. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో మూడు ట్వంటీ-20 మ్యాచ్‌ల సిరీస్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారత క్రికెట్ నియంత్రణ మండలి, ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు మధ్య ఉన్న స్నేహపూర్వక సంబంధాల నేపథ్యంలో ఈ సిరీస్ సాధ్యమవుతోంది. పరస్పర పర్యటనల ఒప్పందంలో భాగంగా ఆఫ్ఘనిస్థాన్ చేసిన ప్రతిపాదనకు భారత బోర్డు సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సమాచారం. అవసరమైన ప్రక్రియలు పూర్తయిన తర్వాత అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. గతంలో కూడా ఇతర దేశాల క్రికెట్ బోర్డులకు సహకారంగా భారత బోర్డు ఇలాంటి సిరీస్‌ల నిర్వహణకు మద్దతు ఇచ్చింది. ఈ సిరీస్ కోసం ఢిల్లీని వేదికగా ఖరారు చేయడంలో భారత బోర్డు కీలక పాత్ర పోషించింది. సెప్టెంబర్ 13, 16, 19 తేదీల్లో మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ మ్యాచ్‌ల నిర్వహణ కోసం స్థానిక క్రికెట్ సంఘం తమ దేశీయ టోర్నీ షెడ్యూల్‌లో కూడా మార్పులు చేయడానికి సిద్ధమవుతోంది. స్వదేశంలో రాజకీయ, భద్రతా పరిస్థితుల కారణంగా ఆఫ్ఘనిస్థాన్ గత పదేళ్లుగా తమ అంతర్జాతీయ 'హోమ్' మ్యాచ్‌లను భారత్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో నిర్వహిస్తోంది. గతంలో ఐర్లాండ్, బంగ్లాదేశ్ జట్లతో జరిగిన పలు సిరీస్‌లకు కూడా భారత నగరాలే వేదికలయ్యాయి. ఇదిలా ఉండగా, ఈ ట్వంటీ-20 సిరీస్‌కు ముందే ఆఫ్ఘనిస్థాన్ జట్టు మరోసారి భారత్‌కు రానుంది. జూన్ 6 నుంచి 20 వరకు ఒక టెస్టు మ్యాచ్, మూడు వన్డేల సిరీస్‌లో పాల్గొననుంది. జూన్ 6న న్యూ చండీగఢ్‌లో ఏకైక టెస్టు మ్యాచ్ జరగనుండగా, జూన్ 14, 17, 20 తేదీల్లో వరుసగా ధర్మశాల, లక్నో, చెన్నై వేదికలుగా వన్డే మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఈ రెండు ఫార్మాట్లలోనూ హష్మతుల్లా షాహిదీ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు.

# వైభవ్ విజయంపై ఐఐఎం అధ్యయనం




**ఇండోర్, జూన్ 2 :** చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభతో క్రికెట్ ప్రపంచాన్ని ఆకట్టుకున్న యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల దృష్టిని కూడా ఆకర్షించాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే ఒత్తిడిని జయిస్తూ అత్యున్నత స్థాయిలో రాణించిన అతడి విజయ రహస్యాలను తెలుసుకునేందుకు ఇండోర్ భారతీయ నిర్వహణ సంస్థ ప్రత్యేక అధ్యయనాన్ని ప్రారంభించింది. 'వైభవ్ నమూనా' పేరుతో చేపట్టనున్న ఈ పరిశోధనలో క్రీడలు, మనస్తత్వ శాస్త్రం, నిర్వహణ రంగాల నిపుణులు కలిసి పనిచేయనున్నారు. ఒక యువ క్రీడాకారుడి ఎదుగుదలపై దేశంలోనే ఈ తరహా బహుముఖ అధ్యయనం జరగడం విశేషంగా మారింది. ఇటీవల ముగిసిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌లో రాజస్థాన్ జట్టు తరఫున బరిలోకి దిగిన వైభవ్ తన దూకుడు బ్యాటింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు. మొత్తం 16 ఇన్నింగ్స్‌ల్లో 48.50 సగటుతో 776 పరుగులు సాధించి టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అంతేకాకుండా 237.30 స్ట్రైక్‌రేట్‌తో ప్రత్యర్థి బౌలర్లపై ఆధిపత్యం చెలాయించాడు. ఒకే సీజన్‌లో 72 సిక్సర్లు బాదుతూ, ఎన్నో సంవత్సరాలుగా నిలిచిన రికార్డును అధిగమించాడు. అతడి అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా సీజన్‌లో ఉత్తమ యువ ఆటగాడు, అత్యుత్తమ దూకుడు బ్యాటర్ అవార్డులు కూడా వరించాయి. ఈ నేపథ్యంలో వైభవ్ సాధించిన విజయాల వెనుక ఉన్న మానసిక, సామాజిక, కుటుంబ, శిక్షణ సంబంధిత అంశాలను లోతుగా పరిశీలించాలని అధ్యయన బృందం నిర్ణయించింది. చిన్న వయసులోనే అంతటి ఒత్తిడిని ఎలా తట్టుకున్నాడు? అత్యున్నత స్థాయిలో నిలదొక్కుకునేందుకు ఎలాంటి అలవాట్లు, క్రమశిక్షణ, మద్దతు వ్యవస్థలు దోహదపడ్డాయి? వంటి అంశాలపై పరిశోధన సాగనుంది. ప్రతిభ ఒక్కటే విజయానికి సరిపోదని, కుటుంబ సహకారం, మార్గదర్శకుల ప్రోత్సాహం, కఠోర శ్రమ, మానసిక స్థైర్యం వంటి అంశాలు కలిసి విజేతను తయారు చేస్తాయని నిపుణులు భావిస్తున్నారు. అధ్యయనంలో భాగంగా వైభవ్ కుటుంబ సభ్యులు, కోచ్‌లు, సహచర ఆటగాళ్లు, క్రీడా మానసిక నిపుణులతో కూడా మాట్లాడనున్నారు. ఒక యువ క్రీడాకారుడు అత్యధిక అంచనాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, ప్రజాదరణ వల్ల వచ్చే ఒత్తిడిని ఎలా ఎదుర్కొంటాడనే అంశాలను కూడా విశ్లేషించనున్నారు. ప్రస్తుతం యువతలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి పరిస్థితుల్లో ఈ పరిశోధన విలువైన సూచనలు అందించగలదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ అధ్యయనం ద్వారా వెలువడే నివేదిక భవిష్యత్‌లో క్రీడాకారుల శిక్షణా విధానాలు, ప్రతిభావంతుల గుర్తింపు కార్యక్రమాలు, విద్యాసంస్థలు అనుసరించే మార్గదర్శకాలకు ఉపయోగపడే అవకాశముంది. అలాగే కార్పొరేట్ రంగంలో ప్రతిభ నిర్వహణ, నాయకత్వ వికాసం, ఒత్తిడి నిర్వహణ వంటి అంశాలకూ ఈ అధ్యయనం కీలక పాఠాలు అందించనుందని పరిశోధకులు చెబుతున్నారు. వైభవ్ సూర్యవంశీ విజయగాథ కేవలం క్రికెట్‌కే పరిమితం కాకుండా, అసాధారణ ప్రతిభను ఎలా సంరక్షించాలి, ఎలా అభివృద్ధి చేయాలనే అంశాలపై దేశానికి ఒక కొత్త దిశను చూపించబోతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# పసుపు రంగు దుస్తుల్లో మెరిసిన తమన్నా



దక్షిణాది నుంచి బాలీవుడ్ వరకు తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ నటి తమన్నా భాటియా మరోసారి తన స్టైలిష్ లుక్‌తో అభిమానులను ఆకట్టుకుంది. ఇటీవల ఓ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె పసుపు రంగు మాక్సీ దుస్తుల్లో కనిపించి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది. సాధారణతకు, హుందాతనానికి ప్రాధాన్యత ఇస్తూ ఆమె ఎంచుకున్న ఈ దుస్తులు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చనీయాంశమ య్యాయి. లేత పసుపు రంగులో రూపొందిన ఈ దుస్తులు వేసవి కాలానికి అనువుగా ఉండటమే కాకుండా, తమన్నా వ్యక్తిత్వానికి మరింత అందాన్ని చేకూర్చాయి. భుజాలపై సున్నితంగా అమర్చిన పట్టీలు, శరీరాకృతికి సరిపోయే విధంగా రూపొందించిన పైభాగం, కిందికి వెళ్లే కొద్దీ అలల మాదిరిగా కనిపించే పొరలు ఈ దుస్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నడుస్తున్న సమయంలో దుస్తులు అందించే సహజమైన కదలిక ఆమె రూపానికి మరింత హుందాతనాన్ని జోడించింది. తన లుక్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు తమన్నా సాదాసీదా శైలినే ఎంచుకుంది. అతిగా అలంకరణలకు దూరంగా ఉంటూ, సున్నితమైన మేకప్‌తో సహజమైన అందాన్ని ప్రతిబింబించింది. అలాగే సాధారణ హెయిర్ స్టైల్‌తో తన మొత్తం రూపాన్ని సమతుల్యంగా మలిచింది. ఆమె ధరించిన ఆభరణాలు కూడా అధిక ఆడంబరానికి దూరంగా ఉండి, క్లాసిక్ శైలిని ప్రతిబింబించాయి. నటనతో పాటు వ్యాపార రంగంలోనూ తమన్నా విజయవంతంగా ముందుకు సాగుతోంది. 'తమన్నా ఫైన్ జ్యువెలరీ' పేరుతో ఆమె ప్రారంభించిన ఆభరణాల వ్యాపారం క్రమంగా విస్తరిస్తోంది. ప్రత్యేక డిజైన్లతో రూపొందించిన వజ్రాభరణాలను వివిధ కార్యక్రమాల్లో ధరించడం ద్వారా ఆమె తన బ్రాండ్‌కు మరింత గుర్తింపును తీసుకువస్తోంది. ఒక నటిగా కాకుండా, మహిళా వ్యాపారవేత్తగా కూడా ప్రతిభను చాటుకుంటోంది. సినిమాల విషయానికి వస్తే, తమన్నా ప్రస్తుతం పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో బిజీగా ఉంది. విభిన్న కథాంశాలతో కూడిన చిత్రాలను ఎంపిక చేసుకుంటూ తన నటనా ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. వాణిజ్య చిత్రాలతో పాటు కొత్త తరహా పాత్రలను కూడా స్వీకరిస్తూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఫ్యాషన్, వ్యాపారం, నటన అనే మూడు రంగాల్లోనూ సమానంగా రాణిస్తూ తమన్నా తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంది. ప్రతి సందర్భంలోనూ తన అభిరుచి, ఆత్మవిశ్వాసం, హుందాతనాన్ని ప్రతిబింబిస్తూ ఆమె యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ఆమె తాజా చిత్రాలకు అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తుండగా, ఆమె స్టైల్ మరియు వ్యక్తిత్వంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# 'మస్సా మస్సా' సందడి

**'పెద్ది'పై అంచనాలు మరింత పెంచిన శక్తివంతమైన పాట!**




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, దర్శకుడు బుచ్చిబాబు సానా రూపొందించిన ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమైంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన 'మస్సా మస్సా' పూర్తి వీడియో పాట అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన కొద్ది గంటల్లోనే ఈ పాట సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చనీయాంశమైంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చగా, అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. విశాల్ మిశ్రా ఆలపించిన ఈ పాటలో గ్రామీణ వాతావరణం, కుస్తీ పోటీలు, కఠిన సాధన, లక్ష్యసాధన కోసం కథానాయకుడు చేసే పోరాటాన్ని ప్రభావవంతంగా ఆవిష్కరించారు. ఈ పాటలో రామ్ చరణ్ చూపించిన శారీరక మార్పు, కుస్తీ కోసం చేసిన కఠోర శ్రమ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. శక్తివంతమైన హావభావాలు, గ్రామీణ యువకుడి రూపంలో కనిపించిన తీరు అభిమానుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. సాధారణ యువకుడు జీవితంలోని సవాళ్లను అధిగమించి తన లక్ష్యాన్ని చేరుకునే ప్రయాణాన్ని ఈ పాట ప్రతిబింబిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని కేవలం క్రీడా నేపథ్య కథగా కాకుండా భావోద్వేగాలు, ప్రేరణాత్మక అంశాలతో కూడిన చిత్రంగా తెరకెక్కించినట్లు ఇప్పటికే వెల్లడించారు. తాజాగా విడుదలైన ఈ పాట కూడా అదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. చిత్రంలో కథానాయకుడి పాత్ర ఎంత బలంగా ఉండబోతోందో ఈ పాట ద్వారా మరోసారి అర్థమవుతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. జూన్ 4న విడుదల కానున్న 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం విడుదలైన 'మస్సా మస్సా' పాట మాత్రం చిత్రంపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది.

# మ్యాజికల్ మే అంటూ త్రిష పోస్ట్..



స్టార్ హీరోయిన్ త్రిష తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. తనకు ఎంతో ఇష్టమైన 'మ్యాజికల్ మే' నెల జ్ఞాపకాలను, ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. "40 ఏళ్ల వయసులో 25 ఏళ్ల అమ్మాయిలా కనిపించడం గొప్ప కాదు.. 20 ఏళ్ల వయసులో ఉన్న యువతులు 40 ఏళ్ల ప్రాయాన్ని చూసి భయపడకుండా, ఆ వయసు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసేలా చేయడమే నా లక్ష్యం" అనే వ్యాఖ్యను కూడా జత చేశారు. దీంతో అది చూసిన వారంతా విజయ్ సీఎం అవ్వడంతో మ్యాజికల్ మే అని క్యాప్షన్ పెట్టారని చర్చించుకుంటున్నారు. వీరి రిలేషన్‌పై ఈ పోస్ట్‌తో హింట్ ఇచ్చారని అంటున్నారు.

# బోయపాటి, వెంకటేష్ కాంబోలో కొత్త సినిమా!



దర్శకుడు బోయపాటి శ్రీను, వెంకటేష్‌తో కలిసి కొత్త సినిమా చేయనున్నట్లు తెలుస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'తులసి' సినిమా సూపర్ హిట్ అయింది. ప్రస్తుతం వెంకటేష్ త్రివిక్రమ్, అనిల్ రావిపూడి దర్శకత్వంలో సినిమాలు చేస్తున్నారు. ఆ సినిమాలు పూర్తయిన తర్వాత బోయపాటితో సినిమాపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. బోయపాటి శ్రీను తన కెరీర్‌లో భారీ విజయాన్ని సాధించి, తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది.



# దీపికాకు జాన్వీ స్ట్రాంగ్ కౌంటర్?

సినిమా పరిశ్రమలో ప్రస్తుతం అత్యంత చర్చనీయమైన అంశాల్లో వర్క్ కల్చర్ ఒకటి. ముఖ్యంగా బాలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీల్లో పని గంటలు, షూటింగ్ విధానం, ఆర్టిస్టులపై ఉండే ఒత్తిడి వంటి అంశాలపై తరుచు చర్చ జరుగుతునే ఉంటుంది. అయితే, ఈ చర్చకు కేంద్రబిందువుగా నిలిచింది బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె. స్పిరిట్, కల్కి 2 వంటి భారీ ప్రాజెక్టుల నుంచి ఆమె తప్పుకున్నారనే వార్తలు వచ్చిన తర్వాత.. పని గంటల వివాదం ఇండస్ట్రీ మొత్తం చర్చనీయంగా మారుతుంది. దీపికా పదుకొణె రోజుకు పరిమిత గంటలే పని చేయాలనే నిబంధన పెట్టారని, షూటింగ్ షెడ్యూల్స్ విషయంలో కొన్ని అభిప్రాయ భేదాలు తలెత్తాయని అప్పట్లో ప్రచారం జరిగింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో టాలీవుడ్ వర్క్ కల్చర్‌పై రకరకాల కథనాలు వెలువడ్డాయి. ముఖ్యంగా టాలీవుడ్ లో రోజుకు 12 నుంచి 14 గంటల పాటు షూటింగ్‌లు జరుగుతాయని, ఆర్టిస్టులపై భారీ ఒత్తిడి ఉంటుందని కొందరు వ్యాఖ్యానించారు. అయితే, ఈ వివాదంపై తాజాగా బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ చేసిన వ్యాఖ్యలు కొత్త మలుపు తిప్పాయి.'దేవర' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన జాన్వీ కపూర్, ప్రస్తుతం రామ్ చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె టాలీవుడ్‌లో తనకు ఎదురైన అనుభవాలను పంచుకుంది. తెలుగు సినిమా సెట్స్‌లో సమయపాలనకు చాలా ప్రాధాన్యత ఇస్తారని, పనిగంటలను చాలా క్రమబద్ధంగా ప్లాన్ చేస్తారని ఆమె వెల్లడించింది. నటీనటులతో పాటు టెక్నీషియన్ల సంక్షేమాన్ని కూడా ఇక్కడ ఎంతో గౌరవిస్తారని పేర్కొంది. జాన్వీ మాటల్లో చెప్పాలంటే.. టాలీవుడ్‌లో లంచ్ బ్రేక్ అనేది కేవలం పేరుకే ఉండదట. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భోజనం చేసి, కాసేపు విశ్రాంతి తీసుకునేలా ప్రత్యేక సమయం కేటాయిస్తారట. ఆ తర్వాత మళ్లీ షూటింగ్‌లో పాల్గొనడం వల్ల పనితీరు మరింత మెరుగ్గా ఉంటుందని ఆమె అభిప్రాయపడింది. అంతేకాకుండా దేవర, పెద్ది సినిమాల షూటింగ్ సమయంలో తాను రోజుకు 9 గంటలకు మించి ఎప్పుడూ పని చేయలేదని స్పష్టం చేసింది.

# తాప్సీ అందాల హవా..

**సోషల్ మీడియాలో మళ్లీ సందడి**

తెలుగు చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుని, అనంతరం హిందీ చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా ఎదిగిన తాప్సీ పన్ను మరోసారి వార్తల్లో నిలిచింది. అందం, అభినయం, విభిన్న పాత్రల ఎంపికతో ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకున్న ఈ నటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో తన తాజా చిత్రాలతో ఆకట్టుకుంటోంది. 2010లో విడుదలైన 'ఝుమ్మంది నాదం' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన తాప్సీ తొలి సినిమాతోనే మంచి గుర్తింపు పొందింది. సహజమైన నటన, ఆకర్షణీయమైన వ్యక్తిత్వంతో యువతలో ప్రత్యేక అభిమాన వర్గాన్ని ఏర్పరుచుకుంది. ఆ తర్వాత 'మిస్టర్ పర్‌ఫెక్ట్', 'గుండెల్లో గోదారి', 'సాహసం', 'ఆనందో బ్రహ్మ' వంటి చిత్రాల్లో నటించి తన ప్రతిభను చాటుకుంది. తెలుగు చిత్రాల్లో వరుస అవకాశాలు వచ్చినప్పటికీ, తాప్సీ తన కెరీర్‌ను మరింత విస్తరించాలనే లక్ష్యంతో హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. అక్కడ కూడా తక్కువ కాలంలోనే తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించింది. వాణిజ్య చిత్రాలతో పాటు కథానాయిక ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంపిక చేసుకుంటూ నటిగా తన ప్రత్యేకతను నిరూపించుకుంది. 'పింక్', 'బేబీ', 'ది ఘాజీ అటాక్', 'నామ్ షబానా', 'ముల్క్', 'బద్లా', 'మిషన్ మంగళ్', 'తప్పడ్', 'సాండ్ కీ ఆంఖ్', 'హసీన్ దిల్‌రుబా', 'డుంకీ' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ముఖ్యంగా మహిళా ప్రధాన కథాంశాలతో రూపొందిన చిత్రాల్లో ఆమె నటనకు విశేష ఆదరణ లభించింది. ప్రస్తుతం కూడా తాప్సీ చేతిలో పలు భారీ చిత్రాలు ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒకవైపు అగ్ర హీరోల సరసన నటిస్తూనే, మరోవైపు మహిళా కేంద్రిత కథలను ప్రోత్సహిస్తూ తన సినీ ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. సినిమాలతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ తాప్సీ చురుకుగా ఉంటుంది. షూటింగ్ విరామ సమయంలో విదేశీ పర్యటనలు చేస్తూ, అక్కడి అందమైన ప్రదేశాల్లో దిగిన చిత్రాలు, వీడియోలను అభిమానులతో పంచుకుంటోంది. ఆమె పంచుకునే ప్రతి ఫొటో నెట్టింట వైరల్‌గా మారుతోంది. ఇటీవల ఆమె పంచుకున్న తాజా చిత్రాలు కూడా అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సొగసైన దుస్తుల్లో స్టైలిష్‌గా కనిపించిన తాప్సీ, తన ప్రత్యేకమైన చిరునవ్వుతో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రాలపై అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తూ, ఆమె అందం రోజురోజుకీ మరింత పెరుగుతోందని వ్యాఖ్యానిస్తున్నారు. విభిన్న పాత్రలు, బలమైన కథల ఎంపిక, అద్భుతమైన నటనతో భారతీయ చిత్రసీమలో ప్రత్యేక గుర్తింపు పొందిన తాప్సీ పన్ను, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/A2169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 08914540746

మనసులో మాట
KANCHARLA
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
బుధవారం 03 జూన్ 2026 పేజీ : 16


## వికారాబాద్‌లో అంబరాన్ని అంటిన రాష్ట్ర అవతరణ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు, విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణ

10



# ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి దామోదర రాజనర్సింహ
- అమరవీరుల కుటుంబాలకు ఘన నివాళి.. అభివృద్ధి ఫలాల పంపిణీ



సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు.

వివరాలు 9లో..

హైదరాబాద్ – మనసులో మాట ప్రతినిధి



## మత రాజకీయాలతో అభివృద్ధి శూన్యం..

- మైనార్టీల సంక్షేమమే మా లక్ష్యం: మంత్రి అజారుద్దీన్!
- జగిత్యాలలో మైనార్టీ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్..
- ఈద్గా, కబరస్థాన్ సమస్యల పరిష్కారానికి హామీ
- బ్యాటింగ్ తరహాలోనే మంత్రిగానూ స్పీడ్‌గా పనిచేస్తా..
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌లతో కలిసి మీడియా సమావేశం

6



## సంక్షేమం అభివృద్ధితో ఖమ్మం ప్రగతి పథంలో

11

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రజా పాలనలో సామాజిక న్యాయానికి పెద్దపీట
- ఖమ్మం జిల్లాలో భారీగా సంక్షేమ పథకాల అమలు

అమరవీరుల త్యాగాలు,
దశాబ్దాల ప్రజాస్వామ్య పోరాటాల ఫలితమే

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

2



### రాజకీయాలకు అతీతంగా తెలంగాణ అభివృద్ధి

ఉద్యమకారులను గుర్తించి గౌరవిస్తాం

తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి పొన్నం

03



### తెలంగాణను అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్

కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

ఆవిర్భావ వేడుకల్లో మంత్రి వివేక విమర్శలు



02

### అభివృద్ధి పథంలో తెలంగాణ



04

- అభివృద్ధి పథంలో తెలంగాణ
- అమరుల స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి
- ఆవిర్భావ వేడుకల్లో మంత్రి తుమ్మల

## అమరవీరుల త్యాగఫలమే నేటి తెలంగాణ

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- నల్లగొండలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు
- జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో అగ్రభాగాన నిలుపుతాం
- ధాన్యం సేకరణలో నల్లగొండ జిల్లాదే ప్రథమ స్థానం

06



## జనసేన పుట్టిందే తెలంగాణలో

- ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు
- తెలంగాణ అంటే గౌరవంతోనే కొండగట్టుకు కోట్ల విరాళం
- తెలంగాణను వ్యతిరేకించిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు
- తెలంగాణకు ద్రోహం జరిగితే గొంతు లేపేది జనసేనే
- ఎవరి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు
- మీడియా సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ

05



# తెలంగాణను అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్

## కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

## ఆవిర్భావ వేడుకల్లో మంత్రి వివేక విమర్శలు

మెదక్,జూన్2: జిల్లాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్న శంకరంపేట్ లో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి అమర వీరుల స్తూపం దగ్గర నివాళు లర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు అమరవీరుల గుర్తు చేసుకుంటూ ప్రదదర్శించిన కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ ఎస్ పదేళ్ల బీఆర్ ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు జేశారని అన్నారు. కమిషన్ల కోసమే లక్ష కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని విమర్శించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవం సంబురాలు ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి జెండావిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అంతకు ముందు గన్ పార్కు దగ్గర అమర వీరుల స్తూపానికి నివాళు లర్పించారు సీఎం రేవంత్ రెడ్డి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో? మంత్రులు, అధికారులు, ప్రజలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ ఆటాపాటలతో సంబురాలను జరుపుకున్నారు.

# జనసేనకు భారీ షాక్..

## హౌస్ మోషన్ పిటిషన్ తిరస్కరణ

హైదరాబాద్, జూన్ 2: హైదరాబాద్‌లో ఇవాళ సభ పెట్టాలనుకున్న జనసేనకు హైకోర్టులో షాక్ తగిలింది. హైకోర్టులో వేసిన హౌస్ మోషన్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఇవాళ మధ్యాహ్నం బహిరంగ సభ పెట్టాలని జనసేన అనుకుంది. ఇందుకు ఉదయం పిటిషన్ వేసింది. ఐతే.. హైకోర్టు.. పిటిషన్‌పై విచారణకు టైమ్ లేదనీ.. ఇంత సడెన్‌గా విచారణ అంటే కష్టమని అభిప్రాయపడింది. పోలీసుల అభ్యంతరాలను తెలుసుకున్న హైకోర్టు.. పిటిషన్‌ని కొట్టివేసింది. ఐతే.. సాయంత్రం పవన్ కళ్యాణ్ జూబ్లీహిల్స్ లోని తన ఇంట్లో పెట్టే ప్రెస్ మీట్‌కి మాత్రం అనుకూల పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి.. సభకు సంబంధించి జనసేన నెక్ట్స్ మరో తేదీ ఏదైనా నిర్ణయించుకునే ఛాన్స్ ఉంటుంది. హైదరాబాద్‌లో ఇవాళ తెలంగాణ నవ నిర్మాణ సేన పేరుతో సభ పెట్టుకోవాలని జనసేన పార్టీ అనుకుంది. ఐతే.. భద్రతా కారణాలు, ట్రాఫిక్ ఇతరత్రా కారణాలతో పోలీసులు ఈ సభకు అనుమతించలేదు. ఇదే విషయాల్ని హైకోర్టుకు కూడా చెప్పారు. చివరకు హైకోర్టు పోలీసుల వాదనకే మొగ్గు చూపింది. అందువల్ల జనసేన పిటిషన్‌పై విచారణ జరగకుండానే.. దాన్ని కొట్టేసినట్లైంది. ఇది జనసేనకు ఒక ఎదురుదెబ్బ లాంటిదే కాబట్టి.. ఇవాళ సాయంత్రం పవన్ కళ్యాణ్ ఎలా స్పందిస్తారు? ప్రెస్‌మీట్‌లో ఏం చెబుతారనేది ఆసక్తిగా మారింది.



### అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల ప్రజాస్వామ్య పోరాటాల ఫలితమే

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

## గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

హైదరాబాద్,జూన్2:

అమరవీరుల త్యాగాలకు, దశాబ్దాల ప్రజాస్వామ్య పోరాటాలకు ప్రతీక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం లోక్‌భవన్‌లో గవర్నర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఆయన ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ, ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికీ గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు. ఆధునిక తెలంగాణ నిర్మాణానికి పునాదులు వేసిన ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా స్మరించుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' అనే సూక్తిని ప్రస్తావిస్తూ, జన్మభూమి స్వర్గం కంటే గొప్పదని పేర్కొన్నారు. తెలంగాణ శతాబ్దాల నాటి సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ వ్యవసాయ వారసత్వం రాష్ట్ర అసలైన జీవనాడిగా నిలిచాయని గవర్నర్ అన్నారు.



కాకతీయుల కాలం నాటి గొలుసుకట్టు చెరువుల నుంచి నేటి ఆధునిక సాగునీటి ప్రాజెక్టుల వరకు రైతాంగం చేసిన కృషి తెలంగాణను సస్యశ్యామలం చేసిందని కొనియాడారు. వ్యవసాయ రంగంతో పాటు ఐటీ, ఫార్మా, స్టార్టప్ తదితర రంగాల్లో తెలంగాణ అంతర్జాతీయ గుర్తింపు సాధించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు, 'సర్వే భవంతు సుఖినః' అనే ఆదర్శ స్ఫూర్తితో గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం, నగరాల ఆధునికీకరణ సమపాళ్లలో సాగుతూ సుసంపన్న తెలంగాణ నిర్మాణం జరగాలని గవర్నర్ ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించి దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషించాలని గవర్నర్ ఆకాంక్షించారు. వేడుకల్లో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిషోర్, సంయుక్త కార్యదర్శి శ్రీ శశికిరణా చారి, లోక్ భవన్ అధికారులు, ఉద్యోగులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతిని ముందుకు తీసుకెళతాం

- అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఢిల్లీలో తెలంగాణ అవరతణ వేడుకల్లో నితిన్ నబీ






న్యూఢిల్లీ,జూన్2: తెలంగాణ అభివృద్ధి, సంస్కృతిని ముందుకు తీసుకువెళ్లాలన్నది బీజేపీ సంకల్పం' అని బిజెపి జాతాయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. పీఎం కిసాన్ యోజన ,ముద్ర లోన్లు, జన్ ధన్ ఖాతాలు అందించాం. మౌలిక వసతులు,రోడ్లు,రహదారులు,రైల్వేలైన్లు ఏర్పాటు చేస్తున్నాం. వికసిత భారత్ కావాలంటే వికసిత తెలంగాణ కావాలి. ఒక అవినీతి పరుడు చేతుల్లోంచి మరో అవినీతి పరుడి చేతుల్లోకి వెళ్ళింది. తెలంగాణ కలలును సాకారం చేస్తాం' అని నితిన్ నబీన్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అలానే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, టీజీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నితిన్ నబీన్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, ప్రజల పోరాట స్ఫూర్తిని కొనియాడుతూ, అభివృద్ధి పథంలో రాష్ట్రం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. చిన్న రాష్ట్రాల అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాలు ఏర్పాటు చేశాం. తెలంగాణ అభివృద్ధి కోసం రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు ఇచ్చాం. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పిస్తున్నా. అమరవీరుల కలలు కన్న రీతిలో ఇంకా రాష్ట్రం వెనుకబడి ఉంది. చిన్నమ్మ సుష్మా స్వరాజ్ తెలంగాణ ఏర్పాటుకు కృషి చేశారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వారు అధికారంలో ఉన్నారు. రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. జార్ఖండ్ ఏర్పాటు సమయంలో జార్ఖండ్ ఏర్పాటు కానివ్వం అన్నవారే ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్నారు.

# అమరుల త్యాగాల రూపమే తెలంగాణ

- సకల జనుల సంకల్పమే స్వరాష్ట్రం
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్
- తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్

హైదరాబాద్, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన ఎక్స్ ఖాతాలో చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. సకల జనుల సంకల్పం, అమరుల త్యాగాల రూపమే మన తెలంగాణ అని ఆయన కొనియాడారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ! అని దాశరథి కృష్ణమాచార్య పలికిన అక్షర సత్యం స్వేచ్ఛా గీతమై మ్రోగిన రోజు పుష్కరం (12 ఏళ్లు) క్రితం ఇదే రోజని గుర్తుచేశారు. తెలంగాణ ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పాటు సాగిన ప్రజల ఆకాంక్షలకు, ఆత్మగౌరవ పోరాటానికి, త్యాగాలకు ప్రతిఫలంగా నిలిచిన చారిత్రాత్మక ఘట్టం ఈ రాష్ట్ర ఆవిర్భావం. తెలంగాణ సాధన కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారులు, విద్యార్థులు, మేధావులు, కళాకారులు, ఉద్యోగులు, రైతులు, అమరవీరులకు తన నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మంగళవారం సాయంత్రం 4:30 నుండి 5:30 గంటల మధ్య ప్రెస్ మీట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నెలకొన్న రాజకీయ వాతావరణం, అలాగే అంతకుముందు తన సభకి పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఈ ఈ నిర్ణయం తీసుకున్నారు. "కనీసం తన ఇంట్లో జనసేన పార్టీ నాయకులతో కలిసి ప్రెస్ మీట్ పెట్టుకోవడానికైనా తెలంగాణ పోలీస్ శాఖ అనుమతి ఇస్తుందని ఆశిస్తున్నాను.. ఏం జరుగుతుందో చూద్దాం" అంటూ పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రభుత్వం, పోలీసుల తీరుపై కాస్త



సెటైరికల్ పోస్ట్ చేయగా వైరల్ అవుతోంది.

అమరావతి: తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన ఎక్స్ ఖాతాలో చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. సకల జనుల సంకల్పం, అమరుల త్యాగాల రూపమే మన తెలంగాణ అని ఆయన కొనియాడారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ! అని దాశరథి కృష్ణమాచార్య పలికిన అక్షర సత్యం స్వేచ్ఛా గీతమై మ్రోగిన రోజు పుష్కరం (12 ఏళ్లు) క్రితం ఇదే రోజని గుర్తుచేశారు.తెలంగాణ ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పాటు సాగిన ప్రజల ఆకాంక్షలకు, ఆత్మగౌరవ పోరాటానికి, త్యాగాలకు ప్రతిఫలంగా నిలిచిన చారిత్రాత్మక ఘట్టం ఈ రాష్ట్ర ఆవిర్భావం. తెలంగాణ సాధన కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారులు, విద్యార్థులు, మేధావులు, కళాకారులు, ఉద్యోగులు, రైతులు, అమరవీరులకు తన నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మంగళవారం సాయంత్రం 4:30 నుండి 5:30 గంటల మధ్య ప్రెస్ మీట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నెలకొన్న రాజకీయ వాతావరణం, అలాగే అంతకుముందు తన సభకి పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఈ ఈ నిర్ణయం తీసుకున్నారు. "కనీసం తన ఇంట్లో జనసేన పార్టీ నాయకులతో కలిసి ప్రెస్ మీట్ పెట్టుకోవడానికైనా తెలంగాణ పోలీస్ శాఖ అనుమతి ఇస్తుందని ఆశిస్తున్నాను.. ఏం జరుగుతుందో చూద్దాం" అంటూ పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రభుత్వం, పోలీసుల తీరుపై కాస్త సెటైరికల్ పోస్ట్ చేయగా వైరల్ అవుతోంది.

తెలంగాణ గడ్డ పోరాటాల పుట్టినిల్లని, ఇక్కడి గాలిలో పౌరుషం, నీటిలో ఉద్యమ ప్రవాహం, నేలలో అమరుల రక్తం ఉందంటూ పవన్ కళ్యాణ్ భావోద్వేగానికి లోనయ్యారు. సమ్మక్క-సారలమ్మల స్ఫూర్తి నుంచి కొమురం భీమ్ వంటి మహనీయుల త్యాగాల వరకు, ఈ భూమి స్వాభిమానానికి, న్యాయపోరాటాలకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. భాష, సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళలు, సాహిత్య సంపదతో భారతదేశ వైవిధ్యంలో తెలంగాణది ఒక విశిష్టమైన స్థానమని కొనియాడారు. తెలంగాణ సమాజం ఎదుర్కొన్న ప్రధాన సమస్యల పట్ల తనకు ఎప్పటినుంచో ప్రత్యేకమైన ఆవేదన, బాధ్యతాభావం ఉన్నాయని పవన్ స్పష్టం చేశారు. ఫ్లోరోసిస్ బాధిత ప్రాంతాల పరిస్థితి, గిరిజనుల హక్కులు, రైతుల సమస్యలు, నిరుద్యోగ యువత ఆశలు, విద్య, ఆరోగ్య రంగాల సవాళ్లను తాను కేవలం రాజకీయ అంశాలుగా కాకుండా, మానవీయ అంశాలుగా భావిస్తానని.. ప్రజల కష్టాలు ఏ ప్రాంతానివైనా, అవి మన అందరి బాధ్యత అనే నమ్మకం తనదని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఐటీ, ఔషధ పరిశ్రమలు, వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధి, స్టార్టప్ వ్యవస్థ, విద్యా రంగాల్లో తన ప్రత్యేక ముద్రను వేసుకుంటోందని పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. అయితే అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తి వరకు చేరినప్పుడే ఆ అభివృద్ధి సంపూర్ణమవుతుందని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన తండాలు, వెనుకబడిన వర్గాలు, మహిళలు, యువత, చిన్న రైతులు కూడా సమాన అవకాశాలతో ముందుకు సాగే తెలంగాణ నిర్మాణమే మనందరి లక్ష్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అంటే అపారమైన ఆత్మీయత, అపూర్వమైన సంస్కృతి, అద్భుతమైన మానవ సంబంధాల సమాహారమని పేర్కొన్నారు.. తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆత్మగౌరవం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాల సాధనకు జనసేన పార్టీ సంపూర్ణ నిబద్ధతతో పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఈ 12వ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మరింత ప్రగతి సాధించాలని, ప్రతి కుటుంబంలో సంతోషం నిండాలని, సామాజిక న్యాయంతో ఈ గడ్డ దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ జై తెలంగాణ! జై హింద్!" అంటూ తన పోస్ట్ ముగించారు.

# రాజకీయాలకు అతీతంగా తెలంగాణ అభివృద్ధి

**ఉద్యమకారులను గుర్తించి గౌరవిస్తాం**

**తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి పొన్నం**

సిద్దిపేట,జూన్2: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రాజకీయ పార్టీలకు అతీతంగా కృషి చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిని గౌరవిస్తామని మాటిచ్చారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని రాష్ట్ర ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను చదివి మంత్రి వినిపించారు. అలాగే, హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను మంత్రి ఎగురవేశారు. హుస్నాబాద్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ నంబర్ 3 ద్వారా తెలంగాణ ఏర్పాటైందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తె తెలంగాణ అనేది కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదని, కోట్లాదిమంది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని చెప్పుకొచ్చారు. త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ, నేడు అభివృద్ధి సంక్షేమానికి చిరునామాగా నిలిచిందని ఉద్ఘాటించారు. తెలంగాణను ప్రజాపాలన ప్రభుత్వంలో మరింత సమానత్వంతో, మరింత ప్రగతితో ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



# టోల్‌ఫ్రీ నంబర్లతోనూ యూరియా బుకింగ్!

**యాప్ వినియోగంలో రైతుల ఇబ్బందులు**

హైదరాబాద్, జూన్ 2: తెలంగాణ రాష్ట్రంలో యూరియా సరఫరాను మరింత పారదర్శకంగా, రైతులకు సులభంగా అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుతం యూరియా పంపిణీ కోసం అమలు చేస్తున్న మొబైల్ యాప్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన ప్రభుత్వం, కొత్త సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు ప్రారంభించింది. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన తక్కువగా ఉన్న రైతులకు ఈ మార్పులు ఎంతో ఉపయోగపడనున్నాయి. యూరియా కోసం ముందస్తు బుకింగ్ తప్పనిసరి చేసిన తర్వాత రైతులు యాప్ ద్వారా నమోదు చేసుకోవాల్సి వస్తోంది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది రైతులకు స్మార్ట్‌ఫోన్ వినియోగం, యాప్ డౌన్‌లోడ్ చేయడం, రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం వంటి అంశాలు కష్టంగా మారాయి. సాంకేతిక సమస్యలు, ఇంటర్నెట్ లభ్యత లేకపోవడం వంటి కారణాలతో అనేక మంది రైతులు యూరియా బుకింగ్ చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది.రైతుల సౌలభ్యం కోసం "యూరియా యాప్ టెలి సర్వీసెస్" పేరిట రెండు టోల్‌ఫ్రీ నంబర్లను ఏర్పాటు చేయనున్నారు. యాప్‌లో బుకింగ్ చేసుకోలేని రైతులు తమ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుంచి ఈ టోల్‌ఫ్రీ నంబర్లకు కాల్ చేసి యూరియా అవసరాన్ని నమోదు చేసుకోవచ్చు. రైతులు అందించిన వివరాలను అధికారులు నమోదు చేసి యాప్‌తో అనుసంధానం చేస్తారు. అనంతరం బుకింగ్ పూర్తైన సమాచారం రైతులకు తిరిగి ఫోన్ ద్వారా తెలియజేస్తారు. దీంతో యాప్ వినియోగం రాని రైతులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా బుక్ చేసుకునే అవకాశం పొందుతారు.టోల్‌ఫ్రీ సేవలతో పాటు మీసేవ కేంద్రాల ద్వారా కూడా యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. గ్రామీణ ప్రాంతాల్లో మీసేవ కేంద్రాలు విస్తృతంగా ఉండటంతో రైతులు సులభంగా అక్కడికి వెళ్లి తమ అవసరాలను నమోదు చేసుకోవచ్చు. దీంతో డిజిటల్ పరిజ్ఞానం లేని రైతులు కూడా వ్యవస్థలో భాగస్వాములు కావడానికి అవకాశం లభిస్తుంది. రైతులకు అందుబాటులో ఉన్న సేవలను మరింత విస్తరించడం ద్వారా ఎరువుల పంపిణీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇప్పటివరకు ఎరువుల నిల్వలు వచ్చినప్పుడు వ్యవసాయ శాఖ ముందుగా డీలర్లకు సమాచారం అందించేది. అయితే కొందరు డీలర్లు ఈ సమాచారాన్ని తమకు సన్నిహితులైన వ్యక్తులకు ముందుగానే తెలియజేయడం వల్ల వారు ఇతర రైతుల కంటే ముందుగా బుకింగ్ చేసుకొని యూరియా పొందుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో సాధారణ రైతులు నష్టపోతున్న పరిస్థితులు ఏర్పడ్డాయి.ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఇకపై ఎరువుల నిల్వల సమాచారం ముందుగా డీలర్లకు మాత్రమే ఇవ్వకుండా, యాప్ ద్వారా రైతులు, డీలర్లకు ఒకేసారి పంపించనుంది. దీంతో అందరికీ సమాన అవకాశాలు లభించడంతో పాటు ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.యూరియా బుకింగ్ వ్యవస్థలో తీసుకొస్తున్న ఈ మార్పులు రైతులకు గణనీయమైన ఊరటనివ్వనున్నాయి. టోల్‌ఫ్రీ నంబర్లు, మీసేవ కేంద్రాల ద్వారా బుకింగ్ సౌకర్యం కల్పించడం వల్ల సాంకేతిక ఇబ్బందులు తగ్గనున్నాయి. అదే సమయంలో ఎరువుల నిల్వల సమాచారాన్ని అందరికీ ఒకేసారి పంపించడం ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది. రైతులకు సమాన అవకాశాలు కల్పిస్తూ, యూరియా పంపిణీని మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ చర్యలు దోహదపడనున్నాయి.

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే స్వేచ్ఛ

**ఎమ్మెల్సీ కోదండరాం కీలక వ్యాఖ్యలు**

**పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు**

హైదరాబాద్, జూన్ 2: తెలంగాణ జన సమితి కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జరిగాయి. ఎమ్మెల్సీ కోదండరాం రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. '60 ఏళ్ల నిరీక్షణ ఫలించిన రోజు జూన్ 2, మేం ఎప్పుడూ ఆంధ్ర ప్రజలకు వ్యతిరేకం కాదు. తెలంగాణపై ఆంధ్ర పాలకుల పెత్తనాన్ని మాత్రమే వ్యతిరేకించాం' అని కోదండరాం మాట్లాడారు. సోనియాగాంధీ, సుష్మాస్వరాజ్ తెలంగాణ కోసం కృషి చేశారని, బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ వైఖరితో వ్యవహరించిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత స్వేచ్ఛ వచ్చిందని కోదండరాం తెలిపారు. మరోవైపు హైదరాబాద్ లోక్‌భవన్‌లో రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా జరిగాయి. లోక్‌భవన్‌లో గవర్నర్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, వివిధ రాష్ట్రాల సమ్మిళిత సంస్కృతికి హైదరాబాద్ ప్రతీక అని గుర్తు చేసుకున్నారు. వసుధైక కుటుంబం భావనకు హైదరాబాద్ సాక్ష్యమన్నారు. వికసిత్ భారత్‌లో తెలంగాణ మరింత కీలకంగా ఎదుగుతుందని కొనియాడారు.

## పవన్ కల్యాణ్ ఖబడ్దార్.. తాట తీస్తా

**ఎమ్మెల్యే మందుల సామేల్**

హైదరాబాద్, జూన్ 2: తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఆంధ్రా నేతల పెత్తనమేంటి? ఇంకా మీరు పెత్తనం చలాయించాలని చూస్తే మేం చేతగాని వాళ్లమా?' అని ఆయన పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. పవన్ కల్యాణ్‌ను 'ఖబడ్దార్.. తాట తీస్తా' అంటూ మండిపడ్డారు. 'దోచుకోని దాచుకున్నది సరిపోలేదా?' అంటూ మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.

## తెలంగాణ ప్రశాంతంగా ఉండటం ఇష్టం లేదా పవన్

**తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**

హైదరాబాద్, జూన్ 2: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యక్రమం నిర్వహించాలన్న నిర్ణయంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్య ద్వారా తెలంగాణ, ఆంధ్ర ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు అత్యంత పవిత్రమైన రోజున సభ పెట్టడం ద్వారా పవన్ కల్యాణ్ ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని నిలదీశారు. తెలంగాణ ప్రశాంతంగా ఉండటం పవన్‌కు ఇష్టం లేదా అని ఆయన ప్రశ్నించారు. జనసేన తలపెట్టిన కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించిన విషయాన్ని కూడా ఆయన గుర్తుచేశారు.

## ఈతకు వెళ్లి యువకుడు మృతి

హైదరాబాద్, జూన్ 2: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మంగళవారం విషాదం చోటుచేసుకుంది. ఈత సరదా ఓ యువకుడి ప్రాణం తీసింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. కరీంనగర్ పచ్చునూర్ గ్రామానికి చెందిన దాసారపు కార్తీక్ ఉపాధి నిమిత్తం హుస్నాబాద్‌కు వచ్చాడు. మంగళవారం తన స్నేహితులతో కలిసి పట్టణ శివార్లలోని ఎల్లమ్మ చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతంలోకి వెళ్లిన కార్తీక్ నీటిలో మునిగి చనిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

# అభివృద్ధి పథంలో తెలంగాణ

- అభివృద్ధి పథంలో తెలంగాణ
- అమరుల స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి
- ఆవిర్భావ వేడుకల్లో మంత్రి తుమ్మల



భద్రాద్రి కొత్తగూడెం,జూన్2: ప్రజాపాలనతో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. అమరుల త్యాగాల పునాదులు మీద తెలంగాణ అవతరించిందని తెలిపారు. అమరుల త్యాగాల స్ఫూర్తిగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనను అందిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ప్రగతి మైదానంలో జాతీయ జెండాను మంత్రి తుమ్మల ఆవిష్కరించారు. జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్యశ్యామలంగా మారేలా సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో ఉద్యాన పంటల సాగులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అగ్ర స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. దేశానికే తలమానికంగా మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెంలో స్థాపించామని ప్రస్తావించారు. ప్రతి రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసి ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేశామని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి పారిశ్రామిక ప్రగతి కోసం రహదారులు నిర్మిస్తున్నామని మంత్రి తుమ్మల వెల్లడించారు. భద్రాచలం రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యం ఉండేలా రైల్వే కనెక్టివిటీ కోసం కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదన చేశామని అన్నారు. కొత్తగూడెంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు కోసం కేంద్రప్రభుత్వం మార్గదర్శకాలు పాటిస్తామని చెప్పారు. కొత్తగూడెం పట్టణం మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయడంతో అభివృద్ధి బాటలో పయనిస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# అకాల వర్షాలతో రైతులు కన్నీరు

**తడిసి ముద్దవుతున్న వరి ధాన్యం**

**ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు**



హైదరాబాద్, జూన్ 2: ఆరుగాలం కష్టపడి పండించిన పసిడిపంట చేతికొచ్చే సమయానికి అన్నదాతను ప్రకృతి పగబట్టి ఆడుకుంటోంది. ఉదయం పూట భగభగ మండుతున్న ఎండలు కమ్మేస్తుంటే.. రాత్రి కాగానే విరుచుకుపడుతున్న కారుమబ్బులు, భయపెడుతున్న ఈదురుగాలులు, అకాల వర్షాలతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాతావరణం పూర్తిగా అతలాకుతలమైంది. పగలు దంచికొడుతున్న ఎండల తీరు ఒకలా ఉంటే రాత్రివేళ ముంచుకొస్తున్న అకాల వర్షాలు రైతన్నల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రకృతి కన్నెర్ర చేయడంతో స్వేదం చిందించి పండించిన ధాన్యం రాశులు కళ్ల ముందే తడిసిపోతుంటే ఆ దృశ్యాలు చూసి కర్షకులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ విభిన్న వాతావరణ పరిస్థితులు జిల్లావ్యాప్తంగా రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

కల్లాల్లో, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ధాన్యం విక్రయించడానికి వచ్చిన కర్షకులు చెప్పనలవికాని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో పగలు రాత్రి కష్టపడి సాధించిన దిగుబడులను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. రోజుల తరబడి మార్కెట్ యార్డుల్లోనే పడిగాపులు కాస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. కల్లాల వద్ద, రోడ్ల పక్కన కుప్పలు పోసిన ధాన్యం వర్షానికి తడవకుండా ప్లాస్టిక్ కవర్లు కప్పుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడుపుతున్నారు. రోడ్లపైనే వరి కుప్పలు భారీగా పేరుకుపోవడంతో అటు వాహనదారులకు సైతం ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. గత రెండు మూడు రోజులుగా విరామం లేకుండా కురుస్తున్న అకాల వర్షాలకు జిల్లాలోని సాత్నాల, బేలా, జైనథ్, భోరజ్ మండలాల్లో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మార్కెట్ కేంద్రాల వద్ద ఆరుబయట నిల్వ ఉంచిన ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు వాగుల్లా ప్రవహించడంతో వడ్లు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. ముఖ్యంగా తాంసి మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ ఆరబోసిన జొన్న పంటతో, నిస్సహాయ స్థితిలో ఉన్న రైతులతో కిటకిటలాడుతోంది. కంటికి రెప్పలా కాపాడుకున్న జొన్న కుప్పలు అడపాదడపా కురుస్తున్న వానలకు తడిసిపోతుండటంతో వాటిని పదేపదే ఎండబెట్టుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమిస్తూ అలిసిపోతున్నారు. కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగడానికి ప్రధానంగా గన్నీ బ్యాగులు, లారీలు, హమాలీల కొరత కారణమని స్పష్టమవుతోంది. నిండిన బస్తాలను తరలించేందుకు లారీలు సకాలంలో రాకపోవడం, తూకాలు వేసేందుకు తగినంత మంది కూలీలు దొరకకపోవడంతో కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం పదిహేను ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు.. ఇప్పటి వరకు సుమారు రెండు లక్షల క్వింటాళ్ల వరిని మాత్రమే కొనుగోలు చేయగలిగారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాకపోవడంతో వారం రోజులు గడిచినా రైతుల నిరీక్షణ యథాతథంగా కొనసాగుతూనే ఉంది. బస్తాల కొరత అన్నదాతల పాలిట పెను శాపంగా మారింది. క్షణం క్షణం మారుతున్న వాతావరణ పరిస్థితులు, అధికారుల నిర్లక్ష్యం వెరసి రైతుల సహనాన్ని తీవ్రంగా పరీక్షిస్తున్నాయి. పగలు ఎండకు ఎండుతూ, రాత్రి వానకు తడుస్తూ దిక్కుతోచని స్థితిలో ఉన్న కర్షకులు చివరికి తమ ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని డిమాండ్ చేస్తూ పలుచోట్ల రోడ్డెక్కి ధర్నాలు, ఆందోళనలు చేపట్టారు. వాన ఎప్పుడు ముంచుకొస్తుందో, గాలి దుమారం ఎప్పుడు కమ్ముకొస్తుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించాలని వారు వేడుకుంటున్నారు. లారీలు, గోనెసంచులు తగినన్ని అందుబాటులో ఉంచి, నిబంధనలు సడలించి తడిసిన పంటను సైతం వెంటనే కొనుగోలు చేసి తమను తక్షణమే ఆదుకోవాలని రైతన్నలు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# జనసేన పుట్టిందే తెలంగాణలో

- తెలంగాణ గడ్డపై నుంచే పోరాటం పుణికి పుచ్చుకున్నా
- తెలంగాణ అంటే గౌరవంతోనే కొండగట్టుకు కోట్ల విరాళం
- తెలంగాణను వ్యతిరేకించిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు
- తెలంగాణకు ద్రోహం జరిగితే గొంతు లేపేది జనసేనే
- తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతం
- ఎవరి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు
- మీడియా సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ

హైదరాబాద్,జూన్2: తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. దేశంలో అంతర్భాగం తెలంగాణ అని స్పష్టం చేశారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో ఉన్నారని.. ఎమ్మెల్యేలు అయ్యారని పవన్ కళ్యాణ్ వివరించారు. తెలంగాణ అంటే గౌరవం ఉంది కనుకే కొండగట్టు ఆలయానికి కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చామన్నారు. మీ తాటాకు చప్పుళ్లకు జనసేన పార్టీ భయపడదన్నారు. భయపడేవాడినే అయితే పార్టీ పెడతానా? అని ప్రశ్నించారు. తెలంగాణకు ద్రోహం జరిగితే మొట్టమొదట గొంతులేపేది జనసేన పార్టీనే అని స్పష్టం చేశారు. ఏం చేసినా ఓట్ల కోసం కాదు.. తనకు తెలంగాణపై ప్రేమ, మమకారం ఉన్నాయన్నారు. గుంటూరులో టీఆర్ఎస్ కార్యాలయం పెడితే స్వాగతించామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. ఇక్కడ ఏమైనా చేస్తే తాను సీఎం అయిపోతానా? అని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. తెలంగాణను తానెప్పుడు అవమానించానని ఆయన స్థానిక నేతలను ప్రశ్నించారు. తన పీక కోసినా కూడా భయపడేది లేదన్నారు. తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని తెలిపారు. తనను ఎన్ని తిట్టినా పట్టించుకోనన్నారు. తెలంగాణలో ఉపాధి లేకపోతే తాను కారణమా? అని రాజకీయ





పార్టీల నాయకులను ఆయన సూటిగా నిలదీశారు. మద్రాస్‌లో ఉన్న చిత్రపరిశ్రమ ఇక్కడికి ఎలా వచ్చిందన్నారు. ఆంధ్రా వాళ్లను తిడుతుంటే వాళ్లు ఇక్కడెలా ఉంటారన్నారు. ఇంకెంతకాలం ఆంధ్రావాళ్లను తిడుతూ కాలక్షేపం చేస్తారంటూ తెలంగాణలోని నాయకులకు ఆయన సూటిగా ప్రశ్నించారు. సడన్‌గా ఇక్కడికి రావొద్దంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఏపీ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తనకు గౌరవం ఉందన్నారు. తాను చెరువును కబ్జా చేశానని కొందరు అంటున్నారని.. అలా చేస్తే తనను ఇక్కడ ఉండనిస్తారా? అని ఆయన సూటిగా నిలదీశారు. తన ఫామ్‌హౌస్ కబ్జా అని తేలిస్తే.. దానిని రాష్ట్ర ప్రభుత్వానికే రాసిస్తానన్నారు. గద్దర్‌తో తనకు చాలా సాన్నిహిత్యం ఉందని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందే తనకు గద్దర్ తెలుసునన్నారు. గద్దర్ ఒంట్లో బుల్లెట్లు దిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని రాజకీయ పార్టీల నేతలను పవన్ కళ్యాణ్ సూటిగా ప్రశ్నించారు. గద్దర్ తమ పార్టీ కార్యాలయానికి వచ్చేవారని గుర్తు చేశారు. గద్దర్ బతికున్నప్పుడు మీరంతా ఎక్కడున్నారు? అంటూ తనను ప్రశ్నిస్తున్న నేతలకు పవన్ కళ్యాణ్ చురకలంటించారు.తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఉత్తేజం పొందామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతమైనదన్నారు. తెలంగాణపై తనకు కొత్తగా వచ్చిన ప్రేమ కాదని పేర్కొన్నారు. 13వ ఏట అడుగుపెడుతున్న తెలంగాణకు శుభాకాంక్షలు తెలిపారు. లక్ష మందికిపైగా జనసేన నాయకులు, సైనికులు ఉన్న.. తెలంగాణలో కేడర్ తరపున ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణలో జనసేన పార్టీ పుట్టిందని గుర్తు చేశారు. ఇక్కడి నాయకులంతా 2007-08 నుంచి.. అప్పటి యువరాజ్యంలో సభ్యులని వివరించారు. తెలంగాణ నలుమూలలా పెరిగిన వాడిని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తెలంగాణ బాగుండాలనే ఎప్పుడూ కోరుకున్నానని తెలిపారు. తన సినిమాల్లో తెలంగాణ స్ఫూర్తి కనిపిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ తాండాల్లో గడిపిన వాడిని.. ఆ తాండాల్లో దాహార్తి తీర్చిన వాడినని ఏపీ డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ విభజన తీరుకు తాము వ్యతిరేకమన్నారు. పార్లమెంట్ తలుపులు మూసి రాష్ట్ర విభజించిన తీరును ప్రశ్నించామని చెప్పారు. తనకు వారాహి యాత్రకు అనుమతి ఇచ్చింది తెలంగాణ అని వ్యాఖ్యానించారు. వైసీపీ తనను ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టనివ్వనంటే ఈ ప్రాంతం ఆదరించిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోనే తాను అధికారం కోరుకోలే దన్నారు. అలాంటిది తెలంగాణలో ఎందుకు కోరుకుంటానని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు, నాయకులకు ఆంధ్రప్రదేశ్‌పై విద్వేషం లేదన్నారు. విద్వేషం చూపించి ఉంటే ఆ రాష్ట్ర ప్రజలు ఇక్కడ తిరిగేవారు కాదని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో తనకేం పని కొందరు ప్రశ్నిస్తున్నారన్నారు. మీరు ఎవరు తనను బెదిరించడానికి అని ప్రశ్నించారు. తెలంగాణ మీ అయ్య జాగీరా అని వారిని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ నిలదీశారు. తనపై దాడులు చేస్తామంటున్నారన్నారు. తనకు తెలంగాణలో కంటే ఏపీలోనే బెదిరింపులు అధికంగా ఉన్నాయని చెప్పారు. 2019 తాను ఓడిపోయినప్పుడు.. తెలంగాణ వాసులే.. ఇక్కడ ఆ పరిస్థితి రాదన్నారని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గుర్తు చేసుకున్నారు. తెలంగాణలో జనసేన ఎదగాలని ఎంతగానో ఎదురుచూస్తున్నారని తెలిపారు. మీరు ఎన్ని తిట్లు తిట్టినా.. తన గుండెలో తెలంగాణ ఉంటుందని స్పష్టం చేశారు. వైసీపీ గూండాల బెదిరింపుల ముందు ఈ బెదిరింపులు ఓ లెక్కా? అని అన్నారు. ఓ విశ్లేషకుడు ఇక్కడ తన గురించి తప్పుగా మాట్లాడారని తెలిపారు. ఆ విశ్లేషకుడి వల్లే ఈ గొడవ మొదలైందన్నారు. ఆ వ్యాఖ్యలపైనే జనసేన సైనికులు స్పందించారని వివరించారు. కొన్ని చోట్ల కేసులు పెట్టారు.. అందులో తన ప్రమేయం లేదని స్పష్టం చేశారు. పార్టీ స్థాపించి 13 ఏళ్లు గడుస్తున్నా ఇంకా మేం నోరు మూసుకుని కూర్చోవాలా? అంటూ అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణలో మార్పు తప్ప మేం అధికారం కోరుకోవడం లేదని పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల తెలుగువారు ఉన్నారని గుర్తు చేశారు. వాళ్లను అక్కడి నుంచి వెళ్లిపోమనడం కరెక్టేనా? అని ప్రశ్నించారు.



## తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు: వైఎస్ జగన్

అమరావతి, జూన్ 2: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ ఎక్స్(ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో, రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా వైఎస్ జగన్ తెలంగాణ ప్రజలతో, ఇక్కడి ప్రభుత్వాలతో సోదరభావంతోనే వ్యవహరిస్తూ వచ్చారు. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు

### ఈనెల 4 న అఖిలపక్ష సమావేశం

హైదరాబాద్,జూన్2: తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, వారిని సముచిత రీతిలో గౌరవించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఈనెల 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. డా.బీ.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో 6వ అంతస్తులోని రూమ్ నెంబర్ 33 లో 4 వ తేదీ ఉదయం 11.30 గంటలకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరై తమ విలువైన సలహాలు, అభిప్రాయాలు తెలిపేందుకు ఒక్కో పార్టీ నుండి ఇద్దరు ప్రతినిధులను నామినేట్ చేయాలని ప్రభుత్వం వివిధ రాజకీయ పార్టీలను కోరింది. ఈ పార్టీల ప్రతినిధులు 4వ తేదీ సమావేశానికి హాజరయ్యేందుకు సచివాలయంలోకి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రవేశించేందుకు వీలుగా ముందస్తుగా తెలంగాణ రాష్ట్ర సచివాలయ చీఫ్ సెక్యూరిటీ అధికారి దేవీదాస్ (87126 66004 ) ను సంప్రదించాలని ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ మీడియా అకాడమీలో అవతరణ దినోత్సవం

### జాతీయ పతాకాన్ని మీడియా అకాడమి చైర్మన్

హైదరాబాద్,జూన్2: మంగళవారం నాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ప్రజల సుదీర్ఘ ఉద్యమానికి ఫలితమని పేర్కొన్నారు. సాధించుకున్న తెలంగాణలో స్వేచ్ఛ, ఆత్మాభిమానం ముఖ్యం అన్నారు. మన రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందాలన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం మన రాష్ట్ర ముఖ్యమంత్రి గొప్పదనం అన్నారు. అదే విధంగా పేద ప్రజలకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నారని ప్రజా ప్రభుత్వం సేవలను ఆయన కొనియాడారు. అదే విధంగా మహిళా సాధికారిత కోసం మహిళలచే సూపర్ బజార్లు, పెట్రోల్ బంక్ ల నిర్వహణ, గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుని మహిళాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందన్నారు. గ్రామీణ, పట్టణాలలో పని చేస్తున్న కార్మికులకు సమాన వేతనాలను అందేలా చట్టం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో మహానుభావుల త్యాగం ఉన్నదన్నారు. ఈ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు, కవులు, కళాకారులు, ఉద్యోగులు, విద్యార్థులు సబ్బండవర్గాల ప్రజలు పాల్గొని రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. అదే విధమైన స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముందుగా జనగణమన గీతాలాపన, అనంతరం తెలంగాణ రాష్ట్ర గేయం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించడం జరిగింది. కార్యక్రమంలో మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, సిబ్బంది శ్రీలతాదేవి, ప్రసాద్, నరేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి బిడ్డకు గర్వకారణం

**ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్, జూన్ 02 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీ, వీరన్నగుట్టలో వేడుకలు ఘనంగా జరిగాయి. భారస పార్టీ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ: ఈ సందర్భంగా ఉద్యమకారుల చేతుల మీదుగా జాతీయ జెండా మరియు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అమరవీరులకు నివాళి: రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఎమ్మెల్యే మరియు నాయకులు ఘన నివాళులు అర్పించారు. ప్రభుత్వ కృషి: రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేసిందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, జగదీశ్ యాదవ్, సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, చంద్రారెడ్డి, రాంచంద్ర రెడ్డి, కెకెఎల్ గౌడ్, పరమేష్ గౌడ్, అనిల్ కుమార్, బాలరాజ్, రవి, నర్సింహా యాదవ్, నాగార్జున రెడ్డి, పుణ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 91 మంది జీవిత ఖైదీలకు క్షమాభిక్ష

**హైదరాబాద్, జూన్ 02 (మనసులో మాట):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న 91 మంది జీవిత ఖైదీలకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించింది. చర్లపల్లి జైలు వేదికగా జైళ్ల శాఖ డిజి సౌమ్య మిశ్రా వీరిని విడుదల చేశారు.

**ఖైదీల పునరావాసం - జైళ్ల శాఖ చర్యలు:**

విడుదలైన ఖైదీలు సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని డిజి సౌమ్య మిశ్రా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జైళ్ల శాఖ వారికి ఉపాధి కల్పించేందుకు పలు చర్యలు చేపట్టింది. ఉపాధి అవకాశాలు: 38 మంది ఖైదీలకు జైళ్ల శాఖ నిర్వహిస్తున్న పెట్రోల్ బంకుల్లో పనిచేసేందుకు అపాయింట్మెంట్ లెటర్లను అందజేశారు. మహిళా ఖైదీలకు సహకారం: సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అసిస్టెంట్ పథకం ద్వారా నలుగురు మహిళా ఖైదీలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. స్వయం ఉపాధి: మిగిలిన ఖైదీలు జైలులో పొందిన శిక్షణ ఆధారంగా సొంతంగా వ్యవసాయం లేదా వ్యాపారాలు చేసుకుంటామని స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలనుకుంటున్న ఖైదీలందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

# అమరవీరుల త్యాగఫలమే నేటి తెలంగాణ

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- నల్లగొండలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు
- జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో అగ్రభాగాన నిలుపుతాం
- ధాన్యం సేకరణలో నల్లగొండ జిల్లాదే ప్రథమ స్థానం

**నల్లగొండ, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎందరో అమరవీరుల త్యాగాల పునాదులపైనే ప్రత్యేక రాష్ట్ర కల సాకారమైందని ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. "నల్లగొండ జిల్లా విప్లవాల పురిటిగడ్డ. సాయుధ పోరాటం నుంచి మలిదశ ఉద్యమం వరకు ఈ గడ్డ పాత్ర మరువలేనిది" అని మంత్రి కొనియాడారు. నాడు తెలంగాణ ఆకాంక్ష కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసి, ఆమరణ నిరాహార దీక్షకు దిగిన చరిత్ర తనదని ఆయన గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నల్లగొండ జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతామని ఆయన స్పష్టం చేశారు. 'ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక'లో భాగంగా వివిధ శాఖల ద్వారా జిల్లాలో జరిగిన ప్రగతిని మంత్రి వివరించారు ధాన్య సేకరణలో రికార్డు: యాసంగి సీజన్‌లో 7,24,033 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, రాష్ట్రంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన కలెక్టర్‌ను మంత్రి అభినందించారు. 48 గంటల్లోనే రూ. 1223.88 కోట్లు రైతులకు జమ చేశామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు: మహాలక్ష్మి పథకం ద్వారా 10.83 కోట్ల ఉచిత ప్రయాణాలు, గృహజ్యోతి కింద 2.51 లక్షల మందికి జీరో విద్యుత్ బిల్లులు జారీ చేశామన్నారు. రైతు రుణమాఫీ కింద 2.33 లక్షల మంది రైతులకు రూ. 2004.83 కోట్లు మాఫీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు: మొదటి విడతలో 18,837 ఇళ్లు మంజూరు కాగా, త్వరలో రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2,000 ఇళ్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. మౌలిక సదుపాయాలు: రూ. 1457 కోట్లతో రహదారుల విస్తరణ, డిండి లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ. 1800



కోట్లు, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా నిరంతర విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. విద్య & ఆరోగ్యం: నల్లగొండలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం, మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఈ ఏడాది నుంచే ఫార్మసీ, లా కోర్సుల ప్రారంభం, ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నతీకరణకు రూ. 32.85 కోట్లు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో భాగంగా అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. మెప్మా, స్త్రీ నిధి రుణాల చెక్కులను పంపిణీ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ శాఖల శకటాల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్, నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# మత రాజకీయాలతో అభివృద్ధి శూన్యం

- మైనార్టీల సంక్షేమమే మా లక్ష్యం: మంత్రి అజారుద్దీన్!
- జగిత్యాలలో మైనార్టీ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్..
- ఈద్గా, కబరస్థాన్ సమస్యల పరిష్కారానికి హామీ
- బ్యాటింగ్ తరహాలోనే మంత్రిగానూ స్పీడ్‌గా పనిచేస్తా..
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌లతో కలిసి మీడియా సమావేశం



జగిత్యాల :సమాజంలో మతాల పేరుతో రాజకీయాలు చేస్తే అభివృద్ధి పూర్తిగా శూన్యమవుతుందని, తాను అలాంటి మత రాజకీయాలకు ఎల్లప్పుడూ దూరంగా ఉంటానని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్యలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా 1969 తొలిదశ ఉద్యమం నుండి మొదలుకొని అనేక పోరాటాల ద్వారా తెలంగాణ ప్రజలు 2014లో స్వరాష్ట్రాన్ని సాధించుకున్నారని గుర్తుచేస్తూ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభకాంక్షలు తెలిపారు. క్రికెటర్‌గా తన కెరీర్ ప్రారంభించి ప్రస్తుతం ప్రజాసేవలో కొనసాగుతున్నానని, రాజకీయాల్లో ఒంటరిగా కాకుండా టీం వర్క్‌లా కలిసికట్టుగా పనిచేస్తేనే అద్భుతమైన ఫలితాలు వస్తాయని అజారుద్దీన్ అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'రైసింగ్ తెలంగాణ' పేరుతో సరికొత్త విజన్‌తో ముందుకు సాగుతూ ప్రపంచవ్యాప్తంగా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తున్నారని కొనియాడారు. విద్య ద్వారానే సమాజంలో గొప్ప మార్పులు వస్తాయనే ఉద్దేశంతోనే సీఎం విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తున్నారని వివరించారు. జగిత్యాల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మైనార్టీలకు ఉన్న సమస్యలపై స్థానిక నాయకులతో కలిసి త్వరలోనే ఒక ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు. జిల్లా కేంద్రంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈద్గా, కబరస్థాన్ (శ్మశాన వాటిక) స్థలాల ఏర్పాటుపై తక్షణమే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఇబ్బందులను, స్థానిక ఉర్దూ పాఠశాల సమస్యను త్వరలోనే కొలిక్కి తెస్తామన్నారు. క్రికెట్ మైదానంలో తాను బ్యాటింగ్ ఎంత స్పీడ్‌గా చేస్తానో.. ఒక మంత్రిగా ప్రజా సమస్యల పరిష్కారంలోనూ అంతే వేగంగా పనిచేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. జగిత్యాలలో మైనార్టీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మైనార్టీ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా తన వంతుగా పూర్తి సహాయసహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. జగిత్యాలలో నూతనంగా ఏర్పాటైన మెడికల్ కాలేజీని చూస్తే తనకు ఎంతో సంతోషంగా అనిపించిందన్నారు. అనంతరం ఈ సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లాలోని మైనార్టీల సంక్షేమానికి, స్థానిక సమస్యల పరిష్కారానికి మంత్రి అజారుద్దీన్ ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు. క్రీడాకారునిగా ప్రపంచస్థాయి గుర్తింపు పొంది, కులమతాలకు అతీతంగా నిలిచిన అజారుద్దీన్.. నేడు తెలంగాణ ప్రజల సేవ కోసం రాజకీయాల్లోకి రావడం ఎంతో సంతోషకరమన్నారు. ఆయన మంత్రిగా రాణించి అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే భారీ ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందని, ఈ ప్రాంతం వ్యవసాయానికి మారుపేరుగా మారడానికి కాంగ్రెస్సే కారణమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన పునరుద్ఘాటించారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ వసుంధర
- అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న అధికారులు, సిబ్బంది



**హైదరాబాద్, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో మహానుభావులు చేసిన పోరాటాలు, బలిదానాల ఫలితంగా ఏర్పడిన మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హైదరాబాద్ నాంపల్లిలోని జిల్లా ట్రెజరీ కార్యాలయంలో అత్యంత ఘనంగా, ఉత్సాహభరితమైన వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ వసుంధర గారు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జెండాకు వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఉన్న సుదీర్ఘ పోరాటాన్ని, ఎందరో అమరవీరుల త్యాగాలను మనం ఎప్పటికీ మర్చిపోకూడదని పిలుపునిచ్చారు. నాటి ఉద్యమ స్ఫూర్తితోనే నేడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలోనూ అగ్రగామిగా ఎదుగుతోందని, దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆమె గర్వంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రవేశపెడుతున్న అనేక పథకాలు దిగ్విజయంగా అమలవుతున్నాయని, ఈ విజయ ప్రస్థానంలో ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ప్రజల సమన్వయం ఎంతో కీలకమని ఆమె ప్రశంసించారు. వేడుకలకు ముందుగా, తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యాలయ ప్రాంగణమంతా తెలంగాణ కీర్తిని చాటిచెప్పేలా అలంకరించడంతో వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ట్రెజరీ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మరియు కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంతోషాన్ని పంచుకున్నారు.

# జిల్లా ప్రజలకు పోలీసులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

- జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు
- బాధ్యతతో విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అనేకమంది మహనీయుల త్యాగాలు, ఉద్యమాల ఫలితంగానే మన తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో శాంతిభద్రతల పరిరక్షణ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అన్ని రంగాల్లో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ముఖ్యంగా పోలీస్ శాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన వాహనాలు మరియు మెరుగైన సౌకర్యాలతో తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. పోలీసులంతా తమ విధులను వృత్తి దైవంగా భావించి, క్రమశిక్షణతో నిర్వహించాలని ఎస్పీ దిశానిర్దేశం చేశారు. సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే, సాధారణ ప్రజలకు భరోసా కల్పించాలని ఆయన సూచించారు. ప్రజలందరికీ ఎలాంటి వివక్ష లేకుండా సమానమైన సేవలు అందిస్తూ, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు.

# కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**జిల్లా కేంద్రం, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ క్యాంపు కార్యాలయ సిబ్బంది, జిల్లా స్థాయి పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు ఇతర కార్యాలయాల ప్రతినిధులు పాల్గొని నివాళులర్పించారు.



# నారాయణపేట కలెక్టరేట్‌లో అట్టహాసంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**

**అమరవీరులకు ఘన నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు**



**నారాయణపేట, జూన్ 2, (మనసులో మాట):** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి మంత్రి ఘన నివాళులర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ, తెలంగాణ ప్రగతి పథంలో దూసుకుపోతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి, అదనపు ఎస్పీ రియాజ్ ఉల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, ఆర్డీవో రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, కలెక్టరేట్ ఏవో, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, జిల్లా ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది మరియు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

**తొగుట, జూన్ 2(మనసులో మాట): :** మండలంలోని వెంకట్రావుపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు బండారు రమేష్ గౌడ్ తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని, ప్రస్తుతం సంక్షేమ పథకాలతో కూడిన ప్రజాపాలనను అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యం: కలెక్టర్**



**సంగారెడ్డి, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

### అంకితభావంతో పనిచేయాలి:

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజా క్షేత్రంలో పనిచేసే ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, స్వీట్లు పంపిణీ చేసి, వారికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, ఆర్‌డీఓ, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**'రైజింగ్ తెలంగాణ' స్ఫూర్తితో అభివృద్ధిలో భాగస్వాములు కావాలి: ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**



**తాండూరు, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా వికారాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల ప్రజలకు మరియు నా ఆత్మీయ తాండూరు నియోజకవర్గ వాసులందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. 'రైజింగ్ తెలంగాణ' స్ఫూర్తిని మనం అందిపుచ్చుకోవాలి. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వాములై, మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్దాం" అని పిలుపునిచ్చారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- **జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**
- **తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశానికే రోల్ మోడల్: ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా (ఐపీఎస్) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అనేక పోరాటాలు, బలిదానాల ఫలితంగా సిద్ధించిన మన తెలంగాణ రాష్ట్రం, ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు అన్ని రంగాల్లోనూ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఈ అభివృద్ధి ప్రస్థానంలో భాగస్వాములై, రాష్ట్ర ప్రగతికి తోడ్పడటం మనందరికీ గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. ఇటీవలే గౌరవనీయులైన డీజీపీ గారు తెలంగాణ రాష్ట్రాన్ని 'మావోయిస్టు రహిత రాష్ట్రం'గా ప్రకటించడం పోలీస్ శాఖ సాధించిన అతిపెద్ద విజయమని, ఇది మన పోలీస్ వ్యవస్థకు దక్కిన అరుదైన గౌరవమని ఆమె స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో, శాస్త్రీయ పద్ధతులను క్రమబద్ధంగా అవలంబించడంలో తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆమె కొనియాడారు. వృత్తిపరమైన నిబద్ధత, ప్రజల పట్ల మర్యాదపూర్వకమైన ప్రవర్తన మరియు సమస్యల పరిష్కారంలో తక్షణ స్పందనతో తెలంగాణ పోలీసులు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచారని ఆమె ప్రశంసించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది పనితీరు పట్ల ఎస్పీ ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తిని, ఉత్సాహాన్ని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తూ, మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని, తద్వారా మన జిల్లాకు మరియు తెలంగాణ పోలీస్ శాఖకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ జానయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాస్, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, ఏఆర్ డీఎస్పీ వీరేష్‌లతో పాటు వివిధ స్థాయిల ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుకుల సీట్లు సాధించి గ్రామానికి కీర్తి తెచ్చిన విద్యార్థులు




- **విద్యార్థులను సన్మానించిన సర్పంచ్ అంజిలప్ప**
- **ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ అభినందనీయం**

**కొడంగల్ మండలం, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కొడంగల్ మండలంలోని హుస్సేన్పూర్ ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచి గ్రామ కీర్తిని దశదిశలా చాటారు. ఇటీవల వెలువడిన గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఈ పాఠశాలకు చెందిన కావలి అజయ్ కుమార్, కోట శివరాజ్ మరియు పెద్దబాయి ఆదర్శ్ ఉత్తీర్ణులై గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించి సత్తా చాటారు. ఈ ఘన విజయాన్ని పురస్కరించుకుని విద్యార్థుల కోసం గ్రామంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ అంజిలప్ప విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా గురుకుల సీట్లు సాధించడం గర్వకారణం. ఉపాధ్యాయుల నిరంతర కృషి, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైంది. పేద విద్యార్థుల ఉన్నత విద్యకు గురుకులాలు వరప్రదాయినిగా నిలుస్తున్నాయి. ఈ విద్యార్థుల విజయం గ్రామంలోని ఇతర విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకం" అని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్ మాట్లాడుతూ, "పాఠశాల–సమాజ భాగస్వామ్యానికి, విద్యా ప్రోత్సాహానికి ఈ సన్మాన కార్యక్రమం నిదర్శనం. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్యకు ఈ ఫలితాలే నిలువెత్తు సాక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ వేడుకలో ఉపాధ్యాయురాలు సంధ్య, పంచాయతీ కార్యదర్శి కొండన్న, వార్డు సభ్యులు, విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, విజేతలను అభినందించి వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ములుగులో అట్టహాసంగా తెలంగాణ అవతరణ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్
- అమరవీరుల కుటుంబాలకు ఘన సన్మానం





**ములుగు, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ములుగు జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మరియు ఎంపీ పోరిక బలరాం నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం, వారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

### అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం:

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, మహిళా సాధికారత మరియు యువతకు ఉపాధి కల్పన అనే లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

### అమరవీరుల త్యాగాలకు సత్కారం:

రాష్ట్ర సాధనలో తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల కుటుంబ సభ్యులను మంత్రి మరియు ఎంపీ వేదికపైకి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి దామోదర రాజనర్సింహా
- అమరవీరుల కుటుంబాలకు ఘన నివాళి.. అభివృద్ధి ఫలాల పంపిణీ



**సంగారెడ్డి, జూన్ 2, (మనసులో మాట):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతాయుతంగా పనిచేస్తూ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. పారదర్శకమైన పాలనతో ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా మంత్రి పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు: ఆర్థిక తోడ్పాటు: జిల్లాలోని 768 స్వయం సహాయక సంఘాలకు రూ. 69.19 కోట్ల మేర బ్యాంకు లింకేజీ రుణాలను మంజూరు చేసి, ఆ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. విద్యార్థులకు ప్రోత్సాహం: దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు అధునాతన ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేసి, వారి విద్యాభివృద్ధికి భరోసానిచ్చారు. సామాజిక గుర్తింపు: ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం వారికి అధికారిక గుర్తింపు కార్డులను అందజేశారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**(మనసులో మాట):** మండల వ్యవసాయ అధికారి ఎం. రుషేంద్రమణి నిబంధనలు: మిర్యాలగూడ పట్టణం మరియు మండలంలోని ప్రతి ఎరువుల ఫర్టిలైజర్ షాపులో ధరల బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని మండల వ్యవసాయ అధికారి ఎం. రుషేంద్రమణి ఆదేశించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు మరియు విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ఆకస్మిక తనిఖీలు: మంగళవారం పట్టణంలోని శ్రీసాయి మహేశ్వర మరియు సిద్ధివినాయక ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిశీలన: దుకాణాల క్రయవిక్రయ రిజిస్టర్లు, బిల్లు బుక్కులు మరియు ఎరువుల స్టాక్ రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. హెచ్చరిక: ఎరువులు మరియు విత్తనాలను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నిర్వాహకులను ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల సమయంలో ఎం. రుషేంద్రమణి వెంట సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు మరియు ఫర్టిలైజర్ షాపు నిర్వాహకులు ఉన్నారు.



# ముషీరాబాద్ యూపీహెచ్‌సీలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డి**

**ప్రజారోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**



**హైదరాబాద్, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముషీరాబాద్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండాకు గౌరవ వందనం సమర్పించారు.

### అమరవీరుల త్యాగాల స్మరణ:

ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు.

### ప్రజారోగ్యమే లక్ష్యం:

డాక్టర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని పేర్కొన్నారు. "ప్రజలకు నాణ్యమైన, మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే మా ప్రధాన బాధ్యత. ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సిబ్బంది, ప్రజలు భాగస్వాములు కావాలి" అని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం హాజరైన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలు దేశభక్తి, తెలంగాణ ఆత్మగౌరవ నినాదాల మధ్య ఉత్సాహంగా సాగాయి.

# హైదరాబాద్‌లో జనసేన నేతల నిరసన

**జగిత్యాల (మనసులో మాట):** సభకు అనుమతి నిరాకరణ: జనసేన పార్టీ సభకు అనుమతి ఇవ్వకపోవడంతో కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. పోలీసుల అడ్డుకట్ట: పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్తున్న నాయకులను మాదాపూర్‌లో పోలీసులు అడ్డుకున్నారు. నిరసన: 'కాంగ్రెస్ డౌన్ డౌన్' అంటూ నాయకులు ఓడేటి కరుణాకర్, ముత్యాల వినోద్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ప్రజా ఆకాంక్ష: పవన్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని, ఆయనను ఎవరూ దూరం చేయలేరని పార్టీ నాయకులు స్పష్టం చేశారు.



# రూ. 8 కోట్లతో రోడ్డు, వంతెన పనులకు మంత్రి సీతక్క శ్రీకారం

**జంపన్న వాగుపై వంతెన నిర్మాణంతో మెరుగుపడనున్న రవాణా సౌకర్యం**

**రాఘవపట్నం పరిసర గ్రామాల ప్రజల కష్టాలు తీర్చేలా పనుల రూపకల్పన**

**గోవిందరావుపేట, జూన్ 2, (మనసులో మాట):** గోవిందరావుపేట మండలంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎంఆర్ఆర్ నిధుల నుంచి రూ.8 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ పనుల వివరాలను అధికారులు వెల్లడించారు. 163వ జాతీయ రహదారి నుంచి రాఘవపట్నం వరకు రోడ్డు విస్తరణ పనులతో పాటు, జంపన్న వాగుపై అత్యంత కీలకమైన వంతెన నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఈ పనులు పూర్తయితే రాఘవపట్నం మరియు దాని చుట్టుపక్కల గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడడమే కాకుండా, వర్షాకాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించనుంది ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, రాఘవపట్నం సర్పంచ్ రామ్మోహన్, డీపీఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కట్టెల వివాదం: వ్యక్తిపై దాడి, కేసు నమోదు

**రాయపోల్, జూన్ 2(మనసులో మాట):** మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో కట్టెల విషయంలో తలెత్తిన వివాదం దాడికి దారితీసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు రాయపోల్ ఎస్ఐ మానస తెలిపారు. ఘటన వివరాలు: గ్రామానికి చెందిన తిప్పగౌని మహేష్ గౌడ్ మరియు తిప్పగౌని శ్రీకాంత్ మధ్య ఇంటి వెనుక ఉన్న స్థలంలో కట్టెలు వేసిన విషయమై మే 29న గొడవ జరిగింది. దాడి: ఈ క్రమంలో శ్రీకాంత్ కట్టెతో మహేష్ గౌడ్‌పై దాడి చేశాడు. ఈ దాడిలో మహేష్ గౌడ్‌కు వీపుపై మరియు కుడి కాలుపై రక్తగాయాలయ్యాయి. కేసు నమోదు: బాధితుడు మహేష్ గౌడ్ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం, జూన్ 1న రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు తిప్పగౌని శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ మానస పేర్కొన్నారు. హెచ్చరిక: చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మానస హెచ్చరించారు.

# అక్రమ మద్యం పట్టివేత

**రాయపోల్, జూన్ 2, (మనసులో మాట):** మండలంలోని సయ్యద్‌నగర్ గ్రామంలో అనుమతి లేకుండా కిరాణా దుకాణంలో మద్యం విక్రయిస్తున్న మహేష్ గౌడ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మానస తెలిపారు. సోమవారం సాయంత్రం పోలీసులు జరిపిన తనిఖీల్లో దుకాణంలో నిల్వ ఉంచిన 6.64 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని, అక్రమ మద్యంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని ఎస్ఐ హెచ్చరించారు.

# గ్రామ వార్డు సభల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలి

- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు
- 'ప్రజాపాలన'లో ప్రజల భాగస్వామ్యం కీలకం: సీఎస్



**హైదరాబాద్, జూన్ 2, (మనసులో మాట):** రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న '99 రోజుల ప్రజాపాలన' ప్రగతి ప్రణాళిక మరియు పర్యావరణ వారోత్సవాల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నెల 4, 6, 8 మరియు 10వ తేదీలలో అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ వార్డుల్లో సభలు నిర్వహించాలని సూచించారు. ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ఈ సభలను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు.

**ముఖ్య ఆదేశాలు:**

ఓటరు జాబితా సవరణ: ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్□ఐఆర్)పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొనేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. వ్యవసాయం-ప్రత్యామ్నాయాలు: పంటల వైవిధ్యీకరణ, రైతులకు లాభదాయకమైన సాగు విధానాలు, వర్షాకాల ముందస్తు సన్నాహక చర్యలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పర్యావరణం-పారిశుధ్యం: నీటి నిల్వలను నివారించడం, పారిశుధ్య నిర్వహణ, విస్తృతంగా మొక్కలు నాటడం మరియు ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమాలను ఇప్పటికే అమలవుతున్న '99 రోజుల ప్రజాపాలన' ప్రగతి ప్రణాళికలోని థీమ్ వారాల కార్యక్రమాలకు అదనంగా భావించాలని, అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ప్రజా భాగస్వామ్యాన్ని సాధించాలని సీఎస్ స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సామాజిక నాయకుల భాగస్వామ్యంతో ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు జిల్లా స్థాయిలో పోలీస్ శాఖతో పాటు అన్ని విభాగాల మధ్య సమన్వయం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ. శ్రీధర్, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య మరియు ఇతర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు, విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణ







**వికారాబాద్, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్రం సిద్ధించిన తర్వాత సాధించిన ప్రగతిని, ప్రభుత్వం నిర్దేశించుకున్న భవిష్యత్తు కార్యాచరణను ఆయన వివరించారు.

**ప్రధాన ఆకర్షణగా పోలీస్ శాఖ స్టాళ్లు:**

ఈ వేడుకల్లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న 'షీ టీమ్స్', బాధితులకు అండగా నిలిచే 'భరోసా కేంద్రం', 'ఐటీసీటీ' మరియు 'డీఏఆర్'స్టాళ్లు సందర్శకులను విశేషంగా అలరించాయి. వీటితో పాటు క్లూస్ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఫోరెన్సిక్ వాహన ప్రదర్శన, డాగ్ స్క్వాడ్ నిర్వహించిన విన్యాసాలు మరియు డాగ్ హర్డిల్స్ (దాటుడు ప్రదర్శనలు) వీక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.

**ప్రతిభావంతులకు సత్కారం:**

కార్యక్రమ ముగింపులో భాగంగా, జిల్లా పోలీస్ శాఖలో విధుల నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 10 మంది పోలీస్ అధికారులను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహ మెహ్రా అభినందించారు. ఈ సందర్భంగా వారికి ప్రశంసా పత్రాలను అందజేసి, వారి సేవలను కొనియాడారు. ఈ వేడుకల్లో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. చివరగా, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# సంక్షేమం అభివృద్ధితో ఖమ్మం ప్రగతి పథంలో







- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రజా పాలనలో సామాజిక న్యాయానికి పెద్దపీట
- ఖమ్మం జిల్లాలో భారీగా సంక్షేమ పథకాల అమలు

**ఖమ్మం, జూన్ 2, (మనసులో మాట):** సంక్షేమం, అభివృద్ధి మరియు సామాజిక న్యాయమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

### ప్రజా సంక్షేమమే ధ్యేయంగా..

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన పథకాల వివరాలను ఆయన వెల్లడించారు: జీవిత బీమా: కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' కల్పిస్తున్నామని తెలిపారు. నిత్యావసరాలు & ఇళ్లు: జిల్లాలో 59,448 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాటు, 16,243 మందికి ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్: 2.50 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

మహిళా సాధికారత: మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా జిల్లాలోని మహిళలకు రూ. 303.55 కోట్ల మేర ఆర్థిక ఆదా చేకూరిందని తెలిపారు.

### ఖమ్మం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు:

ఖమ్మం నగరాన్ని పర్యాటకంగా, మౌలిక వసతులతో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. "ఖమ్మం ఖిల్లా వద్ద రూ. 29 కోట్లతో రోప్‌వే పనులు, అలాగే అమృత్ 2.0 పథకం కింద రూ. 250 కోట్ల భారీ అభివృద్ధి పనులు చేపడుతున్నాం" అని వెల్లడించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా
- జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



**హైదరాబాద్, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు కదిరవన్ పలని, జితేందర్ రెడ్డి మరియు ఇన్‌చార్జి డీఆర్‌వో శ్రీధర్ పాల్గొన్నారు. పతాకావిష్కరణ అనంతరం జాతీయ గీతం మరియు రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన కలెక్టర్, అనంతరం జిల్లా ప్రజలకు మరియు ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిద్దిపేట అభివృద్ధి సంక్షేమంలో ముందంజ

### రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

### ప్రజా పాలనతో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు: మంత్రి స్పష్టీకరణ

**(సిద్దిపేట, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ అనేది కేవలం ఒక భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదని, అది కోట్లాది మంది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

### అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో..

ఈ సందర్భంగా తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను మంత్రి స్మరించుకున్నారు. ప్రజా పాలనలో సామాజిక సమానత్వం, సమగ్ర అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా జిల్లాలో పరిశుభ్రత, ఆరోగ్య శిబిరాలు, రోడ్డు భద్రత, రైతు వారోత్సవాలు, విద్యా వారోత్సవాలు, మహిళా సాధికారత మరియు పర్యావరణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని వెల్లడించారు.

### ప్రజా సంక్షేమంలో రికార్డులు:

జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను మంత్రి వివరించారు: మహిళా సాధికారత: 'మహాలక్ష్మి' పథకం ద్వారా జిల్లాలోని మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ. 358 కోట్ల లబ్ధి పొందారు. వైద్యం: 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' పథకం ద్వారా 61,094 మందికి రూ. 166 కోట్ల విలువైన వైద్య సేవలను ప్రభుత్వం అందించింది. పథకాల అమలు: ఇందిరమ్మ ఇండ్లు, రూ. 500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, రైతు భరోసా, రైతు బీమా మరియు రుణమాఫీ వంటి పథకాలతో లక్షలాది కుటుంబాలకు మేలు జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. అభివృద్ధిని మరింత వేగవంతం చేసే దిశగా జిల్లా యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## జెడ్పీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

### సీ. హెచ్ ప్రియాంక

**నారాయణపేట, జూన్ 02 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా కలెక్టర్ సీ. హెచ్ ప్రియాంక జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శుభాకాంక్షలు: ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న వారు: ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శ్రీనివాస్ రావు, కార్యాలయ ఉద్యోగులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

శౌర్య పతక గ్రహీతలను అభినందించిన ఎస్పీ



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు (ఐపీఎస్) ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎంతో మంది మహనీయుల త్యాగాలు, సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని గుర్తుచేశారు. ఈ చారిత్రక దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన పతకాల్లో శౌర్య పతకాలు సాధించిన చర్ల ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ, ఆర్ఐ (ఆపరేషన్స్) బి. రవితో పాటు ఇతర పతక గ్రహీతలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవలు పోలీస్ శాఖకు గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లేశ్ స్వామి, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, ఏవో మంజ్య, వివిధ స్థాయిల ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ కమీషనరేట్‌లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**హన్మకొండ, జూన్ 2 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అదనపు డీసీపీ రవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో అదనపు డీసీపీ రవి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం అధికారులు, సిబ్బంది చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేసి, రాష్ట్రావతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు డీసీపీ సురేష్, ఏసీపీలు నాగయ్య, డేవిడ్ రాజు, పరిపాలనాధికారి సంపత్ కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.

# నిజామాబాద్‌లో ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి
- అమరవీరుల త్యాగస్ఫూర్తితోనే ప్రగతి పథంలో తెలంగాణ
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు



**నిజామాబాద్, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రధాన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తన ప్రసంగం ద్వారా వివరించారు.

## అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ..

వేడుకలకు ముందు వినాయకనగర్‌లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల



పునాదులపైనే నేటి తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని సుదర్శన్ రెడ్డి కొనియాడారు.

## ప్రత్యేక ఆకర్షణగా శకటాలు - సాంస్కృతిక ప్రదర్శనలు

జిల్లా ప్రగతిని ప్రతిబింబించేలా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ప్రదర్శనలు: గృహ నిర్మాణం, ఆర్టీసీ, పౌర సరఫరాలు, వైద్యారోగ్య శాఖల శకటాలు పోటాపోటీగా ప్రదర్శన ఇచ్చాయి. గృహ నిర్మాణ, ఆర్టీసీ శకటాలు ఉత్తమ బహుమతులు అందుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు: చిన్నారులు ప్రదర్శించిన బతుకమ్మ గేయం, పర్యావరణ పరిరక్షణను చాటిచెప్పే 'పచ్చని చెట్టునురా నేను' గేయం మరియు బాలభవన్ చిన్నారుల కర్రసాము ప్రదర్శన ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులు జ్ఞాపికలు అందజేశారు.

## పాల్గొన్న ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగ రావు, డీఎఫ్ఓ సిద్ధార్థ్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, ఇతర అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు.

# కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వెనక్కి వెళ్లింది

- అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్: కేటీఆర్ విమర్శలు

ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు



**హైదరాబాద్, జూన్ 2, (మనసులో మాట):** హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, గడిచిన 30 నెలల్లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని ఆయన మండిపడ్డారు.

## ప్రభుత్వ వైఫల్యాలపై కేటీఆర్ ఆగ్రహం:

ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. ఆయన లేవనెత్తిన ప్రధానాంశాలు ఇవే: రైతు వ్యతిరేక విధానాలు: రైతుబంధు అమలులో జాప్యం, ఎరువుల కొరత



మరియు పంటల కొనుగోళ్లలో ప్రభుత్వ అసమర్థత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నీటి పారుదల: సాగునీటి ప్రాజెక్టుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, దీనివల్ల భవిష్యత్తులో వ్యవసాయానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. పరిశ్రమలు & శాంతిభద్రతలు: గతంలో పెట్టుబడిదారులకు స్వర్గధామంగా ఉన్న తెలంగాణలో, నేడు పరిశ్రమలు సంక్షోభంలో ఉన్నాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని విమర్శించారు. నిరుద్యోగం & ఆర్థిక స్థితి: నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయని, ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేకూరని పనుల కోసం ప్రభుత్వం భారీగా అప్పులు చేస్తోందని దుయ్యబట్టారు.

## తెలంగాణ పరిరక్షణే లక్ష్యం:

బీఆర్ఎస్ పోరాటం అధికారం కోసం కాదని, అది తెలంగాణ పరిరక్షణ కోసమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. "రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకునేందుకు మరో ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలి" అని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

# హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

- తలసాని శ్రీనివాస్ యాదవ్
- కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామనడం ముఖ్యమంత్రి స్థాయికి తగదు
- ప్రజా వ్యతిరేక పాలనపై తలసాని తీవ్ర విమర్శలు



**హైదరాబాద్, జూన్ 2, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పరిపాలన చేతకాని ప్రభుత్వం, అభివృద్ధిని విస్మరించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని మాట్లాడటం బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు.

### ఆ అభివృద్ధి చిహ్నాలను కూల్చేస్తారా?

కేసీఆర్ పాలనలో నిర్మించిన అద్భుతమైన సచివాలయం, అమరవీరుల స్థూపం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్ మరియు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వంటివి తెలంగాణ ప్రగతికి నిదర్శనాలని తలసాని గుర్తుచేశారు. "కేసీఆర్ ఆనవాళ్లు అంటే ఇవే, వీటిని మీరు కూల్చివేస్తారా?" అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

### హామీల అమల్లో ఘోర వైఫల్యం:

ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వాటిని అమలు చేయకుండా ప్రజలను ఘోరంగా మోసం చేసిందని తలసాని ఆరోపించారు. గడిచిన రెండున్నరేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

### ముఖ్యమంత్రి భాషపై అభ్యంతరం:

ఎన్నికల హామీల అమలు గురించి ప్రజలు ప్రశ్నిస్తే, ముఖ్యమంత్రి అనుచిత భాషలో సమాధానం ఇవ్వడం సరికాదని ఆయన హెచ్చరించారు. "దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇంతటి అసంబద్ధ భాషను మాట్లాడరు. ముఖ్యమంత్రి పదవికి ఉన్న గౌరవాన్ని దిగజార్చే విధంగా వ్యవహరించడం శోచనీయం" అని తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికే దిక్సూచి

- అదిలాబాద్‌లో లబ్ధిదారుల గృహప్రవేశాలను ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా
- సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం
- లబ్ధిదారులకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం: ప్రతి పేదవాడి ముఖంలోనూ ఆనందం



**అదిలాబాద్, జూన్ 2, (మనసులో మాట):** 'పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం' అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. మంగళవారం 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా అదిలాబాద్ పట్టణంలోని 42వ వార్డు, రిక్షా కాలనీలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథులుగా హాజరై, లబ్ధిదారులు బైష్ ఠాకూర్ మంగళ, మరియు గణపత్ వార్ దేవమ్మ-వసంత్ రావుల గృహాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

### నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు:

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, "తెలంగాణలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా, పేదవాడు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ఇంటి నిర్మాణానికి కావాల్సిన పూర్తి సహకారాన్ని అందిస్తూ, విడతల వారీగా రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నాం" అని వివరించారు.

### లబ్ధిదారులతో నేరుగా ముచ్చటించిన అతిథులు:

కార్యక్రమంలో భాగంగా, లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించిన అతిథులు, వారిని ఆప్యాయంగా పలకరించారు. నిర్మాణ నాణ్యతను, ఇంటి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల కళ్లలో ఆనందాన్ని చూసి సంతోషం వ్యక్తం చేసిన ప్రభుత్వ సలహాదారు మరియు కలెక్టర్, నూతన గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు వస్త్రాలను బహూకరించి వారిని సత్కరించారు.

### పారదర్శకమైన పాలన:

జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి చేరాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన వారిని గుర్తించడంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరిస్తున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని ఇళ్లను పేదలకు అందజేస్తామని హామీ ఇచ్చారు.

### కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, గృహనిర్మాణ శాఖ పిడి శంకర్, స్థానిక వార్డు కౌన్సిలర్ స్వాతి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు మరియు రిక్షా కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ వద్ద సత్కారం అందుకున్న ట్రిపుల్ ఐటీ విద్యార్థినులు

**కృషి, పట్టుదలతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**జిల్లా కేంద్రం, జూన్ 2, (మనసులో మాట):** పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి, బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన ఎస్సీ వసతిగృహ విద్యార్థినులు ప్రియాంక, సమీక్ష, కె.స్ఫూర్తి మరియు డి.మల్లేశ్వరిలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థినులను ఆహ్వానించి, వారిని శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ, భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలు మరియు వసతిగృహాల్లో చదివే విద్యార్థులకు కూడా అపారమైన అవకాశాలు ఉంటాయని, కృషి, పట్టుదల ఉంటే ఎంతటి క్లిష్టమైన లక్ష్యాలనైనా సునాయాసంగా చేరుకోవచ్చని ఆయన ఉద్ఘాటించారు. తమ లక్ష్యాల పట్ల నిబద్ధతతో ముందుకు సాగాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి (డి.సి.ఓ) లలిత, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మల్లారం గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం



**వర్ని, జూన్ 2(మనసులో మాట):** వర్ని మండల పరిధిలోని మల్లారం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించిన నూతన గృహాలను రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి గారు ప్రారంభించారు. గ్రామంలో లబ్ధిదారుల కోసం నూతనంగా నిర్మించిన ఇళ్లను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి గారు అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇళ్లలోకి ప్రవేశించిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో భాగంగా ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి, పేదలకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి గారు, డీఆర్డీఏ పీడీ సాయన్న గారు, వర్ని మండల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# నారాయణపేటలో ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి
- జిల్లా అభివృద్ధికి రూ. 517 కోట్ల నిధులు: మంత్రి వెల్లడి





**నారాయణపేట, జూన్ 2, (మనసులో మాట):** నారాయణపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. విజన్ 2047: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. సంక్షేమం: మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూనే, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీని పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. జిల్లా ప్రగతి: నారాయణపేట జిల్లాలో రూ. 517 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని, త్వరలోనే మక్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తామని ప్రకటించారు. విద్య, ఆరోగ్యం: జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో 97.82% ఉత్తీర్ణత సాధించడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. అలాగే, జిల్లాలో ఆధునిక మౌలిక వసతులు, పోలీస్ కార్యాలయ భవన నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రగతిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితోనే తెలంగాణ పునర్నిర్మాణం



**రంగారెడ్డి, జూన్ 02 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్ఫూర్తితో, ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. అధికారిక వేడుకలు: రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన రాష్ట్రావతరణ వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మరియు ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రోగ్రామ్ వివరాలు: జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ మరియు అమరవీరుల కుటుంబాలకు సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రదర్శన స్టాళ్లు: కలెక్టరేట్‌లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను మంత్రి మరియు ఇతర అధికారులు పరిశీలించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో: జిల్లా కలెక్టరేట్ కార్యక్రమం అనంతరం ఇబ్రహీంపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సోనియాగాంధీ సంకల్పంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం, నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పునర్నిర్మాణం దిశగా సాగుతోందని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.

# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆగ్రహం



**నల్లగొండ, జూన్ 02 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్రం మరియు ప్రజల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పవన్ కళ్యాణ్‌ను హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై నల్గొండలో మీడియాతో మాట్లాడుతూ ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జగదీష్ రెడ్డి విమర్శలోని ముఖ్యాంశాలు: సినిమా డైలాగులు: పవన్ కళ్యాణ్ శూన్యంలో మాట్లాడుతున్నారని, ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నారో చెప్పకుండా సినిమా డైలాగులు చెబుతున్నారని విమర్శించారు. తెలంగాణపై వ్యాఖ్యలు: తెలంగాణ ప్రజల ఆదరణతో ఎదిగి, ఇక్కడే నివసిస్తూ ఆస్తులు సంపాదించుకున్న వ్యక్తి, ఇప్పుడు తెలంగాణలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ప్రజల దృష్టి మళ్లింపు: రాష్ట్రంలోని అసలు సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రస్తుతం డ్రామా నడుస్తోందని ఆరోపించారు. రాజకీయ విమర్శలు: పవన్ కళ్యాణ్ ప్రధాని నరేంద్ర మోదీ రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదువుతున్నట్లుగా కనిపిస్తున్నారని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడకూడదని హెచ్చరించారు. ఆత్మగౌరవం: తెలంగాణ ఏర్పాటును అవహేళన చేసిన వారితో కలిసి నడుస్తున్నారని, ప్రజల మనోభావాలను గౌరవించాలని జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు.

# తెలంగాణ ఆవిర్భావ లక్ష్యాల సాధనకు అందరూ కృషి చేయాలి

కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్లగొండ, జూన్ 02 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా ఏర్పడిందని, రాష్ట్ర అవతరణ ఉద్దేశాల సాధన కోసం ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ఏర్పాటు లక్ష్యం అన్ని రంగాల్లో అభివృద్ధి, సంక్షేమాన్ని సాధించి ప్రజలను సుభిక్షంగా ఉంచడమేనని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయికి చేరేలా ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హుడికి అందినప్పుడే రాష్ట్ర అవతరణ లక్ష్యం సార్థకమవుతుందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం, కలెక్టరేట్, మరియు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. దశరథ నాయక్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఏఓ మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా, నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వై. అశోక్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

# హైటెక్స్‌లో 'త్రెడ్ పోచంపల్లి' వస్త్ర ప్రదర్శన

**హైదరాబాద్, జూన్ 02 (మనసులో మాట):** అంతర్జాతీయ ఖ్యాతి పొందిన పోచంపల్లి 'ఇక్కత్' వస్త్ర ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ఈ నెల 5, 6, 7 తేదీల్లో ప్రత్యేక వస్త్ర ప్రదర్శనను నిర్వహించనున్నారు. ఉద్దేశ్యం: పోచంపల్లి చేనేత కళాకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం మరియు చేనేత వస్త్రాలకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలను కల్పించడం ఈ ప్రదర్శన యొక్క ప్రధాన లక్ష్యం. ఎగ్జిబిషన్ వివరాలు: 'త్రెడ్ పోచంపల్లి' (Thread Pochampally) పేరిట నిర్వహించే ఈ ఎగ్జిబిషన్ హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరగనుంది. స్టాళ్ల వివరాలు: ఈ ప్రదర్శనలో 100కు పైగా స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు, అలాగే మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల ద్వారా కూడా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారికంగా తెలిపారు.

# యువ విధ్వంసం హద్దులు దాటుతున్న సంబరాలు

- వినోదం కాస్తా విధ్వంసంగా మారుతున్న వైనం
- హైదరాబాద్ నుంచి బెంగళూరు వరకు వీధుల్లో యువత అత్యుత్సాహం

**హైదరాబాద్, జూన్ 02 (మనసులో మాట):** నేటి యువత వినోదాన్ని ఆస్వాదించే తీరు ప్రమాదకరంగా మారుతోంది. స్టేడియం నుంచి వీధుల వరకు యువత సంబరాలు అదుపు తప్పుతున్నాయని, వినోదం పేరుతో చేస్తున్న పనులు విధ్వంసానికి దారితీస్తున్నాయని తాజా ఘటనలు హెచ్చరిస్తున్నాయి.

**విధ్వంసకర సంబరాలు:**

క్రమశిక్షణ లేని సెలబ్రేషన్లు: ఐపీఎల్‌లో ఆర్‌సీబీ విజయోత్సవం తర్వాత హైదరాబాద్, బెంగళూరు, ఆంధ్రప్రదేశ్ రోడ్లపై యువత చేసిన హంగామా వైరల్‌గా మారింది. ప్రజా ఆస్తులపై దాడులు: కార్లు, బస్సులపై ఎక్కి అల్లరి చేయడం, ట్రాఫిక్ నిలిపివేయడం వంటి చర్యలు చర్చనీయాంశమయ్యాయి. పునరావృతమవుతున్న ప్రమాదాలు: గత ఏడాది బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో కొందరు మరణించినప్పటికీ, అవే విధ్వంసకర సంఘటనలు మళ్లీ పునరావృతం కావడం ఆందోళన కలిగిస్తోంది.

**సివిక్ సెన్స్ లోపం:**

పోలాండ్ వంటి దేశాల్లో ఫుట్‌బాల్ మ్యాచ్‌ల తర్వాత అభిమానులు స్టేడియం పరిసరాలను శుభ్రం చేసి బాధ్యతగా వ్యవహరిస్తుంటే, మన దగ్గర మాత్రం విజయం లేదా ఓటమి ఏదైనా విధ్వంసం తప్పనిసరి అనేలా ప్రవర్తించడం విమర్శలకు దారితీస్తోంది. సోషల్ మీడియాలో యువత ప్రవర్తనపై 'సివిక్ సెన్స్' లేదంటూ తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

**ప్రాణాంతక బైక్ రేసులు:**

రేస్‌ట్రాక్‌లుగా రోడ్లు: హైదరాబాద్‌లో అర్ధరాత్రి వేళ నగర రహదారులు రేస్‌ట్రాక్‌లుగా మారుతున్నాయి. ప్రమాదకర స్టంట్లు: ఖరీదైన బైక్‌లతో సోషల్ మీడియా వీడియోల కోసం ప్రాణాలకు తెగించి చేసే అడ్వెంచర్ ఛాలెంజ్‌లు ప్రమాదకరంగా మారుతున్నాయి. పోలీసు రికార్డులు: తెలంగాణ ట్రాఫిక్ పోలీస్ డేటా ప్రకారం, రాత్రి 11 గంటల తర్వాత జరిగే ప్రమాదాల్లో 18-30 ఏళ్ల యువతే ఎక్కువగా ఉంటున్నారు. నిజామాబాద్, కర్నూలు జిల్లాల్లో రేసింగ్, అల్లర్ల కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో యువతలో వస్తున్న ఈ మార్పులకు 'సైకోసోషల్ డిటర్మినెంట్స్' (Psychosocial determinants) కీలక పాత్ర పోషిస్తున్నాయని కర్ణాటకలో జరిగిన ఒక అధ్యయనంలో వెల్లడైంది. సాంకేతికత, క్రీడలు, సేవా కార్యక్రమాల్లో ప్రపంచాన్ని ఆకర్షించాల్సిన యువత, కొందరి అత్యుత్సాహం వల్ల విమర్శలపాలవుతోంది.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

- మంత్రి శ్రీధర్ బాబుకు టీడబ్ల్యూజేఎఫ్ విన్నపం





**రంగారెడ్డి, జూన్ 02 (మనసులో మాట):** హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు రంగారెడ్డి జిల్లా 'ఫ్యూచర్ సిటీ'లో ఇండ్ల స్థలాలు కేటాయించాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన అభినందనీయమని టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ పేర్కొంది. అదే క్రమంలో జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల వివరాలను కూడా సేకరించి, వారికి కూడా ఫ్యూచర్ సిటీలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేరిబాయి గణేష్, మైల సైదులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు.

**మంత్రి శ్రీధర్ బాబు హామీ:**

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని (పాలసీ) రూపొందిస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించే ప్రక్రియలో, మొదట రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పిస్తామని, ఆ తర్వాతే రాష్ట్ర స్థాయి జర్నలిస్టులకు స్థలాలు కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శ్రీనివాస్ చారి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. వెంకటేష్, శ్రీనివాస్, నర్సింహ్మ, రాజశేఖర్, సత్యనారాయణ, జిల్లా ప్రచార కార్యదర్శి నర్సింహ్మారెడ్డి, సోషల్ మీడియా కమిటీ కన్వీనర్ శివ కుమార్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు అంజి, యాదయ్య, కాంత్రి, శ్రీశైలం, నియోజకవర్గాల అధ్యక్ష, కార్యదర్శులు పి. జగన్, రాఘవేందర్ గౌడ్, నరేష్, రాజు, జైచందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోతంగల్ మరియు కల్లూరులో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పోతాంగల్, జూన్ 02 (మనసులో మాట):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోతంగల్ మండల కేంద్రంలో మరియు కల్లూరులో వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల వివరాలు: పోతంగల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. కల్లూరు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల మధ్య పతాకావిష్కరణ జరిగింది. అమరవీరుల స్మరణ: రాష్ట్ర పురోభివృద్ధికి కృషి చేసిన అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకున్నారు. పాల్గొన్న వారు: ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారందరూ ఒకరికొకరు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.

# గోదావరి పుష్కర పనుల ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్, జూన్ 02 (మనసులో మాట):** గోదావరి పుష్కరాల-2027 ఏర్పాట్లపై నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలు ఆదేశాలు జారీ చేశారు: ప్రతిపాదనల సమర్పణ: దేవాదాయ, నీటి పారుదల శాఖలు సవరించిన ప్రతిపాదనలను బుధవారం లోపు, అలాగే పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ శాఖలు రెండు రోజుల్లో సమగ్ర ప్రతిపాదనలను సమర్పించాలని ఆదేశించారు. కందకుర్తి ప్రాంతంపై ప్రత్యేక దృష్టి: త్రివేణి సంగమ ప్రాంతమైన కందకుర్తిలో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, అక్కడ అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. మౌలిక సదుపాయాలు: అవసరమైన చోట కల్వర్టుల నిర్మాణం, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, పుష్కర ఘాట్లను అందంగా తీర్చిదిద్దాలని అధికారులకు నిర్దేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన: కందకుర్తి పుష్కర ఘాట్‌ను క్షేత్రస్థాయిలో సందర్శించాలని బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మిని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఆర్ఓ బి. గీత, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయరామారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాయపోల్ ఎంపీఓగా మహేందర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**రాయపోల్, జూన్ 2(మనసులో మాట):** రాయపోల్ మండల పంచాయతీ అధికారిగా (ఎంపీఓ) మహేందర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రాధాన్యతలు: బాధ్యతలు స్వీకరించిన అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల అభివృద్ధి, పారిశుధ్యం మరియు తాగునీటి సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. సంక్షేమ పథకాలు: ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు కూడా ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన పేర్కొన్నారు. సమన్వయం: ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పాల్గొన్న వారు: ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ముత్తలీబ్, జూనియర్ అసిస్టెంట్ బాలయ్య, ఆపరేటర్లు శ్రీనివాస్, స్వామి, సెక్రటరీలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన

## పంటల వైవిధ్యంపై గ్రామసభల్లో రైతులకు సూచన

## కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్

హైదరాబాద్,జూన్2: ఓటరు జాబితా ప్రక్రియలో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. 'సర్' ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 4, 6, 9, 10 తేదీల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన వివరించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో పంటల వైవిధ్యతపై రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణంపైనా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామసభల్లో పంటల వైవిధ్యీకరణపై రైతులకు సూచనలు చేయాలన్నారు. వర్షాకాల సన్నద్ధతపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నీటి నిల్వల నివారణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ తెలిపారు. మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాలని చెప్పారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎస్‌హెచ్‌జీ సభ్యుల భాగస్వామ్యంతో గ్రామసభలు నిర్వహించాలని కలెక్టర్లకు సీఎస్ రామకృష్ణారావు సూచనలు చేశారు.

# టమోటా తోటపై గుర్తుతెలియని వ్యక్తుల కక్ష

## 3 లక్షల ఆస్తి నష్టం

## -చేతికి వచ్చిన పంటను ధ్వంసం చేసిన దుండగులు

## -కన్నీరుమున్నీరవుతున్న మహిళా రైతు

**చౌడేపల్లి, జూన్ 2, (మనసులో మాట):** చౌడేపల్లి మండలంలో ఒక మహిళా రైతు కష్టపడి పండించిన టమోటా పంటను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి, సుమారు రూ. 3 లక్షల మేర ఆస్తి నష్టాన్ని కలిగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. మండలంలోని వెంగళపల్లి పంచాయతీ, దాసరయ్య గారి పల్లికి చెందిన చందన అంజలి అనే మహిళా రైతుకు గ్రామానికి సమీపంలో పొలం ఉంది. అందులో ఆమె ఎకరం విస్తీర్ణంలో టమోటా పంటను సాగు చేశారు. మరో రెండు రోజుల్లో మొదటి విడత పంటను మార్కెట్‌కు తరలించేందుకు ఆమె అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే, సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అంజలి పొలంలోకి ప్రవేశించి మద్యం సేవించడమే కాకుండా, పొలంలో ఉన్న సుమారు 5,000 టమోటా మొక్కలను విచక్షణారహితంగా ధ్వంసం చేశారు. ఆరుగాలం శ్రమించి, సాగు కోసం సుమారు రూ. 1.5 లక్షల వరకు ఖర్చు చేశానని, చేతికి వచ్చిన పంటను ఇలా నాశనం చేయడంతో తాము తీవ్రంగా నష్టపోయామని బాధితురాలు కన్నీరుమున్నీరయ్యారు. మొత్తం రూ. 3 లక్షల విలువైన పంట నష్టం వాటిల్లిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# రాయపోల్ మండలంలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

**రాయపోల్, జూన్ 2(మనసులో మాట):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, రాయపోల్ మండలంలో రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు మరియు గ్రామ పంచాయతీల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయం: ఎంపీడీవో శ్రీనివాస్. పోలీస్ స్టేషన్: ఎస్ఐ కె. మానస. తహసిల్దార్ కార్యాలయం: తహసిల్దార్ కృష్ణమోహన్. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం: వైద్యాధికారి డా. మహేరాజ్. ఐకెపి కార్యాలయం: ఏపీఎం యాదగిరి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల: ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు. ప్రాథమిక పాఠశాల: హనుమంత రెడ్డి. కేజీబీవీ ఎస్ఓ సుగంధలత. రైతు వేదిక: ఏవో ఆర్. నరేష్. గ్రామ పంచాయతీ కార్యాలయం: మాసంపల్లి రాజు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం: మండల



అధ్యక్షుడు తప్పిటి సుధాకర్. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలోనూ సర్పంచులు ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన తెలంగాణ ఉద్యమం ఎన్నో త్యాగాలతో సాగిందని, అమరవీరుల కలల తెలంగాణ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి మరియు సంక్షేమం సమానంగా అందాలని ఆకాంక్షించారు. మండలంలోని బీఆర్ఎస్, బీజేపీ పార్టీ కార్యాలయాల వద్ద ఈ వేడుకలు నిర్వహించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రాజేశం, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలిఫ్, ఆర్ఐ రాజమల్లు, ఏఎస్ఐ దేవయ్య, సీసీలు కుమారస్వామి, నాగరాజు, రజిత, అంజమ్మ, పలువురు అధికారులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధన్వాడ మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో యువకుడి అరెస్ట్ : డీఎస్పీ

**నారాయణపేట జూన్ 2(మనసులో మాట):** నారాయణపేట జిల్లా, ధన్వాడ మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలికను, అదే గ్రామానికి చెందిన యువకుడు వివాహం చేసుకుంటానని నమ్మించి తీసుకువెళ్లాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకటేష్ గౌడ్ కేసు నమోదు చేయగా, డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. బాలిక మైనర్ కావడంతో పోక్సో చట్టం కింద మరియు బాధితురాలు ఎస్సీ సామాజిక వర్గానికి చెందినది కావడంతో ఎస్సీ/ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. మైనర్ పిల్లల కదలికలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ స్పష్టం చేశారు.



# నాటు సారా తయారీ కేంద్రాలపై టాస్క్ ఫోర్స్ దాడులు

- భారీగా ముడి పదార్థాల స్వాధీనం
- ఇద్దరు నిందితుల అరెస్ట్

**బషీరాబాద్, జూన్ 02, (మనసులో మాట):** జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్.కె. అన్వర్ పాషా ఆధ్వర్యంలో బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్లాపూర్ గ్రామంలో పోలీసులు ముమ్మర దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన నాటు సారా తయారీ ముడి పదార్థాలను (ఐడీ లిక్కర్ రా మెటీరియల్) పోలీసులు భారీగా స్వాధీనం చేసుకున్నారు. రాథోడ్ రత్యా నాయక్ (56): ఇతని వద్ద నుండి రూ. 12,000 విలువైన 80 లీటర్ల ముడి పదార్థం, రూ. 5,250 విలువైన 15 కిలోల నవసాగరాన్ని (మొత్తం విలువ రూ. 17,250) పోలీసులు సీజ్ చేశారు. బాల్యా నాయక్ (38): ఇతని నివాసంపై దాడి చేసి రూ. 22,500 విలువైన 150 లీటర్ల ముడి పదార్థం, రూ. 350 విలువైన ఒక కిలో నవసాగరాన్ని (మొత్తం విలువ రూ. 22,850) స్వాధీనం చేసుకున్నారు. రెండు చోట్లా కలిపి మొత్తం రూ. 40,100 విలువైన సారా తయారీ ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. సీజ్ చేసిన సామాగ్రిని, నిందితులను తదుపరి చట్టపరమైన చర్యల కోసం బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు



టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్.కె. అన్వర్ పాషా తెలిపారు. జిల్లాలో ఇలాంటి అక్రమ వ్యాపారాలు, నాటు సారా తయారీపై తమ దాడులు నిరంతరం కొనసాగుతాయని, చట్టాన్ని ఉల్లంఘించే ఎవరినైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

# చౌడేపల్లిలో బదిలీ అయిన పోలీసు అధికారులకు ఘన వీడ్కోలు

- సేవాభావానికి గుర్తింపుగా సన్మానం
- పాల్గొన్న పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్, ఎస్సై చిన్నరెడ్డప్ప

**(చౌడేపల్లి, జూన్ 2,(మనసులో మాట):** చౌడేపల్లి మండల కేంద్రం నుంచి బదిలీపై వెళ్తున్న ఆరుగురు పోలీసు అధికారులకు తోటి అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, బదిలీ అయిన పోలీసుల సేవలను, వారి అంకితభావాన్ని కొనియాడుతూ ఆత్మీయంగా సన్మానించారు. చౌడేపల్లి మండలం అన్నమయ్య జిల్లా పరిధిలోకి రావడంతో, చిత్తూరు జిల్లాకు చెందిన ఈ ఆరుగురు పోలీసు అధికారులు తమ సొంత జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా చౌడేపల్లి ఎస్సై చిన్నరెడ్డప్ప, బదిలీ అయిన పోలీసులకు పూలమాలలు వేసి, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. పోలీసు అధికారుల బదిలీ సమయంలో ఇలాంటి వీడ్కోలు కార్యక్రమాలు నిర్వహించడం వారి వృత్తిపరమైన బాధ్యతను, సమాజానికి వారు అందించిన సేవలను గుర్తించి గౌరవించే ఒక గొప్ప సంప్రదాయంగా నిలుస్తుందని తోటి సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని, బదిలీపై వెళ్తున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు.